


నిర్మాత యార్లగడ్డ సురేంద్ర దర్శకత్వం బి. గోపాల్

సీడెడ్ : వి. యం. సి. * గుంటూరు : వెంకటరమణ ఫిలింస్ * కృష్ణా : నాగార్జున ఫిలింస్ *
నెల్లూరు : సాయిబాబా పిక్చర్స్ * వెస్ట్ : అన్నపూర్ణ క్రియేషన్స్ *
నైజాం & ఈస్ట్ : సురేష్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

ఆకలి చావులని కప్పిపుచ్చే అబద్ధాలు!

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాసి

జానకీ వల్లభ పట్నాయక్ గారి ఒరిస్సాలో ప్రజలు ఈగల్లాగ చస్తూ ఉండగా ఆయన ప్రభుత్వం అబద్ధాల మీద అబద్ధాలు వల్లిస్తున్నది ఆకలితో మగ్గిపోతున్న గ్రామస్తులు రోజుకో అరపూట భోజనమైనా ఇమ్మని తమ ఖాళీ పళ్ళాల్ని చాపుతుండగా ప్రభుత్వం తన రాజకీయ వంట శాలలో వండిన అబద్ధాల అంకెల ఎదార్థాన్ని వడ్డిస్తున్నది అని టైమ్స్ ఆఫ్ ఇండియా విలేఖరి కలహండి నుంచి వ్రాస్తున్నారు

సందర్భవశాత్తూ జవహర్ లాల్ నెహ్రూకు కైరాన్ లాగా శ్రీమతి ఇందిరాగాంధీకి అంతులె లాగా రాజీవ్ గాంధీకి పట్నాయక్ ఇష్టమైన వ్యక్తి నెహ్రూవంశం తనకు తాను అవినీతికి అతీతంగా ఉన్నట్టు కనబడినప్పటికీ అవినీతి పరులైన పురుషుల పట్ల - స్త్రీలపట్ల - చాలా మోజు కలిగి ఉన్నది మళ్ళీ సందర్భ వశాత్తూ చెప్పాలంటే కలహండి దాదాపు ఒక సంవత్సరం క్రితం టి వి కెమెరాల మెరుపు తళతళల మధ్య రాజీవ్ ఆయన బృందమంతా సందర్శించిన జిల్లా ఆ పర్యటన అయిపోగానే ఆ బృందం ఏయే గ్రామాలు సందర్శించిందో ఆ గ్రామాల లోనే కరువు సంభవించడం కేవలం యాదృచ్ఛికమేనా కంటికి కనబడే దానికన్న ఎక్కువ విషయాలేమన్నా ఉన్నాయా?


గత కొద్ది వారాలలో కలహండి లోను పొరుగు జిల్లా అయిన కోరాపుట్ లోను ఎనభై మంది చనిపోయారు కాని ఆకలి అనే పదం కాంగ్రెస్ నిఘంటువులో లేదు ఈ మరణాలన్నిటినీ అధికారికంగా క్రిమిదోష అతిసారం చిన్న మెదడు సంబంధమైన మలేరియా మెదడు వాపు క్షయ న్యూమోనియా పెప్టిక్ అల్సర్ వృద్ధాప్యం వల్ల జరిగినవిగా నమోదు చేశారు దేశంలోని దాదాపు ఐదు వందల జిల్లాలలో కేవలం ఆ రెండు జిల్లాలోనే అదీ కొద్ది నెలల స్వల్ప కాలం లోనే ఈ జబ్బులన్నీ హఠాత్తుగా ఎందుకు తలెత్తాయో పట్నాయక్ ప్రభుత్వం వివరించలేదు ఎందుకంటే ఆయన ప్రభుత్వానికి తెలియదు గనుక ఢిల్లీలో ఒక ఖాదీ టోపీ పడి పోయిందంటే పరుగులు పెట్టే జె బి పట్నాయక్‌కు కలహండి సందర్శించడానికి సమయం దొరకడం లేదు

నాజీలకు సంస్కృతి అంటే ఏమిటో కాంగ్రెస్‌కు దారిద్ర్యం అంటే అదే గోబెల్స్ అతని అనుచరులు సంస్కృతి ని తమ స్వప్రయోజనాలకు వాడుకుని లక్షలాది యూదులను మృత్యుశిబిరాలకు పంపించారు కాంగ్రెస్ ఐ కూడా కలహండిలోనూ ఇతర ప్రదేశాల లోనూ ఉన్న మృత్యు శిబిరాల ద్వారా అదే పని చేస్తున్నది

రాజీవ్‌గాంధీ తయారు చేసిన నిరుత్సాహ కరమైన బడ్జెట్ - అది తయారు చేసిన ఆయనలాగే - దారిద్ర్యం మీద గట్టి దెబ్బ తీయబోతున్నదనే సమర్థనలను పొందింది పార్లమెంటులో ఇప్పటి వరకూ వినవచ్చిన బడ్జెట్ ఉపన్యాసాలన్నిటిలోనూ చాలా విసుగెత్తించేటటువంటి వాటిలో ఒకటయిన ఈ ఉపన్యాసాన్ని చదివి బైటికి రాగానే రాజీవ్‌గాంధీ కూడా ఇది పేదరికానికి చావుదెబ్బ అన్నారు ఇంతకంటే వాస్తవ దూరమైనటువంటిది మరింకేదీ ఉండదు ఇది అచ్చంగా రాజకీయ బడ్జెట్ జె బి పట్నాయక్ అబద్ధాల లాగా దీన్ని పార్టీ రాజకీయ పాకశాలలో వండారు ఉరి పోసు కుంటు న్న ధనిక రైతాంగు ఎంత సాయ పడుతుందో ఈ బడ్జెట్ పేద వారికి అంతే సాయపడుతుంది కాంగ్రెస్ కోటీశ్వరుల పార్టీ - పట్నాయక్ వగైరాలు ఖాషోగి కన్న ఎక్కువ సంపన్నులు - నెహ్రూ కుటుంబానికి ఆకలి గురించి ఎంత తెలుసో వాళ్ళకు భారత దేశపు దారిద్ర్యం గురించీ అంతే తెలుసు

బడ్జెట్ మీద అన్ని రకాల వ్యాఖ్యలను మనం విన్నాం విశ్వనాధ్ ప్రతాప్ సింగ్ వగైరాల దయాస్వభావం గురించి కొన్ని సంవత్సరాల క్రితం తన అభిప్రాయాలకంటే భిన్నంగా మాట్లాడిన నాని పాల్కీవాలా గారి ప్రతి సంవత్సరం జరిగే మేదో విశ్లేషణ నుంచి విసుగెత్తించిన వార్తా పత్రికల సంపాదకీయాల వరకు ఎన్ని వ్యాఖ్యలు వచ్చినా ఏ ఒక్కరూ కలహండిని ప్రస్తావించలేదు ప్రధాని చెప్పినట్టు దేశపు గోదాములలో రెండు కోట్ల యాభై లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నిలువ ఉండగా ప్రజలు ఈగల లాగ చచ్చిపోవడం ఎందుకు జరుగు తున్నదని ఎవరూ అడగలేదు నిజానికి వరుసగా మూడు సంవత్సరాలు కరువు సంభవించినప్పటికీ ఈ నిలువలు పెరుగు తున్నాయి తగ్గడం లేదు మరోవైపు లక్షలాది మంది పురుషులు స్త్రీలు పిల్లలు ఆకలితో చచ్చి పోతున్నారు ప్రభుత్వ గోదాములలో బియ్యం గోధుమలు ముక్కి పోతుండగా గ్రామాలలో స్త్రీ పురుషులు ఆకలితో మగ్గి పోతున్నారంటే దేశపు ఆర్థిక వ్యవస్థలో మౌలికంగా ఏదో లోపం ఉన్నదన్న మాట దేశపు ప్రధానమైనటువంటి విషాదం ఇదే మిగిలినవన్నీ దీని తర్వాత స్థానంలో ఉండేవే


కలహండిలో ప్రామాణిక వేతనం రోజుకు మూడు రూపాయలు దాన్ని మీరు వేతనం అని పిలవ దలచుకుంటే తన బడ్జెట్ పేదలకు సాయపడు తున్నదని రాజీవ్‌గాంధీ అంటారు కలహండిలో వేతనం గురించి బడ్జెట్ ఏం చేస్తుంది? ఏడవ ప్రణాళిక తర్వాత ఆ గ్రామస్తులు రోజుకు నాలుగు రూపాయలు పొందగలుగుతారా? ప్రధాన మంత్రి పార్లమెంటులో లేచి నిలబడి కలహండిలో వేతనాలు సంవత్సరానికి 25 శాతం చొప్పున



పెరుగుతున్నాయని చెబుతారా? పార్టీ పార్లమెంటు సభ్యులందరూ లేచి ఇంత అద్భుతమైన అభివృద్ధిని సాధించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తారా? భువనేశ్వర్‌లోనో తాము ఎక్కడి నుంచి పని చేస్తున్నారో అక్కడనో పట్నాయక్ ఏం చేస్తారు?


ఈ రోజుకు మూడు రూపాయలు అనేటటువంటి అంకెను అప్పుడప్పుడు మన దృష్టికి వస్తున్న ఇతర అనేక అంకెలతో పోల్చి చూడండి రాజీవ్ గాంధీ జాతీయ పర్యటన కార్యక్రమానికి బయలు దేరిన ప్రతిసారీ దేశం కేవలం ఆయన రక్షణ ఏర్పాట్లకే యాభైలక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నది మొన్నా మధ్య ఒక ఢిల్లీ వార్తా పత్రికలో వ్రాసిన ప్రకారం ప్రధాన మంత్రి భద్రతా ఏర్పాట్ల కోసం రోజుకు కోటి రూపాయలు ఖర్చు అవుతోంది ఒక్కరోజుకు – అంతే జాగ్రత్తగా చూడండి నెలకో వారానికో కాదు ఈ పరిమాణంలో డబ్బు అందితే కలహండిలోని ప్రతి వ్యక్తికీ జీవితాంతం రోజుకు రెండు పూటల ఆహారానికి హామీ దొరికేది కేవలం కలహండిలోనే కాదు కాని విషయాలు తలకిందులుగా ఉన్నాయి పేద ప్రజలే ప్రభుత్వానికీ దాని విలాసాలకీ తగిన డబ్బు సమకూరుస్తున్నారు ఎందుకంటే పేదలు కూడా పరోక్షపన్నులు చెల్లిస్తుంటారు


కొత్త బడ్జెట్ ప్రకారం రోజుకు వెయ్యి కోట్ల రూపాయల కన్నా ఎక్కువ ఖర్చు పెడుతున్నటువంటి సంపన్న ప్రభుత్వాని – దేశం అతి తక్కువ



ప్రతి ఫలం పొందుతుండగా – మనం భరించ గలమా అని మనను మనం ప్రశ్నించుకో వలసిన సమయం ఆసన్నమైంది మనం ప్రభుత్వానికి చెల్లిస్తున్నటువంటి ధనంతో మనకు ఇంకా ఎక్కువ ప్రతిఫలం అంది ఉండవలసింది కనీసం మనం ఆకలి చావులు లేనటువంటి స్థితి లోనయినా ఉండవలసింది ఒక భారతీయుణ్ని సజీవంగా ఉంచడానికి పెద్ద ఖర్చేమీ కాదు బహుశా రోజుకు ఐదురూపాయలకన్నా ఎక్కువ ఖర్చు కాదు – ఒక సిగరెట్ పెట్టె ఖరీదు భారతీయులు అతి చౌకగా దొరుకుతారు అతి చౌకగా చచ్చిపోతారు ఎందుకంటే మనది ప్రజల్ని పట్టించుకోని ప్రభుత్వం కనుక అది తాను పాలించ వలసిన ప్రజల్ని దూర ంగా పడుతున్నట్టుగా భారి ఎత్తున పెద్ద పెద్ద గోడల వెనుక నివసిస్తుంది మన మంత్రులు తమ స్నానాల గదుల కోసం లక్షల రూపాయలు ఖర్చు పెడతారు ఒక మంత్రి మాజీ యువరాజు చాలా మంచి మాజీ యువరాజులే అనుకోండి తన కార్యాలయంలో పూర్తిగా పాలరాయితో అద్దాలతో అత్యాధునిక స్నానాల గది ఏర్పరచుకున్నాడు ప్రధాన మంత్రి ప్రభుత్వం ఖర్చు మీద తన కుటుంబాన్ని అండమాన్స్‌లో విహారానికి తీసుకు వెళ్ళారు మనకు ఏ ప్రభుత్వం చేత పాలించబడే అర్హత ఉన్నదో ఆ ప్రభుత్వమే ఉంటుందని మనందరికీ తెలుసు కాని ఖచ్చితంగా మనకు ఇంతకంటె మంచి ప్రభుత్వం కలిగి ఉండే అర్హత ఉన్నది'

ఈలోగా ప్రధాన మంత్రి కలహండి సందర్శించా లని నేను కోరుకుంటున్నాను ఆయన పేరు అయిన అద్భుతాలేమన్నా సృష్టిస్తుందా? – ఉచితంగా మాగ్గీ నూడుల్స్ పొట్లాలు ప్రతి ఒక్కరికీ బడ్జెట్ ఉపన్యాసం ప్రతి ఒకటీ □





మీ చర్మాన్ని అడగండి...

మీ చర్మం మాట్లాడగలిగినచో అది యిలా అనడం మీరు వింటారు
"నాకు మార్గో కావాలి, ప్రతి రోజూ!" ఎందుకో తెలుసా?
ఎందుకంటే మార్గో సబ్బు నిజమైన చర్మపు స్నేహితుడు
భారత దేశపు మొట్టమొదటి నీమ్ సబ్బు మార్గోలో పరిశుద్ధమైన
వేపనూనె అధిక భాగం వుంది యీ వేప నూనెలో చర్మానికి
మంచి గుణము నిచ్చే లక్షణాలున్నాయి
అందుకనే మార్గో సబ్బు మీ చర్మాన్ని కేవలం పరిశుభ్రం
చేయుటే గాక దానికి తగు పోషణ కూడా సమకూర్చును
మార్గో యొక్క సహజమైన ఏంటీసెప్టిక్, చర్మపు సూక్ష్మ రంధ్రాల్లో
యిమిడియుండి మురికిని పరిశుభ్రం చేస్తుంది మురికి దాగివుండదు సూక్ష్మ
జీవులుండవు మీ చర్మంపై మచ్చలె వుండవు
మార్గోలోని ప్రకృతి సహజమైన పదార్థాల వలన స్నానం
చేసేటప్పుడు రుద్దడంవలన పోయే శరీరపు
నూనెను, చర్మం మరల స్వయంగా తయారు చేసుకొనును
మీ చర్మం ఎంతో ఆరోగ్యవంతంగా మెరుస్తూ వుంటుంది
మార్గో యొక్క మరొక గుణం ఏమనగా నున్నటి
చర్మాన్ని మెరుగు పెట్టి కాంతివంతంగా మెరిసేలా
చేస్తుంది. మీ చర్మం తాజాగా యవ్వనం
వుట్టొలుకుతూ వుంటుంది! మీ చర్మాన్ని పూర్తిగా అర్థం
చేసుకొనే సబ్బు మీకు కావాలంటే మార్గో వాడండి.
మా మాటలపైనే ఆధారపడకండి.

మీ చర్మాన్ని అడిగేరా?





అంగ అంగపు ఆంతరంగిక సబ్బు

THE ORIGINAL NEEM SOAP
SINCE 1920
ALSO SOLD IN EUROPE & USA

కల్‌కటా కెమికల్ వారి సమర్పణ

Response 3004 R

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 1972)
10 16 ఏప్రిల్ 87
శ్రీ ప్రభవ నామ సం చైత్ర శు ఏకాదశి
సంపుటము 79 సంచిక 32
ముఖ్య సంపాదకుడు
శివలెంక రాదాకృష్ణ
కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు 2 75
పోస్టులో 6నెలల చందా	రు 80 60
పోస్టులో '2నెలల చందా	రు 161 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక



ఉత్తరాలు

సీరియల్స్

అందాల తార రాధ ముఖచిత్రంతో వెలుబడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక అందంగా ఆకర్షణీయంగా ఉంది ఒడిలో చెలిమోహనరాగం సీరియల్ ముగింపు చాల బాగుంది

బాబురావు పశ్చాత్తాపం నాకు నచ్చింది మంజీర ప్రణీత్‌తో జీవితాంతం కలిసి ఉండాలనే నిర్ణయం నాకు నచ్చింది —కందాళ శేషగిరి నల్లగొండ

★ ★ ★

ఒడిలో చెలిమోహనరాగం సీరియల్ ముగింపు చాలా బాగుంది —గంగరాజు సుబ్బలక్ష్మి ఒంగోలు

★ ★ ★

ఒడిలో చెలిమోహనరాగం సీరియల్ ముగింపు నచ్చింది మంజీర నిజాల్ని గ్రహించి ప్రణీత్ వది చేరడం ఆనందదాయకం

—కొండమూరి శ్యామ గుత్తి నదీవి

★ ★ ★

ఒడిలో చెలిమోహనరాగం సీరియల్ వెరైటీగా ఉంది ఒడిలో చెలిమోహన రాగం అంటే ముగింపులో అర్థమైనది చాలా బాగానచ్చింది

—గుంటూరి నాగరాజనాయుడు
నేలదానిపల్లి (చిత్తూరు)

★ ★ ★

ఆదూరి సావిత్రిగారి ఒడిలో చెలిమోహనరాగం సీరియల్ చాలా బాగుంది ఒక సినిమా చూసినట్లని పించింది ముగింపు కూడా బాగానే ఉంది ముఖ్యంగా ప్రణీత్ పాత్ర చాలా బాగుంది

—ఎల్ ఆర్ రాజేశ్వరి ఏలూరుపురం

★ ★ ★

ఆరోహణ ఆసక్తికరంగా వుంది ఆశయం లో విజయ్‌కు ఉరిశిక్ష పడటం మాకు బాధ కల్గిస్తోంది ఒడిలో చెలిమోహనరాగం ముగింపు చాలా బాగుంది ప్రతిస్పందన మొదట్లోనే మా ఇంటిల్లిపాదినీ ఆకట్టుకొంది

ఆకెళ్ళ నాగ వెంకటశ్యాంప్రసాద్ ఆకెళ్ళ శివసూర్య సుబ్రహ్మణ్యం ఇరుసుమండ

కథలు

రాధ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక అత్యంతాకర్షణీయంగా వుంది ఈ వారం కథలలో 'పెజాసేవకులొస్తున్నారు జాగర్త - పరివర్తన కథలు బాగున్నాయి

—మోదేకుర్తి సత్యనారాయణ అన్నవరం

★ ★ ★

డా సత్యశ్రీ, ఎస్ రామమోహన్ రావుగార్ల కదలి కెరటం ప్రబోధాత్మకంగా వుంది ఏదైనా మంచిపని వల్లించటానికే తప్ప ఆచరణలో కష్టసాధ్యం అన్న సామెతకు ప్రతీకగా నూతన్ పాత్ర నిలచింది ఎప్పుడూ ప్రేమించి మోసపోవటంలో స్త్రీదే ముందడుగు అనటానికి నైటింగేల్ పాత్ర ఇందుకు తార్కాణంగా నిలచింది —గొర్తిల్ల రమణారావు
గొర్తిల్ల లక్ష్మిబాయి ఖరగ్‌పూర్

★ ★ ★

'పెజా సేవకు లొస్తున్నారు జాగర్త కథ నేటి 'పెజాసేవకుల నిజస్వరూపాలను వ్యంగ్యధోరణితో హాస్యయుతంగా చక్కగా బయట పెట్టింది వీరు నాలుగ్గోడల మధ్య చేసే 'పెజాసేవ ప్రజలు ఎరుగనిదేం కాదు ఎన్నికల ప్రచార సభలలో వ్యక్తిగత దూషణ తారాస్థాయిలో వున్న ఈ తరుణంలో ఈ కథ రావటం ముదావహం

—వక్కలంక రామారావు మానేపల్లి

కార్టూన్‌లు

బొమ్మను చూడగానే నవ్వు తెప్పించటం ఒకసారి చదివినది ఎన్నోరోజుల తరువాత కూడ గుర్తుకు వచ్చి నవ్వించేలా చేయటం —ఉత్తమ కార్టూన్‌ల ముఖ్య లక్షణాలుగా చెప్పుకోవచ్చు వీటిని తమలో మేళవించుకున్న బాబుగారి కార్టూన్‌లు పత్రికలా కొన్ని నిర్దిష్టమైన విలువలకు కట్టుబడి పాఠకులని అలరించటం చాల సంతోషకరం' బాబు గారు అభినందనీయులు —యల్ శ్రీనివాస్ భువనేశ్వర్

శీర్షికలు

అభిమాన తారలపై అభిప్రాయం పత్రికకు ఒక ప్రత్యేక ఆకర్షణ —ఎ చంద్రశేఖర్ దూపాడు

వ్యాసాలు

రాధ ముఖ చిత్రంతో వెలువడిన పత్రిక రమణీయముగా ఉంది న్యూఢిల్లీ లేఖ వ్యాసంలో డా జయదుబాషీగారు బొంబాయిలో ఏ నిమిషానికి ఏమి జరుగుతుందో అని చక్కగా వివరించారు నేటి యువతరాన్ని సర్వనాశనము చేస్తున్న మాదక ద్రవ్యోన్మాదం ప్రాణాంతకం శీర్షిక చాల బాగుంది

—దూడం విజయ జనగామ

రచయిత్రి సమాధానం

కారణాంతరాల వలన 13 19 మార్చి 87 ఆంధ్ర సచిత్ర వారపత్రిక పుత్తరాల శీర్షికలో అమృతలూరు నుండి వచ్చిన పుత్తరం చూశాను 6 12 ఫిబ్రవరి సంచికలో నా నవల ఒకటి ఒకటీ మూడు 68వ పేజీ 4వ పేరాలో నేను ఫామిలీ ఎటీఎయన్ అని వాడినందుకు అభ్యంతరం తెల్పుతూ ఎజిప్ట్ అంటారని వ్రాశారు వారిని అడ్వాన్స్‌డ్ లెర్నర్స్ డిక్షనరీ ఆఫ్ కరెంట్ యింగ్లీష్‌గానీ లేక ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీగానీ చూడమని నా కోరిక ఎటీయియన్‌కు ఎజిప్ట్‌కు తేడా తెలుసుకోవచ్చు ఏది కరెక్టో వారు తెలుసుకుంటారు పోతే నా నవల అభిమానించి ఆదరించి పుత్తరాల ద్వారా తమ అభిప్రాయాలు తెలియ చేసిన పాఠకులకు నా కృతజ్ఞతలు

(ఎటీఎయన్ అంటే డాక్టరు- ఎజిప్ట్ అంటే ఎజిక్స్‌లో భౌతికశాస్త్రంలో నేర్పరి)

తేజోవతి గుంటూరు □

సీరియల్

ప్రత్యూష పవనాలు

-జి. భవానీ కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

నిద్రపట్టక పక్క మీద అసహనంగా కదిలింది ప్రఫుల్ల

దీరజ్ తనని మోసం చేశాడనే భావన ఆమె అణువణువునీ దహింప జేస్తోంది అప్పుడన్ని నీతులు చెప్పాడు మీ మీద నాకేం కోపం లేదన్నాడు తీరా చేసి అడ్రసు తప్పుగా ఇచ్చాడు

అతను వేసుకున్న బట్టలు నాలుగైదు రోజుల క్రితం వేసుకున్నట్టు అనిపించే పెరిగిన గడ్డం తైల సంస్కారం లేని జుట్టు అతని పేదరికాన్ని చాటి చెప్తున్నాయి ఆ వాలకం చూసి జాలిపడి తనవల్ల పొరపాటు జరిగిందనే ఫీలింగు తన మనసులో చోటు చేసుకోవడం చేతనూ ఉద్యోగం ఇప్పిస్తానయ్యా మహానుభావా అంటే పెద్ద పోజులు కొడుతున్నాడు పోనీ అతనికి ఉద్యోగం దొరికితే తనకేం? దొరక్కపోతే తనకేం? కానీ తనని మోసం చేసినందుకు ప్రతీకారం తీర్చుకోవద్దూ చాలాసేపు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి అప్పుడు నిద్రపోయింది

మరునాడు ఉదయం ఎనిమిదిన్నరకే ఒక ఫ్రెండుని కలిసి అటు నుంచి అటే కాలేజీకి వెడతానని తల్లికి చెప్పి ఎనిమిదిన్నరకే ఆటోలో బయలు దేరింది ఆ రోజు యాక్సిడెంటు అయిన పాప వేసుకున్న స్కూలు డ్రస్సు గుర్తు తెచ్చుకుంది లైట్ గ్రీన్ ఫ్రాకు వైట్ బ్లౌజు బ్లాక్ రిబ్బన్స్ బ్లాక్ షూస్ యాక్సిడెంట్ అయిన ప్రదేశానికి దగ్గరలో ఆ యూనిఫాం ఏఏ స్కూల్స్‌లో ఉందో వాకబు చేసింది ఒకే పేరుతో కే జీ అండ్ ప్రయిమరీ స్కూలు అప్పర్ ప్రైమరీ స్కూలు ఉన్నాయి ఎక్క పక్క సందుల్లో

పాప వయస్సు ఏడెనిమిది సంవత్సరాల వయస్సుకంటే ఎక్కువ ఉండదు కాబట్టి ప్రైమరీ స్కూల్లోనే ఏ సెకండ్ స్టాండర్డులోనో థర్డ్ స్టాండర్డులోనో ఉంటుంది అని ఊహించి మెల్లగా లోపలికి నడిచింది ప్రఫుల్ల

ప్రేయర్ అవుతోంది పిల్లలందరూ స్కూలు బిల్డింగు ముందున్న ఆవరణలో బారులు తీర్చి నిలబడి ముక్తకంఠంతో ప్రార్థనాగీతం ఆలపిస్తున్నారు

దూరంగా నిలబడి పిల్లల్ని పరీక్షగా చూడసాగింది అందరూ ఒకే రకం డ్రెస్సులో ఉన్నారు ఆ గుంపులో అతిపరిచితమైన పిల్లల్ని కూడా గుర్తుపట్టడం కష్టం అటువంటిది తను ఒకే ఒకసారి కాసేపు మాత్రమే చూసింది గుర్తుపట్టడం ఎలా అనుకుని ఆలోచిస్తూ కాస్త ముందుకి నడిచింది

జరిగిన కథ 2 మాలతీదేవి కొడుకు ప్రహ్లాద్ ఇంజనీరు మాలతీ ఆటో మొబైల్స్ నిర్వహణ చూసుకుంటుంటాడు కోడలు వత్సల డాక్టరు పెద్దకూతురు ప్రత్యూష చిన్న కూతురు ప్రఫుల్ల ప్రఫుల్లకు అనుకోని పరిస్థితుల్లో దీరజ్‌తో పరిచయం అవుతుంది దీరజ్ కోసం వెతుకుతూ వెళ్ళి అతనిచ్చినది తప్పు అడ్రస్ అని తెలుసుకుంటుంది ప్రహ్లాద్ స్నేహితుడు మనోజ్ నెలరోజులు ఉండేందుకు వాళ్ళ ఇంటికి వస్తాడు

ప్రార్థన ముగిసింది ఒక్కొక్క లైను కదిలి లోపలికి సాగుతోంది

అప్రయత్నంగా పాపా! అరిచింది ప్రఫుల్ల లైనులో ముందుకి వెడుతున్న పాపని చూసి

ఎవరు కావాలి? ఆ లైను పక్కగా నడుస్తూ పిల్లల్ని అదిలిస్తున్న ఆంగ్లోయిండియన్ టీచరు ఇంగ్లీషులో అడిగింది

ఈ పాపతో కొద్దిగా పనుంది మళ్ళీ ఐదు నిముషాల్లో క్లాసులోకి తీసుకొచ్చి అప్పగిస్తాను పొలైట్‌గా అడిగింది

సరే! తీసికెళ్ళి త్వరగా పంపించండి లేటయితే ఆబ్సెంట్ పడుతుంది అంటూ ఆ పాపని వదిలి మిగిలిన వారితో లోపలి కెళ్ళిపోయింది టీచరు

ప్రఫుల్ల ఆ పాప దగ్గర కెళ్ళి మోకాళ్ళ మీద కూర్చుని పాపా! నీ దెబ్బలు తగ్గిపోయాయా? నీ కోసం చాక్లెట్లు తెచ్చాను తీసుకో అంటూ హేండ్ బేగ్‌లో నుంచి చాక్లెట్లు తీసి పాప జేబులో పోసి ఒకదాని పైనున్న రేపర్ తీసి నోట్లో పెట్టింది

రెండ్రోజులు స్కూలు మానేశాను దెబ్బలు తగ్గిపోయాయిగా

ఆహా! ఇప్పుడు నువ్వేం చదువుతున్నావ్?

థర్డ్ స్టాండర్డ్

నీ పేరేంటి?

దీపిక మరి నీ పేరు?

నా పేరు తరువాత చెప్తానుగానీ నిన్ను రోజూ స్కూలుకి ఎవరు తీసుకొస్తారు?

మా డాడీ అయినా మా బాబాయ్ అయినా తీసుకొస్తారు

మరి ఇంటి కెళ్ళేటప్పుడు ఎలా వెడతావ్?

మా అమ్మ అయినా బాబాయి అయినా వస్తారు

మీ ఇల్లెక్కడ?

బోల్డు దూరం నడవాలి కాళ్ళు నెప్పులెడుతున్నాయంటే అమ్మ తిడుతుంది బాబాయి అయితే ఎంచక్కా ఎత్తుకుని తీసికెడతాడు

మీ బాబాయి ప్రఫుల్ల మాట్లాడుతూండగానే అమ్మో! మా టీచరు కర్ర తీసుకుని ఇటే వస్తోంది కొడుతుంది అంటూ ప్రఫుల్ల పిలుస్తున్నా వినిపించుకోకుండా లోపలికి పరుగెత్తింది పాప

అక్కడి నుంచీ మళ్ళీ ఆటో ఎక్కి కాలేజీకి వెళ్ళి మళ్ళీ మూడయ్యేసరికి ఆ స్కూలు దగ్గరకు చేరుకుని ఒక పక్కగా నిలబడింది

బెల్ మోగింది పిల్లలు కిలకిలలాడుతూ బయటికి వస్తున్నారు పాప బయటికి వచ్చింది

అంతవరకూ చెట్టు కింద నిలబడి ఉన్న ఒక యువతి గబగబా పాప దగ్గరకి వచ్చి పుస్తకాల సంచీ అందుకుని తన భుజాన తగిలించుకుని పాప చెయ్యి పట్టుకుని బయటికి నడుస్తోంది

వాళ్ళమ్మ కాబోలు చ! దీరజ్ వస్తాడనుకుని అనవసరంగా క్లాసు మిస్ చేసుకుని వచ్చాను ఇవాళ కాకపోతే రేపు ఎక్కడికి పోతాడు అనుకుని ఇల్లు

చేరుకుంది

మరునాడు మరి కాస్త ముందుగానే వెళ్ళింది పాప స్కూలు దగ్గరకి

పిల్లలు ఒక్కొక్కరే స్కూటర్లమీద రిక్షాలమీద వస్తున్నారు కొంత మంది చిన్న చిన్న పిల్లల్ని ఆయాలు వెంటబెట్టుకొస్తున్నారు



ప్రత్యూష పవనాలు

బెల్ అవబోయే టైముకి వచ్చింది పాప

పాప టాటా" చెప్పి లోపలికి వెళ్ళిపోయాక వెనుతిరిగిన దీరజ్, ఎదురుగా నిలబడి ఉన్న ప్రఫుల్లని చూసి శిలాప్రతిమలా నిలబడి పోయాడు

ఏం? నేనిలా వస్తానని ఊహించలేదు కదూ? వ్యంగ్యంగా అంది ప్రఫుల్ల

అయామ్‌సారీ టు డిజప్పాయింట్‌యూ అమె మాటలు వాడి బాణాల్లా గుండెల్లో దిగబడినట్లు అనిపించిందతనికి అతని గొంతులో పశ్చాత్తాపం ధ్వనిస్తోంది

సారీ అంటే మరిచిపో గలిగేంత చిన్న మోసమా మీరు చేసింది? రోషంగా అంది

ప్లీజ్! అందరూ ఇటే చూస్తున్నారు పదండి ఎటైనా వెళ్ళి మాట్లాడుకుందాం బ్రతిమాలు తున్నట్లుగా అన్నాడు

అతను ఎదురుపడితే ఏవేవో అనాలనుకున్న ప్రఫుల్ల తీరా ఆ సమయం ఎదురయ్యేసరికి మూగదానిలా మౌనం వహించింది

అతని వెనుక పార్కులోకి నడిచింది ఎండ తీక్షణత అంతకంతకు ఎక్కువవుతోంది

ఇలా మీముందు దోషిలా తలదించుకోవాల్సి వస్తుందని నిజంగా నేనూహించ లేదు మిస్


ప్రఫుల్ల తన పేరు ఛెప్పి, "ఎందుకూహించ లేదు? అంది

మీబోటి గొప్పవాళ్ళు మాబోటి వాళ్ళని కనుమరుగవగానే మరిచిపోతారని అనుభవపూర్వకంగా గ్రహించడం వల్ల

మీకు ఎదురైన ఒకళ్ళిద్దరు అటువంటి వాళ్ళు అయితే అయిఉండవచ్చు అందరూ అలాగే ఉంటారని ఎందుకను కున్నారు? రోషంగా అంది

ఉండరని ఇప్పుడే మిమ్మల్ని చూశాకే గ్రహించాను మిస్ ప్రఫుల్లా!

నావల్ల మీకు అన్యాయం జరిగిందని ఎంతో బాదపడి, మీకు ఉద్యోగం ఇప్పించి నా పొరపాటు సరిదిద్దుకోవాలని తహతహ లాడాను మా నర్సింగ్ హోమ్ మీకు తెలుసుకదా వస్తారని ఎంతో ఎదురు చూశాను వారం రోజులైనా మీరు రాకపోయేసరికి, మీరిచ్చిన అడ్రసు పట్టుకుని, మొన్న మద్యాహ్నం కాలేజీ ఎగ్గొట్టి ఆ మిట్ట మధ్యాన్నపు ఎర్రటి ఎండలో రెండు గంటల సేపు మీ ఇంటి కోసం కాళ్ళు నెప్పులు వచ్చేవరకూ తిరిగాను ధీరజ్! అప్పుడు నేనెలా ఫీలయి ఉంటానో మీరు ఊహించి ఉంటే అసలు ప్రఫుల్ల మాటలు పూర్తికాకముందే, మైగాడ్, మీరు మీరు ఈ నిర్భాగ్యుడికోసం ఎందుకంత కష్టపడ్డారు ప్రఫుల్లా? జరిగిందేదయినా అది యాక్సిడెంటల్‌గానే జరిగింది కానీ, మీరు కావాలని ఏం చెయ్యలేదు అని నాకు తెలుసు అన్నాడు ధీరజ్ గద్గదస్వరంతో



యాక్సిడెంటల్‌గానే జరిగినా నా పొరపాటు వల్ల జరిగింది అవకాశం ఉంది కనుక ఆ పొరపాటుని సరిదిద్దుకోవాలను కున్నాను జరిగినదంతా మా అన్నయ్యతో చెప్తే మీకొస్తే ఎదో ఉద్యోగం ఇప్పిస్తానన్నాడు మీ కోసం చూస్తే మీరు అసలు అడ్రసే లేకుండా నా కళ్ళు కప్పి మాయమైపోయారు

జరిగిన దానికి నేను చాలా బాదపడు తున్నాను ప్రఫుల్లగారూ! నేను బాదపడినంత మాత్రాన నా కోసం మీరు పడిన శ్రమ మరిచిపోతారని ఊహిస్తే నా అంత కృతఘ్నుడు మరొకడుండడు జీవితంలో నేనూహించని మలుపు ఇది మీకు ఏవిదంగా కృతజ్ఞతలు చెప్పుకోవాలో నా కర్థం కావడం లేదు

అతనలా మాట్లాడుతూంటే ప్రఫుల్ల మనసులో అంతవరకూ అతని పట్ల ఉన్న కోపం మంచులా కరిగి పోయింది అసలతను తనని మోసం చేశాడన్న విషయమే పూర్తిగా మరచిపోయింది

అతని సమక్షంలో అదొ కరకమైన వివశత్వంతో ఆమె మనశ్శరీరాలు చిత్రంగా స్పందించ సాగాయి అతని చూపులు మత్తు మందు జల్లినట్లు నిలువెల్లా పులకింప జేస్తున్నాయి

ప్రఫుల్లా! నా కోసం మీరెందుకంత శ్రమ తీసుకున్నారు? అతను రెట్టించేసరికి తనని ఎక్కడికి లాక్కుపోతున్నాడో అర్థమై ఇందాకే చెప్పానుగా! మనం వచ్చి చాలా సేపైంది ఇంక వెడదామా? మరో మాటకి అవకాశం లేకుండా లేచి నిల్చుని చీరకంటిన దుమ్ము దులుపుకుని కుచ్చెళ్ళు సరిచేసుకుంది ప్రఫుల్ల

మీ అడ్రసు ఇవ్వండి ప్రఫుల్లా వచ్చి మీ అన్నయ్య గారిని కలుస్తాను అన్నాడు ధీరజ్

ఈ మాట లెంతవరకూ నమ్మొచ్చు తల తిప్పి ఓరగా అతని వైపు చూసింది

నా అదృష్టం మీద నాకు నమ్మకం లేకపోయినా మీమీద ఏర్పడిన పూర్తి నమ్మకంతో మిమ్మల్ని బాధ పెట్టకుండా ఉండడం కోసమైనా కలుస్తాను దృఢంగా ఉంది అతని గొంతు

హేండ్‌బేగ్‌లో నుంచి అన్నగారి విజిటింగ్ కార్డు తీసి ఇస్తూ బెస్టాఫ్‌లక్ అంది

ఆ కార్డు అందుకుని జేబులో పెట్టుకుంటూ థాంక్యూ మిస్ ప్రఫుల్లా!! హఠాత్తుగా- అనుకోకుండా ఒక దేవత ప్రత్యక్షమై, అపురూపమైన వరాల్ని ప్రసాదించిన ఈ రోజుని ఈ జన్మకే కాదు- జన్మ జన్మలకీ మరచిపోలేను అంటున్న అతని కళ్ళల్లో నీటి పొర కమ్మింది

అతని గొంతులోని మార్దవానికి ఉక్కిరిబిక్కిరి అయిందొక క్షణం అంతే మరుక్షణంలోనే తేరుకుని, ఈ రోజుని మరచిపోరుగానీ, నన్ను మరచి పోతారన్నమాట మెత్తగానవ్వింది

దెబ్బతిన్న పక్షిలా దీనాతిదీనంగా చూశాడు

అలా ఎందుకన్నానా అని తనలో తనే బాధపడింది ప్రఫుల్ల

మిస్ ప్రఫుల్లా! వరాలిచ్చిన దేవతని మరిచిపోయేంత దుర్మార్గుణ్ణి కాను బాధగా ధ్వనించిందతని గొంతు

సారీ! సరదాకన్నాను పదండి అంటూ ముందుకి నడిచింది

మన పరిచయానికి గుర్తుగా మొన్న మీరు హోటల్‌కి తీసికెడితే, నేనీరోజు పైసా ఖర్చు పెట్టనవసరంలేని పార్కుకి తీసుకొచ్చాను చూశారా మనిద్దరికీ ఎంత తేడా ఉందో అన్నాడు ధీరజ్

బలేవారే! దానికీ దీనికీ సంబంధం ఏమిటి? ఓ కె! ఇప్పుడు మీరు నాకు పార్టీ ఇవ్వబోతున్నారు దీని తాలూకు బిల్లు మీకు ఉద్యోగం వచ్చాక వడ్డీతో సహా నాకు చెల్లించాల్సి ఉంటుందన్న మాట అంటూ ఒక పెద్ద హోటల్లోకి దారితీసింది ప్రఫుల్ల

అతను గిల్టీగా ఫీలవుతున్నాడని గ్రహించి తన కాలేజీ కబుర్లు జోక్సు చెప్పి నవ్వించింది

టిఫిను తిని కాఫీ తాగాక, బిల్లు చెల్లించి బయట పడ్డారు

ఓ కె మిస్టర్ ధీరజ్! కాలేజీకి వెళ్ళి మధ్యాహ్నం క్లాసులకి అయినా అటెండ్ అవ్వకపోతే గొడవైపోతుంది అంటూ ఖాళీ ఆటో ఆపి ఎక్కి కూర్చుంది

ధీరజ్ నోట మాటరాక రెండు చేతులు జోడించి నమస్కరించాడు

అతని కళ్ళల్లో నీటిపొర తళుక్కుమనడం ప్రఫుల్ల దృష్టిని దాటిపోలేదు

★ ★ ★ ★ ★

1985 సం.లో 20%, 1986 సం.లో 25% లాభాలను పంచడమేగాక, అమ్మకాలలోను, లాభార్జనలోను, నూతన ప్రమాణాలను సృష్టించిన, భారత దేశములోనే సాటిలేని మేటి అనిపించుకున్న మిని సిమెంటు కంపెనీ నాగార్జున సిమెంట్స్.

నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీసు : 1-1-300/బి, మొదటి అంతస్తు, అశోకనగర్, హైదరాబాదు-500020, ఫోన్ : 61006, 67481, 67482

ఈ క్రింది ప్రకటించిన ఫిక్సెడ్ డిపాజిట్ల పథకముల కొరకు వాటాదార్లనుంచి, మరియు ప్రజల నుంచి దరఖాస్తులను ఆహ్వానించుచున్నది

కాలం	కనీస మొత్తం డిపాజిట్	క్యుములేటివ్ డిపాజిట్				నాన్ క్యుములేటివ్ డిపాజిట్	
		ప్రజలు		వాటాదార్లు ఉద్యోగులు మరియు చారిటబుల్ ట్రస్టులు		ప్రజలు	వాటాదార్లు ఉద్యోగులు మరియు చారిటబుల్ ట్రస్టులు
		మెచ్యూరిటీ తర్వాత వడ్డీతో తిరిగి చెల్లించే మొత్తం (ఆదాయం పన్ను మినహాయింపునకు లోబడి) (రూపాయలలో)	ఆదాయం %	మెచ్యూరిటీ తర్వాత వడ్డీతో తిరిగి చెల్లించే మొత్తం (ఆదాయం పన్ను మినహాయింపునకు లోబడి) (రూపాయలలో)	ఆదాయం %	వడ్డీ రేటు (అర్ధ సంవత్సర వారీగా చెల్లించేది) %	వడ్డీ రేటు (అర్ధ సంవత్సర వారీగా చెల్లించేది) %
1 సంవత్సరం	5000	5738	14 76	5775	15 50	14 0	14 5
2 సంవత్సరాలు	3000	3989	16 50	4042	17 37	14 5	15 0
3 సంవత్సరాలు	3000	4666	18 51	4692	18 80	15 0	15 0

ఒకే ధరావతు రూ 50,000/-లు, అంతకు పైన గల మొత్తానికి వడ్డీ నెల నెలా 15% చొప్పున డిమాండ్ డ్రాఫ్ట్/చెక్కు రూపంలో చెల్లించబడును లేదా నెలవారీ ప్రాతిపదికమీద లెక్కకట్టబడును (డిపాజిటర్లు కోరిన విధంగా ఎలాగైతే అలాగ) పైపేర్కొన్న పథకాలలో అదనపు డిపాజిట్లను రూ 1000/-ల గుణకాలలో స్వీకరించబడును

విశిష్టతలు :

* బయటి చెక్కులు/డ్రాఫ్టులు సమానంగా అంగీకరించబడును వడ్డీ వసూలైన తేదీ నుంచి చెల్లించబడును.
* నిబంధనల ప్రకారం గడువుకు ముందే డిపాజిట్లు తీసుకోడానికి అనుమతించబడును
* ఆర్థిక సంవత్సరం కాలంలో చెల్లించతగు వడ్డీ రూ. 2500/-ల వరకు వున్నట్లయితే మూలంలో పన్ను మినహాయింపు వుండదు
* రూ 50,000/-లు, అంతకు మించిన ధరావతులకు నెలా నెలా వడ్డీ పథకం
* గ్రూపు కంపెనీ వాటాలు/డిబెంచర్లు, ప్రిఫరెన్షియల్ కేటాయింపు లాంఛనాలకు లోబడి వుండును

ధరఖాస్తు చేసే విధానం :

* ధరఖాస్తు ఫారములు కంపెనీ రిజిష్టర్డు ఆఫీసునుంచి గాని లేదా రీజినల్ ఆఫీసు, 27-14-55, రాజగోపాలాచారి వీధి, రాఘవయ్య పార్కు ఎదుట, విజయవాడ-520002 నుంచి గాని లేదా పేరొందిన మేనేజర్లు/బ్రోకర్ల నుంచి పొందవచ్చును
* అవసరమైన చెల్లింపుతో పాటు ధరఖాస్తు ఫారములను కంపెనీ రిజిష్టరుడు ఆఫీసుకు పంపించవలయును
* చెక్కులు/బ్యాంకు డ్రాఫ్టులు 'నాగార్జున సిమెంట్సు లిమిటెడ్ ఎఫ్ డి ఎ/సి' పేర తీయవలెను అవి క్రాసుడు ఎకౌంటు పేయి మాత్రమే అయి ఉండాలి
* ఈ ప్రకటనకు సంబంధించిన పూర్తి టెక్స్టును 12 3 87 తేదీన హిందు మరియు ఈనాడు పత్రికలలో ప్రకటించడమైనది

ప్రత్యూష పవనాలు


చేతులు తలక్రింద పెట్టుకుని గడ్డిలో వెల్లకిలా పడుకుని వినీలాకాశం వైపు చూస్తున్నాడు దీరజ్

అతనికి కొద్ది దూరంలో కూర్చుని లేత లేత గడ్డిపరకల్ని తెంపి మునిపంట కొరుకుతూ దీరజ్ ముఖాన్ని దీక్షగా చూస్తోంది ప్రఫుల్ల

చిన్నతనంలోనే అమ్మ చదువు పూర్తి అవకముందే నాన్న ఇద్దరూ కాలం చేశారు పెద్దన్నయ్య ఇల్లరికపు టల్లుడు ఎప్పుడోగానీ వాడికి మేము గుర్తురాము రానివ్వదు మా వదినగారు అక్కయ్య లిద్దరికీ మా చిన్నన్నయ్యే పెళ్ళిళ్ళు చేసి, ఎన్నో కష్టాలుపడి నాకు చదువు చెప్పించాడు మా చిన్న వదిన దేవత నన్ను తన కన్న బిడ్డలా చూస్తుంది తను తినీ తినకా నా కడుపు నింపుతుంది అన్నయ్య గుమాస్తాగా గొడ్డుచాకరీ చేసి సంపాదిస్తున్నా ఇల్లు గడవడం కష్టంగానే ఉంటోంది దానికతోడు అక్క లిద్దరూ పురుళ్ళూ పుణ్యాలూ అంటూ వస్తూ పోతూంటారు పెద్దన్నయ్య అంటే బార్యని అడ్డుపెట్టుకుని బాద్యతల నుంచి తప్పించుకున్నాడు గానీ చిన్నన్నయ్య అయితే అందరూ మనవాళ్ళే అనుకునే స్వబావం కలవాడు కావడంతో ఎవరినీ కాదనలేడు

డిగ్రీ పూర్తి చేశాను కదా ఇంక ఏదైనా ఉద్యోగం సంపాదించుకుని అన్నయ్యకి చేదోడువాదోడుగా ఉండవచ్చునని అనుకున్నాను నేను పడిన ఆనందం అనతికాలంలోనే హరించుకు పోయింది కనపడిన ప్రతి ఆఫీసుకు వెళ్ళాను అడ్డమైన ప్రతి వెదవకీ సలాములు కొట్టాను ఉత్తర దక్షిణాలు లేనిదే ఏ పనీ దొరకదని తెలిసిపోయింది ఉత్తరాలు సంపాదించ గలిగేంత పలుకుబడీ లేదు దక్షిణలు సమర్పించగల స్తోమతా లేదు అన్నయ్య వదిన ఏనాడూ పల్లెత్తు మాట అనలేదు కానీ నాకే చిన్నతనంగా అనిపించ సాగింది అంత చదువుకునీ కూడా ఏమీ చేతకానివాడిలా కూర్చుని తినడానికి ఒక పెద్ద మనిషి రెండు వేలు లంచం ఇవ్వగలిగితే తను పనిచేసే ఆఫీసులో క్లర్కు పోస్టు నాకు ఇప్పిస్తానన్నాడు

మళ్ళీ నాలో ఆశ చిగురించింది కానీ రెండు వేలు ఎక్కడ నుంచి తేను? చిన్నతనంగా– సిగ్గుగా అనిపించినా రెండో రోజున ఆ విషయం అన్నయ్య చెవిన వేశాను పెద్దన్నయ్యకి ఉత్తరం రాస్తానని చెప్పాను ప్రయోజనం ఉండదని ముందే ఊహించిన అన్నయ్య నన్ను వారించి మరో మార్గంలేక నూటికి పది రూపాయలు వడ్డీ చొప్పున రెండువేలు అప్పుతెచ్చి నాకు ఇచ్చాడు నాకు ఉద్యోగం వచ్చినట్టే అని సంతోషపడి పోయాను ఆఘమేఘాలమీద పరుగెత్తుకుంటూ వెళ్ళి రెండు వేలూ ఆ పెద్ద మనిషి చేతిలో పోశాను రెండు రోజుల్లో అపాయింటుమెంటు ఆర్డరు ఇంటికి వస్తుందని చెప్పాడు పిచ్చిగా నమ్మాను రెండు రోజులు క్షణం ఒక యుగంలా ఎదురు చూశాను అలా వారం పది రోజులు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశాను ప్రయోజనం శూన్యం ఆ



పెద్దమనిషిని కలుద్దామని వెళ్ళాను శెలవులో ఉన్నాడని చెప్పారు ఇంటి అడ్రసు తెలియదు ఆ ఆఫీసులో ఉన్న ఒక్క ఖాళీలో ఒకలేడీని అపాయింట్ చేసినట్లు తెలిసి నా నవనాడుల్లూ కృంగిపోయాయి అతని కోసం ఆ ఆఫీసు చుట్టూ కాళ్ళరిగేలా తిరిగాను అతనా ఉద్యోగమే వదిలిపెట్టి మరో చోట ఏదో మంచి ఉద్యోగం వస్తే వెళ్ళిపోయాడని చెప్పారు అన్నయ్యకి నా ముఖం చూపించడానికే సిగ్గనిపించింది రెండు వేలు అప్పు నెల నెలా వడ్డీ అనుక్షణం నా కళ్ళముందు నిలిచి నన్ను పరిహసిస్తున్నట్లు అనిపించసాగింది

ఏదైనా పని దొరికితేగానీ ఇంటికి వెళ్ళకూడదనుకున్నాను ఏ కూలి పని అయినాసరే చేసి ఆ అప్పు తీర్చేసి అన్నయ్య బారాన్ని కాస్త అయినా తగ్గించాలనే పట్టుదలతో రాత్రింబవళ్ళు తిరిగాను ఏ పనీ దొరకలేదు

ఈ మనుషులమీద సమాజంమీద చెప్పలేనంత కసి 'చదువుకోవడానికి పాఠశాలలు కళాశాలలూ నెలకొల్పడమే తప్ప చదువుకుని వచ్చినవారికి తగిన ఉద్యోగావకాశాలు కల్పించలేని ఈ ప్రభుత్వం మీద కక్ష తీర్చుకోవాలనిపించింది అదేసమయంలో నాలాగే నిరుద్యోగులైన కొందరు యువకులు సంఘ విద్రోహ శక్తులుగా మారి దొంగతనాలు దోపిడీలు హత్యలుచేస్తూ తామేదో దేశాన్ని, సమాజాన్ని ఉద్ధరిస్తున్నాం అని గొప్పలు చెప్పుకుంటూ నన్నుకూడా తమతో చేతులుకలపమని బాగా వత్తిడిచేశారు ఈ సమాజంమీద,ప్రభుత్వంమీద కోపంతో తామేం చేస్తున్నారో కూడా ఆలోచించుకోకుండా అతి ప్రమాదకరమైన మార్గంలో ప్రయాణిస్తున్నవారిపట్ల నాకు చెప్పలేనంత జాలి కల్గింది ఎంత చెప్పినా చెవిటివాడిముందు శంఖం ఊదినట్లేనని తెలిసినా ఊరుకోలేక నాకు తెలిసిన నీతులు చెప్పాను నన్నో వెర్రివాడిగా జమచేసి హేళనగా నవ్వుకుంటూ వెళ్ళిపోయారు

వారి నవ్వు నన్ను వెక్కిరించినట్లు అనిపించింది ఒకరు నాకు ఉద్యోగం యిచ్చేదేమిటి? పని ఇప్పించేదేమిటి? నాకు నేనే పని కల్పించుకుంటాను అనుకుని ఒక రిక్షా అతనితో స్నేహం చేసి, అతనికి రిక్షా అద్దెకిచ్చే అతనితో పరిచయం చేసుకుని అతన్ని బ్రతిమాలి ఒక రిక్షా అద్దెకి తీసుకుని తొక్కడం మొదలుపెట్టాను కానీ రెండో రోజునే ఆ పనికి స్వస్తి చెప్పవలసి వచ్చింది నేను ఇంటికి రాకపోవడంతో అన్నయ్య కంగారు పడి పోలీసు రిపోర్టు ఇచ్చాడట నన్ను పోలీసులు పట్టుకుని స్టేషనుకి తీసికెళ్ళి అన్నయ్యకి కబురుచేసి నన్ను అప్పగించారు సూటిగా అన్నయ్య ముఖంలోకి చూడలేక తలదించుకున్నాను

ఇంటికి వెళ్ళాక అన్నయ్య, వదిన కూడా కళ్ళనీళ్ళు పెట్టుకుని బాదపడ్డారు డబ్బు అనవసరంగా వృధా అయినందుకు కాదు, నేను తమని తప్పించుకు తిరగాలని ఇంటికి రావడం మానేసినందుకు ఉద్యోగం దొరికినప్పుడే దొరుకుతుందని, ఆ కారణంగా ఇల్లు వదిలిపోవద్దని ఉన్నదాంట్లోనే అందరూ తలో యింతా తిందామని వదిన తనమీద ఒట్టుపెట్టుకుంది తల్లిలా ఆదరిస్తున్న వదిన మాటకి కట్టుబడి ఉండక తప్పలేదు మళ్ళీ ఉద్యోగం కోసం ఎక్కే గుమ్మం, దిగేగుమ్మం నలుగురి పిల్లలకి ట్యూషన్లు చెప్పి, రెండు దుకాణాల్లో పద్దులు రాసి, నా అప్లికేషన్ ఖర్చులకి కూడా పూర్తిగా అన్నయ్యమీద ఆధారపడకుండా ఏదో చావకుండా బ్రతక్కుండా రోజులు నెట్టుకొస్తున్నాను డబ్బు సహాయం చెయ్యకపోయినా ఉద్యోగం ఇప్పించకపోయినా ఏదైనా లోను తీసుకుని 'స్వంతంగా బిజినెస్ పెట్టుకోవడానికి ఏ పెద్దమనిషి అయినా హామీ ఇస్తాడేమోనని ప్రయత్నించాను కానీ నేను ఆ అప్పు తీర్చనేమో, తన నెత్తిన పడుతుందేమోనని ఎవరికివారికే బయం దానితో ఎవరూ ముందుకి రాలేదు దానితో నేను, నా ఉద్యోగాన్వేషణా అలా మిగిలిపోయాము అటువంటి దిక్కుతోచని పరిస్థితిలోనే దేవతలా మీరు ప్రత్యక్షం అయ్యారు జరిగిన అనుబవాలవల్ల మిమ్మల్ని నమ్మలేక, బురదనీరు చిమ్మి ఉద్యోగం వచ్చే అవకాశాన్ని పోగొట్టారన్న కోపంతో మీకు తప్పుడు అడ్రసు యిచ్చాను మిస్ ప్రఫుల్లా! మా దీపు స్కూలుదగ్గర మీరు కనుక ఎదురుపడకపోయివుంటే నమ్మించి నాకు ద్రోహంచేసినవాళ్ళలాంటివారే మీరూ అనుకుని ఉండేవాడిని కానీ కానీ అందరూ మోసగాళ్ళే ఉండరని నిరూపిస్తూ మీరు నా నమ్మకాన్ని వమ్ముచేశారు మీరిచ్చిన విజిటింగ్‌కార్డు తీసికెళ్ళి మీ అన్నయ్యగారిని కలిశాను నేను ఫలానా అని చెప్పగానే ఆదరంగా ఆహ్వానించారు మీవల్ల జరిగిన చిన్నపొరపాటుకి అంత పెద్దమనిషి–ఆయన సారీ చెప్పేసరికి నిజంగా నాకు

చాలా సిగ్గనిపించింది మిస్ ప్రఫుల్లా! నాగురించి ఎమీ తెలుసుకొకుండానే-నా వివరాలేవీ అడక్కుండానే మీ ఆటో మొబైల్స్ సికింద్రాబాదు బ్రాంచిలో ఉద్యోగం ఇస్తున్నట్టు చెప్పి అప్పటికప్పుడు తను స్వయంగా స్కూటరుమీద అక్కడికి తీసికెళ్ళి నేను చెయ్యాల్సిన పని వివరంగా చెప్పారు రిజిష్టరులో సంతకం చేస్తున్నప్పుడు, పని ప్రారంబిస్తున్నప్పుడు నేను మిమ్మల్నే తలుచుకున్నానంటే బహుశా మీరు నమ్మకపోవచ్చు కానీ అది నిజం అన్నాడు దీరజ్

బొమ్మలా అతను చెప్పేదంతా వింటూ కూర్చున్న ప్రఫుల్ల చివరి మాటలు విని గబుక్కున తల తిప్పి అతని వైపు చూసింది గుండె తీవ్రంగా స్పందించ సాగింది పెదవులు సన్నగా కంపించాయి

అదే సమయంలో చాలా సేపటి నుంచి కదలకుండా అలా పడు కుని ఉండడం వల్ల ఒళ్ళు తిమ్మిరెక్కినట్టు అనిపించగా లేచి ఆమెకి అబిముఖంగా కూర్చుని ఒళ్ళు విరుచుకుంటూ ఆమె చూపు తన శరీరంలోని అణువణువునీ గుచ్చుతున్నట్టు అనిపించగా కలవరపడ్డాడు ధీరజ్

గొంతు విప్పి మాట్లాడబోయి ఎవరో తన నోరు నొక్కేసినట్టు టక్కున ఆపేశాడు

ఇద్దరి చూపులు విడదీయరానంతగా పెనవేసుకు పోయాయి

మైమరచిపోయినట్టు ఒకరి మొహంలోకి ఒకరు చూస్తూ కూర్చుని ఉన్న ఆ

అవును మరి ఉద్యోగం ఇప్పించి పుణ్యం కట్టుకున్న దేవతకి ఏమీ ఇచ్చుకోలేని పేదవాడిని కనీసం కృతజ్ఞతలు అయినా చెప్పుకోవడం నా కనీస దర్మం కదా! అందుకే రమ్మన్నాను


ఏదో అనబోయి చప్పున ఆగిపోయి, ఇప్పటికి సహస్రనామాలు చదివినట్టు థాంక్స్ చెప్పడం అయిపోయింది ఇక చాల్లెండి, విని హరాయించుకునే ఓపిక నాకు లేదు ఇంక వెడదామా? అంటూనే అతని సమాదానం కోసం ఎదురు చూడకుండా లేచింది ప్రఫుల్ల

అతనూ లేచి, ఆమె వెనుకే నడుస్తూ మీ గురించి చెప్పాను మా వదిన మిమ్మల్ని ఒకసారి ఇంటికి తీసుకు రమ్మంది అన్నాడు

చెప్పకపోయారా, మనం అంటే పేదవాళ్ళంగానీ ఆవిడ ఆకాశం మీద నుంచి దిగివచ్చిన దేవత ఆ దేవతని దర్శించుకోవడానికి మనం వెళ్ళాల్సిందేగానీ, ఆవిడగారు మనబోటి పేద వాళ్ళింటికి రాదు అని, ఆమె గొంతులోని సీరియస్‌నెస్‌కి విచలితుడయ్యాడు దీరజ్

నేనన్నమాటల్లో పొరపాటు ఏముందా? అని తనలో తనే తర్కించుకున్నాక తమని తక్కువ చేసుకుని ఆమెని పొగడడమే ఆమె కోపానికి కారణం అని గ్రహించుకుని, అయామ్‌సారీ ప్రఫుల్లా! మీకింత కోపం వస్తుందనుకుంటే అలా మాట్లాడేవాడిని కాదు అన్నాడు, లోగొంతుతో

గడుసులోకం —బాబు



ఇరువురూ, ఆటలు ఆడుకుంటున్న పిల్లలు గోలగోలగా అరవడంతో ఉలిక్కిపడ్డారు

చప్పున కళ్ళు దించుకుని, అదురుతున్న పెదవిని పళ్ళమధ్య నొక్కిపట్టింది

మరుక్షణంలోనే మామూలుగా అయిపోయింది ప్రఫుల్ల గట్టిగా ఊపిరి పీల్చుకుని వదిలిపెట్టి అరుస్తూ ఉత్సాహంగా పరుగులు పెడుతున్న పిల్లల వైపు చూస్తూ, ధీరజ్! ఇన్ని చేదు అనుబవాలని రుచి చూసిన మీరు నా గురించి అలా ఆలోచించడంలో తప్పేమీ లేదు కానీ, నాకు తప్పుడు అడ్రసు ఇవ్వడం మాత్రం ప్రఫుల్ల మాట పూర్తి కాకముందే అవును చాలా పెద్ద పొరపాటే బుద్ధిగా ఒప్పేసుకున్నాడు

అతని కళ్ళు ఇంకా ఆమెను విడిచి రావడానికి ఇచ్ఛగించడం లేదు అయినా సబ్యతకోసం తల పక్కకి తిప్పుకున్నాడు దీరజ్, తప్పనిసరి అన్నట్టు

అతను అలా బుద్ధిగా తన తప్పు ఒప్పేసుకునేసరికి ఇంకేమనాలో తోచలేదు ప్రఫుల్లకి

అతనికి తనపట్ల ఉన్న అబిమానానికి సంతోషంగా కూడా అనిపించింది

ఈ విషయం చెప్పడానికేనా నిన్న కాలేజీ దగ్గర మాటు వేసి ఇలా పార్కుకి రమ్మన్నారు? నవ్వుతూ అంది

లేకపోతే ఏమిటండి స్నేహంలో పేద గొప్ప తారతమ్యాలు ఉంటాయని అనుకోడానికే నాకు చాలా బాదగా ఉంటుంది

మీరన్నది ముమ్మాటికీ నిజమే కానీ, ఈ సంతోష సమయంలో నేనేం మాట్లాడుతున్నానో నాకే తెలియడం లేదు కాబట్టి, ఈ చిన్న తప్పుకి ఈ దీనుణ్ని క్షమించేసి చిరునవ్వుతో అనుగ్రహించాలి అన్నాడు ఆమె ముందు అడ్డంగా నిలబడి

'ఇంకోసారి అలా మాట్లాడనంటేనే?' అంది బెదిరింపుగా

మళ్ళీ ఇంకోసారి మీకు కోపం తెప్పించేంత కసాయితనం నాలో ఉందనే అనుకుంటున్నారా?

అతనలా అడిగేసరికి ఏమో? మీ మగాళ్ళని నమ్మమని ఎవరు చెప్పారు? ఓడెక్కేదాకా ఓడ మల్లయ్య ఓడ దిగాక బోడిమల్లయ్య అన్నట్టు ప్రవర్తిస్తారు కాబట్టి మగాళ్ళెవరినీ చచ్చినా నమ్మకే తల్లీ అని మా అమ్మ రోజూ హెచ్చరిస్తూ ఉంటుంది అంచేత అతని ముఖం చూస, అహహ! ప్రత్యేకంగా మీ గురించి కాదు నేను చెప్పేది ఒకే ఇప్పటికి క్షమించేస్తున్నాను మరోసారి ఇలా జరిగితే మాత్రం అంటూ నవ్వేసింది ప్రఫుల్ల ఇంటిదారి పట్టారిద్దరూ

(ఇంకావుంది)

పాఠకుల శీర్షిక

గర్భస్థశిశువు చెప్పిన కథలు

అందవిహీనత్వంపాపంకాదు!

సిద్ధార్థకి చాలా ఆనందంగా ఉంది రెక్కలు కట్టుకొని గగనవీథుల్లో ఎగరాలని ఉంది ఇన్నాళ్ళూ తను కన్న కలలు గాజుమేడలు కావనీ, అవిపండే తరుణం వచ్చిందనీ పులకించి పోతున్నాడు ఇన్నాళ్ళకి– ఇన్నేళ్ళకి తన జీవితం సార్థకం కాబోతోంది నిస్సార మైన తన జీవితంలో చంద్రజ్యోత్స్నలు కురవబోతున్నాయి నిస్తేజమైన తన బ్రతుకులో నూతనశకం ,ఆరంభం కాబోతోంది అనుకొంటూ మధురా స్వీట్సు రెండు కేజీలు కొన్నాడు దండిగా చాక్లెట్లు కొనేశాడు అందరికీ సంతోషంగా ఆ వార్త చెబుతూ, వాళ్ల నోటిని తీపిచేస్తున్నాడు అబ్బో! సిద్ధార్థ తండ్రి కాబోతున్నాడన్నమాట అని వాళ్ళంటుంటే, ఆ మాటల్లోని వ్యంగ్యాన్ని ఎగతాళినీ పట్టించుకొనే స్థితిలో లేడు సిద్ధార్థ ప్రపంచాధినేత అయినట్లు సంబర పడిపోతున్నాడు పిచ్చి ఆవేశంలో రంగు రంగుల బుల్లి బుల్లి స్వెట్టర్స్ కొనేశాడు తన ఆనందాన్ని కాదంబరితో పంచుకోవా లనుకొన్న సిద్ధార్థ ఆమె మాటలకు బాణం దెబ్బతిన్న లేడిపిల్లలా విల విల్లాడిపోయాడు

మీలాగే కర్రిభూతాలు పుట్టు కొస్తారేమో! ఆ వికారస్వరూపాలను నేను పాలిచ్చి పెంచాలా? నాకు పెళ్ళికాక ముందు అందమైన భర్తను పొందాలనీ, ముత్యాల్లాంటి పిల్లలను కనాలనీ నేపథ్య తాపత్రయం అంతింత కాదు మిమ్మల్ని పెళ్ళి చేసుకోవడమే నాకో శాపం అప్పుడే ముత్యాల్లాంటి పిల్లల్ని ఊహించుకోవడం మానేశాను ఇప్పుడు నేను పిల్లల్ని చస్తే కనను పాపం అందమైన పిల్లలు పుడతారని కలలు కంటున్నారేమో! మీలాగే నిశాచరులు పుట్టుకొస్తారు ఆడపిల్లయితే దానికి పెళ్ళి చేయలేం! మగపిల్లాడు పుడితే ఇదుగో ఇప్పుడు నేనేడుస్తున్నానుగా! అలాగే మరో నిర్భాగ్యురాలు ఏడవ్వాల్సి వస్తుంది అందుకని నేను అబార్షన్ చేయించు కొంటాను

కాదంబరీ ఆవేదనగా పిలిచాడు సిద్ధార్థ అతని కళ్ళనుండి అశ్రువులు రాలిపడ్డాయి చలిజ్వరం వచ్చిన వాడిలా వణికి పోతున్నాడు 'కాదంబరీ– ఇంతకాలం నువ్వు నన్నింత అసహ్యించుకొన్నా భరించిందెందుకో తెలుసా? అందమైన పిల్లలకోసం! నిన్ను పెళ్ళి చేసుకొంది కూడా అందుకే నాకు చిన్నప్పటినుండి అందంలేని వాడినని తిట్లూ, అవహేళనలూ తప్ప అనురాగం, ఆప్యాయాలూ ఎన్నడూ అనుభవానికి రాలేదు

వాటికోసం ఎంతగా పరితపించే వాడినో నీకు తెలీదు చివరికి మా అమ్మకూడా నన్ను దూరంగా ఉంచేది 'తులసివనంలో గంజాయి మొక్కలా వీడు పుట్టుకొచ్చాడమ్మా ఈ పిశాచపు వెధవను భరించలేకపోతున్నాం అటు ఆయనవైపు నుండీ ఇటు మావైపు నుండీ ఎవరూ ఇలాంటి మొహాల్లేరు అంటూ నా మనసును గాయపరిచేది తమ్ముళ్ళూ, అక్కయ్యలూ కూడా దగ్గర చేర్చేవారుకారు స్కూల్లో, కాలేజిలో సైతం నల్లపిల్లవాడు ది మాన్స్టర్ అనే బిరుదులు పొందాను చాలామంది ఆడపిల్లలు నన్ను ఏవగింపుగా చూసే వారు బాధను, మాటల్లో చెప్పలేను కాదంబరీ అప్పటినుండీ నాలో అందమైన పిల్లల్ని కనాలన్న కాంక్ష బయలుదేరింది ఎవరైనా ముద్దులొలికే పిల్లల్ని నేను ముద్దాడబోతుంటే వాళ్ళ తల్లులు దిష్టి పెట్టాడు కోతివెధవ అనీ భూచాడమ్మా అనీ నా వెనక అనుకొనేవారు ఆ ఆశ తీర్చుకోవ డానికే అందమైన నిన్ను చేసుకొన్నాను కాదంబరీ నా ఆశల్ని నిర్దాక్షిణ్యంగా నలిపేయకు ఆడపిల్లలా ఏడుస్తున్న సిద్ధార్థను ఏవగింపుగా చూస్తూ వెళ్ళిపోయిందామె

ఆ వెళ్ళడం వెళ్ళడం సరాసరి డాక్టర్ చంద్రలేఖ దగ్గరికి వెళ్ళింది తనకి అబార్షన్ చేయమంది డాక్టర్ చంద్రలేఖ కాదంబరి కథ మొత్తం తెల్సుకొని భారంగా నిట్టూర్చింది

"చూడమ్మా మాతృత్వం ఒక తీయటి వరం! ఆ విషయం నీకు నేను చెప్పాల్సిన అవసరంలేదు కేవలం అందంలేని పిల్లలు పుడ్తారన్న సందేహంతో స్త్రీజన్మకే పరమార్థమైన మాతృత్వాన్ని కాలదన్నుకొంటావా ఒద్దమ్మా! బాగా ఆలోచించు అన్నది చంద్రలేఖ తన అనుభవాన్ని, మానవత్వాన్ని కలిపిన సౌమ్యమైన కంఠంతో!

మీకేం మీరెన్నయినా చెబుతారు. మీ అబ్బాయిలెలా ఉంటారో నేను చూశాను అందంగా, ఆరోగ్యంగా, చైతన్య వంతుల్లా ఉండే వాళ్ళకి తల్లినని చెప్పుకోను మీరు గర్విస్తారు నాకలాంటి పిల్లలు పుట్టరుగా! ఈ మాతృత్వం నాకు శాపం అంది కాదంబరి ఆమె మూర్ఖత్వానికి నవ్వాలో, ఏడవాలో అర్థంకాలేదు చంద్రలేఖకు

చూడండీ! అందం లేకుంటే జీవితం వ్యర్థమనుకుంటున్నారల్లే ఉంది మా బాబులు అందంగా ఉన్నారన్న మాటేగానీ వాళ్ళమనసులు చాలా అందవిహీనమైనవి ఇద్దరూ ఆడపిల్లల్ని మోసం చేయడమే వృత్తిగా పెట్టుకొన్నారు అలాంటి కొడుకులకు తల్లినని చెప్పుకోను నేను సిగ్గుపడుతున్నాను ఇకపోతే పిల్లలు మీ వారిలానే పుడ్తారని ఎందుకను కోవాలి? మీలాగా పుట్టొచ్చుగా! ఎలా పుట్టినా పిల్లలు పిల్లలే!

నేను అమెరికాలో ఉన్నప్పుడు ఎందరో ముసలి తలి తండ్రులను



చూశాను వాళ్ళు పిల్లల్ని పదహారు పదిహేడేళ్ళకే వదిలేస్తే, ఇపుడు ఈ వృద్ధాప్యంలో ఏ ఆప్యాయతా లేకుండా ఓల్డ్ కేర్ సెంటర్స్ పడి బాదపడు తుంటారు మనదేశంలో అందరూ తలితండ్రులను వృద్ధాప్యంలో ఆదరిస్తున్నారని అనను కానీ అన్నీ అయిపోయిన అవసానదశలో మనకు ఆర్తిని పంచేది వాళ్ళే! ఇంత చెప్పి మీరు వినకుంటే ఆపై మీ ఇష్టం ఆలోచించుకొని రేపు రండి అంది చంద్రలేఖ గంభీరంగా

కాదంబరి ఇంటికొచ్చేసింది ఇంటి నిండా సిద్ధార్థ తెచ్చిన రంగు రంగుల చిన్న పిల్లల క్యాలెండర్లూ బొమ్మలూ ఆమెను నవ్వుతూ పలకరించాయి అలసటగా పడుకొంది

అమ్మా ఎవరో పిలిచి నట్లయింది ఎవరూ ?

నేనేనమ్మా. నీ కడుపులో పెరుగు తున్న నీ బాబును' నన్నూ చెల్లినీ చంపను ప్రయత్నించకమ్మా! అందంగా



లేకపోవడం నాపాలిటి శాపమా? నేనేం పాపం చేశానని అంత రాక్షసంగా ప్రవర్తించబోతున్నావ్? నీ అందమైన రూపం వెనక ఇంతటి రాక్షసత్వం ఉందా? కానీ నా రూపం వెనక చల్లటి మనసుందమ్మా! నేను సమాజానికి ఎంతటి సేవ చేస్తానో నువ్వూహించ గలవా? చెల్లి నువ్వు కోరుకున్నట్టూ, నాన్నగారి ఆశల ఫలంగా అందంగా ఉందమ్మా దయచేసి నీ దుర్మార్గపు ఆలోచన మానుకో!!

'అమ్మా ఒక్క విషయం అందమైన పిల్ల పుడుతుందిగా చాల్లే ఆ నల్లటివాడిని పుట్టాక ఏ కుప్పతొట్టి లోనో వేసేద్దాం!' అనుకోకు"

దిగ్గున లేచి కూచుంది కాదంబరి అది కలో నిజమో అర్థం కాలేదామెకి కళ్ళముందు నల్లటి ముద్దలాంటి రూపం గింగరాలు తిరుగుతోంది అసహ్యానికి బదులు జాలీ, ప్రేమా పుట్టగా కన్నీటిని తుడుచుకొని

నేన్నిన్ను చంపుకోను బాబూ! ఆ ఆడపిల్ల పుట్టకున్నా నిన్ను అపురూపం గానే చూసుకొంటా్రనా నిజంగా నా మనసిప్పుడే అందాలను పుంజు కుంటోంది అనుకొంది కాదంబరి స్థిరంగా

వేముల వాణి, అల్లూరు
(నెల్లూరు)

* * *

"నీ కడుపున పుట్టను"

డాక్టరు వద్దపరీక్ష చేయించుకుని వచ్చిన లావణ్య దిగులుగా పడుకుంది తన గర్భంలో వుంది ఆడ శిశువు అని చెప్పింది డాక్టరు ఆ మాటతో ఆనందాన్నంతా ఎవరో కొల్లగొట్టినట్టు వొంట్లో శక్తినంతా ఎవరో లాగేసినట్టుగా వుంది లావణ్యకి

ఆ రాత్రి భార్యని తన వైపు తిప్పుకుంటూ 'డాక్టర్ గారు ఏమన్నారు" ప్రేమగా అడిగాడు ఆనంద్

"ఆడపిల్ల"పొడిగా చెప్పింది

ఎంత తియ్యటి వార్త చెప్పావు' భార్యని ముద్దులతో ముంచెత్తాడు అంటే మనింటికి ఓ బుల్లి లావణ్య రాబోతోందన్న మాట ఆనందంగా అన్నాడు

భర్త ఆనందానికి ఆశ్చర్యపోతూ చూసింది "ఆడపిల్ల నాకిష్టం లేదు" మెల్లగా అంది

షాక్ తగిలినట్లు భార్యని హఠాత్‌గా వదిలేశాడు "ఎందుకిష్టం లేదు?కోపంగా అడిగాడు "ఆడపిల్లని పెంచటం ఖర్చుతో కూడిన పని వయసొచ్చిన ఆడపిల్లని చాలా జాగ్రత్తగా బాధ్యతగా పెంచాలి వరుళ్ళు లక్షలకి సంతలో పశువుల్లా అమ్ముడవు తున్న ఈ రోజులలో కేవలం ఉద్యోగం మీద ఆధారపడి బ్రతికే మనము పెళ్ళి చేయగలం అంటారా" మగవాళ్ళకి దూరాలోచన వుండదు 20 ఏళ్ళ తరువాత కట్నాలు ఎంతగా పెరుగుతాయో ఆలోచించారా? ఆడపిల్లని కని ఇన్ని అవస్థలు పడే బదులు ఆడపిల్లని అసలు కనకుండా వుండటం మంచిది కదా'"అంది లావణ్య

అంటే రోజులెప్పుడూ ఒకేలా వుంటాయా? 20 ఏళ్ళ తరువాత అసలు కట్నాలు వుండవేమో ఒకప్పుడు కన్యాశుల్కం, ఇప్పుడు వరకట్నం, ముందు ముందువరకట్నం పోయి మనలాగే్ప్రేమ వివాహాలు చేసుకున్నవారంటే ఆదరణ పెరుగు తుందేమో ఎవరికి తెలుసు అయినా తొలిసారి మాతృత్వం పొందే స్త్రీ దాన్ని వరంగా భావించి ఎంతో గర్వంతో, ఆనందంతో అపురూపంగా ఆ గర్భాన్ని మోస్తుందని విన్నాను కాని నీ ధోరణి దానికి భిన్నంగా వుంది ఆడదానికుండవలసిన వెన్నలాంటి మెత్తని మనసు నీకు లేదు నాకు దూరాలోచన లేదు కాని కూతురిని కంటే కట్నం ఇవ్వవలసి వస్తుందని బాధపడే నువ్వు కొడుకుని కంటే భవిష్యత్తులో కట్నం తీసుకోవచ్చునే దురాలోచనలో వున్నావు అబార్షన్ నాకిష్టంలేదు అని అటువేపు తిరిగి పడుకున్నాడు

లావణ్య అబార్షన్ చేయించుకోడానికే నిశ్చయించుకొని నిద్రపోయింది అమ్మా!" మృదువుగా ఎలిచిందో లేత గొంతు ఎవరు నువ్వు?

నేనమ్మ నీ గర్భంలోని పాపని" నీ తేనె మాటలతో నన్ను మురిపించి ఈ లోకంలోకి రావాలనిచూస్తున్నావు కదూ! ఆడపిల్లలంటే నాకసహ్యం నువ్వెళ్ళిపో గట్టిగా కళ్ళు మూసుకుంది లావణ్య

మోసపు మాటలతో ఈ లోకంలోకి రావాలని నేను అనుకోవటంలేదు నేను శలవు తీసుకునేముందు నా మాట విను నాన్నగారికేమో నేనంటే ఎంతో ఇష్టం మరి నీకు నేనంటేఇష్టం లేదు మాతృ దేవో భవ అన్న ఈ పుణ్యభూమిలో ఆడపిల్ల వునికే భరించ రానిదిగా మారింది తొలిసారి ఆడపిల్లలక్ష్మి, అదృష్టం అంటారు అమ్మా నువ్వు తొలిసారిగా పుట్టిన ఆడపిల్లవని ఎన్నో వేడుకలు చేశారు కాని నేను ఏం పాపం చేశానని నెత్తురు ముద్దగా ఉండగానే హతమార్చాలని చూస్తున్నావు నీ ఆలోచనే నీ తల్లిదండ్రులకి వచ్చుంటే ఈ రోజు నువ్వంటూ వుండేదానివే గాదు ఆడదంటే నీకెందుకమ్మా అంత లోకువ" నువ్వు ఆడదానివి కాదా" ఆడది అంటే ఎవరు" ఆడదంటె కేవలం కట్నం తీసుకెళ్ళే అక్కడ ఎల్ల కాదు ఆడదంటే ఆదిశక్తి శక్తి స్వరూపిణి అసలు సృష్టికి మూలం స్త్రీ అలాంటి స్త్రీ జాతినే సర్వనాశనం చేయటానికి నడుం కట్టారు నువ్వు నీ లాంటి మరి కొందరు మహాతల్లులు, నిన్ను మాటల గారడీలో పెట్టి ప్రాణభిక్ష పెట్టమని దీనంగా వేడుకుంటానని ఎచ్చి భ్రమలో పడొద్దు మొగ్గగా ఉన్నప్పుడే చిదిమెయ్ నాకు నీలాంటి ఎరిక తల్లి కడుపున పుట్టటం ఇష్టంలేదు నీకు ఇష్టం లేకుండా నాన్నగారి ఇష్టంపై ఆడపిల్ల ఆడపిల్ల అని అడుగడుగునా అవమానపరుస్తూ నీవు పెంచటం అవమానం భరిస్తూనే పెరగడం నాకసహ్యం అందుకే నన్ను చంపేయి ఏ ఎల్ల అయినా ఒకటే, అందునా ఆడపిల్ల అని వెనకడుగు వెయకుండా ఏ స్త్రీ వుంటుందో అటువంటి ధీరురాలి కడుపున పుడతాను గర్విస్తాను అటువంటి మహోన్నత మయిన స్త్రీత్వం గల మాతృమూర్తిని వెతుక్కుంటూ వెళ్తున్నాను శలవ్ అని అసహ్యంతో నిండిన కంఠంతో అంది గర్భస్థ శిశువు మరుక్షణం విపరీతమయిన కడుపు నొప్పితో మెలికలు తిరిగింది లావణ్య కొద్ది నిముషముల తరువాత అబార్షన్ జరిగింది లావణ్యకి

- కర్లపూడి విజయలక్ష్మి,
ఇసుకపల్లి, రేపల్లె □





వెలుగులోకి

కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు

"అమ్మా! అయ్యగారు మిమ్మల్ని రమ్మంటున్నారు అని ఆఫీసు ప్యూను బసవన్న వర్తమానం మోసుకొచ్చాడు

చేసే టైపు మేటరు అలానే మధ్యలో వదిలేసి శైలజ స్వింగ్ డోర్ తెరచి మే ఐ కమిన్ సర్ అంది బాస్ తలెత్తి యస్ టేక్ యువర్ సీట్ అంటూ కుషన్ సీటు చూపించాడు ఆమె సీటులో కూర్చుంది స్టెనోగ్రాఫ్ నోట్‌బుక్ టేబిల్‌పై పెట్టి హెచ్ బి పెన్సిల్ కుడి చేత్తో పట్టుకుంది డిక్టేషన్ తీసుకునే పోజులో కూర్చున్న శైలజను చూసి మిమ్మల్ని పిలిచింది అఫిషియల్ పని మీద కాదు పర్సనల్‌గా మీతో కొంచెం మాట్లాడాలి అని సన్నగా దగ్గి గొంతు సర్దుకున్నాడు నిరంజనరావు

శైలజ తలెత్తి చూసింది బాస్ చాలా హేపీ మూడ్‌లో ఉన్నాడు హెల్మెట్ పెట్టినా చెరగని గిరిజాల జుట్టు యవ్వనం కొట్టొచ్చినట్టు కనపడే ఆకర్షణీయమైన ముఖవర్చస్సు ఎప్పుడూ ట్రిమ్‌గా ఉండే అతని డ్రస్ మనసులో దాగినది ఎలా వ్యక్తీకరించాలాని తడబాటు పడుతున్న అతని ప్రయత్నం అన్నీ లిప్త పాటులో శైలజ గమనించింది అనూహ్యమైనది ఏమి వినాల్సి వస్తుందానే తొట్రుపాటుతో ఎత్తిన కను రెప్పలు వాల్చేసింది

మీకు అభ్యంతరం లేకుంటే మీతో ఓ విషయం చెప్పాలి అఫ్‌కోర్సు నా పర్సనల్ విషయమనుకొండీ అని ఆగాడు

అంత అభ్యంతరమైంది సారు నాకు చెప్పకపోయినా పర్వాలేదు సర్' అంది

ఎస్, అలాంటిదేమీ కాదు ఐదు సంవత్సరాలుగా మీరు ఈ ఆఫీసులో పని చేస్తున్నారు మీరు చాలా జంటిల్ ఉమెన్ మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రస్తావన మీ ముందు తీసుకురాను

అలాయితే చెప్పండి అంది కానీ లోలోపల ఎలాంటి విషయం వినాల్సి వస్తుందాని కొంచెం వణికింది

అదే మ్యారేజ్ ప్రపోజల్ గురించి మాట్లాడదామని ఆగాడు నిరంజనరావు

శైలజ మౌనంగా చూస్తోంది మళ్లీ అతనే అన్నాడు

ఐ మీన్ మీ మ్యారేజ్ గురించి సంప్రదిద్దామని మా ఇంటి అడ్రసు మన ఆఫీసులో ఉంది నా జాబ్ అప్లికేషన్‌లో నేను రాశానని బాగా జ్ఞాపకం మీరు మా తల్లిదండ్రులతో నిరభ్యంతరంగా మాట్లాడవచ్చు వాళ్లకు ఇష్టమైతే నా కేమి అభ్యంతరం ఉండదు

థ్యాంక్యూ వెరీమచ్ మీ వాళ్లతో మాట్లాడే ముందు మీ అభిప్రాయం తెల్సుకుంటే మంచిదని తీరా వాళ్ళు ఒప్పుకున్నా మీరు కాదంటే లాభం లేదుగా అంతిమ నిర్ణయం మీదేగా అన్నాడు నిరంజనం

అలాని మీరు సందేహించక్కర్లేదు మా తల్లిదండ్రుల నిర్ణయమే నా నిర్ణయం నా బాగోగులు నా కంటే వాళ్లకే బాగా తెలుసని నా నమ్మకం నేను పెద్దలు నిర్ణయించిన పెళ్లంటేనే ఇష్టపడతాను

అలా చెయ్యడం నాకు ఇష్టమే! అయినా చదువుకున్న వాళ్ళు కదా స్వతంత్ర భావాలు కలిగి ఉంటాయనే ఉద్దేశ్యంతో మీతో చెబుదామనుకున్నాను ఆల్‌రైట్! అలానే చేద్దాం బైది బై ఎలాగో ఇందాకా వచ్చాం కాబట్టి నన్ను చెప్పనివ్వండి నా మిత్రుడు ఒకడు బొంబేలో సేల్స్ ఆఫీసరుగా ఓ పెద్ద కంపెనీలో పని చేస్తున్నాడు మొన్ననే ఓ మీటింగ్‌లో కలిశాం అతడు పిచ్చాపాటీ మాట్లాడుతూ తన పెళ్లి ప్రస్తావన తెచ్చాడు అతనికి ఎవ్వరూ నచ్చడం లేదట నేను మీ గురించి చెప్పాను అతను ఏ సంగతి తెల్సుకుని ఉత్తరం రాయమన్నాడు శైలజ గారూ! మీ గురించి నాకు ఎంత బాగా తెలుసో అతని గురించి అంతకన్నా బాగా తెలుసు చాలా మంచివాడు ఏ చెడు అలవాటు లేదు కొద్దో గొప్పో ఆస్తి ఉన్నవాడు గుణవతి రూపవతి అయిన భార్య కావాలంటున్నాడు అలా అనుకోవడంలో తప్పు లేదనుకుంటాను మీ ఆర్థిక పరిస్థితి నాకు తెలుసు అన్ని విషయాలు అతనితో చెప్పాను కట్న కానుకల గొడవ ఉండదు మీరు అన్యథా భావించకపోతే ఈ సంబంధాన్ని గురించి మీ అభిప్రాయం చెబితే వాడికి ఉత్తరం రాస్తాను పెళ్లి చూపులు ఏర్పాటు చేస్తాం ఆపై మీ ఇష్టం' అని చక చక అన్ని విషయాలు వెళ్లగక్కాడు

శైలజ ఆశ్చర్యపోయింది బాస్ ఎంత ఉన్నతుడు! ఏదో వెకిలిచేష్టను బయటపెడతాడని తను తప్పుగా ఊహించింది లోకంలో బాస్‌లందరూ రావణాసురులు కారు నిరంజనరావులాంటి వాళ్ళూ ఉంటారని మనసులోనే అతనికి కృతజ్ఞతలు చెప్పింది పైకి మాత్రం మా వాళ్ళను సంప్రదించండి అని బాస్ దగ్గర సెలవు తీసుకొని తన సీటులోకి వచ్చేసింది

ఆఫీసు గడియారం 5 గం లు కొట్టింది శైలజ గుండెల్లో జేగంటలు మ్రోగాయి త్వరగా ఇంటికి వెళ్లాలి అమ్మతో బాస్ చెప్పిన చల్లని కబురు చెప్పాలి అమ్మ ఎంత ఆనంద పడిపోతుందో! తలపై ఉన్న పెద్ద బరువు కిందకు దింపినంత ఆనంద పడిపోదూ! ఇన్నాళ్ళు కట్నం బెడదతో దడిసి నా పెళ్లి మాట ఎత్తలేదు కానీ కట్నం లేకుండా మంచి సంబంధం వస్తోందంటే ఎవరు మాత్రం కళ్లకద్దుకోరూ! రెక్కలు కట్టుకొని ఇంట్లో వాలాలి బాస్ కంటే ముందుగానే ఇంటికి చేరుకోవాలి

చా! ఈ పాడు సిటీ బస్సులు ఒక పట్టాన రావు! వచ్చినా గర్భిణీ స్త్రీలా వచ్చి బరువుగా ఆగుతాయి అప్పుడే 6 గం అయిపోయింది ఈపాటికి బాస్ కార్లో ఇంటికి వెళ్లిపోయి ఉంటాడు అమ్మతో తన పెళ్లి గురించి మాట్లాడుతుంటాడు ఇదీ ఒకందుకు మంచిదే! మధ్యలో వెళితే బాగుండదు అసలే తనకసలు చచ్చే సిగ్గు

ఇంటికి రాగానే అమ్మ ముఖం కోటి కాంతులతో మెరిసిపోతూంది అప్పుడే ఎవరో వచ్చి వెళ్లినట్టు ఉన్నారు కాఫీ ప్లేట్లతో గ్లాసులతో టీపాయి అస్తవ్యస్తంగా ఉంది ఇల్లంతా సందడిగా ఉంది

శైలూ! వచ్చావామ్మా! నీ మాటే అనుకుంటున్నాం నీకు నూరేళ్ళు అమ్మ ఎంతో సంబరంగా దగ్గరకు తీసుకుంది 'శైలూ! నీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి అలా గదిలోకి రా ఏకాంతంగా మాట్లాడదాం అంటూ అమ్మ వసారాలోంచి లోపలికి దారి తీసింది

శైలజ మనసు ఆనంద పరవశమవుతూంది బాస్ అప్పుడే వచ్చేశాడన్న మాట ఆయన సంగతి తనకు బాగా తెలుసు ఉన్న పళానా అన్నీ జరిగిపోవాలి క్షణం ఆలస్యం అవకూడదు ఏదైనా అర్జంటు మేటరు ఇచ్చినా కాలుగాలిన పిల్లిలా తిరుగుతాడు కాలింగ్ బెల్లు నొక్కుతాడు ఉండబట్టలేక తనే సీటు దగ్గరకు వచ్చి నిలబడతాడు ఆయన ప్రక్కన నిలబడితే అసలు తను చేసే పని సరిగా చేయలేదు చేతులు వణికి ఒక అక్షరానికి బదులు మరో అక్షరం టైపు చేస్తుంది అందుకే బాస్ అర్జంట్ అంటే చాలు సగం టైపు చేసిన మేటరు కూడా ప్రక్కకు పెట్టి అది చేస్తుంది

శైలూ!' అన్న ఎలుపుకు మన లోకంలోకి వచ్చింది

'పెళ్లివారు వచ్చారమ్మా ఏదైనా మా అమ్మాయిని కనుక్కునిగానీ చెప్పలేం అని చెప్పేశాను అంది అమ్మ

'నాకు చెప్పేదేముందమ్మా మీరంతా ఎలా

అనుకుంటే అలానే నేను మీ మాట ఎప్పుడైనా కాదన్నానా! తల్లికన్నా ఈ లోకంలో దగ్గరైన వాళ్ళు ఎవరుంటారు చెప్పు?' అంది శైలజ

"నాకు తెలుసు తల్లీ నీ మనసు అయినా నువ్వు 'ఊ' అంటే కదా మిగతా విషయాలు మాట్లాడ గలిగేది అబ్బాయి గొప్ప ఉద్యోగస్తుడు బొంబాయిలో పని చేస్తున్నాడుట ఎంతో గుణవంతుడుట '

' నాకన్నీ ముందే తెలుసమ్మా మీరు అనుకున్నట్టే పెళ్ళి చూపులకు రమ్మనండి" ఎంతో నమ్రతగా అంది

'అదేమిటే! నీకెలా తెలుసు? అయినా పెళ్ళి చూపులకు మళ్ళీ రమ్మనడం దేనికో! ఇప్పుడేగా వచ్చి చూసి వెళ్ళారు' ఆశ్చర్యంగా అంది శైలజ తల్లి

'అది కాదమ్మా! ఎవరో చెప్పినంత మాత్రాన సరిపోదుగా! పెళ్ళి కొడుకుకు నచ్చాలిగా మీరూ అబ్బాయిని చూడాలిగా

నువ్వు చెప్పేది నాకేమీ అర్థం కావడం లేదు ఇప్పుడే పెళ్ళికొడుకూ అతని తల్లి తండ్రీ అందరూ వచ్చారు పిల్ల నచ్చిందని చెప్పారు నువ్వు సరే అంటే తాంబూలాలు పుచ్చుకునేందుకు రేపు దశమినాడు వస్తారు

శైలజకు మతిపోయింది ఇంతసేపు తల్లి తన గురించి చెబుతోందని అనుకుంది కానీ అమ్మ చెప్పే తీరునుబట్టి చూస్తే పెళ్ళి సంబంధం తనకు కాదు, తన చెల్లెలు కామాక్షికి తను ఎంత తొందరపడింది తనకో చెల్లి ఉందన్న సంగతే మర్చిపోయింది చాలా పొరపాటు జరిగిపోయింది అయినా పొరపాటంతా తనదే ఎందు కవుతుంది? పెద్ద పిల్ల పెళ్ళి మాట ఎత్తకుండా రెండవ పిల్లకు పెళ్ళి చేయాలనుకోవడం తల్లిదండ్రుల తప్పుకాదా? ఆ విషయం తల్లిని అడిగితే! ఈ లోగా తల్లే అంది


అమ్మా! నీకు మన సంసార పరిస్థితులు తెలియనివి కావు నీ మీదే సంసారం ఆధారపడి ఉంది నీకు చదువు అబ్బింది ఉద్యోగం వచ్చింది నువ్వు తెచ్చే నాలుగు రాళ్ళతో ఇల్లు గుట్టుగా గడిచిపోతోంది నీ పెళ్ళి చేసేస్తే మాకు ఇంకెవ్వరు దిక్కు? అందుకే కామాక్షి పెళ్ళి తలపెట్టాం నువ్వు అన్యదా అనుకోకు బాధ్యతలు గట్టెక్కాం తర్వాత నీ పెళ్ళి ప్రయత్నమూ చేస్తాం

శైలజకి అంతా అగమ్య గోచరంగా ఉంది స్వార్థమనే వలలో ఈ భూగోళం చిక్కుపడి బయటకు రాలేక బాధపడుతున్నట్టు అనిపించింది ఏదో అజ్ఞాతమైన శక్తి తల్లి బిడ్డల సంబంధాన్ని దారుణంగా ముక్కలు ముక్కలు చేస్తున్నట్టు ఉంది ఆ అజ్ఞాత శక్తి ధనం కావచ్చు అవసరం కావచ్చు మరేదైనా బలీయమైన శక్తి కావచ్చు అందువల్ల నష్టపడేది మాత్రం తనలాంటి ఆడదే! చదువు సంపాదన, గుణం అన్ని ఉండీ పెళ్ళికి అనర్హురాలయింది ఏ చదువు సంధ్యలు లేకుండా రికామీగా ఇంట్లో పడివుంటున్న కామాక్షి అర్హురాలయింది తను చేసిన నేరమేమిటి? చదువు కోవడమేనా? సంపాయించి తల్లిదండ్రులను పోషించడమేనా! ఇప్పుడు తను తల్లికి ఇవన్నీ ఎలా నచ్చచెప్పగలదు? అమ్మా! నేను అందరిలాంటి ఆడపిల్లను ఎదిగిన ఆడపిల్లను నాకూ కోరిక లుంటాయి నేనూ పెళ్ళి చేసుకుని ఓ ఇంటిదాన్ని అవ్వాలని ఆశిస్తాను తన మనసులోని మాట చెబితే లోకం హర్షిస్తుందా! అంతెందుకు కన్నతల్లి



కబీరు భావాలు : ఆరుద్ర బట్వాడా





తిండి తిప్పలు

భుక్తి గడచిన భక్తి కుదురును
బువ్వ పిదపే ముక్తి చింతన
పుడమిలో నీ భక్తుడిని నా
గొడవ చూడుము దేవ దేవా!

చిత్తగించుము రిక్త కడుపున
సత్తువుండదు భక్తి నిలువదు
చేతులెత్తి నమస్కరించే
చేవ చచ్చిన దేహమెందుకు?

తమ ఫలాలను తినవు తరువులు
తమ జలాలను త్రాగ వేరులు
దేహధారులు భక్తి పేరిట
దేహమేల కృశింపజేతురు

చేవయన్నది చెట్టుకుంటే
తేమ వలపును తెలిసి పీల్చును
మ్రోడుకెట్లా తెలియు? కురిసే
మొయిలు గుంపుల రాకపోకలు?

కడలి యందున అలిచిప్పలు
కనలు దప్పికచేత, అయినను
పుచ్చుకొనవే వాన బిచ్చము
స్వాతి చినుకుకె నోరు తెరచును

నిన్నుగాక మరెవ్వరిని నే
నిలదీసి అడుగను తిండి గింజలు
ఈయకున్నను నిన్ను బాయను
త్రోయగలడె కబీరు మాయను?

పొట్ట నింపే రొట్టె లేనిదె
చేతిలో జపమాల యేలా?
దాసు నాకలి తీర్చకుంటే
తీసుకో నీ మాల నీవే

తిండి కోసము రెండు పూటల
పిండినిచ్చే చేతితో నే
ఉప్పు పప్పు నేయి నొసగిన
ఉండు జీవుడు బొందిలో నే

దిట్టమైనది మంచమొక్కటి
గట్టి తలగడ నిదురకక్కర!
చలిని తాళను గొంగళుంటే
చాలునంతే బ్రతుకు జీవుడ!

కుండ నీటను బొర్లించిన
నిండ జా లదు మునగజాలదు
నింపుకొందును ఈ ఘటమ్మును
'నీ కటాక్షము చేత దండిగ

(గమనిక ఇవి ముక్కస్య ముక్కాను వాదాలు కావు మక్కీకి మక్కీ కూడా కావు ఎక్కికి పక్కి)

ఆరుద్ర

వెలుగులోకి

అవుననటుందా? ఎలా ఈ ఉచ్చు నుండి తప్పుకొనడం' తన పెళ్ళి కాకుండా చెల్లి పెళ్ళి జరిగిపోతే ఏదో లోపం వల్లే ఈ పిల్ల పెళ్ళి కాలేదనుకోరా! ఎలా అమ్మకు నచ్చ చెప్పేది' శైలజ మనసు వికలమయింది

అమ్మా! కామాక్షి పెళ్ళి చెయ్యడానికి నాకెం అభ్యంతరం ఉంటుంది' అలానే కానియ్యండి అని ముక్తసరిగా అంది

నాకు తెలుసమ్మ నీ పెద్ద మనస్సు అందుకే నేనూ చూచాయగా ఒప్పుకున్నట్లే చెప్పాను పోతే కట్నం 15 వేలు కావాలంటున్నారు ఎంత లేదన్నా పెళ్ళి ఖర్చు 10 వేలు అవుతుంది అందుకే నువ్వు బ్యాంకులో ఉన్న నీ డబ్బు డ్రా చేసి మిగతా దానికి ఆఫీసులో లోను పెడితే ఈ కార్యం గట్టెక్కుతుంది తర్వాత మన తిప్పలు మనం పడదాం

శైలజ గంభీరమయింది ఇంత కాలం ఇంట్లో ఖర్చు చెయ్యగా మిగిలిన డబ్బు బ్యాంకులో వేసింది చెల్లెలు పెళ్ళికా! అయితే తన పెళ్ళి మాటేమిటి?

అదేమిటమ్మా! అన్నయ్యను కూడా కొంత సాయం చేయ్యమని అడగచ్చుగా' అంతా నేనే ఎందుకు ఖర్చు చెయ్యాలి" అలా చేస్తే రేపు నా గతేంకాను? నిష్కర్షగా అంది

ఎంత ఎదిగిపోయావే' చెల్లి పెళ్ళి మాట విని ఆనందంతో పొంగిపోతావనుకున్నాను కొంత ఈర్ష్య చెందుతావని కలలో కూడా అనుకోలేదు అయినా అన్నయ్య సంగతి నీకు తెలియంది కాదు' పెళ్ళి అయిం దగ్గర్నుంచి వాడు రాగి కాణీ మనకు సాయం చెయ్యలేదు ఇప్పుడు మాత్రం చేస్తాడని ఎలా అనుకున్నావు?"

"అవునమ్మా! నువ్వు చెప్పింది నిజమే' దున్నే ఎద్దుకే తన్నులు ఇప్పుడిప్పుడే నాకు అర్థమవుతోంది అద్దాల్లో ఉండగా చూసినట్టుగా పెద్దయిన తర్వాత మీరు మమ్మల్ని చూడరూ అని! కానీ నేను ఎప్పు ప్రేమలో పడి సర్వం మారేనని ఆశించాను మీ సమస్యలు మీకున్నాయి కాదనను కన్న కూతురుగా నేను పాలు పంచుకోవాలి అందుకు వ్యతిరేకంగా చెప్పడం లేదు అయితే పెద్ద కూతురు పెళ్ళి మాటే ఎత్తకుండా చిన్న కూతురు పెళ్ళి చెయ్యాలనే మీ ఉద్దేశ్యాన్ని మాత్రం నేను భరించలేను ఇంత కాలం మీ నీడన బ్రతికాను కాబట్టి నా ఎకౌంటులో డబ్బు డ్రా చేసి ఇస్తాను ఎలాగో కామాక్షి పెళ్ళి చేసెయ్యండి నాన్న పెన్షన్‌తో నువ్వూ నాన్న కాలం గడపండి నేను మాత్రం ఈ ఇంట్లో ఒక్క క్షణం ఉండను వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో చేరతాను నా పెళ్ళి గురించి నేనే నిర్ణయం తీసుకుంటాను అనేసి ఉద్వేగంతో బయటకు వచ్చేసింది

ఆటోలో వెళుతుంటే బాస్ గుర్తుకు వచ్చాడు కన్న తల్లి కంటే బాస్ ఎంత ఉత్తముడు ఆయనకు ఉన్న ధ్యాసలో రవ్వంత అమ్మకు ఉన్నా కట్టుబట్టలతో ఇల్లు విడిచి బయటకు రావలసిన అగత్యం తనకు ఉండేది కాదు కదా!

రేపే బాస్‌కు తన నిర్ణయం చెప్పాలి అని శైలజ గట్టిగా నిశ్చయించుకుంది ఆటో హాస్టలు ముందు ఆగింది □

అనుకుంటే అలానే నేను మీ మాట ఎప్పుడైనా కాదన్నానా! తల్లికన్నా ఈ లోకంలో దగ్గరైన వాళ్ళు ఎవరుంటారు చెప్పు? ' అంది శైలజ

నాకు తెలుసు తల్లీ నీ మనసు అయినా నువ్వు ఊ' అంటే కదా మిగతా విషయాలు మాట్లాడ గలిగేది అబ్బాయి గొప్ప ఉద్యోగస్తుడు బొంబాయిలో పని చేస్తున్నాడుట ఎంతో గుణవంతుడుట ''

"నాకన్నీ ముందే తెలుసమ్మా మీరు అనుకున్నట్టే పెళ్ళి చూపులకు రమ్మనండి" ఎంతో నమ్రతగా అంది

అదేమిటే! నీకెలా తెలుసు? అయినా పెళ్ళి చూపులకు మళ్ళీ రమ్మనడం దేనికో! ఇప్పుడేగా వచ్చి చూసి వెళ్ళారు ' ఆశ్చర్యంగా అంది శైలజ తల్లి

"అది కాదమ్మా! ఎవరో చెప్పినంత మాత్రాన సరిపోదుగా! పెళ్ళి కొడుకుకు నచ్చాలిగా మీరూ అబ్బాయిని చూడాలిగా

"నువ్వు చెప్పేది నాకేమీ అర్థం కావడం లేదు ఇప్పుడే పెళ్ళికొడుకూ అతని తల్లీ తండ్రీ అందరూ వచ్చారు పిల్ల నచ్చిందని చెప్పారు నువ్వు సరే' అంటే తాంబూలాలు పుచ్చుకునేందుకు రేపు దశమినాడు వస్తారు '

శైలజకు మతిపోయింది ఇంతసేపు తల్లి తన గురించి చెబుతోందని అనుకుంది కానీ అమ్మ చెప్పే తీరునుబట్టి చూస్తే పెళ్ళి సంబంధం తనకు కాదు, తన చెల్లెలు కామాక్షికి తను ఎంత తొందరపడింది తనకో చెల్లి ఉందన్న సంగతే మర్చిపోయింది చాలా పొరపాటు జరిగిపోయింది అయినా పొరపాటంతా తనదే ఎందు కవుతుంది? పెద్ద పిల్ల పెళ్ళి మాట ఎత్తకుండా రెండవ పిల్లకు పెళ్ళి చేయాలనుకోవడం తల్లిదండ్రుల తప్పుకాదా? ఆ విషయం తల్లిని అడిగితే! ఈ లోగా తల్లే అంది

' అమ్మా! 'నీకు మన సంసార పరిస్థితులు తెలియనివి కావు నీ మీదే సంసారం ఆధారపడి ఉంది నీకు చదువు అబ్బింది ఉద్యోగం వచ్చింది నువ్వు తెచ్చే నాలుగు రాళ్ళతో ఇల్లు గుట్టుగా గడిచిపోతోంది నీ పెళ్ళి చేసేస్తే మాకు ఇంకెవ్వరు దిక్కు? అందుకే కామాక్షి పెళ్ళి తలపెట్టాం నువ్వు అన్యదా అనుకోకు బాధ్యతలు గట్టెక్కాం తర్వాత నీ పెళ్ళి ప్రయత్నమూ చేస్తాం


శైలజకి అంతా అగమ్య గోచరంగా ఉంది స్వార్థమనే వలలో ఈ భూగోళం చిక్కుపడి బయటకు రాలేక బాధపడుతున్నట్టు అనిపించింది ఏదో అజ్ఞాతమైన శక్తి తల్లి బిడ్డల సంబందాన్ని దారుణంగా ముక్కలు ముక్కలు చేస్తున్నట్టు ఉంది ఆ అజ్ఞాత శక్తి దనం కావచ్చు అవసరం కావచ్చు మరేదైనా బలీయమైన శక్తి కావచ్చు అందువల్ల నష్టపడేది మాత్రం తనలాంటి ఆడదే' చదువు సంపాదన, గుణం అన్ని ఉండీ పెళ్ళికి అనర్హురాలయింది ఏ చదువు సంధ్యలు లేకుండా రికామీగా ఇంట్లో పడివుంటున్న కామాక్షి అర్హురాలయింది తను చేసిన నేరమేమిటి? చదువు కోవడమేనా? సంపాయించి తల్లిదండ్రులను పోషించడమేనా! ఇప్పుడు తను తల్లికి ఇవన్నీ ఎలా నచ్చచెప్పగలదు? అమ్మా! నేను అందరిలాంటి ఆడపిల్లను ఎదిగిన ఆడపిల్లను నాకూ కోరిక లుంటాయి నేనూ పెళ్ళి చేసుకుని ఓ ఇంటిదాన్ని అవ్వాలని ఆశిస్తాను తన మనసులోని మాట చెబితే లోకం హర్షిస్తుందా! అంతెందుకు కన్నతల్లి





కబీరు భావాలు : ఆరుద్ర బట్వాడా





తిండి తిప్పలు

భుక్తి గడచిన భక్తి కుదురును
బువ్వ పిదపే ముక్తి చింతన
పుడమిలో నీ భక్తుడిని నా
గొడవ చూడుము దేవ దేవా!

నిన్నుగాక మరెవ్వరిని నే
నిలదీసి అడుగను తిండి గింజలు
ఈయకున్నను నిన్ను బాయను
త్రోయగలడె కబీరు మాయను?

చిత్తగించుము రిక్త కడుపున
సత్తువుండదు భక్తి నిలువదు
చేతులెత్తి నమస్కరించే
చేవ చచ్చిన దేహమెందుకు?

పొట్ట నింపే రొట్టె ఈనిచో
చేతిలో జపమాల యేలా?
దాసు నాకలి తీర్చకుంటే
తీసుకో నీ మాల నీవే

తమ ఫలాలను తినవు తరువులు
తమ జలాలను త్రాగ వేరులు
దేహధారులు భక్తి పేరిట
దేహమేల కృశింపజేతురు

తిండి కోసము రెండు పూటల
పిండినిచ్చే చేతితో నే
ఉప్పు పప్పు నేయి నొసగిన
ఉండు జీవుడు బొందిలో నే

చేవయన్నది చెట్టుకుంటే
తేమ వలపును తెలిసి పీల్చును
మ్రోడుకెట్లా తెలియు? కురిసే
మొయిలు గుంపుల రాకపోకలు?

దిట్టమైనది మంచమొక్కటి
గట్టి తలగడ నిదురకక్కర!
చలిని తాళను గొంగళుంటే
చాలునంతే బ్రతుకు జీవుడ!

కడలి యందున ఆలిచిప్పలు
కనలు దప్పికచేత, అయినను
పుచ్చుకొనవే వాన బిచ్చము
స్వాతి చినుకుకె నోరు తెరచును

కుండ నీటను బోర్లించిన
నింద జా లదు మునగజాలదు
నింపుకొందును ఈ ఘటమ్మును
'నీ కటాక్షము చేత దండిగ

(గమనిక ఇవి ముక్కస్య ముక్కాను వాదాలు కావు మక్కీకి మక్కీ కూడా కావు ఎక్కీకి పక్కీ)

ఆరుద్ర

వెలుగులోకి

అవునంటుందా? ఎలా ఈ ఉచ్చు నుండి తప్పుకొనడం? తన పెళ్ళి కాకుండా చెల్లి పెళ్ళి జరిగిపోతే ఏదో లోపం వల్లే ఈ పిల్ల పెళ్ళి కాలేదనుకోరా! ఎలా అమ్మకు నచ్చ చెప్పేది? శైలజ మనసు వికలమయింది.

"అమ్మా! కామాక్షి పెళ్ళి చెయ్యడానికి నాకేం అభ్యంతరం ఉంటుంది? అలానే కానియ్యండి" అని ముక్తసరిగా అంది.

"నాకు తెలుసమ్మా నీ పెద్ద మనస్సు, అందుకే నేనూ చూచాయగా ఒప్పుకున్నట్టు చెప్పాను పోతే కట్నం 15 వేలు ఇవ్వాలంటున్నారు ఎంత లేదన్నా పెళ్ళి ఖర్చు 10 వేలు అవుతుంది అందుకే నువ్వు బ్యాంకులో ఉన్న నీ డబ్బు డ్రా చేసి మిగతా దానికి ఆఫీసులో లోను పెడితే ఈ కార్యం గట్టెక్కుతుంది తర్వాత మన తిప్పలు మనం పడదాం

శైలజ గంభీరమయింది ఇంత కాలం ఇంట్లో ఖర్చు చెయ్యగా మిగిలిన డబ్బు బ్యాంకులో వేసింది చెల్లెలు పెళ్ళికా! అయితే తన పెళ్ళి మాటేమిటి?

అదేమిటమ్మా! అన్నయ్యను కూడా కొంత సాయం చెయ్యమని అడగచ్చుగా! అంతా నేనే ఎందుకు ఖర్చు చెయ్యాలి? అలా చేస్తే రేపు నా గతేంకాను? నిష్కర్షగా అంది


ఎంత ఎదిగిపోయావే! చెల్లి పెళ్ళి మాట విని ఆనందంతో పొంగిపోతావనుకున్నాను కొంత ఈర్ష్య చెందుతావని కలలో కూడా అనుకోలేదు అయినా అన్నయ్య సంగతి నీకు తెలియంది కాదు! పెళ్ళి అయిం దగ్గర్నుంచి వాడు రాగి కాణీ మనకు సాయం చెయ్యలేదు ఇప్పుడు మాత్రం చేస్తాడని ఎలా అనుకున్నావు?"

"అవునమ్మా! నువ్వు చెప్పింది నిజమే! దున్నే ఎద్దుకే తన్నులు ఇప్పుడిప్పుడే నాకు అర్థమవుతోంది అద్దాల్లో ఉండగా చూసినట్టుగా పెద్దయిన తర్వాత మీరు మమ్మల్ని చూడరూ అని! కానీ నేను పిచ్చి ప్రేమలో పడి సర్వం మీరేనని ఆశించాను మీ సమస్యలు మీకున్నాయి కాదనను కన్న కూతురుగా నేను వాటా పంచుకోవాలి అందుకు వ్యతిరేకంగా చెప్పడం లేదు అయితే పెద్ద కూతురు పెళ్ళి మాటే ఎత్తకుండా చిన్న కూతురు పెళ్ళి చెయ్యాలనే మీ ఉద్దేశ్యాన్ని మాత్రం నేను భరించలేను ఇంత కాలం మీ నీడన బ్రతికాను కాబట్టి నా ఎకౌంటులో డబ్బు డ్రా చేసి ఇస్తాను ఎలాగో కామాక్షి పెళ్ళి చేసెయ్యండి నాన్న పెన్షన్‌తో నువ్వూ నాన్న కాలం గడపండి నేను మాత్రం ఈ ఇంట్లో ఒక్క క్షణం ఉండను వర్కింగ్ ఉమెన్సు హాస్టల్లో చేరతాను నా పెళ్ళి గురించి నేనే నిర్ణయం తీసుకుంటాను అనేసి ఉద్వేగంతో బయటకు వచ్చేసింది


ఆటోలో వెళుతుంటే బాస్ గుర్తుకు వచ్చాడు కన్న తల్లి కంటే బాస్ ఎంత ఉత్తముడు ఆయనకు ఉన్న ధ్యాసలో రవ్వంత అమ్మకు ఉన్నా కట్టుబట్టలతో ఇల్లు విడిచి బయటకు రావలసిన అగత్యం తనకు ఉండేది కాదు కదా!

రేపే బాస్‌కు తన నిర్ణయం చెప్పాలి అని శైలజ గట్టిగా నిశ్చయించుకుంది ఆటో హాస్టలు ముందు ఆగింది □


గోద్రెజ్
క్రొత్త
మెగా
నీలి డిటర్జెంట్ బిళ్ల
భారతదేశపు ప్రముఖ అధికార రక్షకురాలు ఇప్పుడు ఉపయోగించేది కేవలం మేగా
*ఏఓఎస్ — మరింత నురుగు మరింత శుభ్రపరిచె శక్తి ఇచ్చే ఒక అద్భుత దినుసు
M ira: B:GS 4223 TEL



కనక భవన్



కనక భవన్ లోపలి భాగం

కనక భవన్

ప్రపంచంలో మరి ఏ ఇతర కావ్యానికి లేని ప్రశస్తి శ్రీమద్రామాయణానికి ఉంది. వేదసంజ్ఞ రామాయణంగా అవతరిస్తే, వేదపురుషుడు శ్రీరాముడుగా అవతరించాడు. కనుకనే వాల్మీకి మహర్షి కావ్యారంభంలో నే-

వేద వేద్యే పరేపుంసి
జాతే దశరథాత్మజే !
వేదః ప్రాచేతసా దాసీ
త్సాక్షాద్రామాయణాత్మనా!!

అని ప్రవచిస్తాడు. ఆత్మధర్మ ప్రచారం రామాయణ కావ్య రచన ముఖ్యోద్దేశం. మహర్షుల నుండి రాక్షసుల వరకు శ్రీరామచంద్రుని-

"రామో విరామో విరజః"
"రమయతి యోగీనాం,
మనాంసి ఇతి రామః"
"రమంతే యోగినః,
అస్మిన్ ఇతి రామః"
"రమయతీతి రామః"
"రామో విగ్రవాన్ ధర్మః"

అంటూ వివిధ రీతుల కీర్తించి ధన్యులయ్యారు.

సీతమ్మవారిని వాల్మీకి ప్రకృతికి ప్రతీకగావర్ణిస్తూ, రామాయణాన్ని 'సీతా యాశ్చరితం మహత్' (సీతమ్మవారి చరిత్ర) అంటాడు. శ్రీరాముడు సూర్యుడయితే తాను కిరణంగా భావించుకుంటుంది జానకి. సీతారాముల పావన దాంపత్యం లోకంలో ఆదర్శంగా ప్రసిద్ధి చెందింది. సీతారామ కల్యాణం తర్వాత నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ కైకేయి, జానకికి కానుకగా ఒక సువర్ణ భవనాన్ని సమర్పించినట్లు అయోధ్య వాసులు చెప్తారు. ఆ మహలును 'కనక భవన్' అంటారు.

అయోధ్య ప్రశస్తి - చరిత్ర

అష్ట చక్రానవద్వారా
దేహినాం పూ రయోధ్యా,
తస్యాం హిరణ్యమయంః
కోశః స్వర్గో జ్యోతిషా వృతః


అని వేద మంత్రం. అంతేకాదు.

అయోధ్యా మధురామాయా
కాశీ కాంచీ అవంతికా!
పురీ ద్వారావతీ జ్ఞేయా
సప్తైతా మోక్షదాయకాః!!

అని ఆర్యభావన. "అయోధ్యాపురీ మస్తకే' అన్న నానుడి బహుళ ప్రచారంలో ఉంది. పరమ శివుడు పార్వతితో "పావన సరయూనదీ తీరమందున్న అయోధ్యను బ్రహ్మ బుద్ధిచేతను, విష్ణువు సుదర్శన చక్రము చేతను, నేను త్రిశూలం చేతను సతతం రక్షిస్తుంటాము!" అంటాడు. మహర్షులు 'అయోధ్యా శబ్దాన్ని త్రిగుణాత్మకమైనదిగా భావించారు-

అకారో బ్రహ్మరూపశ్చ
యకారో విష్ణు రూపశ్చ!
ధకారో రుద్ర రూపతే
అయోధ్యానామ రాజతే!!

రత్న సింహాసనం



అధర్వవేదం అయోధ్యను బ్రహ్మలోక, ఇంద్రలోక విష్ణులోక, గోలోకము మొదలయిన సర్వ వైకుంఠములకు మూలాధారంగ భావించింది. తనలో తాను ఆవిర్భూతమయిన నగరి కనుక 'అయోధ్య'ను 'సాకేత్' అంటారు.

అయోధ్యను సూర్యవంశ ప్రభువులు యుగ యుగాలుగా పరిపాలించారు. అందు మొదటివాడు వైవస్వత మనువు. చివరి ప్రభువు సుమిత్రుడు. మొత్తం 125 మంది పరిపాలించారు. అందులో శ్రీరాముడు 64వ ప్రభువు.

శ్రీరామావతార పరిసమాప్తి తర్వాత అయోధ్యా నగరం పూర్తిగా సరయూ ప్రవాహంలో లీనమై పోయింది. శ్రీరామచంద్రుని కుమారుడయిన కుశుడు, ఆ తర్వాత ఋషభ చక్రవర్తి అయోధ్యను పునర్నిర్మించినట్లు ఐతిహాసికులు భావిస్తున్నారు. 118వ ప్రభువయిన శుద్ధోధనుడు అయోధ్యను వదిలి సరయూ నదికి ఉత్తర దిశలోనున్న శ్రావస్తికి రాజధానిని మార్చాడు. ఆయన కుమారుడయిన సిద్ధార్థుడు తన షోడశవత్సరములు అయోధ్యలో గడిపాడు. తిరిగి చాలా కాలం వరకు అయోధ్య మరుగున పడి పోయింది.

ప్రయాగ దేవుని అనుగ్రహంతో గంధర్వసేనుని కుమారుడయిన విక్రమాదిత్యుడు, శ్రీరామునికాలం నాటి 360 ముఖ్య ప్రదేశాలను, భవనాలను పునర్నిర్మించాడు. ఆ సమయం నుండే, విక్ర మాదిత్యునికి విశ్వవ్యాప్తంగా ఖ్యాతివచ్చి, విక్రమశకం ప్రారంభమయింది (యుధిష్ఠిర శకం 2432 నుండి) ఆనాడు విక్రమాదిత్యుడు నిర్మించిన భవనాలలో 'కనక భవన్' ఒకటి.

నిర్మాణ వివరాలు-

శిలా శాసనాలు

విక్రమాదిత్యుడు నిర్మించిన కనక భవనాన్ని సయ్యద్ మసఊద్ సాలార్ గాజీ ధ్వంసం చేయగా, 'టీకమ్ గఢ్' మహారాణి శ్రీ వృషభాను కుమారి తిరిగి నిర్మించింది.

దీర్ఘ చతురస్రాకారంగ నిర్మించబడిన ఈ భవనం అయోధ్యలోని ముఖ్య దర్శనీయ తీర్థాలలో ఒకటి. లోపల చలువరాళ్ళు పర్చబడి ఉంటాయి.

మూలవరులు చలువరాతితో నిర్మించబడి ఉంటారు రసిక సంప్రదాయపు పద్ధులకు ఈ పవనం నిలయం ఈ మందిరంలో అపూర్వ అద్భుత సంఘటనలు జరిగినట్లు చాల మందికి సీతారాముల సాక్షాత్కారం అయినట్లు చెపుతుంటారు

కనక బవనానికి ముందు ప్రదేశంలో వివిదలతా పల్లవములతో నికుంజములతో వివిద పుష్ప సుగంద పరిమళములతో శోబిల్లే ఉపవనముంది దీనిని జానకీబాగ్ (జానకమ్మగారి ఉద్యానవనం) అంటారు దీని మద్య సుందర లతా వితానం సుశోబితమై ఉంటుంది సీతారాములు ఈ ఉద్యానవనంలో ఇప్పటికి కూడా అదృశ్య రూపంలో విహరిస్తుంటారని లతా వితానంలో విశ్రమిస్తుంటారని ప్రతీతి

సీతాబాగ్‌లో ప్రతి సంద్యవేళ రామాయణ కావ్య ప్రవచనం జరుగుతుంటుంది రామ చరిత మానస పారాయణ జరుగుతుంది ఈ ఉపవనంలోని వాయులహరులకు త్రితాపశమనం కలుగుతుందని ఇక్కడి పెద్దలు చెప్తారు చాల తార్కాణాలు ఉదహరిస్తారు

కనకబవన్‌లో శిలా శాసనాలు శ్రీకృష్ణుడు అయోద్యను దర్శించి శ్రీసీతారాములను సేవించినట్లు చెబుతున్నాయి–

జరాసంద వదం కృత్వా
  బగవాం స్తీర్థ పావనా।


★ ★ ★ ★ ★ ★

శృంగాగ్రై కనకాగారే
  పరయా కృపయా హరిః।
శ్రీ సితారామ మూర్తింబ
  ప్రదాయః ద్వారకామగాత్॥

కలియుగం 614లో రుక్మిణీదేవి సహితంగ శ్రీకృష్ణుడు అయోధ్య సందర్శించినట్లు తెలుస్తుంది

మరొక శిలాశాసనంలో విక్రమాదిత్యుడు కనకబవన్‌ను జీర్ణోద్ధరణ చేసినట్లు తెలుస్తుంది–

శ్రీమద్ గంధర్వ సేనాత్మజ నృప
  తిలకో విక్రమాదిత్య నామా।



పావన సరయూ

శ్రీ సీతారామ మూర్తి
  కనక బవనంగారి స్థాపయా మాసనూనమ్

ముఖ్య దర్శనీయ స్థానములు

అయోద్యలో ఐదు వేలకు పైగా ఆలయాలున్నాయి ప్రతి ఇల్లు ఒక దేవాలయమే! ప్రజలంతా రామస్సార్థే సర్వమ్ త్యజేత్ బావంతో మసలుకొంటారు

దశరద మహారాజు పుత్రకామేష్ఠి జరిపిన స్థలాన్ని మఖభూమి అంటారు బరతుడు జన్మించిన కైకేయీ బవన్ లక్ష్మణ శత్రుఘ్నులు జన్మించిన సుమిత్రాబవన్ బాల్య క్రీడలు సలిపిన ఆనంద బవన్ మంథర చెప్పుడు మాటల వలన దార్మిక బావాలను విస్మరించిన కైకేయి ప్రవేశించిన కోపబవనము శ్రీరామ వియోగంతో బరతుడు 14 సంవత్సరాలు తపస్సు చేసిన నందిగ్రామము లక్ష్మణకిలా నాగేశ్వరనాద త్రేతానాద కాలేరామ్ వాసుదేవ దర్మహరి స్వర్గద్వార్ గుప్తహరి మాండలి తపమాచరించిన మండవా హనుమాన్ గడీ వాల్మీకి బవన్ మణి పర్వతము రామనామీ వృక్షం రామసరోవరం సతీకుండ్ సూర్యకుండ్ మొదలయిన క్షేత్రాలు అయోద్యలో తప్పక దర్శించ తగినవి

8 72 640 సంవత్సరముల నాడు శ్రీరామ చంద్రుడు అవతరించిన దివ్య క్షేత్రాన్ని శ్రీరామ జన్మ భూమి అంటారు అక్కడకల దివ్య మందిరాన్ని ద్వంసం చేసి బాబరు 1520లో ఒక మస్జిద్ నిర్మించాడు హిందువులు అప్పటి నుండి దార్మిక సత్యాగ్రహాలుచేస్తూ వచ్చారు జన్మ భూమి ముక్తి యజ్ఞంలో 78 సార్లు జరిగిన దాడులలో మొత్తం మూడు లక్షల మంది అశువులు బాశారు జన్మభూమి ముక్తి కొరకు 27 12 1949 నుండి ఇక్కడ సీతారామ సంకీర్తన మహాయజ్ఞం జరుగుతుంది

విష్ణు భగవానుని ఆనంద బాష్పాలు మానస సరోవరంగ ఏర్పడి అందుండి వశిష్ఠుని ప్రబావాన సరయూ అయోద్యను అనుకొని ప్రవహిస్తుంది సరయూ దర్శనం వలన అరవైవేల సంవత్సరాలు గంగలో స్నానం చేసిన ఫలితం లబ్యమవుతుందని మహర్షుల బావన–

షష్టిర్వర్ష సహస్రాణి
  గంగా స్నానాచ్ఛ యత్ఫలమ్।
తత్ఫలం సమవాప్నోతి
  సరయూ దర్శనే కృతే॥


వ్యాసం ఫోటోలు
కెప్టెన్ షేక్ మౌలాలీ

జానకీ బాగ్



అయోధ్యా నగరము




మంగళ సౌభాగ్య చిహ్నం
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
ఐటెక్స్
48 పంవత్సరములుగ మీ
నమ్మకానికి పాత్రమైన
ఉన్నతమైన చిహ్నం
EYETEX
EYETEX
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600033
Imageads 2371 TEL

Black Sp Col



ఇక కాల్చలేరు
సిగరెట్లు!
న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 ధూమ
ప్రియులపై ఈ బడ్జెట్
ఘాటెక్కిన
సిగరెట్లు
Sarath
ధరలు పెరిగాయి కనుక "ఇదే నా లాస్ట్ సిగరెట్" అనిపెట్టికి 20 పాకెట్లు కాల్చారు.. ఇంకా కాలేదా మీ లాస్ట్ సిగరెట్లు!!
సిగరెట్ ధరలు పెరిగాయి కదా..... అందుకని.. అది మానేశాను సుశీ...
వార్నాయనోయ్!
ధరలు పెరిగాయనే దిగులుతో మరీ ఎక్కువగా కాల్చేస్తున్నారు పదినా.. సిగరెట్లా....ఎట్లా?!
ధరలు పెరిగాయటగా.. ఆ పుట్టిన మొహానికి సిగరెట్లెందుకు... ఇదిగో "బీడీలు"!!! పోయి అవతల కాల్చుకోమంది.. అమ్మ...!!
మరేమో సిగరెట్లు.. కూల్ డ్రింక్స్ ఖర్చు నువ్వు పెట్టుకో...!! మిగతా బిల్లు నేనిచ్చుకుంటూ.. సరేనా..
?!

అడ్డం వచ్చిన గడ్డం!


శ్రీచూరు రిజర్వ్ పోలీసు దళానికి చెందిన కె యస్ మహమ్మద్ అనే ఆయన గెడ్డం పెంచేసరికి అది సర్వీసు నిబంధనలను అతిక్రమించినట్టయిందని కనుక ఆ గడ్డాన్ని తీసెయ్యవలసిందనీ అతనికి ఆదేశం వస్తే దానిమీదాయన కోర్టుకు ఎక్కారట కోర్టు యీ కేసు విచారించి గడ్డం వుంచడం కుదరదనీ తీసెయ్యడమే కర్తవ్యమని ఇస్లాం మతం కూడా విధిగా గడ్డం పెంచమని అనలేదనీ తీర్పు యిచ్చిందట

విద్యలు నేర్చిన డేగ!

సింగపూర్‌కు చెందిన కృష్ణ అనే వో తమిళ యువకుడు వో బుజ్జి డేగను తెచ్చి చక్కగా తన కోర్కెల మేర పెంచాడట అయిదేళ్ళ వయస్సుకు వచ్చిన ఆడేగ అతను చెప్పినట్టు వింటుందట ఫలానా వానికి యీ వుత్తరం యిచ్చిరా అంటే ఆ పని చేస్తుందట అతడీ డేగతో ఒక పార్కులో ప్రదర్శనలు యిప్పించి డబ్బు గడిస్తున్నాడట చూపరుల జేబుల్లో పర్సులగమంటే కూడా ఆడేగ అంత పనీ చేసి చూపిస్తుందట

తగాదాకి దారి తీసిన ఇంద్రజాల ప్రదర్శన!

బళ్ళారి వి కె జి కాలేజిలో బాబు అనే ఆయన ఆధ్వర్యంలో వో ఇంద్రజాల ప్రదర్శన జరిగిందట దాని కాయన కన్నడంలో బాష్యం తాత్పర్యం చెప్పనారంభించే సరికి తెలుగు ప్రేక్షకులు పెట్రేగి పోయి తమకు తెలుగించాలని హరం చేశారట ఈ వాదోప వాదాలలో జనం రెచ్చి పోయి చేతులు



చేతులు కలుపు కోడం పోలీసులు లారీలు తదితరాలూ గిర్రున తిప్పడం జరిగిందట ఈ సంఘటనలో ఒకాయన మరణించడం వో ముగ్గురు తీవ్రంగా గాయపడడం జరిగిందట



ఆదిమ జాతి వారి వింత ఆచారాలు!

గుజరాత్‌కు చెందిన వో ఆదిమ జాతి వారి పెళ్ళిళ్లలో వో వింత ఆచారం వుందట పన్నెండు ఏళ్ల కొక సారి వారో ఉత్సవం చేస్తారట దీంట్లో పెళ్ళికాని ఎల్లలు పాల్గొని తమకు నచ్చిన పురుషుల్ని వరింప చేసుకోవాలట ఆనాడు తోడు చిక్కని వారు మళ్ళీ పన్నెండేళ్ళు ఆగాలట దీంతో ఎళ్ళి కాకుండానే స్త్రీలు వయస్సు తప్పుతూన్నందువల్ల వారు వో మరో వింత ఆచారాన్ని పాటిస్తారట వయస్సు ముదిరి పెళ్ళికాని ఎల్ల అడవిలో అడవి పూవుల మీద పడుకుని ముడు రాత్రులు గడపాలట ఆ మూడో రాత్రి ఆమె విధవరాలుగా ప్రకటింపబడుతుందట విధవ రాలుగా ఆమె ఆ తర్వాత తన కిష్టమైన వారితో తన నిష్టపడిన వారితో ఎరాత్రి అయినా గడపచ్చునట పెళ్ళి మాత్రం యిహ చేస్కోరాదట

మోసంతో మాన బంగం!

కాన్పూరుకు చెందిన డాబ్రెన్ ఆసుపత్రికి తన వదిన గారిని చూడవచ్చి తిరిగి వెళ్తున్న సరోజ అనే అమ్మాయికి గేటు వద్ద వో కుర్రాడు కనుపించి మి అన్నగారు వస్తానని మీతో చెప్పమన్నారు కాస్సేపు మిమ్మల్ని గేటు దగ్గర వెయిట్ చేయన్నారు అని చెప్పాడట ఈలోగా మరో యువకుడు వో ఇంజక్షను సిరంజిని తెచ్చి చూశారా ఇందులో రోజా నీరు పోశాను అంటూ ఆ నీటిని ఆమె మీద పడేలా సిరంజిని వత్తాడట ఆ నీరు ముఖం మీద పడగానే ఆమె మూర్ఛపడి పోయే సరికి వారిద్దరు ఆమెను పొదివి పట్టుకుని అందుకు సిద్ధంగా వున్న వో టాక్సీలో ఎక్కించుకు తీసుకు పోయి ఎంచక్కా తమ కామవాంచ తీర్చుకుని అంతతో ఆగక ఆమె వంటి మీద నగలూ దోచుకుని ఆమెను అపస్మారక స్థితిలో రోడ్డు మీద వొదిలేశారట

పూజలో పురుషాంగం!

పూరికి చెందిన వో స్వామి వారు ఏడాదికి ఆషాఢ మాసంలోని ప్రతి అర్ధరాత్రీ వో క్షుద్ర దేవతకు పూజలు చేస్తాడట పూజాద్రవ్యాలలో ఒళ్ళు జలదరించే వో వస్తువు వుంటుందట ఇది పురుషాంగమట ఈ అంగం కోసం ఆస్వామివారు యువకులను ఏమార్చి తెచ్చి హత్య చేసి వారి పురుషాంగాన్ని కోసి దానితో పూజలు చేసేవాడట ఇతనికి న్యాయస్థానం మరణ శిక్ష విధించిందట

పెరుగుతున్న వృద్ధుల సంఖ్య!


ప్రపంచంలో వుత్పత్తయిన ఆహార దాన్యాలలో సుమారు ఇరవై శాతం ఎలుకలు పందికొక్కులూ చుంచులూ వంటివి తినేస్తున్నాయట వీటిని దరిదాపులకు రాకుండా చల్లే మందుల వాసనలు అవి పసిగట్టి ఆవాసనలు అలవాటు చేసుకుని వాటికి అతీతంగా తయారయి మరి వీర విహారం చేస్తున్నాయట ఈ విషయం యునైటెడ్ నేషన్స్ డేటా ప్రకటించిందట ఇదే డేటా తాము చేసిన మరో సర్వేలో ప్రపంచంలో ఇపుడు 415 6 మిలియన్ల వృద్ధులున్నారనీ వీరందరూ అరవైకి పై బడిన వారనీ ప్రకటించిందట 80 ఎళ్ళు దాటిన వారు 39 7 మిలియనులు వున్నారట గత అయిదేళ్ళలో వీరి సంఖ్య అప్పటి సంఖ్య కన్నా 16 శాతం పెరిగిందట

పేరులో తమాషా!

ఫ్రాన్స్ దేశంలోని ఒక నగరం పేరు వై అట ఇటు వంటి తమాషా వూరు మరెక్కడా లేదనీ ఈ పేరు ఆవూరుకు ఎలా వచ్చిందో ననీ యీవూరు కొత్తగా వెళ్ళిన వారు ఆవూరి వారిని వై అనడుగుతూంటారట

ఆఫీసరు ఆటకట్టు!

అవినీతి లంచగొండి తనం నిర్మూలనా శాఖ అధికారులు మొన్న తొమ్మిదవ తేదీన కర్నూలులో కర్నూలు జిల్లా రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు (ఆర్ టి ఓ)గారింటి మీద దాడి చేసి ఆయన వద్ద కొన్ని లక్షల కిమ్మత్తు చేసే నగలూ నట్రా నగదూ గట్రా స్వాధీనపరచుకున్నారట ఆయన తన ఉద్యోగాన్ని అదే శాఖలో వో క్లర్కుగా ప్రారంభించి ఇపుడు




ఆఫీసరయ్యారట ఆయనకు వో రెండు పెద్దిళ్ళు బోలెడు పొలాలూ ఇళ్ళస్థలాలు చాలా బ్యాంకులలో ఎక్కవుంటులు నగా నట్రా నగదూ వున్నాయట – □


వేసవి
ఎన్నాళ్లయినా
కొనసాగనీ
మీ దగ్గరుంది రస్న-దీని
అనుభూతి ఎంత
అద్భుతమనీ!
■ ఎంతో రుచికరం
పౌడరు ద్రవ
రూపాల్లోని రెండు
కాన్సంట్రేట్ల ఫలితం
■ ఎన్నెన్నో రుచులు
పసందైన 10
రుచులు మరి
దేనిలోనూ లేవు
■ కలపటం సులభం
మీ చిన్నారి
చిట్టితల్లి సైతం
తయారుచేయగలదు
ఇంకేది మాత్రం దీనికి సాటి–ఇది సాటిలేని మేటి.
ఒక ప్యాక్‌కు 32
గ్లాసుల పానీయం
అయినా ఎంతో
పొదుపైనది
రస్న
Rasna
soft drink
concentrate
Orange
భారతదేశపు అత్యధికంగా అమ్ముడవుతున్న సాఫ్ట్ డ్రింక్ కాన్సంట్రేట్
Mudra A PI 3407 Tel

సీరియల్

రాగలత

ఘండికోట బ్రహ్మాజీరావు



(గత సంచిక తరువాయి)

బియ్యే పరీక్ష మంచిమార్కులతో నే పాసయాను ఉద్యోగాలకు దరఖాస్తులు పంపడం చేస్తూనే ఉన్నాను– దూరప్రదేశాలలో ఒకటి రెండు మంచి ఉద్యోగాలే వచ్చాయి నేను; మా అమ్మ వెళ్లడానికి అభ్యంతరం లేదు మావాడు దారిన పడుతున్నప్పుడు నేను వదిలిపెట్ట లేక పోయాను అందులో మా వాడి స్వార్థం కూడా ఉంది దానికి పది రెట్లు నా స్వార్థం– కొంచెం డబ్బుకి ఇబ్బంది లేని వాళ్ల మవడం చేత ఏ వేషాలు వేసినా నప్పింది

నాగభూషణానికి నాకు సఖ్య మేర్పడి పన్నెండు సంవత్సరాలయింది ఈ కాలమంతటిలో నేను బియ్యే పాసయిన తరువాత రెండేళ్లు వాడితో గడిపినది చాల ఉత్కృష్ట మైన కాలం ఈ రెండేళ్లూ మావాడు నాటకాలు ఆడలేదు రోజూ యిద్దరం ఎనిమిది గంటలు పది గంటలు శ్రమపడే వాళ్లమి ఈ రెండేళ్లలోను మా వాడికి తెలుగు నాటకాలు మాత్రమే కాక సంస్కృత నాటకాలు ఇంగ్లీషులో షేక్స్పియరు నాటకాలు అన్నీ చదివి వినిపించడమే కాదు చిన్న చిన్న విషయాల దగ్గిర నుంచి ప్రత్యేకంగా చర్చించాము

ఇదంతా నా స్వార్థం! ఒకరికి చదివి చెప్పి చర్చించాలంటే నేను బాగా దానిని అధ్యయనం చేయాలి అభిజ్ఞాన శాకుంతలం విక్రమోర్వశీయం మృచ్ఛకటిక, ముద్రారాక్షసం ఉత్తరరామ చరిత భాసుడినాటకాలు– అన్నీ సంస్కృతంలోను వాటి అనువాదాలు తెలుగులోను క్షుణ్ణంగా బట్టీ పెట్టాము ఇంగ్లీషు మా వాడికి రాకపోయినా షేక్స్పియరు నాటకాలు చదివించి వినేవాడు ఆ చదవడం మామూలుగా ఉండకూడదు పాత్రలు రంగస్థలం మీద చదివి నట్టే ఉండాలి మధ్య మధ్యను భరతుడి నాట్య శాస్త్రం బ్రాడ్లీ వ్రాసిన విమర్శ ఇవన్నీ వినిపించాను దశరూపకం– ఒకటేమిటి– ఆ క్షేత్రంలో లభించినవన్నీ తూర్పార పట్టాను

రెండు సంవత్సరాలయిన తరువాత మా వాడు మంచి నాటకం కంపెనీ వాళ్లు బతిమాలగా తిరిగి నటించడానికి వెళ్ళి పోయాడు నాకు మరో ఆరు నెలల తరువాత ఉన్న ఊళ్లోనే ఉద్యోగం దొరికింది దానాదినా నేను మావాడి నాటకాలకన్నిటికి హాజరవడం నాటకం అయి పోయిన తరువాత వాడడిగే ప్రశ్నలకు జవాబుల రూపంలో విమర్శించడం చేసే వాడిని

ఈ విదంగా మా యిద్దరి అనుబంధం గట్టి పడింది

ఎవరేనా నటుల దగ్గిర నన్ను తన శిష్యుడిగా చెప్పుకునేవాడు అంతకు మించి నాకు రాగాలు నేర్పడంగాని వేషదారణలో మెలకువలు కాని నటనలో ప్రేక్షకులను సమ్మోహింప జేసే పద్ధతులను కాని వాడు నేర్పించలేదు

కాని నేను ఏకలవ్యుడిని

నా గురువు వేరే ఎక్కడో ఉన్నారు ఎక్కడున్నారో తెలిసినా వారిని కలియడం లేదు

మా యిద్దరి మధ్య నున్న అనుబంధం అంతకన్నా ఉత్కృష్టమైనది–

రైలాగుతోంది జనంలో సంచలనం – ఊపిరి పీల్చుకోడానికి వ్యవధి లభిస్తుంది

* * * * * * * * * *

మెయిలు సామర్లకోటలో చాల సేపాగింది ఇంజను కేవో మరామత్తులు చేస్తున్నారు ప్లాట్ ఫారమ్ మీదదిగి స్టాలులో కాఫీ తాగి పచారు చేస్తున్నాను వెనకనుంచి ఎవరో వచ్చి నా భుజం మీద చెయ్యి వేసి పలకరించారు

రాజశేఖరం!

నేను తిరిగి చూచాను అతను మోహనరావు మా చుట్ట మాయన నా పెంపుడు తల్లి తమ్ముడు – వరుసకు నా మేనమామ పెద్దాపురంలో కళా షంతుల సంఘానికి ప్రెసిడెంటు

ఓహో! మోహనరావుగారా? ఎన్నాళ్ళకి? అందరూ బాగున్నారా? అమ్మగారెలా ఉన్నారు? అడిగాను ఆ దగ్గిరి బందువును చూడగనే కళ్లు చెమర్చాయి

అతను నన్ను అంచరి మద్య కావలించు కున్నాడు

ఎన్నాళ్ళకి చూశాను అమ్మగారు బాగున్నారా? రాత్రికి ఇక్కడ ఉండి వెళ్లి

జరిగిన కథ 3 రాజశేఖరానికి మిత్రుడు నటనలో గురుతుల్యుడు నాగభూషణం క్షేమ సమాచారంతో క్రమం తప్పకుండా ఉత్తరాలు వ్రాస్తుండే ఆమె దగ్గిరి నుంచి అక్షణం బయల్దేరి రమ్మని టెలిగ్రాం వస్తుంది రాజశేఖరం బయల్దేరుతాడు ప్రయాణంలో జ్ఞాపకాలు ముసురుకుంటాయి నాగభూషణానికి వాళ్ళద్దు నేర్పి మంచి నటుడుగా రాణింప జేసినది రాజశేఖరమే నాగరత్నం ప్రోత్సాహం మీద అనుకోకుండానే రాజశేఖరం కూడ నటుడవుతాడు వాళ్లిద్దరి మధ్య మాతాపుత్ర వాత్సల్యం నెలకొంటుంది

పొకూడదా?

అతను ఆప్యాయంగా ఆహ్వానించాడు

చాం తొందర పని మీద కొవ్వూరు వెళ్తున్నాను మా స్నేహితుడు బాగులేదు టెలిగ్రాము వచ్చింది

పోనీ రాత్రికి బొంచేసి బస్సులో వెళ్లి పోకూడదా?

మనింటికి రావడానికి నాకభ్యంతరమేముంది?

ఆ యిల్లు ఇప్పుడు నాదే మా పెంచుకున్న తల్లి నా కది వీలునామాలో ఇచ్చింది అంతమంది దగ్గిర చుట్టాలు ఉన్నా ఆవిడ మన స్ఫూర్తిగా నాకిచ్చింది దానికి వాళ్ళెవరూ అభ్యంతరం చెప్పలేదు వాళ్ళందరూ ఆ యింట్లో ఉంటున్నారు ఈ మార్పులు వీలునామాలు వాళ్ళ జీవన విధానంలో మార్పులు తేలేదు మోహనరావు చాల ఇబ్బందులలో పడ్డాడు అతనో బ్రాకెట్ల కంపెనీ నడిపేవాడు పోలీసు రెయిడ్లు జరిగాయి- కంపెనీ దివాలా తీసింది పాతిక వేల వరకు పెద్ద వడ్డీకి అప్పులు తెచ్చాడు అర్థనలేదు వడ్డీకి చేతిలో పైసా కూడా ఆడేది కాదు అపుడు నాకుత్తరం రాశాడు ఇల్లు తనఖా పెట్టి బాంకి నుండి ఋణం తీసుకుంటానని వ్రాశాడు అందులో ఋణం తీర్చడం గురించి ఏమీ రాయలేదు నేను వీలునామా పవరాఫ్ అటార్ని ఇంకా యింటి క్రయచీటి మిగిలిన పత్రాలు అన్నీ రిజిస్టరు చేసి పంపించాను ఆరు నెలల తరువాత అన్నీ నాకు తిరిగి వచ్చాయి అతను శ్రమ పడి ఋణం తీర్చాడు వాళ్ళందరూ బాగుండాలంటే ఎవరో మంచి వాడి కంట్రోలులో ఉంచాలి ఇది మా తల్లి, నాగరత్నం ఆలోచించి చేసిన మంచిపని

మోహనరావు ఇప్పుడు చుట్టల వ్యాపారం చేస్తున్నాడు అతని చెల్లెలికి



రాగలత

ముగ్గురు కొడుకులు వాళ్ళు అట్టే చదువు కోలేదు వాళ్ల తల్లి వృత్తిలోకి దిగకుండా ఒకరితో వెళ్ళిపోయింది ఆ కుటుంబాన్ని పోషించే బారం కూడా ఇతని మీదే పడింది

అతనికి చాల వ్యసనాలున్నాయి ఎవరెంత చెప్పినా ప్రయోజనం లేకపోయింది కంపెనీ దివాలా తీసిన తరువాత అతను మూడు నెలలు నరకయాతన అనుభవించాడు జీవితం నేర్పిన పాఠాలివి ఆ మూడు నెలలు నాకు ఉత్తరం వ్రాయడమా మానడమా అన్న సందేహంలో పడ్డాడు చాల నిజాయితీ కలవాడు అందుకే అతనంటే నాకు చాల గౌరవం

వ్యాపార మెలా వుంది? నేనడిగాను

ఇప్పుడు బాగుంది కుర్రాళ్ళు చాల శ్రమ పడుతున్నారు మనింట్లో వెనకాతల ఒక సిమెంటు రేకుల షెడ్డు వేయించాను అందులో చిన్న పరిమాణంలో చుట్టల ఫాక్టరీ నడుపుతున్నాము మార్కెటులో మన సరుకుకి మంచి గిరాకీ ఉంది అన్నాడు మోహనరావు

ఇంజను మరామ్మత్తులయి మళ్ళా ట్రియినుకు తగిలింది మోహనరావు పరుగులు తీసి ప్లాట్ ఫారమ్ మీద నున్న పళ్లదుకాణంలో తాటాకుల బుట్ట నిండా పళ్ళు కొని తెచ్చి నా చేతిలో పెట్టాడు

ఇవన్నీ ఎందుకు?

నీ స్నేహితు లెవరో జబ్బుగా ఉన్నారు కదా! వారికేనా పనికొస్తాయి


ఇంతలో సిగ్నలివ్వడంతో యింజను కూత బెట్టింది రైలు నడిచింది అతని చేతులలోంచి నా చేతులు తీసుకున్నాను చెమ్మ గిల్లిన అతని కళ్లల్లోంచి నా చూపులు మరల్చుకున్నాను నాకన్న పెద్దవాడు చేతులెత్తి దండం పెట్టాను

తిరుగదలలో ఇక్కడ దిగి రెండు రోజలుండాలి

నేను తల ఊపాను– రైలు పరుగందుకుంది

నాకు ఉద్యోగం దొరికి అప్పటికి ఆరు నెల్లే అయింది కాకినాడలో వారం రోజులు పని పడింది పని శనివారం పన్నెండు గంటలకు పూర్తయింది హోటలులో భోజనం చేసి తిన్నగా సామర్ల కోట వచ్చాను నేను వెళ్లవలసిన రైలు రెండు గంటలు లేటు ఏం చెయ్యడమో నాకు తోచలేదు అపుడు నాకు జ్ఞాపకం వచ్చింది నాగురువు నా పెంపుడు తల్లి అక్కడికి రెండు మైళ్ల దూరంలో నే ఉంది ఇంతకన్న మంచి అవకాశ మెప్పుడు దొరుకుతుంది? ఆమె గురించి చాల కాలమయి ఏ వార్త తెలియలేదు ఎంత కాలమయింది ఆమెను చూసి? రమారమి ఏడేళ్లయింది ఈ ఏడేళ్లలో ను నేను మహానుబావుడు నాగబూషణాన్ని బోగు చేయడానికి కంకణం కట్టుకోడం చేత మా గురువు గురించి శ్రద్ధ తీసుకోలేదు మళ్ళా ఆనాటికీనాడు

రిక్షాబేరమాడి నాగరత్నం యిల్లు చేరేసరికి మధ్యాహ్నం మూడు గంటలయింది ఆమె చెప్పిన గుర్తులు అంతగా అవుసరం లేక పోయింది



నాటకాల నాగరత్నం యిల్లంటే రిక్షా వాళ్లందరికీ తెలుసు

ఆమె యిల్లు చాల విశాలమైన స్థలంలో ఉంది వేయి చదరపు గజాలకు పైగా ఉన్న స్థలంలో మధ్యలో చక్కని యిల్లుంది ముందు బాగంలో పూల మొక్కలు పెరటి వేపు మామిడి సపోటా బాదము మొదలైన చెట్లున్నాయి ఒక పక్కకు పెద్ద నూయుంది చుట్టూ ప్రహరీగోడ ఎత్తయిన ద్వారం

పగటి పూట – ఆవరణలోకి రావడానికి అట్టే యిబ్బంది లేక పోయింది వీధి తలుపులు తీసే ఉన్నాయి లోపల చాల మంది జనం కనిపించారు హడావిడిగా డాక్టరొకాయన పెట్టి పట్టుకొని వెళ్ళి పోతున్నాడు అతనిని మరొక రనుసరిస్తున్నారు గిరజాల జుత్తు మధ్య పాపిడి వెడల్పయిన ముఖం అతను మోహనరావని తరువాత తెలిసింది వాతావరణంలో భయాందోళనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఎవరూ నన్నెరగరు ఇంటి వసారాలోకి వెళ్తే చాల మంది కుర్చీలు వేసుకొని కూర్చున్నారు అందరి ముఖాలలోను విచారం స్పష్టంగా కనిపిస్తోంది అందులో నాగభూషణం కూడా ఉన్నాడు రాజమహేంద్రవరంలో ఆ రోజుల్లో నాటకాలాడు తున్నాడు మావాడే నన్ను పలకరించాడు

ఏమిటి సంగతి? నేను ప్రశ్నించాను

పరిస్థితి చాల విషమించింది అన్నాడు నాగబూషణం

ఎవరికి?

నాగరత్నానికి

నేను తొందరగా లోపలికి పరుగెత్తాను

పెద్ద గదిలో కిటికీ దగ్గిర పట్టె మంచం మీద నాగరత్నం పడుకుంది చాల మంది ఆడవాళ్ళు లోపలున్నారు ఒళ్ళు చలవలు కమ్మినట్లున్నాయి ఉప్పు మూటలు కట్టి కాస్తున్నారు

నన్ను చూడగానే ఆమె ముఖం మీద ఆనందం వెల్లి విరిసింది

అలివేణీ! మా బాబుకు దారీయండి!

వాళ్లందరూ ఆశ్చర్య సంభ్రమాలతో పక్కకు తప్పుకున్నారు

మా బాబు వస్తాడని నాకు తెలుసు నీకు ఉత్తరం రాయమన్నాను రాశారు కూడా బహుశా అందలేదేమో!

నాకు ఎంత ఆపుకుందామన్నా దుఃఖం ఆగలేదు ఆమె మంచానికి అంటుకు పోయింది భోరున ఏడ్చాను నాటకరంగానికి తీరని లోటు కలుగుతున్నదని వాపోయాను కళ్ళు తుడుచుకుని అన్నాను

నేను వారం రోజులయి కాకినాడలో నే ఉంటున్నాను అందుచేత ఉత్తరం అందుకునే అవకాశం లేక పోయింది ఇవాళ మధ్యాహ్నం బండిలో వెళ్ళి పోవలసిందే రైలు రెండు గంటలు ఆలస్యంగా వస్తుందంటే ఏదో హఠాత్తుగా జ్ఞాపక మొచ్చి ఇక్కడికి వచ్చాను

మనం దైవికంగా మీ ఊళ్లో కలుసుకున్నాం ఎన్నాళ్లయింది? ఏడు సంవత్సరాలయింది అప్పుడు మా బాబు ఎంతుండేవాడు? లోహితాస్యుడిగా నా వొళ్ళో పడుకున్నాడు నా పద్యాలు వింటూ ఒళ్ళు మరిచి పోయాడు ఏ జన్మదో ఈ అనుబంధం

ఇంట్లో వాళ్లందరూ నన్ను గౌరవంగా చూచారు అందరినీ మా పెంపుడు తల్లి పరిచయం చేసింది వాళ్లందరూ ధైర్యం వచ్చినట్లు సంచరించారు పది మంది వరకు పేరున్న నటులు వచ్చారు వారందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటయాయి

రాత్రి తొమ్మిది దాటింది అందరినీ ఆమె గదిలోంచి పంపించి వేసింది నేనొక్కడనే ఆమె మంచం మీద కూర్చున్నాను

బాబూ! నాజీవితం ఇంత తొందరగా ముగుస్తున్నదని నాకేం విచారం లేదు ఏదో ఒక రోజు వెళ్ళి పోవాలి ఎవరికీ భారం కాకుండా వెళ్ళిపోతే అదే అదృష్టం ఇంత వరకు నామనసు భారంగా ఉండేది నువ్వు రావడంతో నా హృదయం ఆనందంతో నిండి పోయింది మామూలు మనిషికి ఇంకేం కావాలి!

నా కళ్లంట నీళ్ళు!

మళ్ళా మనం ఏదో జన్మలో తల్లి కొడుకులుగా కలుసుకుంటాము స్త్రీకి ఇంత కన్న వరమేం కావాలి నేనీ జీవితంలో సాధించిన దేమని ఒక్కొక్కసారి విచారిస్తాను బహుశా నీవంటి కొడుకును సంపాదించడమే నేను చేసిన గొప్ప

పని నా శరీరాన్ని అనుభవించిన పెద్ద మనుషులలో ఒకడు కూడా నన్ను చూడడానికి రాలేదు నాతో పాటు నాటకాలు వేసిన స్నేహితులందరూ ప్రోగ్రాములు కూడా రద్దు చేసుకొని వచ్చారు ఇదీ లోకం– బాబూ! నువ్వూ చాల గొప్పవాడి వవుతావు నీ గురించి నాగభూషణం చాల కొంచెమే చెప్పినా నేను మాత్రం చాలా ఊహించాను నిన్ను చూచిన తరువాత నా సంశయాలన్నీ తీరిపోయాయి హృదయమున్న మనుష్యులు లోకంలో దొరకడం అరుదు కదా?

నేనేం జవాబు చెప్పను!

ఆమెకు మందు తాగించాను పళ్ల రసం ఇచ్చాను ఆమె నాతో మరి అట్టే మాట్లాడలేదు కళ్ళు మూసుకుంది

కొంచెం సేపు నటుల ందరితో మాట్లాడి వచ్చాను ఎవరూ పడుకోలేదు మాట్లాడుకుంటున్నారు నాగరత్నం గురించి చెప్పుకుంటున్నారు వారందరికీ ఆమె అంటే చాల గౌరవం

రాత్రి పదకొండు గంటలకు ఆమెకు తెలివి వచ్చింది ఆమె తమ్ముడు మోహనరావుని ఎలిపించింది వాళ్ళందరూ వారం రోజులై నిద్రాహారాలు లేకుండా ఆమెతో బాధ పడు తున్నారు నేను వచ్చిన తరువాత వాళ్ళు కొంచెం విశ్రాంతి తీసుకోడానికి వెళ్లారు మోహనరావు తొందరగా పోయి అడ్వకేటు వెంకటేశ్వర రావు గారిని తెచ్చాడు మా అమ్మ అపుడు వీలు రాయించింది ఆమె యావదాస్తి అంటే యిళ్ళు భూములు బాంకిలో నిలువ వున్న పదివేల రూపాయలు ఆమె పుస్తకాలు– ఆమె సర్వస్వం నాకే రాసింది మా బంధువుల ముఖాలలో నిర్వేదం తొచడం సహజమే

దీనికి నేను బాధ్యుడినా?

అందరూ వెళ్ళి పోయారు రాత్రి ఒంటి గంటయింది

ఎందుకిటువంటి పని చేశావు? భగవంతుడేదో నాకిచ్చాడు ఈ సంపదనేం చేసుకుంటాను?

ఆమె శుష్కించిన పెదవుల మీద చిన్న నవ్వు తొంచింది

బాబూ! మనవాళ్లందరూ వ్యసనపరులు ఈ ఆస్తిని వారికింద వినియోగించాలన్నా వాళ్ళుతగరు వాళ్లందరినీ చూచేభారం నీమీద వేస్తున్నాను ఇది స్వార్థమే అనుకో! నీకన్న నమ్మదగినవాళ్ళు మరొకరు లేరు

ప్రశాంతంగా ఆమె ఉదయం చనిపోయింది

ఆమె కట్టె వెనుక ప్రముఖ నటులు కళావంతులందరూ పురప్రముఖులు నడిచారు

నేను ముందు అగ్నితో అడుగులు వేశాను నేను ఆ అర్హతను సంపాదించుకున్నాను

ఎంత ఆపుకున్నా నాకు దుఃఖం ఆగలేదు

ఒకరోజు ఆమె శరీరం ఎవరూ చూడకుండా గౌరవం కాపాడాలని బట్టతో కప్పాను

ఈ రోజు ఆ శరీరం మీద కప్పినబట్టనే తొలగించి పంచభూతాలకు అర్పిస్తూ అగ్ని సంస్కారం చేస్తున్నాను

అహో! విధి!

* * * * *

మెయిలు రాజమండ్రి చేరేసరికి సాయంకాలం ఆరుదాటింది కార్తీక మాసమేమో అప్పుడే చీకట్లు కమ్ముకుంటున్నాయి చిన్న చలిగాలి వీస్తున్నది ఆకాశం నిర్మలంగా ఉంది అక్కడక్కడ చుక్కలు తొచాయి

నేను చాల పొరపాటు చేశాను స్టేషనుకు రమ్మని రాగలతకు టెలిగ్రాము ఇవ్వవలసింది కొవ్వూరులో నాగభూషణం ఇంటికి నేను వెళ్లలేదు నాదగ్గిర అడ్రసు మాత్రం ఉంది ఒకటి మాత్రం నిజం ఆ యిల్లు గోదావరి గట్టున ఉంది నాకు టెలిగ్రాము అందిన దగ్గిరనుండి సెలవు గురించి ప్రయాణం గురించి తొందరపడ్డాను రాగలత స్టేషనుకు వస్తే ఏ సమస్యలు ఉండేవికావు

నేనే ట్రయినులో వస్తున్నానో రాగలతకు తెలీదు బస్సులో వస్తానో రైలులో వస్తానో కూడా ఆమెకు తెలీదు నేను తప్పక వస్తానన్నది ఆమెకు తెలుసు

నా అవివేకానికి చాల విచారించాను ఒక్క ఆడకూతురు రోగంతో

రాగలత

మంచంపట్టిన నాగభూషణానికి రెండున్నర సంవత్సరాలయి సేవ చేస్తున్నది ఒకరోజుకూడా ఎవిదమైన సహాయం కోరలేదు నాగ భూషణానికి ఆరోగ్రాణమైన నేను కూడా ఎమీ పట్టించుకోకుండా వాడిని విడిచిపెట్టాను ఒంటరిగా ఆమె బారాన్ని తన భుజాలమీద వేసుకొని చాల శాంతంగా నావను నడుపుతున్నది

ఎవరినీ ఎమనడానికి వీలులేదు

సంకటమైన పరిస్థితులలో ముందుకు నడవడమే కర్తవ్యం స్టేషనుదాటి పైకి నడిచాను నాకున్నవి హాండ్‌బాగు పళ్లబుట్ట మాత్రమే జట్కాలు రిక్షాలు లావంలేదు ఆటోరిక్షా బేరమాడి అడ్రసు యిచ్చాను నాగభూషణం ఇల్లు కనుక్కొనేసరికి రాత్రి ఎనిమిది గంటలయింది ఊరి చివారన యిల్లుంది రోడ్డుమీదికే వీది మెట్లున్నాయి అనుకున్నట్లే మేడమీద గదులున్నాయి కిందిబాగం ఎవరికీ అద్దెకిచ్చినట్లు లేదు

ఆటోవాడిని పంపించి వీది అరుగుమీద కూర్చున్నాను గోదావరిమీంచి చల్లనిగాలి వస్తున్నది దూరంలో రేవులో గుడిలో దీపాలు కనిపిస్తున్నవి గోదావరికి అవతల గట్టున పేపరు మిల్లు పెరుగుతున్న నగరం ఇళ్లల్లో దీపాలు కనిపిస్తున్నవి

నేను చేయడానికి ఏపనీలేదు రాగలత తప్పకుండా వస్తుంది ఇల్లు తాళంవేసి వెళ్లినప్పుడు ఎదేనా చీటీరాసి గడియసందులో పెట్టిందేమోనని చూశాను అటువంటిదేమీ దొరకలేదు - ఇరుగు పొరుగున్నారా అంటే ఈ యిల్లు అన్నిటికీ దూరంగా ఉంది అప్పటికీ ఉరుకోక పర్లాంగు దూరంలో ఉన్న కిల్లీ బడ్డీ దగ్గర అడిగాను అక్కడో ముసలిదుంది ఆమెకు ఈలోకమే తెలీదు

తప్పకుండా నాగభూషణాన్ని ఎ హాస్పటలులోనో చేర్చి ఉంటుంది కొవ్వూరులో ఎవీ పెద్ద హాస్పటల్సు లేవు వెళ్తే రాజమండ్రియే వెళ్లాలి గవర్నమెంటు హాస్పటలుకు వెళ్లి కనుక్కుంటే తెలుస్తుంది వెళ్లాలా మానాలా? నేనొకతోవ ఆమె ఒకతోవ అవుతే ప్రయోజనంలేదు ఎంత అర్ధరాత్రయినా ఆమె తప్పకుండా వస్తుంది నేను వస్తానని ఆమెకు తెలుసు

కృష్ణపక్షం - పంచమినాటి చంద్రుడు రాజమహేంద్రవరం పట్టణంమీద ఉదయిస్తున్నాడు అరుగుమీద కూచుంటే గోదావరిలో నీళ్లు కనిపించవు గట్టు అడ్డం వస్తుంది లేచిగట్టువేపు వెళ్దామనుకున్నాను ఇంతలో ఆమె వస్తే

క్రమంగా జనసంచారం బాగా పలచబడిపోయింది వీది నిర్మానుష్యంగా ఉంది ఆకలేస్తున్నది అప్పుడు జ్ఞాపక మొచ్చింది మామ మోహన రావిచ్చిన పళ్లబుట్ట తాడు విప్పి రెండు అరటిపళ్లు తిన్నాను మరేం తినాలనిపించలేదు మనసు నిండా ఆందోళన - అప్రయత్నంగా కళ్లంట నీళ్లు - నాగభూషణం చాల గట్టివాడు వాడికేం భయంలేదు మనసును ఎంత సముదాయించుకున్నా దుఃఖమాగడంలేదు రాగలత వాడి జీవితంలో ప్రవేశించేవరకు నేను వాడిని చూసుకునేవాడిని - వచ్చిన ఉద్యోగాలు వదిలిపెట్టాను రెండు సంవత్సరాలవరకు ఖాళీగా వాడికోసమే యింటి దగ్గిర కూర్చున్నాను వాడినో మనిషిని చెయడానికి బగీరద యత్నం చేశాను వాడి చిన్న చిన్న కోరికలు (పేరుకోసం వాడి తాపత్రయం అంతా నాకు అట్లే అనిపించింది) - వాడికున్న బలహీనతలు - కొన్ని పరిస్థితులలో లేదు సాదారణంగా అన్ని పరిస్థితులలో పూర్తిగా నామీదే ఆదారపడి వాడి ఆలోచనంతా నాచేతే చేయించి తోడబుట్టిన సోదరుడికన్న దగ్గిరయిన నాగభూషణం గురించి ఆలోచిస్తుంటే కడుపు తరుక్కుపోతున్నది

చూస్తుంటే చంద్రుడు ఇళ్లమీదనుంచి ఆకాశంమీదికి మెల్లిగా పాకుతున్నాడు నేనిదే మొదటిసారి నాగభూషణం ఇంటినుంచి చంద్రోదయం చూడడం - రాగలత ఋతువు ఋతువుకీ ఈ చంద్రుడిని మేడమీద గదిలో కూచొని చూసింది ఒకప్పుడు వెర్రిగా చంద్రుడు వెళ్లిపోయేవరకు చూచింది చూస్తున్నప్పుడు ఆమె మనసులో ముసిరిన భావాలన్నీ ఒకటీ విడిచి పెట్టకుండా కాగితంమీది కెక్కించి నాకు పంపించింది ఆమె ఉత్తరం చదువుతుంటే నేను కూడా ఆ ఆనందయాత్రలో పాలుపంచుకునేవాడిని అంతతన్మయంతోను ఆమె వ్రాస్తుంది

రాగలత గురించి అంటే ఆమె నిజజీవితం గురించి నాకంతగా తెలియదు. ఆమె ఎప్పుడూ తన గురించి రాసుకోలేదు యదాలాపంగా ఆమెతో జరిగిన సంభాషణలలో కొన్ని విషయాలు బయటపడ్డాయి

రాగలత తల్లి పేరు చంద్రిక ఆమె భాగవతారిణి హరికథలు చెప్తారు వాళ్లకో యిల్లు గోదావరి స్టేషనుకు సమీపంలోనే ఉంది జాబాలి తల్లికి మల్లే ఆమె కూడా బహు పతులను సేవించారు కాని రాగలత మాత్రం ఆమె కడుపు పంట కాదు రాగలతను ఆమె పెంచుకున్నారు చిన్నప్పటి నుండి రాగలత ఆమెకు సమస్యగానే పరిణమించింది కాన్వెంటులో చేరడం దగ్గిర నుండి ఆమె తనకు తోచిన రీతిగానే ప్రవర్తించింది చదువులలో ముఖ్యంగా ఇంగ్లీషులో ఆమె చాలా మంచి మార్కులు తెచ్చుకుంది తల్లి వ్యవహారం ఆమెకు నచ్చలేదు చివరకు చంద్రిక కూతురి పద్ధతికి సమాదానపడి రాగలతకు అడ్డుపడలేదు

రాగలతకో మేనత్త ఉండేదట ఆమె ఇచ్చిన ప్రోత్సాహమే రాగలతకు నాటకాల మీద ప్రత్యేకమయిన అభిమానం ఎర్పడడానికి కారణం ఆమె హైస్కూలు తరగతులలో ఎ నాటకాలలోను వేషం వెయ్యలేదు కాలేజీ చదువుతున్న రోజులలో వార్షికోత్సవాలకు ఆడపిల్లల ట్రూపులో వేషంవేసింది


సంగీతంలో కొంత శిక్షణ పొందింది బరతనాట్యం కూడా నేర్చుకుంది కాలేజి కల్చరల్ అసోసియేషన్‌కు సెక్రటరీ మనిషి ఒక నిమిషం కూడా వ్యర్థం చేయదు చాల విషయాల మీద చాలా పుస్తకాలు చదివింది నాట్యశాస్త్రం మీద లలిత కళల మీద ప్రత్యేకమయిన శ్రద్ధ కలది

ఈ విదంగా చెప్పుకు పోతుంటే ఆమె మంచి గుణాలకు అంతు కనిపించదు కాని ఆమె చాల స్వతంత్రమయిన అబిప్రాయాలు కలదని ఎవరి మాట లక్ష్యం చేయదని తనకు నచ్చినది చేయడంలో ఇతరుల యిబ్బందులను కూడా లక్ష్యపెట్టదని చాలమందికి తెలియదు

నాగభూషణం ప్రబావం ఆమెపై కనిపించక పోయినా ఆమె ప్రబావం మాత్రం మావాడి మీద బాగా కనిపిస్తుంది మావాడు సర్వ నాశనమయిన తరుణంలో ఆమె వాడిని కాపాడింది వాడి జీవితంలో సంతోషం నింపింది బహుశా నేను కూడా ఆమెకుమల్లే త్యాగం చేయలేనేమో!

తాను చేస్తున్న టీచరు ఉద్యోగం మానేసింది నాగభూషణంతో వచ్చి ఉండిపోయింది తన ఆదర్శాలు తన ఆశయాలు తన సుఖం తన సంపద సర్వం మావాడి కోసం దారపోసింది ఒకనాడు కూడా ఆమె ఎవరి మీదా నిందారోపణ చేయలేదు బహుశా ఆమె వంటి వ్యక్తి లక్షలో కూడా ఎదురుపడరు

(ఇంకా ఉంది)




కొత్త
విప్రో శికాకాయ్ సబ్బు
WIPRO
SHIKAKAI
SOAP
FOR SOFT AND SILKY HAIR
ప్రకృతి సిద్ధమైన శీకాయ సద్గుణాలతో
నిండిన కొత్త విప్రో శికాకాయ్ సబ్బు
పట్టులాంటి మెత్తని, సువాసనా
భరితమైన దీని నురగ శ్రద్ధగా,
ప్రేమగా శుభ్రం చేస్తుంది.
మీ సహజ సౌందర్యాన్ని నిలిపి
ఉంచుతుంది.
విప్రో
శికాకాయ్
సబ్బు
పట్టులాంటి మెత్తని శిరోజాల కోసం

కుర్చీలాట

పొలుదాసు వెంకటేశ్వరరావు

ప్రశాంతంగా వుద్యోగం చేసుకుంటున్న కోటేశ్రావు ఆ వూర్కి రావటాన్కి చాలా కష్టపడాల్సి వచ్చింది! అతను రాజమండ్రిలో రిలీవవటమే చాలా చిత్రంగా జరిగింది! ఎవరూ వూహించలేరు! కోటేశ్రావూ వూహించ లేదు! ఆ తర్వాత ఏలూరా – గుంటూరా– గుడివాడా! చిత్రంగా జరిగి పోయింది! కోటేశ్రావు అంతకుముందు చింతపల్లి అడవుల్లో వుంటుండేవాడు అట్లాంటి వాడి ఇంటికి వాళ్ళ బార్య తరపు బంధువు వకాయన ప్రకృతిని అనందించటాని కని వచ్చి నాలుగు రోజులుండి అతని బార్యకి కీ ఇచ్చి వెళ్ళాడు అప్పట్నుంచీ ప్రారంభమయినయి ప్రయత్నాలు!

అంతవరకూ తన ఉద్యోగ జీవితంలో నల్లమందు బాయిలాగా చట్టు విరిగిన నత్త లాగా ఎక్కడ వేస్తే అక్కడ పడివుండి కడుపులో చల్ల కదలకుండా కాలక్షేపం చేసుకుంటూ పోయే కోటేశ్రావుకి– అదిగో అక్షణం నుంచీ ప్రారంభ మయినయి కష్టాలు మనశ్శాంతి లేకుండా పోయింది

అమ్మాయ్! నువు నమ్మవు గానీ మన గుడివాడలో ఇదే వుద్యోగంలో వున్నాయన రెండు సంవత్సరాలు తిరగకుండానే సెంటర్లో వున్న మేడ కొనేస అద్దెకివ్వటమే గాక వాళ్ళ వూళ్ళో పదెకరాల సుక్షేత్ర మయిన మాగాణి కొన్నాడని అనుకుంటున్నారు ఆ పయిన నగలూనాణ్యాలూ ఇంటి నిండా వస్తువులూ! ఏమని చెప్పేది!?

అదెలాగ బాబాయ్! అని అశ్చర్య పడింది జగదాంబ ఎలర్టవుతూ

ఇల్లా ఈ అడివిలో రాత్రింబగళ్ళు రెక్కలు ముక్కలు చేసుకుంటున్నాడా మనాడు! ఆ మధ్య ఒక మిత్రుడు అడిగాడు నన్ను మీవాడు ఏం సంపాయించాడయ్యా అని తెలీదన్నాను నిజంగా నాకు తెలీదుగదా! ఆ మాటకి మొహం తెల్లబడగా జగదాంబ, సంపాదనా నా మొహమా? అని నిట్టూర్చుగా–

ప్చ్! ఈ సారి కన పడినప్పుడు వాడు మళ్ళీ అడుగుతాడు ఏం చెప్పేది నామొహం!? పైగా మీ దగ్గరకి వెళ్ళి వస్తున్నానని వాడికి చెప్పి వచ్చాను కూడాను నేను ఈ సారి తెలీదంటం కుదర్దు గదా! అతను మన పరువు తీస్తున్నాడు అని మొత్తుకున్నాడు లంబోదరం

పైగా– పై నుంచి క్రింద వరకూ హైద్రాబాదులో నాకు తెలీని వాళ్ళు లేరు! ఎన్ని వుంది ఏం ప్రయోజనం! మనాడు వుపయోగించు కోవాలి గద!

ఇప్పుడు ఏం చెయ్యాలో అదీ నువ్వే చెప్పు బాబాయ్! అంది శ్రద్ధగా

మనాడ్ని సెలవు పెట్టి రిలీవయి నా వెంట హైదరాబాదు రమ్మను కోరిన చోటికి వేయిస్తాను రెండు చేతులా సంపాదించవచ్చును! ఈ కాలంలో ఎవడయినా ఏం చూస ఎవడి మొహమయినా చూస్తున్నాడూ!? ఆడపిల్లల్ను చూడు! రెపరెపా ఎదిగి వస్తున్నారా? ఎంత సేపులో వాళ్ళు పెరిగి నీ గుండెల మీద కూర్చుంటారూ పెళ్ళి పెళ్ళీ – అనీ ఆ పెళ్ళిళ్ళు జరగాలంటే – రేవు ఎవడూ ఫలానా ఆఫీసరు గారి కూతుళ్ళు వీళ్ళని వూర్కే ఎవడు మాత్రం ముందుకొచ్చి పెళ్ళికి సరేనంటాడూ? ఆలోచించు ఏం పెట్టి ఆ కూతుళ్ళకి పెళ్ళిళ్ళు చేస్తావో?

నిజమే బాబాయ్! కాని ఆయన ప్రిన్సిపుల్సు అంటూ గోడెక్కి కూర్చుంటా నంటారే! ఎట్లా? బాధ పడి ముక్కు చీదుకుంది జగదాంబ

వెధవ ప్రిన్సిపుల్సూ గాడిద గుడ్డూ పాతికేళ్ళ నాడే మనాళ్ళు పాతి పెట్టేసారని బల్ల గుద్ది చెప్పు నేను మనూళ్ళో పదేనో తారీకు దాకా వుంటాను కావాలంటే కోటేశ్రావుని వచ్చి నన్ను కలవమని చెప్పు ఆ తర్వాత వ్యవహారం నేను చూసుకుంటాను భార్యా బర్తలు ఇద్దరూ మాట్లాడుకుని ఇదేం మనకి వద్దు అంతకీ ఆ దేవుడిదే భారం – అనుకుంటే వూరుకోండి కన్న తల్లిగా ఒక ఆఫీసరు గారి భార్య వయిన ఆడపిల్లల తల్లి వయిన నీకు – మన ప్రయత్నాలు మనం చెయ్యవలసిన అవసరం వుందన్న విషయం– అయిన వాడినిగా– తెలియనప్పుడు తెలియ చెప్పాల్సిన బాధ్యత నా మీద వుంది గనుక – ఇంత వరకూ చెప్పాను అపయిన నీఇష్టం! ఆ మీద భగవంతుడి చిత్తం అని చెప్పవలసిందంతా చెప్పి పై పంచ దులిపి బుజాన వేసుకుని వస్తానని చెప్పి వెళ్ళి పోయాడు లంబోదరం

ఆ రాత్రి క్లబ్బులో కొట్టుకుని కొట్టుకుని ఇల్లు చేరిన కోటేశ్రావుని నిలదీసింది జగదాంబ– అర్జంటుగా

మన బొంకు బాలెన్సెంత? అస్తి పాస్తుల వైనాలు ఏమిటి? వచ్చే జీతం ఎంత? మిగిలేది ఏమిటి? నాలుగయిదేళ్ళ తర్వాత మొదలు పెట్టి ముగ్గురు ఆడపిల్లలకీ వరసగా సంవత్సరానికొక పెళ్ళయినా చెయ్యాలి గనుక – అప్పటికి మిగిల్చిన సంపాదన – ఆ అవసరాల్ని తీరుస్తుందా? ఆ తర్వాత కుర్రవాడున్నాడు వాడికీ చదువు సంధ్యలు చెప్పించి ప్రయోజకుడ్ని చేస పెళ్ళీ పెటాకులూ చేస ఎత్రార్జితమని కొంత అందించాలి గదా! ఏమిటలా చూస్తారు?!

రమ్మిలో కవుంట్లిచ్చి దిగాలుగా ఇల్లు చేరిన కోటేశ్రావుకి అశ్చర్యం కల్గింది వాస్తవాన్కి అక్షణం వరకూ అతనూ ఆ విషయాల్ని గురించి ఆలోచించనే లేదు అకాశంలో ఎగిరే స్వేచ్ఛా విహంగంలాగా అప్పటి వరకూ కోటేశ్రావు జివితాన్ని (యీజీటీజ్‌గా తీసుకుని ఈజీగా గడుపు కొచ్చాడు

అంతటితో వదిలిపెట్టక భోజనాలయినాక అతన్ని నిద్ర పోనీయకుండా ఆ రాత్రంతా వూదర గొట్టింది జగదాంబ తన ప్రిన్సిపుల్సుని తీస తుంగలో తొక్కమంది చెప్పినట్టు వింటే సరి కాదంటే ఎందులోనన్నా దూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది చివరికి కాడి క్రిందకి లాగబడిన ఎద్దులాగ తల వంచాడు కోటేశ్రావు!

ఆ మర్నాడే సెలవు పెట్టి రిలీవయి జగదాంబ కోరిక ప్రకారం ఎన మామని కలవటాన్కి అత్తవారి వూరు వెళ్ళాడు కోటేశ్రావు

ఆ మర్నాడే కోటేశ్రావుని వెంట పెట్టుకుని హైదరాబాదు తీసుకు వెళ్ళాడు లంబోదరం

లాడ్జిలో నాలుగు రోజులుండి టాక్సీలో నాల్గు సార్లు వూరమ్మట తిరిగినాక రాజమండ్రి వేస్తారట! అని ప్రకటించాడు లంబోదరం కోటేశ్రావు తల వూపాడు అనందంగా అలాగే నన్నట్టు

రాజమండ్రి కూడా ఫర్వాలేదు ఏడాదికి ఒకటి రెండు లకారాలు చూడవచ్చు డబ్బేమయినా తెచ్చావానువ్వు?

ఖర్చులకని రెండు వేలు తెచ్చాను ఒక వెయ్యిమిగిలింది రామ! రామ! కోటేశ్రావు! ఎప్పుడు నేర్చు కుటావయ్యా ఇంకా నువ్వు? నేనిక్కడే వుంటాను నువు వెంటనే పోయి తల తాకట్టు పెట్టి ఎలాగయినా ఒక ఇరవయి వేలు పట్టుకురా లేపోతే పనికాదు చేతికి అంది వచ్చిన అవకాశం జారిపోతే మళ్ళీరాదు అని తొందర పెట్టాడు లంబోదరం

రాకరాక వచ్చిన ఛాన్సు నిజంగానే పోతుందని బయమేస స్వంత వూళ్ళో వున్న పొలం ఎకరమూ అయినకాడికి తెగనమ్మి తెచ్చాడు కోటేశ్రావు పన్నరిగింది!

కోటేశ్రావు రాజమండ్రిలో ఛార్జి తీసుకున్నప్పుడు లంబోదరం అతని ప్రక్కనే వున్నాడు అతనికి తెలీని ఎన్నో కొత్త విషయాలు తెలియ జెప్పి నాలుగు రోజులుండి అతను సంసారంతో సెటిలయినాక ఇక నీపని నువు చూసుకోమని చెప్పి హైదరాబాదు వెళ్ళి పోయాడు లంబోదరం

ఒక సంవత్సరం గిర్రున తిరిగే సరికి– కోటేశ్రావుకి ఎన్నో సంగతులు తెలవటంతో పాటు ఖర్చు పెట్టిన పాతిక వేలూ చేతికొచ్చి ఆ పయిన మరో పాతిక వేలు కళ్ళ బడ్డాయి ఇంతకి అంతయితే అంతకి ఎంతా–

అని ఆత్రంగా రెండో సంవత్సరం కోసం కోటేశ్వ్రావు ఎదురు చూస్తున్న తరుణంలో –

హఠాత్తుగా ఒకరోజు ఆఫీసుకొచ్చి ఛార్జి పుచ్చేసుకున్నాడు పున్నారావు

'నేను వచ్చి సంవత్సరమే గదా అయింది! మూడు సంవత్సరాలు వరకూ నా సీటు ఇదేగదా? అని కోటేశ్వ్రావు అనగా– అదంతా నాకు తెలీదు అని కోటేశ్వ్రావుని రిలీవు చేసేఃసి ఛార్జి పుచ్చుకున్నాడు పున్నారావు

ఆ మర్నాడే లంబోదరం దగ్గరకి పరుగెత్తి వెళ్ళి మొర పెట్టుకున్న కోటేశ్వ్రావుని ఓదార్చి అపున్నారావా! అతను నాకు తెల్సు అతను వినాయక్రావు గారి కాండిడేటు మన ఎక్స్ పార్టీ మనిషి అన్నాడు లంబోదరం


మరి ఇప్పుడు ఏదిదారి?' అని కోటేశ్వ్రావు మొత్తుకొనగా – చిరునవ్వు నవ్వి – దారివుంది ఏలూరు అయితే నీకు ఎట్లా వుంటుందంటావ్? రాజమండ్రికంటే మంచిప్లేసు అక్కడయితే సంవత్సరాన్కి రెండున్నర లక్షలు చూడవచ్చు పైగా ఇపుడు నీవు పద్ధతికి అలవాటు పడ్డావు గనుక దోకాలేదు!'అన్నాడు లంబోదరం

బాగానే వుంటుంది – అని కోటేశ్వ్రావు ఆశగా అనగా – యాభయివేలు నీవికావనుకో నిమాషాలమీద పని జరిపిస్తాను అని లంబోదరం అనగా వెంటనే వెళ్ళి రాజమండ్రిలో సంపాదించి మూటగట్టిన యాభయివేలూ తెచ్చి అతనిచేత బెట్టాడు కోటేశ్వ్రావు ఏమయితేనేం? పని జరిగింది! ఏలూరులో ఛార్జి పుచ్చుకొని సంసారంపెట్టిన రోజున లంబోదరాన్కి డిన్నరు ఇచ్చి – మామయ్యా! నీమేలు ఈ జన్మలో మర్చిపోను, అని కృతజ్ఞతలు చెప్పుకున్నాడు కోటేశ్వ్రావు – పట్టుబట్టలుపెట్టి

ఏలూరు అనుకున్నదానికంటే బాగానేవుంది తొమ్మిది నెలలు తిరిగేసర్కి ఖర్చయిన యాభైయివేలూ రాబట్టుకుని ఆపైన మరొక యాభయివేలు గుంజాడు కోటేశ్వ్రావు వెదవపేరు వచ్చినా అదివేరే సంగతి జగదాంబతో కల్సి ఒక శ్రావణ శుక్రవారంనాడు గుడికివెళ్ళి పూజలు జరిపించి నిశ్చింతగా ఆఫీసుకి వెళ్ళేసరికి పున్నారావు ఎదురయాడు కోటేశ్వ్రావుకి

చార్జి తీసుకోటాన్కి వచ్చాను అన్నాడు నిర్మొహమాటంగా

పున్రావూ! ఇదెక్కడి అన్యాయమయ్యా! నేనెక్కడికి వెళ్ళితే అక్కడికి వేటకుక్కలాగ తరుముకుంటూ రావటమేనా నీ పనీ? ఇదేమైనా న్యాయంగా వుందా? – అని కోటేశ్వ్రావు ఆవేదనగా అనగా–



నేనుమాత్రం ఏంచెయ్యను? నన్ను ఆ ఎచ్చిశ్రావు కాట్లకుక్కలాగా వెంటబడి తరిమి ఆర్డరు తీసుకొనివచ్చి రిలీవుచేసాడు అని చెప్పి కోటేశ్వ్రావుని రిలీవుచేసి పారేసాడు పున్నారావు

కోటేశ్వ్రావు – మళ్ళీ లంబోదరం దగ్గరకి వెళ్ళగా – ఓహో! మారుతూ వున్న మనరాష్ట్ర పరిస్థితులే దీనంతటికీ కారణం అయినా పర్వాలేదు మన ప్రయత్నం మనంచేద్దాం నీకు గుంటూరు వేయించనా? అన్నాడు లంబోదరం

కోటేశ్వ్రావు తలవూపగా–

గుంటూరు ఏలూరుకంటే ఇంపార్టెంట్‌పోస్టు లక్షదాకా అవుతుంది, అనగా ఆలక్షా తెచ్చి ఇచ్చాడు కోటేశ్వ్రావు

డబ్బుపోయినా మొత్తానికి ప్రెస్టీజి నిలిచింది అనుకున్నాడు కోటేశ్వ్రావు గుంటూయితో ఛార్జి తీసుకున్న రోజున గుంటూరు బాగానే వుంది

సంవత్సరం గిర్రున తిరిగేసరికి ఖర్చుపెట్టిన లక్షాగాక మరో లక్ష చేతుల్లో పడింది అందుకు ఎంతగానో సంతోషమయింది కోటేశ్వ్రావుకీ జగదాంబకీ

సరిగ్గా ఆ వుగాదినాడు లాడ్జినుండి ఫోను చేసాడు పున్నారావు

ఇవాళే చార్జి తీసుకుంటాను అన్నాడు బయంకరంగా అరిగాడ్డికొట్టుక అనుకుని పున్నారావ్ ఇదెక్కడి తగులాటకమయ్యా నన్ను కుర్చీలోంచి లేపటమే నీ వుద్యోగమా! నక్షత్రకుడిలాగ నావెంట బడ్డావేమిటీ? దుఃఖంగా గద్గదంగా అన్నాడు కోటేశ్వ్రావు

నేనేం జెయ్యను బ్రదర్! ఆ ఎచ్చిశ్రావు వచ్చి నన్ను రిలీవు చేసాడు అతన్ని రామేశ్రావు లేపేసాడట! రామేశ్రావుని రంగ్రావూ రంగ్రావుని సుబ్రావూ లేపారట నువుగూడా ఎవర్నయినా లేపెయ్యి అని

ఈ వేమన పద్యాలు



నభమైన నందవచ్చును
ఇబమును పట్టంగవచ్చు నిమిడికె తోడన్
వ్యభిచారి మనసు నిలుపను
ప్రభువులకును సాధ్యపడదు పైకొన వేమా

చెప్పు పండగనయినా చూడకుండా కోటేశ్రావుని రిలీవు చేసేసాడు పున్నారావు నిర్దయగా మరల కోటేశ్రావు హైదరాబాద్ పరుగెత్తి మొత్తుకొనగా – అంత విని లంబోదరం నవ్వాడు ఎం పర్వా లేదన్నట్లు చూసాడు

ఈ మద్య లంబోదరం బాగా మారాడు స్టేటస్ పెరిగిపోయింది

ముతక ఖద్దరు వదలి ఎల్కు దరిస్తున్నాడు ఆటోలు మానేసి టాక్సీలు కావాలంటున్నాడు

కుర్చీలాట

ఇద్దరు ఆడపిల్లలకీ ఇంజనీర్లనీ డాక్టరు చదువు చదివే కొడుక్కి పెద్ద కంట్రాక్టరుగారి అమ్మాయినీ తెచ్చి పెళ్ళిళ్ళుచేసాడు ఏకంగా హైదరాబాదుకే మకాం మార్చి స్వంత ఇల్లు కొన్నాడనీ నలుగురూ అనుకోటం

కోటేశ్రావు! ఈసారి ఏనుగు కుంభస్థలాన్నే కొడదాం తెనాలిగాని గుడివాడగాని వేయించమంటావా? అని అడగ్గా–

అలాగే అన్నట్టు తలాడించాడు కోటీశ్రావు

మరి దానికి రెండు లక్షలవుతుంది అని లంబోదరం అనగా ఆ రెండు లక్షలూ తెచ్చి అతనిచేతబెట్టాడు కోటేశ్రావు

మొత్తానికి పని జరిగింది కాని కాకుల్నికొట్టి గ్రద్దలకు వేసినట్లయింది గుడివాడలో గుండూరావుని కుర్చీలోంచి లేపుతూ ఎంతో సంతోషించాడు కోటీశ్రావు మాడిపోయిన గుండురావు మొహంచూసి ఆనందించాడు బగవంతుడి దయవలన ఈ కుర్చీలో ఓ రెండేళ్ళ పాటు కూర్చోగలిగితే – పోయిన సొమ్ముని తిరిగి సంపాదించుకోవచ్చు – అని బార్యాపిల్లలతో గుడికి వెళ్ళి బారీగా పూజలు చేయించి ఆఫీసుకి వెళ్ళాడు కోటేశ్రావు తొలిసారిగా కుర్చీలో గుండూరావు కూర్చుని వున్నాడు గుండులాగా!!

ఇదేమిటి? నాకుర్చీలో మీరు కూర్చున్నారు? లేవండి లేవండి అని కోటేశ్రావు అనగా–

ఆగండి ఆగండి ఈ కుర్చీ నాదే నన్ను మళ్ళీ ఇక్కడికివేస్తూ మిమ్మల్ని చింతపల్లి అడవుల్లో గిరిజనుల్ని వుద్ధరించే పోస్టంగు ఇస్తూ రాత్రే లేటెస్టుగా జారీ అయిన ప్రొసీడింగ్సు ఇవిగో సీ టీ సీ మీద మీకు కావాలంటే సంతకంపెట్టి వెళ్ళండి పెట్టనన్నా నాకేం పోయింది లేదు అని గుండూరావు ఆ ప్రొసీడింగ్సు చూపించి కాపీ తెప్పించి తాగమని రిక్వెస్టు చేయగా – అది తాగిబోల్డు దుఃఖపడి హైదరాబాద్కి పరుగుదీసాడు కోటేశ్రావు లంబోదరం దగరకి లబో దిబో మంటూ కోటేశ్రావు తీరా అక్కడికి చేరేసరికి – లంబోదరం అక్రితం రాత్రే అర్జంటు పనిమీద ఢిల్లీ వెళ్ళాడని తెలిసింది ఎలాగో నంబరు తెల్సుకుని ఫోనులో పట్టుకుని అతనికి విషయమంతా వివరించగా–

అలాగా! ఆ ఆఫీసరు మన దగ్గర డబ్బు తీసుకుని అవతలి పార్టీ వత్తిడికి లొంగాడన్నమాట! నేను తిరిగి వచ్చాక

మీరు ఎన్నాళ్ళలో తిరిగి వస్తారు అని ఆత్రంగా అడగ్గా–

నెలో రెండ్నెల్లో పట్టచ్చు ప్రస్తుతం నేను మనకి ద్రోహం చేసిన ఆ ఆఫీసర్ని నాగాలాండ్ ట్రాన్స్ఫర్ చేయిస్తున్నాను అందువలన

ఇపుడు మరి నన్నేం చేయమంటారు? అని దీనంగా అడిగాడు కోటేశ్రావు ప్రస్తుతానికి ఆ కొత్తచోట చేరిపో మనం తర్వాత తీరిగ్గా మాట్లాడుకుని వుంటాను మినిస్టరుగారి ఎ ఏ కబురు పంపారని మనిషి వచ్చాడు లంబోదరం ఫోను పెట్టేసాడు

బరువయిన గుండెలతో దిగులుగా శూన్యంలోకి చూసాడు కోటేశ్రావు చిన్నతనంలో తను స్కూల్లో ఆడి ఓడిపోయి వుక్రోషంతో ఆపూట తిండిమానేసిన కుర్చీలాట గుర్తుకి వచ్చింది □

ఈ కథ పూర్తిగా కల్పితం ఎవర్నీ వుద్దేశించి రాసిందికాదు –రచయిత

కొత్త సెరిలాక్ ఆపిల్



మీ పాపాయికి సెరిలాక్ లాభాన్ని అందించడానికి మరొక మార్గం



మీ పాపాయికి మరొక లాభాన్ని అందజేసేందుకు యిదిగో కొత్త సెరిలాక్ ఆపిల్. మీ బాబు కొత్త రుచులను అలవరుచుకున్నప్పుడు, అతని ఆహారంలో వైవిధ్యం తెచ్చేందుకు సదవకాశం. దీనితోబాటు, ఆపిల్ పండ్ల మంచితనం కూడా లభిస్తుంది. మీరు మీ పాపాయికి సెరిలాక్ ఆపిల్ యిస్తున్నారంటే, అతనికి సెరిలాక్ లాభాలన్నింటిని యిస్తూనే ఉన్నారన్నమాట—ప్రతిసారి తినిపించినప్పుడు పరిపూర్ణమైన పోషక శక్తి, చక్కటి రుచి, కణాలలో తయారుకావడం.

కాబట్టి 4 నెలల నుంచి, పాలు త్రాగించడంతోబాటు సెరిలాక్ వీట్, 6 నెలల నుంచి సెరిలాక్ ఆపిల్ యివ్వండి. మీ పాపాయికి సెరిలాక్ లాభాన్ని అందజేసేందుకు రుచికరమైన రెండు మార్గాలు.

పరిశుభ్రంగా తయారుచేయడానికి, మీ పాపాయికి సమతూకంలో పోషకాహారం సమకూర్చేందుకుగాను, దయచేసి డబ్బా మీద ఉన్న సూచనలు జాగ్రత్తగా అనుసరించండి.

ఉచితం
బేబీస్ హెల్త్ రికార్డు బుక్
వీరికి వ్రాయండి : సెరిలాక్
పోస్ట్ బాక్స్ నం. 3
న్యూ ఢిల్లీ—110 008

Nestlé

K.K.SWAMY/FSL/4/85 TEL



ఎం ఎస్ అనంతపురం

★ ప్రేమించుకున్నాము నిన్ను తప్ప ఎవరినీ పెళ్లి చేసుకోనని ఎన్నో ఉత్తరాలు రాసింది కాని యిప్పుడు పెద్దలకు యిష్టంలేదని- కాదంది జాతకాలు కుదరలేదు ఇద్దరి జాతకాలూ ఒకటే అన్నారంటూంది

● ఇవన్నీ మామూలే తమ్ముడూ ఎరికివారు ప్రేమించ కూడదన్న సత్యాన్ని పదేపదే నిరూపించే- సందర్భాలివి బహుశా- నిలకడైన ఉద్యోగం లేదనో లేదా స్వంతంగా పెళ్లాడేక వెనుకండగా ఎవరూ ఉండరనో బయపడతారు లేదూ ఒప్పుకున్న పెళ్లి కొడుకు తరఫువారు ఆఖరు క్షణాన కట్నం బేరాలకు దిగడం కూడా- లేకపోదు సభ్యత కల్గిన యువకులు- ఉత్తరాలు తిప్ప యిచ్చేస్తారు ఇదో పీడకల- అని మరిచిపోతారు అమ్మాయిని పట్టి బుద్ధి చెప్పాలనుకోడం తప్పు ఎందుకో తెలుసా? యీ సమాజంలో అమ్మాయిగా పుట్టడమే ఓ పెద్ద గుణపాఠం మనిషిగా చదువుకున్న మనిషిగా ఇంగితం తెలిసిన మనిషిగా ఆలోచించుకో గల మనిషిగా చూడబడని- కన్య ఎల్లలు- ఆర్థికంగా స్వంత కాళ్లమీద నిలబడితేగాని మేం పెళ్లి చేసుకోమనుకునే మనుషులుగా మారేదాకా- యింతే తరువాత కూడా- అర్జించే బానిసలు చాలామంది వున్నారు ఎవరేనా చెప్పకలరుగాని మనిషిని మార్చడం కష్టం- ఎవరికి వారు చేసుకో వలసిన నిర్ణయం అది ఎరికి ప్రేమకంటే పలించని ప్రేమ గొప్పదని- హాయిగా వుండు

ఎమ్ ఐ ఆర్ విజయవాడ

★ ఎంతో ధైర్యంగా నమ్మివుండే వాళ్లే అవసరంవస్తే తప్పుకుంటారెందుకు?

● అతిగా నమ్మడం- నమ్మడం కాదు! ఆదార పడటం!!

ఎ ఎస్ ఆర్ పర్లాకిమిడి

★ నభూతో నభవిష్యతి వలెవున్న నేటి ఈ రాజకీయ చదరంగంలో కాకతాళీయంగా ఎల్లప్పుడు పెద వాళ్లనే పావులుగా వుపయోగించి ప్రతిఫలం వారనుభవిస్తారు శూన్యంలోకి వీళ్లని తోసి ఆనందిస్తారు

● ఇది నభూతో నభవిష్యతి ఎలా అవుతుంది బ్రదర్ ఇది నిత్య నూతనం దినదిన గండం- అరచేతిలో వైకుంఠానికి ఆశపడని పేదవాడుండడు దాన్ని చూపెట్టని రాజకీయవేత్త వుండడు

ఎమ్ జి దుబాయి

★ మీ ప్రశ్నావళి చదివి మిమ్మల్ని బాగా అర్థం చేసుకున్నాను మీరు నాకు స్వంత అక్కయ్యలా కనిపిస్తారు నాకు జీవితం అంటే ఒక బాధ లాంటిది ఆ బాధ మీకు రాయాలని వుంది జవాబిస్తారా?

● చంపావు! చూశావా చుట్టరికం కల్పితే- బాధలే పంచుతారు అన్నది నిజం చేస్తున్నావు? జీవితం బాధ అని జీవించడం- ప్రారంభిస్తే- అది అలాగే అనిపిస్తుంది ఏ రోజు కారోజు- చాలెంజిగా తీసుకుని ఈ రోజు హాయిగా గడిపాను అనుకోడం అలవాటు చేసుకోవడం మంచి పద్ధతి

ఎమ్ ఎస్ ఎన్ అన్నవరం

★ లాకప్ మరణాలు- కామెంట్?

● అదే నాకర్థం కావడంలేదు లోకల్ గూండాలు తన్ని స్టేషన్‌కి తెస్తున్నారా? రాజకీయ గూండాలు చచ్చేముందు తెచ్చి పడేస్తున్నారా?? లేకపోతే పోలీసులింత కిరాతకాలు చేయడం ఎమిటి?! ఎన్నో రాజకీయ పోరాటాలలో ఖైదీల పట్ల గౌరవం ప్రదర్శించే వారని మా నాన్న చెప్పేవారు ఎన్నో సందర్భాలలో అతి జాగ్రత్తగా న్యాయం చేకూర్చిన సందర్భాలు స్వయంగా చూశాను- అలాగే స్వాతంత్ర్యపూర్వం వారి మాటల్లో- పోలీసుల చేతిలో వాళ్ల యిబ్బందులూ విన్నాను! ఏది సత్యం? ఎద సత్యం? నాకే అర్థం కావడంలేదు!

★ కుల మతా లెందుకు?

● మొదట్లో వృత్తి వ్యాపకాల కోసం పెళ్లి పేరంటాల కోసం ఇప్పుడు- ఓట్ల కోసం!

★ నేటి రాజకీయాలపై మీ అభిప్రాయం?

● సినిమాలే బూతు సినిమాలని అనుకుంటుంటే- రాజకీయాలంతకంటే బూతుగా చేశారు అయినా యువకుడు వివేకవంతుడులా కనిపించే రాజీవునికీ దరిద్రం పెద్దలు- ఏ ఐ వి గారో ఎందుకు చెప్పరు? అర్థంకాదు బహుశా ఏ బాషలోకీ అనువదించ అనువుగాలేని యీ నోటి దురుసుతనం ఎలా చెప్పడమో తెలియక వూరుకుంటున్నారా అనిపిస్తోంది ఏమైతేనేం? కాంగ్రెసు గౌరవానికి భంగం కల్గించడం- మెచ్చదగినది కాదీ స్వార్థ రాజకీయపరులకి అని నా ఉద్దేశ్యం తె దే గిల్లి వదిలితే- వారి అనుభవం ఏమైపోయింది? అలా కల్లుతాగిన కోతుల్లా గెంతడానికి?!

ఎ పి ఎల్ కలిగిరి

★ రామలక్ష్మిగారూ! ఆంధ్ర సచిత్ర వారపత్రిక ద్వారా చక్కని నవల మాకు అందించకూడదూ? మీ సీరియల్‌దీన్లో చదివి చాలా సంవత్సరాలైంది

● నాకూ రాయాలనే వుంది లతా కాని ఒక పత్రికలో ఒకేసారి ఒకే రచయిత పేరు రెండుసార్లు పడుతూ రావడం బాగుండదేమోనని కాస్త జంకు అంతే

పి వి ఎ హైదరాబాదు


★ దేశంలో ఏ సమస్యలు లేవన్నట్లు ఏ పత్రిక తిరగేసినా స్త్రీల సమస్యలు వరకట్న సమస్యలు వ్రాస్తున్నారుగదా! కట్నం అక్కరలేదని ఎవరేనా ముందుకువస్తే అనుమానంగా చూస్తారు దీనికి మీ సమాధానం ఎమిటి?

● ఎముందీ? తరవాత కిరసనాయిలు డబ్బా కేసవుతుందా అన్న సంకోచం- అలా అనుమానించేలా చేస్తుంది- ఎల్ల తల్లి తండ్రులని అయినా ఎల్ల చదువు కుటుంబం- సంస్కారం యివన్నీ చూస్తూ కట్నం వద్దు- నేను అంచేత గొప్పవాడిని అనుకోడం ఎలా వుంది?!


సి హెచ్ కె వి విజయనగరం

★ షష్టిపూర్తి భార్యా భర్తల దాంపత్య జీవితంలో 60 ఎళ్ళు నిండితే కదా చెయ్యాలి మరి భర్తకు 60 నిండితే చేస్తారెందుకు?

● దాంపత్య జీవితంలో 60 నిండడం చాలా అరుదు అంతేకాదు 50 దాటితేనే ఆడదాన్ని ముసల్ది అనేస్తుందీ సమాజం ఇక ఆమెకి భర్త ఎం గౌరవం యిస్తాడు?! ఇంటి చాకిరీకి- చేయచ్చు షష్టిపూర్తి- ఆడదానికి! □




నిత్య నూతన సీరియల్ ప్రారంభం



సామాన్య గృహిణులచేత కూడా మళ్ళీ మళ్ళీ చదివింప
చేసిన, ఈ నవలని మీ కోసం 50 సంవత్సరాల తరువాత
మళ్ళీ సీరియల్‌గా అందిస్తున్నాము.

మంచి సాహిత్యం ఎప్పుడూ మెప్పు పొందుతుంది,
మేధస్సుకు పదును పెడుతుంది,
మనసును ఉర్రూత లూగిస్తుంది.
అందుకే–
పేజీ తిప్పండి వారం వారం చదవండి!


‘‘వేయి పడగలపాము
విప్పారుకొని వచ్చి
కాటందుకొన్నది
కలలోన రాజును’’



సుచ్చన్న పేట వీథులలో నొక యువతి యిట్లు పాడుచు గంతులు వేయుచు మొగమున నున్న పెద్ద కుంకుమబొట్టు చెమటకు కాఱిపోవు చుండగా చేతనున్న వేపమండ మాటిమాటికి ఊగులాడించుచు జుట్టు విరియబోసికొని ఎయ్యెద తొలగుటగూడ నెఱుగని తన్మయత్వముతో కొంత సేపు పరువెత్తుచు గొంత సేపు తొందరగా తిరుగుచు నుండెను పది ఎదమూడేండ్లలో బడిన బాలురంద ఱాయమ పోయినంత మేర ఆమె వెంట పరువెత్తుచుండిరి ఆ వీథి చివర రావిచెట్టు కింద నుబ తీర్చిన కొందరు పెదలు తమలో తాము ర చకార్యము లాలోచించుకొనుచు మధ్య నీయమ సంగతియు ప్రస్తావించుచుండిరి

ఒకరు – మరల గణాచారి ఎడులు దేరినదే!

మఱొకరు – గణాచారితేదు గిణాచారి తేదు ఇది యొకయాట వయసులో ఉన్న ఆడది ఎగ్గులేక యిట్లూరి వెంట గంతులు వేయుటకు తల్లిదండ్రు లొప్పుకొన్నందుకు చెప్పవలయును

ఇంకొకరు ముసల జమీందారుగారు పోదురని ఆఱు నెలల క్రింద గణాచారి చెప్పెనుగదా! గణాచారి కాకపోయిన ఎట్లు చెప్పగలిగెను?

వేఱొకరు – గ్రుడ్డివాని చేతి ఱాయి! తగిలిన తగులును తగులదును

అప్పటికి పది గడియలు ప్రొద్దెక్కెను వేసగి ఈదురుగాలి కొట్టుచుండెను బడి వదలి పెట్టిన పిల్లలు పలకలు పుస్తకాలు చంకనిడి నుదురుల పోసిన చెమ్మటలు – చొక్కాలు పైకి లాగికొని ముంజేతులతో తుడుచుకొనుచు – గుఱ్ఱములు ఖదను త్రొక్కినట్లు పరువులెత్తుచు గృహోన్ముఖులైరి కడుపునిండ యువ్వతిని పాలేరు బుడవాండ్రు రావియాకు చుటలు కాల్చుచు పశువులను పొలాలకు తోలుకొని పోవుచుండిరి గొల్ల ముసలమ్మలు పశువులు పోవుచు వేసిన పేడకళ్ళకై పోరాడుకొనుచుండిరి బ్రాహ్మణ స్త్రీలప్పుడే యిండ్లలోని పనులు ముగించుకొని మడిబట్ట లుదుకుటకు యుజాల మీద వేసికొని చెఱువుకు పోవుచుండిరి కూలితలు పొలముమీద పని చేయుచున్న వరలకు తట్టలలో యువ్వయి నరును దీసికొనిపోవుచుండిరి ప్రాత కాలము తెలియకుండ మధ్యాహ్నమగుచుండెను ఆ జాము ప్రొద్దెక్కిన యెండలలో క్రమక్రమముగా వెచ్చదనములు ముదురుచున్నను గాలి పొరలింకను గోరు

వెచ్చునగానే యుండెను ఆ గోరువెచ్చదనములకే గణాచారి తాళలేక పోయినది ఆమె కొంత సేపటికి పోయి రావిచెట్టు క్రింద నున్న పెద్ద మనుష్యుల వద్ద కూర్చుండెను ఆమె రాకతో వారి ప్రస్తావనము ఆగిపోయెను

* * * *

ఇప్పుడు సుబ్బన్న పేట యున్న ప్రదేశమంతయు మూడు వందల యేండ్ల క్రిందట మహారణ్యము ఆ యరణ్యములో నొక చిన్న పల్లె యుండెడిది ఆ పల్లెలో నొకపేదకాపు కాపురముండెడివాడు అతడు అడవిలోని పుల్లల నేఱి తెచ్చి కట్టెల కొట్టి తెచ్చి అవి దూరపు పట్టణములకు పోయి అమ్ముకొనుచు జీవించును అతని కొక యావుండెడిది అది కపిల ఆ యావు సొగసేసొగసు అది కుండంత పొదుగుతో నిగనిగలాడు మేనితో గుజ్జురూపుతో విదియనాటి చందురుని శృంగముల వంటి శృంగములతో మెడలోని దృష్ట త్రాడుతో అడవులకు మేతకై పోవునపుడుగాని వచ్చునప్పుడు గాని జనములకు దానిమీద చూపే చూపు ఆ కాపునకా కపిల పాకిట ఒదిగియున్న నందినీదేనువు అతని అల్లారుముద్దు బిడ్డ అతని బిడ్డల పాలిటి కాణాచి దానినతడు వేయికన్నులతో కాపాడుకొనును ప్రొద్దున నా తల్లి కుండెడు పాలిచ్చి యడవులకు బోవును రాతిరికి వచ్చి మఱల కుండెడు పాలిచ్చును ఆ పాలతో అతని కాపురమునకు వేఱేపంటలే అక్కఱలేక పోయినవి శ్రీ మహాలక్ష్మి వలె ఆవు వచ్చినను పోయినను కన్న యా కాపు కన్నులు చల్లని వెన్నెలలు కాచుచుండెను

ఇట్లుండ ఆ యావు ప్రొద్దుగ్రుంకగనే యడవుల నుండి మరలి యింటికి వచ్చెను కాపు పెండ్లము వచ్చిన ఆవును కట్టివేసి దూడను గుంజకు లాగి కట్టి తోడుమాలు తెత్తమని యావు పొదుగు వంక చూచెను పది ఎకరములు కోసి కుప్ప వేసి నట్లుండు ఆమె పొదుగు నాడు చిక్కి పలుచబడి యుండెను ఎమూ యిట్లున్నదని యనుకొనుచు లోనికిపోయి తోడుమలు తెచ్చి దూడను విడిచెను తల్లి దూడను దగరకు రానీయలేదు కాపు బార్య

వేయి పడగలు

ఎంపమువేయ బోయెను వేయనీయలేదు

ఆమె ఎలపంతముగ పాలు తీయబోయెను గోవు ఎగచి తన్నెను

సాధువులలో సాదువు నన్ను గన్నతల్లి నాయావు ఈ నాడేల తన్నెనా? యని యామె లోలోన గుమ్మటిల్లిపోయెను కాపు వచ్చెను ఈ సంగతి కాపుతో ఆమె వెంటనే చెప్పెను ఆవునకు దిష్టితీసిరి పులి విస్తరాకులు దిగదుడిచి తగులబెట్టిరి ఎఱ్ఱనినీళ్ళు తీసిపోసిరి ఆవు చేరకట్టనీయలేదు ఎవరో గిట్టనివారు అడవిలో పాలు ఎండుకొని పోయిరని యూహించిరి గిట్టనివారు లేరు కనుకనా? వారికిని వీరికిని పోరాటము జరిగినది కాని లాభమేమి?మరునాడు సాయంతనమున గూడ మఱల నిట్లే అవువచ్చినది కాపుపాలు తీయ బోయెను ఆవు తన్నెను కాపునకు పట్టరానంత ఆగ్రహము వచ్చెను ఆవును మళ్ళ వేయువాని ఎలిచి వానిని జావమోదెను వాడు బాబూ! నేను వేయికళ్ళతో కాచుచునే యుంటిని కను మొఱగించి ఆవు ఒక అరగంటసే పెచట నున్నదో అంతేను! ఇక నే నేపాప మెరుగ నని వాడు మొఱపెట్టెను కాపున కేమియును తోచినదికాదు ఆ రోజునను ఆ మరునాడును ఎల్లలు పెరుగులేదని యల్లరి చేసిరి


ఆవు నాలుగురోజులు అయిదు రోజులు పాలీయలేదు కాపు ఆవు నడవికి పోనీయకుండ యింటివద్దనే కట్టివేయుద మనుకొన్నాడు ఒక నాడు అడవికి వదలలేదు ఆవు అంబా యని అడలిపోయెను దాని యాక్రందనము విని కాపు దానిని వదలిపెట్టెను సాయంవేళకు ఆవింటికి వచ్చెను మరల తన్నెను అన్ని ప్రాణములు దాని మీదనే పెట్టుకొన్న యా కాపు సంసారమున కీ సంఘటనములతో మతి పోయినది చివర కొక్కటే యుపాయము మిగిలినది కాపు తన పని మానుకొని యావును తానేపోయి రెండుమూన్నాళ్ళు కాచి సంగతి యేమో తెలిసికొనవలయును సరేనని అనాడావు వెంటపోయెను ఆవు మీదనే కన్నులు పెట్టుకొని అట్లే పగలు పగలెల్ల దాని వెంటనే యుండెను ఇంక ప్రొద్దుగ్రుంకపోవు చున్నది పశువు నింటికి తోలుకొనిపోవు వేళ యయినది దూరముగా పోయిన దూడను మళ్ళ వేయుటకు కాపింత కనుచాటు కావలసి వచ్చెను ఇంతలో ఆవు కనిపించలేదు కాపు ఆ చెట్టు వెనకచూచెను ఈ పొదచాటున చూచెను ఆవు కనిపించలేదు నిస్పృహుడయిన కాపున కొక యర గంటయయిన తరువాత దూరమున చెట్ల గుంపులో నుండి వచ్చుచున్న యావు కనబడెను అతడు పోయి యామె పొదుగు పరీక్షించెను చీకి వేసిన మామిడిటెంక వలె నామె పొదుగు చిక్కియుండెను ఆ చెట్ల గుంపులోనికి పోయి యా చుట్టుపక్కల నంతటను వెదకెను కాని యేమియు గోచరించ లేదు ఏమి చేయును? కాళ్ళీడ్చుకొనుచు కాపు తిరిగి ఆవును తోలుకొని యింటికి వచ్చెను

ఆ నాడు రాత్రి అతనికి నిద్రపట్టినది కాదు ఇది యేమో మాయగానున్నదే! అంతపఱ కట్లే యున్న ఆవంతలో నెట్లు తప్పించుకొని పోయినది? ఎక్కడికి వెళ్ళినది? ఆ చెట్లలో నుండి వచ్చినది ఆ వెనుక నెవ్వరు లేరే! ఇది యేదో చిత్రముగానున్నది అన్న యూహలతో నే అతనికి తెల్లవాఱెను

మఱునాడు మఱల ఆవువెంట పోయెను అనాడు నట్లేయయ్యెను మూడవనాడు కాపిట్లు కాదను కొనెను ప్రమత్తతకు ప్రాణములు వెలకట్టి కను లావు మీదనే పెట్టి యట్లేయుండెను ఏమఱుపాటు లేని కాపును తప్పించుకో లేక కపిల ప్రొద్దుగ్రుంకు వేళకట్టే బయలుదేరెను కాపునూ వెంబడించెను ఆవు ఆ చెట్ల చాటునకు పోయి యొక పుట్ట మీద నిలుచుండెను కాపు కొంచెము దగ్గరలో దానికి కనపడకుండ ఒక పొదమాటున నక్కెను కాని అట జరుగుచున్న సర్వము అతనికి కనుపించుచునే యుండెను

పుట్టలో నుండి యొక దివ్య సర్పము వెలికివచ్చి నోరు తెఱచి పొదుగు వద్ద పడగవిప్ప నిలచి యుండెను కాపునకు కనులు భైరులు క్రమ్మెను కాపు కొంతసేపటికి తమాయించుకొని తలగుడ్డ తీసి నేలపై పెట్టి మ్రొక్కి యటు చూచుచుండెను ఆవు పొదుగు నుండి పాలు దారగా జారుచుండెను పాము త్రాగుచున్నది కాబోలు! తాను కనులతో చూచినది బార్యకు చెప్పవలయునని కాపు మనస్సులో ననుకొనెను కాపు మఱల జూచెను ఒక శిరస్సు కాదు ఆ సర్పమునకు రెండు శిరస్సులు ఈ మహత్తు ఊరందరికి చెప్పవలయు ననుకొన్నాడు కాపు మఱల చూచెను గదా సర్పమునకు నాలుగు తలలు

కాపునకు తల తిరిగిపోయెను దిగ్భ్రాంతుడై అతడచటనే మూర్ఛబడి పోయెను కాపు కన్ను తెఱచుసరికి యా వతని వద్ద వచ్చి నిలువబడెను అతడు నెమ్మదిగ లేచి దూడను వెదకుకొని య వువెంట నింటికి వచ్చెను ఆవు నడచినంత సేపు దాని అడుగు లతని ప్రాణము మీద పడుచున్నట్లు



నందురు కొందఱుకాదందురు కొందఱు నమ్ముదురు కొందఱు నమ్మరు అట్లే యీ గణాచారిని గూర్చి కొందఱు ఎరిహాసము చేయుచు నచ్చిరి వారందఱకు ఏవో చిన్న చిన్న ఆపదలు రా మొదలిడెను అందుచే విశ్వాసమే ఎక్కువగా వ్యాపించెను

క్రమక్రమముగా ఆ ఊరికి సుబ్బన్న పేట యను పేరు వచ్చెను అది పెద్ద గ్రామ మయ్యెను ఆలయమును కోటయు పూర్తి యగుటకు పదియేండ్లు పట్టెను ఆలయముకన్న కోట యందమైనది కోటకన్న ఆలయ మందమైనది ఎచ్చటిచ్చటి వారును వచ్చి దర్శించిపోదురు కోట చూచిపోదురు కాని జరిగిన దొక్కచిత్రము జమీందారు కట్టించిన ఆలయము సుబ్రహ్మణ్యే శ్వరునిదా?నాగేశ్వరస్వామిదా? బ్రాహ్మణుండు సుబ్రహ్మణ్యేశ్వరునకు చిన్న ఆలయము కట్టించెను కాశీ నుండి గొప్పమహత్తుగల శివలింగము తెచ్చి నాగేశ్వరస్వామి యన్న పేరుతో దానికి ప్రతిష్ఠ చేసెను ఈ దేవాలయములో నొకమూల సుబ్రహ్మణ్యస్వామి యాలయమున్నది

వీరన్న నాయడుగారికి చిన్నప్పటి నుండియు విష్ణుభక్తి యెక్కువ అందుచేత నాయన వేరే వేణుగోపాలస్వామి యాలయ మొకటి కట్టించెను రాజు స్వాములకు నిత్యధూప దీప నైవేద్యములకు కల్యాణోత్సవములకు భోగములకు ప్రత్యేకములైన యేర్పాటులు చేసెను గొప్పసన్నాయి పాటగాంధ్రు – మంగలులు వచ్చి మిరాశీలు సంపాదించుకొని ఈ గ్రామమున నివసింప జొచ్చిరి దేవదాసీలు వచ్చిరి వైష్ణవోత్తములు విచ్చేసిరి శైవులరుదెంచిరి అందఱకు రాజు వీళ్లేర్పరచెను

అదివరకు చిన్నపల్లియైన ఆ చోటు నేడు దేవతలకు నిలువ నీడ అయ్యెను భక్తులకు కొంగు బంగార మయ్యెను ధర్మమునకు నివాస స్థానమయ్యెను ముక్తికి మార్గమయ్యెను సుబ్రహ్మణ్యేశ్వరస్వామి పలిచిన పలుకు దైవము గణాచారి ముఖమున రానున్న యాపదలు

వేయి పడగలు

చెప్పును పరిహారము లుపన్యసించును అవినయములు శిక్షించును అందుచేత ఊరెల్ల స్వామి పేరన్నచో గడగడ అందుచేత భక్తి ప్రపత్తులును ప్రబలినవి

వీరన్న నాయని కుమారుడు నాగన్న నాయడు తండ్రి చనిపోయి కొడుకు రాజ్యమునకు వచ్చెను ఈ దేవాలయాది నిర్మాణహేతువైన యా బ్రాహ్మణుడు చనిపోయి యాయన కుమారుడు నాగేశ్వరశాస్త్రి పెత్తనదారయ్యెను ప్రాత గణాచారి గతించి ఆమె అన్న కూతురు మరల గణాచారి అయ్యెను ఆమెకు మఱల వివాహ ప్రయత్నములు చేసిరి చేసినపుడెల్ల నామెయు స్మృతితప్పి పడిపోవుచుండెను అందుచేత నామెయు అవివాహితగానే యుండెను ఈ రీతిగా ఆ కాపునింట నొక్కతియే యాడశిశువు కలుగుటయు ఆమె సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గణాచారి యగుటయు అనువాయిత యయిపోయెను

వీరన్ననాయని వంశమువారు స్వామికి బ్రతినిధులు బ్రాహ్మణ వంశము వారు ప్రచారకులు కాపువంశపు టాడ పడుచులు స్వామికి వ్యాఖ్యాతలు ఈ రీతిగా భూమ్యాకాశముల మధ్య స్వర్గమర్త్య లోకముల మధ్య బ్రత్యక్షా ప్రత్యక్షములమధ్య నొక స్థిరమయిన సంబంధ మేర్పడెను

పైని భగవంతుడు క్రింద రాజును బ్రాహ్మణుడును ఈ రెండు మహాసంస్థలకు మధ్య గణాచారి త్రెంచరాని లంకె

ఇది నాల్గు స్తంభముల ధర్మ మంటపము స్వామి జమీందారు బ్రాహ్మణుడు గణాచారి – వీరు నల్గురు స్తంభములు

ఈ మంటపములో సుబ్బన్న పేట ప్రజలు మహోత్సవములు చేయు చుందురు ధర్మార్థ కామమోక్షము లను పఱటిచెట్లు కట్టిన యీ నాల్గు స్తంభములు నిత్యము శుభచిహ్నములై పచ్చనై శోభనహేతువులై యుండెను

ఈ ధర్మమంటపము నిత్యకళ్యాణము పచ్చ తోరణముగా మూడు వందల యేండ్లు నిరంతరముగా అప్రతిహతముగా శోభాయమానమై యొప్పెను ఈ మూడు వందల యేండ్లలో వేయిపడగలతో బాలించిన నాగేశ్వరస్వామి సుబ్బన్న పేట మీద తన సహస్రఫణా మండలి ఛత్రముగా చాచి ఆ చల్లని నీడలో ఆయూరి ప్రజల జోకొట్టెను వారును ధర్మమోక్షముల మధ్య నూగుచున్న యర్థ కామములను ఉయ్యేలలో సుఖ నిద్ర గాంచు చుండిరి


ఇన్నినాళ్ళు స్వామి పడగలు ప్రజలకు చల్లని నీడ నిచ్చుటకు విరిసెను కాని కాటు వేయుటకు విరియలేదు స్వామి రెండు వేల కన్నులు ధర్మము చేత బొండుమల్లెలు విరిసినట్లున్న నాల్గుదిక్కుల తనివితీర చూచుచు ప్రశాంత జ్యోతిస్సులు విరజిమ్మెను గాని ధర్మచ్యుతికుపితములై రక్త కాంతులు వెదజల్లలేదు

సుబ్బన్న పేట కట్టించిన బ్రాహ్మణుడే ఆ యూరు మూడు నాల్గువందల యేండ్లుండునని నిర్ణయించెను అంత జ్యోతిశ్శాస్త్ర పారంగతుడు అంత వాస్తువిజ్ఞాత అంత సర్వజ్ఞ శేఖరుడు సుబ్బన్న పేటను నిత్యమైన దానినిగా ఏల చేయలేదని యిప్పటి యా యూరిలో నివారి కొందఱు వాదము కాని యాయన సర్వజ్ఞుడే గాని సర్వాధికారి కాడు వాస్తు విజ్ఞాతయే గాని వాస్తు నిర్మాతగాడు శాస్త్రపారంగతుడే గాని శాస్త్ర స్రష్ట గాడు

మూడు వందల యేండ్లయిన తరువాత సుబ్బన్న పేట నశించి పోవుటకు బీజనిక్షేపము కలుగుననియు ఆయన నిర్దేశించెను ఆ హేతువులు పుట్టినవని నేటి గణాచారి సూచించుచుండెను కాని యూరిలో జాల మంది గణాచారి వాక్యముల యందనాదరము చూపు చుండిరి

* * *

అట్లు ముదురుచున్న యెండలకు తాళలేక గణాచారం పోయి రావిచెట్టు క్రింద కొంత సేపు





కూర్చుండి సన్నని గొంతుకతో వేయి పడగల పాము విప్పారుకొని వచ్చి అని పాట మొదలిడెను అందులో నొక యువకుడు - వద్దని యితరులు కనుసన్నలతో వారించుచున్నను అమె కెదురుగా నిలుచుండి యిట్లనెను 'ఏమమ్మా! గణాచారి! ఈ ఎచ్చిపాట లెందుకు? వేయి పడగలేమిటి రాజును కఱచుట యేమిటి? అదియును కలలో వచ్చి కఱచినదా? ఈ పాటికీ పాట చాలించి యింటికి నడువుము నడివయస్సులో నున్నావు కులమువారి కప్రతిష్ఠ తెచ్చుచుంటివి పెండ్లియు లేదు పెటాకులు లేదు పెండ్లి పేరెత్తినంతనే హూహూహాహా యని పడిపోదువు అన్నియు వేషములుగా నున్నవి నీవు నిజముగా గణాచారివే అయినచో నీకు గూడ చెమట యేల పోసినది? నీకును అలసట యేల వచ్చినది' నీవు నిజముగా దేవునిదానవే అయినచో నేదీ? నీ మాహాత్మ్యము చూపించుము నేను నిన్నిట్లు ధిక్కరించు చున్నాను గదా నన్నేమియు చేయలేవేమి? అని విజృంభించుచుండగా నచ్చటనున్న మఱి యిద్ద అతనిని బలవంతముగా నటనుండి లాగుకొని పోయిరి మఱి కొంద "అతని కిది తగదు మఱీ ఎదప కాలము వచ్చినది అబ్బా! యిది యేమి పగుల బడిపోవుట! ఈ కాలపు వారందరు చెప్పెడివారు లేక చెడిపోవుచున్నా రని యనిరి అవునని కాదని వేయి విదము లయిన వాదములు బయలుదేరినవి

ఇది జరిగినంత సేపు గణాచారి యేమియు

వేయి పడగలు

మాటాడలేదు ఒకటి రెండుసార్లు తలయెత్తి ఆ యువకుని వంకచూచెను ఒకసారి జనము నంతయు పరిశీలించెను

జనము క్రమక్రమముగా నెవరిదారిన వారు పోజొచ్చిరి చివరకు గణాచారి యొక్కతెయే ఆ చెట్టు క్రింద మిగిలెను రెండు జాములు కావచ్చినది

విశ్వనాథ పాఠం

తొడుసాయి - పాలు త్రాగుటకు యుండు
పాడుగు కడుగుట
గిన్నెలో ఉంచే పాలు

ఎత్లికలు = పచ్చ్ర్ఘఫుల
అపను = ఎత్తు
మిరాశ = ఉడఘ్నుమలు
కండువట = ఒ ఒఖ్గయు
కండు - కరిసు
అక్రోణము - కత్తి చివర
మెయుఅప్పు = గుతొ యుగ్గు
శిలాఎతర్ధిక - ఆరుగు
గుహ = పాట

వేసంగి మండుటెండలు లేత రావియాకుల మీద ఎడి దగదగ లాడి కదలినపుడు తళతళ మెఱయు గోధుమవన్నె త్రాచుల పడగల వలె ప్రకాశించు చుండెను రావి యాకుల చిన్ని చిన్ని తోకలు చాచిన నాల్కల వలె తోచెను దూరమున నాకాశములో తెల్లని సన్నని మబ్బులు పలుచనై చెరలాడి తెల్ల త్రాచులు మసకలాడినట్లు పడగలు విప్పినట్లు ఒకదానిపై నొకడు ధూకి కఱచు కొన్నట్లు పరవళ్ళు త్రొక్కినట్లు నానా రీతుల గోచరించెను

ఎండయేమో కసటిక్కి మహాభుజంగ మొకడు కుంతమై బుస్సుమని పడగవిప్పి తోకమీద లేచి నిలచినట్లు దుర్నిరీక్ష్య మయిపోయెను

అంత గణాచారి లేచి యింటిక బయలు దేఱెను దీర్ఘములై యర్ధనిమీలితములైన యామె కనులు సగము విరిసిన నల్లత్రాచు పడగల వలె అక్షికోణముల ముడుతలు వడిన గీతలు చాచిన నాల్కల వలె బయంకర మందహాసము చేసెను అట్లు పోవుచున్న గణాచారి కెదురుగా ఒక మహాపురుషుడు వచ్చుచుండెను అతనిని చూచి నంతనే గణాచారి వికృత హాసము చేసి యతని కెదురుగా పాడుచు పరువెత్తెను

వేయిపడగల పాము విప్పారుకొని వచ్చి
కాటందు కొన్నది కలలోన రాజును

ఈ పాట పాము బుసకొట్టినట్లుచ్ఛరించినది గణాచారి

(ఇంకా ఉంది)

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీదే పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి

★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి కాపీ కార్టూన్‌లు పంపరాదు

యద్యదాచరతిశ్రేష్ఠః

ఎ.వి.వి.యస్.యస్.ప్రసాద్.
మూర్తిరాజా

ఎక్కడో ఎప్పుడూ పేరు కూడా వినని ప్రాంతానికి నన్ను అపాయింట్ చేశారు–

ఇన్నేళ్ళు కష్ట పడి చదివింది ఎక్కడో ప్రపంచానికి దూరంగా వున్న పల్లెటూళ్ళో పని చేయడానికా?

ఎం బి బి యస్ ప్యాస్ అయిన వెంటనే ప్రాక్టీసు పెట్టడం ఇష్టం లేక గవర్నమెంట్ వుద్యోగానికి అప్లయ్ చేశాను–

వారం క్రితం అపాయింట్ మెంట్ ఆర్డర్ వచ్చింది

ఏదో పాలెం ట !

ఇన్నేళ్ళ జీవితంలో నేను చాలా వూర్లు చూశాను ఎప్పుడూ ఆవూరు పేరు కూడా వినలేదు ఇప్పుడు ఈ ఆర్డర్ వచ్చాకా ఆ పేరుతో ఓ వూరుందని తెలిసింది !

ఆ వూరు వెళ్ళే వుద్దేశం లేక పోయినా చాలా మందిని ఆవూరు గురించి అడిగాను ఎవరికీ ఆవూరు గురించి తెలీదుట

చివరికి–

ఇవాళ పొద్దున్నే–

ఆ వూరు గురించి తెలిసింది

మా ఫ్యామిలీ ఫ్రండ్ ఒకాయన జాగ్రఫీ ప్రొఫెసర్

మొదట్లో ఆయన కూడా ఆ పేరు విని అసలా పేరుతో ఓ వూరువుందా(?) అని ఆశ్చర్య పడినా తరువాత తన కొలీగ్స్‌ని ఎంక్వయిరీ చేసి కనుక్కున్నారుట

వాస్కోడి గామా ఇండియాని కనిపెట్టినంత సంబర పడి పోతూ–

తెలిసిందోయ్ ప్రసాదూ మొత్తానికి తెలిసింది నువ్వడిగిన పాలెం దారి కనుక్కున్నాను ఇక్కడ్నుంచి బస్సు మీద ప్రయాణం చేసి ఏ పాలెం చేరుకొని అక్కడ్నుంచి రైల్లో బి పాలెం వెళ్ళి అక్కడ ఎద్దుల బండో జట్కాబండో ఎక్కి సి పాలెం వరకు వెళ్ళి మధ్యలో బల్లకట్టు మీద ప్రయాణం చేసి అక్కడ్నుంచి ఆలోచించ కుండా గంట నడుచు కుంటూ వెళ్తే నీకు కావలసిన పాలెం వస్తుంది అక్కడ జనాబా అంతా వెనకబడిన తరగతుల వారుట మొత్తానికి ఎలాగైతేనేమ్ అన్ని రకాల వాహనాలు ఎక్కే వాహనయోగం పడ్తోంది అన్నారు మెల్లగా నవ్వుతూ–

నేనాయన మాటలు పెద్ద శ్రద్ధగా వినలేదు ఎలాగు వెళ్ళదల్చుకోనప్పుడు వినడం శుద్ధదండగ

ఎలాగైనా ఆ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మార్పించు కోవాలి–

కనీసం టవున్ అయినా ఫర్వాలేదు–

ఏదో రెండు మూడేళ్ళు ఎక్స్‌పీరియన్స్ అయితే తరువాత పట్నంలోనే స్థిరపడి పోవచ్చు అదీగాక రెండు మూడేళ్ళ తరువాత ఎలాగు నేనే ప్రాక్టీసు పెట్టా లనుకుంటున్నాను

ఈ రెండు మూడేళ్ళ గురించి మారుమూల పల్లెకి వెళ్ళాలా?

వుద్యోగం వది లేస్తే ?

గవర్నమెంట్ వుద్యోగం వదల బుద్ధికావడం లేదు ఎలా?

అని ఆలోచిస్తున్న తరుణంలో–

పాండురంగా రావు గారని గవర్నమెంట్‌లో హై అఫిషియల్ పరిచయ మయ్యారు ఒకానొక మిత్రుడి ద్వారా

ఆయన్ని పట్టుకుంటే కనీసం టవున్ లో అయినా వుద్యోగం వస్తుంది

ఆయన్ని కలిసి అన్ని వివరాలు చెప్పి–

అంత పల్లెటూళ్ళో ఎలా వుండడం చెప్పండి? అంతా కొత్త అక్కడ మనుష్యులూ కొత్తే వాతావరణమూ కొత్తే అన్నాన్నేను

నా మాటలకి ఆయన మెల్లగా నవ్వుతూ–

కొత్తదేముందోయ్ అలవాటు అయితే అదే పాత పడుతుంది అని నన్ను ఒప్పించడానికి ప్రయత్నించారు–

నేను వినలేదు

ససేమిరా నాకా వూరు వెళ్ళడం ఇష్టం లేదని చెప్పాను

చివరికి ఆయన సరే నీకు సంబంధించిన వివరాలు రాసీ ప్రయత్నిద్దాం అన్నారు


అన్ని వివరాలు రాసిచ్చాను

వచ్చేవారం కలవమన్నారు–

ఈ వారం లోపల ఇద్దరు' ముగ్గుర్ని కలిసి ప్రయత్నించాను కానీ పని మాత్రం జరగలేదు–?

పాండురంగా రావు గారు రమ్మన్న రోజు ఆయన దగ్గరకి వెళ్ళాను

ఆయన మళ్ళీ నన్ను ఒప్పించడానికి ప్రయత్నించి విఫలమయి–



నేనో వుత్తరం రాసిస్తాను అది తీసుకొని శేషగిరిరావు అని నా క్లాస్ మేట్ అతను ప్రస్తుతం హైదరాబాద్‌లో వుంటున్నాడు అతనిని కలిస్తే నీ పని సులభంగా అవుతుంది అన్నారాయన శేషగిరి రావు గారి ఎడ్రస్ ఖుస్తూ-

ఎడ్రస్సు పాండురంగారావు గారి వద్ద లెటర్ తీసుకొని యింటికి చేరుకున్నాను-

మామయ్య అప్పుడే ఆఫీసు నుండి వచ్చాడు విషయాల్ని వివరంగా చెప్పాను-

మామయ్య నా మాట కాదన లేదు

కాదనడని నాకు తెలుసు !

నాన్నగార్కి ఎప్పుడూ ట్రాన్స్‌ఫర్ అవ్వడం వల్ల స్థిరంగా ఒకే ప్రాంతంలో వుండడం కుదరక పోవడం చేత మామయ్య గారింట్లోనే చదువు కున్నాను చిన్నప్పటి నుండి-

మామయ్య వాళ్ళకి సంతానం లేదు

చిన్నప్పటి నుండి అబిమానంతో సొంత కొడుకులా చూసుకున్నారు

ఒక్క మాటలో చెప్పాలంటే -

నాన్నగారి ఎదురుగా నుంచుని మాట్లాడాలంటే నాకిప్పటికీ భయమే మామయ్య దగ్గరైతే నిర్భయం దానికి మించిన చనువు!

నే నిప్పుడు మెడిసన్ చదవడాన్కి కారణం కూడా మామయ్యే- టెన్త్ క్లాస్ అయిన వెంటనే బి ఎ స లో చేర్తానన్నాను నేను నాన్నగారు ఎమ్ పి స లో చేరమన్నారు ఇంజనీర్ చేయాలని ఆయన కోరిక

"యద్యదా చరతి శ్రేష్ఠః"

నాకు మెడిసన్ చదవాలని ఆకాంక్ష-

వాడు ఏది చదువుతానంటే అదే చదివించడం మంచిది బావగారు తన కిష్టమైన సబ్జెక్ట్ చదివినంత బాగా మరొక సబ్జెక్ట్ చదవలేడుగా అని నాన్నగార్ని ఒప్పించి నన్ను బి ఎ సి లో చేర్పించి నా మెడిసన్ చదువుకి నాంది పలికాడు మామయ్య-

నా అదృష్టం బాగుండి ఈ వూరి మెడికల్ కాలేజీలో నే సీట్ వచ్చింది మామయ్య గారింట్లో వుండే మెడిసన్ కూడా పూర్తి చేశాను

మామయ్య అంగీకారం పొంది నాన్నగార్కి అమ్మకి విషయాలు తెలియచేస్తూ వుత్తరం రాస ఆ రోజు సాయంత్రమే హైద్రాబాద్ బయలు దేరాను!

* * * * *

నేను వూహించిన దాని కన్నా సులభంగానే నా పని పూర్తయ్యింది

శేషగిరిరావు గార్ని కలిసిన వెంటనే ఆయన నా విషయాన్ని శ్రద్ధగా పరిశీలించి-

రికమండేషన్ లెటర్ యిచ్చారు-

ఆ లెటర్ మావూరులో వున్న సంబంధిత డిపార్ట్‌మెంట్‌లో వున్న ఆఫీసర్‌కి చూపెడ్తే పని అయినట్టే-!

ఆనందంతో తిరుగుముఖం పట్టాను!

* * * * *

ఇంటికి చేరే సరికి తాళం వేసి వుంది

మామయ్యకి అత్తయ్యకి ఉత్సాహంగా అన్ని విషయాలు చెబ్దామనుకున్న నాకు నిరాశే మిగిలింది-

పక్కింటి వాళ్ళని తాళం యిచ్చారా? ఎక్కడికి వెళ్ళారు అని అడిగాను

వాళ్ళు నాకేసి ఓ క్షణం ఆశ్చర్యంగా చూసి-

మీకు తెలీదా? నిన్న రాత్రి మీ మామయ్య గార్కి వున్నట్టుండి గుండెల్లో పోటు వస్తే ఆస్పత్రికి తీసుకెళ్ళారు !

ఆ మాట విని షాక్ తిన్నాన్నేను

నాలో మెల్లగా వణుకు

భగవాన్! మామయ్యకేం కాకూడదు!

ఆస్పత్రి పేరు కనుక్కొని-

అక్కడకి బయలు దేరాను

కాళ్ళలో వణుకు


ఏదో తెలియని బయం

నా గుండె కొట్టుకుంటున్న శబ్దం నాకే స్పష్టంగా విన్పిస్తోంది

నేను మెడిసన్ చదివినా మా వాళ్ళలో ఎవరికైనా సీరియస్‌గా వుందంటే అదోరక మైన బయంగా వుండేది

ఒక్కోసారి చదువు కోని వాడి కంటే చదువు కున్నవాడే ఎక్కువగా భయపడ్తాడేమో-

కాఫీ తాగడాన్కి కూడా ఆలోచించే మనస్తత్వం



కొందరిది
కాఫీలో కెఫిన్ అనే విషపదార్థముంటుంది !
అలాంటి మనస్తత్వం నాకు పూర్తిగా లేక పోయినా కొన్ని లక్షణాలు మాత్రం వున్నాయి-

వార్డులో
భూతంలో నిశ్శబ్దం
మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ
మామయ్య ఎడ్మిట్ అయిన గదికి చేరుకున్నాను

గుమ్మంలో నే నా కాళ్ళకి బంధాలు పడ్డాయి

మృత్యువుతో పోరాడి ఓడి పోయాడు మామయ్య
గంభీరమైన వాతావరణాన్ని భయంకరంగా చీలుస్తూ అపశ్రుతి లా అత్తయ్య రోదన
ఎవరో ఓదారుస్తున్నారు

జాతస్యహి ధ్రువో మృత్యుః

నాన్నా వాళ్ళు దూరంగా వున్నా ఆ నిజాన్ని వూహకి కూడా రాకుండా తన చేతుల మీదుగా పెంచిన మామయ్య ఇక లేడు !

నేను వూరు వెళ్ళే వర కు బాగానే వున్న మనిషి కేవలం రెండురోజుల్లో-
ఏమయినట్టు?

డాక్టర్ రూమ్ కేసి అడుగులు వేశాను
ఆ డాక్టరే మా ఫ్యామిలీ డాక్టర్
నన్ను చూసి-
కుర్చీలోంచి లేచి-
భుజం తడ్తూ సారీ మైడియర్ బాయ్ అన్నారు
నాలో ఏదో తహతహ
అంతరంలో తీవ్రమథనం
వాట్ వాట్ హేపెండ్ డాక్టర్ ? నేను వూరు వెళ్ళే వర కు బాగానే వున్నారు కేవలం ఈ రెండు రోజుల్లో
క్షణం తరువాత -
నిన్న రాత్రి గుండెల్లో విపరీతంగా నొప్పి వస్తోందని చెప్పార్ట మీ అత్తయ్యగారో ఆవిడ కంగారు పడి చుట్టు పక్కల వారి సహాయంతో ఇక్కడికి చేర్చారు జస్ట్ యిక్కడికి చేర్చేటప్పటికి కొంచెం ఆలస్య మయిందంతే జస్ట్ ఫైవ్ మినిట్స్ లేట్ ఇంక చెప్ప లేనట్టు మౌనంగా వుండి పోయారు
నాలో
వేల వేల ఆలోచనా తరంగాలు
కార్చిచ్చు లాంటి కఠిన నిజాలు కళ్ళకు కన్పిస్తున్నాయి
అగ్ని పర్వతాలు భగ్గున మండుతూ బ్రద్దలయి పోతున్నాయి
అరణ్యాలు దహించుకు పోతున్నాయి
గుండెని చీలుస్తున్న చురకత్తులు
అగ్ని తరంగాల రాపిడి
నింగి- నేల ఢీ కొన్నప్పటి శబ్ద ఘోష
నరాలు ఫగిలి పోతున్నాయి తల చిట్లి పోతోంది
ప్రళయం ప్ర ళయం
ప్ర ళ య ం!
మామయ్య అంత్య క్రియలు పూర్తయ్యాక నేనో నిర్ణయానికి వచ్చాను-
ఈ పది రోజులు తీవ్ర అంతర్ మదనానికి గురయ్యాను-
నా దగ్గరున్న రికమండేషన్ లెటర్ చింపేశాను
నేనా వూరు వెళ్తాను
నేనా వూరు వెళ్ళాలి
అవును
ఇక్కడ
ఈ మహాపట్నంలో
ఇంత మంది డాక్టర్లు
ఇంత మంది నర్సులు
ఇన్ని ఆస్పత్రులు
ఇన్ని మందులు
ఇన్ని మిషన్లు వుండగా-
కేవలం కొన్ని నిముషాలు ఆలస్యమవ్వడం వల్ల మామయ్య బ్రతకలేదు-!
అక్కడ
ఎక్కడో దూరంగా
వెళ్ళడాన్కి దారి కూడా సరిగ్గా లేని ఆ ప్రాంతంలో
ఆ మారుమూల పల్లెటూళ్ళో
డాక్టర్లంటూ వుండరు
నర్సులు వుండరు
మందులు దొరకవు (?)
మిషన్లు వూహకి కూడా రావు !
కనీసం
ఆస్పత్రిలాంటి దైనా వుంటుందో వుండదో?
మరి అక్కడి మనుష్యులో ?
నాటు వైద్యపు రాకాసి కోరల్లో
కళ్ళు పోగొట్టుకున్న వాళ్ళు
కాళ్ళు పోగొట్టుకున్న వాళ్ళు
మూఢ నమ్మకాల ఊబిలో
ప్రాణాల్ని సైతం బలి చేసుకున్న వాళ్ళు
ఎందరో
ఇంకెందరో
గుండె భరించ లేక పోతోంది ఆలోచనా వెల్లువని
మనిషిగా ఆలోచించు - అంతరాత్మ ప్రబోధన

నేనా వూరు వెళ్తున్నాను!

నా నిర్ణయం విని చాలా మంది ఆశ్చర్య పోయారు
పాండురంగా రావుగారు నా నిర్ణయానికి కొద్దిగా షాక్ తిన్నా
వెరీగుడ్ మైడియర్ బాయ్ అంటూ అభినందిస్తున్నట్టుగా భుజం తట్టారు-

కళ్ళు మూసుకుంటే-
నా కళ్ళకి-
నన్ను ప్రేమగా తన ఒడిలో పెంచిన మామయ్య రూపం తన ఒడిలోకి రమ్మంటున్న పల్లె !, □

వ్యక్తిగతం



సాంప్రదాయికంగా కాంగ్రెస్ వోట్ బాంక్‌గా పరిగణించ బడుతున్న షెడ్యూల్డ్ కులాల తెగల వెనుకబడిన తరగతుల వోట్లను ఆకర్షిస్తూ ఉత్తరాదిన కాంగ్రెస్ నాయకులలో భయోద్వేగాన్ని రేకెత్తిస్తున్నది బహుజన్ సమాజ్ పార్టీ 55 సంవత్సరాల కన్షీరామ్ ఆ పార్టీ నాయకుడు ఆయన పూనాలోని డిఫెన్స్ రిసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబరేటరీలో సైంటిఫిక్ ఆఫీసర్‌గా పని చేసే వారు 1964 లో బుద్ధ జయంతి అంబేద్కర్ జయంతుల సెలవు దినాలను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పుడు జరిగిన ఆందోళనలో ఆయన ఉద్యోగం వదులుకున్నారు తర్వాత ఏడు సంవత్సరాల పాటు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తగా ఆయన ప్రభుత్వ సర్వీసుల్లోని షెడ్యూల్డ్ కులాల వెనుకబడిన తరగతుల ఉద్యోగులను సంఘటితం చేసే కృషిలో ఉన్నారు ఈ సందర్భంగానే ఆయన ఆ వర్గాల ఉద్యోగుల శక్తిని గుర్తించారు ప్రత్యేకంగా వారికోసం ఒక సంఘాన్ని నిర్మించాలని ఆయన తలపెట్టారు ఈ సంఘం గురించి ఐదు సంవత్సరాల ఆలోచనల తర్వాత 1978 డిసెంబర్ 6న వెనుకబడిన అల్ప సంఖ్యాక వర్గాల ఉద్యోగుల సమాఖ్య న్యూఢిల్లీలో రూపు దిద్దుకుంది ప్రస్తుతం ఈ సమాఖ్యలో రెండు లక్షలకు పైగా సభ్యులున్నారు తర్వాత 1981లో కేవలం ఉద్యోగులకు మాత్రమే పరిమితం కాకుండా ఆందోళనలను ప్రజా సమీకరణను సాధించే లక్ష్యంతో దళిత సమాజ శోషిత సంఘర్ష సమితి ని స్థాపించారు ఈ సమితి సైకిల్ ర్యాలీలు ప్రజా పార్లమెంటులు వంటి వాటి ద్వారా రాజకీయ ప్రచారాన్ని నిర్వహిస్తుంది సారా వ్యతిరేక ప్రచార కార్యక్రమం వంటి సాంఘిక కార్యక్రమాలతో పాటు ఢిల్లీ హర్యానా జమ్మూ కాశ్మీర్‌లలో ఎన్నికలలో నిలబడడం వంటి రాజకీయ కార్యాచరణను కూడా ఈ సమితి చేపట్టింది ఈ రెండు సంఘాల విజయం తర్వాత కన్షీరామ్ 1984లో బహుజన సమాజ్ పార్టీ అనే రాజకీయ పార్టీని ప్రారంభించారు ఏర్పడిన ఎనిమిదో నెలలో ఎన్నికలలో పోటీ చేసిన ఈ పార్టీ స్వయంగా సీట్లు గెల్చుకో లేక పోయినా కాంగ్రెస్ వోట్లలో చీలిక తేవడం ద్వారా ప్రతిపక్ష విజయానికి దోహదం చేసింది ఒక వైపు హాజీ మస్తాన్ నుంచి మరో వైపు సి ఐ ఏ నుంచి నిధులు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ చెక్కు చెదరకుండా ఆ ఆరోపణలను ఖండించే కన్షీరామ్ మిగిలిన పార్టీలన్నీ యథాస్థితిని సమర్థించే పార్టీలనీ తమ పార్టీ మాత్రమే సామాజిక పరివర్తనను ఆకాంక్షిస్తున్నదనీ అంటున్నారు □

వారఫలం

10–4–1987 శుక్రవారం నుండి 16–4–1987 గురువారం వరకు

★ **మేషం** : భారీ వ్యాపార మయితే పోటీని ఎదుర్కొన గలరు ఉద్యోగమయితే లాభదాయకమే ఒక వేళ ప్రమోషన్ లభ్యం కావచ్చు నూతనోద్యోగాలు చేయటం మేలే వ్యాపారమందు లాభించేవారం అప్పులు వసూలవుతాయి స్త్రీలకు : సుఖ శాంతులు ధనలాభం

★ **వృషభం** ఆరోగ్య లోపం ఏర్పడుతుంది జాగ్రత్తగా చూచుకోండి ఇంట శుభం జరిగే అవకాశ మున్నది యత్నించండి అనుకొన్న వ్యవహారం అలాగే జరిగి పోవటం సంతోషదాయకం వారాంతాన ప్రయాణాలు సాగవచ్చు స్త్రీలకు : ఉద్యోగ రీత్యా సదవకాశ మున్నది

★ **మిధునం** సమయం బాగున్నది అన్ని విధాలా బలం పుంజుకొంటుంది కళారంగాన ప్రతిభ రాణింప నున్నది ఆరోగ్యం బాగుపడుతుంది వారాంతాన మీ ఆశయం నెరవేరుతుంది పోటీలందు విజయం చేకూరిందిగా! ఇకనేం? జాగ్రత్తగా పదవిని కాపాడుకోండి స్త్రీలకు : వృత్తి యందు మెరుగు ఉద్యోగరీత్యా ప్రగతి కుటుంబానందం

★ **కర్కాటకం** : ఒకటి రెండు వ్యవహారాలలో ఈ రాశివారు తప్పటడుగులు వేయవచ్చు సమాజంలో మంచి పేరు తెచ్చుకొనుటకు యత్నించండి కాలం అనుకూలం విద్యాబుద్ధులు పెంపొంద నున్నవి చిత్ర రంగ పరిశ్రమ యందు ప్రావీణ్యమున్న వారికి సదవకాశాలు లభ్యమవుతాయి స్త్రీలకు : వృధా కాలక్షేపం బంధుమిత్రులతో మాట పట్టింపులు ధనలబ్ధికి అవకాశం

★ **సింహం** ఇంట శుభం జరుగవచ్చు పెద్దల వలన రాజకీయ మిత్రుల వలన మేలు జరుగనున్నది పూర్తిగా ఆరోగ్యం చెడినవారు కోలుకొనుటకు అవకాశ మున్నది కొందరకు అనుకొన్న విధంగా ధనం అందవచ్చు స్త్రీలకు : సమాజంలో పేరు పెంపొందుతుంది వారమంతా హాయిగా ఆనందంగా గడిచి పోతుంది

★ **కన్య** ఆనందంగా వారం జరిగి పోతుంది ఏదో మహత్తర కార్య సాఫల్యానికి అవకాశం గలవారు ఉద్యోగం రావచ్చు చేసిన యత్నాలు ఫలించవచ్చు ధనాదాయం ఉండవచ్చు బంధుమిత్రుల కలయిక ఉండవచ్చు. విద్యావిషయంగా పెంపొందవచ్చు స్త్రీలకు నూతన వస్తు సేకరణకు నగలు నాణ్యాలు సాధించు కొనుటకు అదునైనవారం

★ **తుల** సజ్జన సాంగత్య మున్నది వస్తుసేకరణకు అవకాశమున్నది ఉద్యోగరీత్యా అనుకొన్న ప్రమోషన్ సిద్ధిస్తుంది ఒకటి రెండు వ్యవహారాలు కొంత తికమక చేయకపోవు స్త్రీలకు : రాజకీయంగా అనుకూలత లేదు కొందరు ఆరోగ్యం చూచుకోవాలి

★ **వృశ్చికం** గ్రహించండి ఇంకా అనుకూల సమయం రాలేదని గ్రహిస్తారు రాజకీయాలలో తల దూర్చటం అనర్థదాయకమే గదా! సదవకాశాలు జారవిడువకండి మొదట తట్టిన ఆలోచనయే మీకు అనుకూలమని గ్రహించండి స్త్రీలకు : వృత్తి యందు పెంపు పెద్దల సహకారానికి చివరి రెండు రోజులు మేలైనవి

★ **ధనుస్సు** ఒక్క విషయం/చేపట్టి ముగించలేక సగంలో వదలినారుగదా! ఎందుకంత అలక్ష్యం? పట్టు విడువకండి కృషి చేయండి ఉద్యోగ యత్నాలు సానుకూలం చేసి కోండి స్తోత్ర పాఠకులను దరికి రానీయకండి పుణ్య కార్యాచరణమునకు దిగండి స్త్రీలకు : ఆత్మీయుల కలయిక ఆనందం ఉద్యోగరీత్యా అనుకూలం


★ **మకరం** తిరిగి తిరిగి ఒకానొక వ్యవహారం సానుకూలం గావించు కొంటారు ధనికులో సంఘ పెద్దలో ఒకానొక విషయంలో మిమ్ములను ఆదుకొంటారు దరిదాపుల్లో ఏదో మేలు జరుగుట నిశ్చయం స్త్రీలకు : సర్వ విధాలా అనుకూల సమయం

★ **కుంభం** దూర భారాలకు పోవాలనే సంకల్పం మార్చుకోండి అనుకూల సమయం గాదు శుభ కార్య ప్రయత్నాలు కూడా సాగిరావు అనుకూలత లేనప్పుడు అన్నీ అంతే ధనలోపం లేదు స్త్రీలకు : రాజకీయాలందలి చొరవ లాభదాయకం గ్రహించాలి

★ **మీనం** నూతన మిత్రులు చేరుతారు బంధువుల రాక చెప్పదగిన సమయం కార్ఖానాలందు గనులందు పని చేసే వారికి అనుకూలం కృషి రాణిస్తుంది అనుకొన్న విధంగా గెలచారుగా! ఇకనేం? ప్రజాసేవ చేయండి కొందరకు దూర ప్రయాణాలు చెప్పదగిన సమయం స్త్రీలకు : వృత్తి యందు వికాసం నలుగురిలో మాట చెలామణి

–విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

Summercool Super Breeze Summerking



Super Deluxe 5 Star Electronic Desk All purpose Bracket

తాజాదనంతో పులకింపజేసే గాలులు
ఎన్నెన్నో తీరుల్లో మరెన్నో రూపాల్లో

ఒకటి కాదు ఇరవై రకాల పంకాలు మీకోసం, ఈ చక్కని
గాలులు మీకోసం ఒకదాన్ని మించిన మరొక పంకా
ఏళ్లై ఏళ్ళ పరిశోధనా, వికాసంతో ఓరియంటల్ వారు
రూపొందించారు, ఈ రకరకాల తీరుతీరుల పంకాలు
ఎన్నెన్ని రకాల మోడల్స్, సాధారణమైన మూడు బ్లేడ్ల
పంకాల నుంచీ అందం చిందించే నాలుగు బ్లేడ్ల పంకాలదాకా
సీలింగ్ పంకాలు, పెడస్టల్ పంకాలు టేబుల్ పంకాలు కూడాను
ధరలు కూడా ఎంత సరసమని! తాజాదనం రేకెత్తించే
చల్లని గాలుల్లా అలా చక్కగా.
అన్ని ప్రత్యేకతలున్న వీటిని చూస్తూ చూస్తుంటే, ఏ పేరు గల
పంకా తీసుకోవాలని నిర్ణయించుకోవడం తేలికే అనుకోండి,
కాని వీటిలోంచి ఏ రకం తీసుకోవాలి అన్నది కొంచెం కష్టమే మరి

ఓరియంట్

ఈ తాజాదనంతో పులకింపజేసే గాలులు జీవితమంతా మీకే

ASP OGI 114 87 TL

కుక్క బతుకు

దేవినేని ఉష

శ్రావణ మంగళవారం చల్లని సాయంకాలం గుమ్మంలో నిలబడి ఎదిరింటివేపు చూస్తోంది తులసి

ఎదురింట్లోకి కాలేజీ స్టూడెంట్ ఒకతను కొత్తగా దిగాడు తులసిని గమనించిన వెంటనే అతను బైటకువచ్చాడు తులసి చిలిపిగా కన్నుకొట్టింది దాంతో అతనికి గ్రీన్ సిగ్నల్ లభించింది రాత్రికి రమ్మన్నట్టుగా సైగజేసి లోపలకు వెళ్ళిపోయింది తులసి

*　　　*　　　*

ఛా ఛీ అంటూ తలుపు తోసుకుని లోపలకువచ్చి అన్నం తినేస్తున్న కుక్కను అదిలించింది నీలిమ

అన్నం పాత్రలో తినగా మిగిలిన గడ్డను పట్టుకుని బైటకు పరిగెత్తింది కుక్క

పాడు కుక్క అన్నం అంతా తినిపోయింది నీలిమ కళ్ళలో నీళ్ళుతిరిగాయి టైమ్ మిట్టమధ్యాహ్నం పన్నెండు దాటిపోయింది ఆఫీసుకు వెళ్ళిన భర్త బడికి వెళ్ళిన పిల్లలు వచ్చే టైమ్అయింది ఇప్పుడు మళ్ళా అన్నం వండాలి అసలే అంతా ఆకలితో వస్తారు ఉసూరుమంటూ బియ్యం కొలిచి బొగ్గుల కుంపటి రాజేసి ఎసరుపెట్టి పొయ్యి విసురుతూ కుక్కను మనసులోనే శాపనార్థాలు పెట్టసాగింది నీలిమ

*　　　*　　　*

ఎదురింటి స్టూడెంట్ అటూ, ఇటూ రోడ్డును పరికించాడు ఎవరూ లేరు తొమ్మిది దాటిపోవటంతో వీధిలో మనుష్య సంచారం బాగా తగ్గిపోయింది వీధిలైట్లు మాత్రం వెలుగుతున్నాయి గబాలున తులసి గది తలుపు తోసుకుని లోపలకు దూరాడు

తులసి కూడా అందుకే ఎదురు చూస్తోంది అతన్ని చూడగానే లేచింది తలుపు గడపెట్టేసింది

డబ్బు తెచ్చావా? చలాకీగా అతని జేబులో చేయిపెట్టింది అందులో వున్న నోట్లు తీసింది చాలా తక్కువ వున్నాయి మొహం చిట్లించింది తరువాత దొరికినదానితో మేలనుకుంది సూట్‌కేసులో ఆ సొమ్ము జాగ్రత్త చేస్తూ అతన్ని చూపులతోనే రెచ్చగొడుతూ నవ్వింది

*　　　*　　　*

నీలూ! ఎక్కడ చచ్చావు? నీలిమ భర్త భాస్కర్ పెద్దగా అరిచాడు

వాకిట్లో రేగుపళ్ళు బేరంచేస్తున్న నీలిమ పరిగెత్తుకుంటూ వంటగదిలోకి వచ్చింది

ఆరోజు ఆదివారం అని భర్త తెచ్చిన కోడిమాంసం ఘుమఘుమలాడేట్టు వండి అక్కడ పెట్టింది అది కాస్తా మాయదారి కుక్క ఫలహారం చేసింది

ఛీ వెదవబ్రతుకు జన్మానికో శివరాత్రి అని తెచ్చిన కూర తినే ప్రాప్తలేదు కొంపలో భాస్కర్ భార్యను నిరసనగా చూస్తూ లోపలకు ముందు గదిలోకి వెళ్ళిపోయాడు

నీలిమ మనసు చివుక్కుమంది ఆరోజు ఆ భార్యాభర్తలు ఎల్లలతో పాటుగా పచ్చడి భోజనాలు చేసారు

భాస్కర్ చాలా చిన్న ఉద్యోగి అతనికొచ్చే జీతం భార్యా ఇద్దరు ఎల్లలతో అతి పొదుపుగా వాడుకుంటున్నారు వాళ్ళు ఉండేది రెండుగదుల పూరిల్లు వంటగది తలుపు గెడ వూడిపోయింది దానిమూలంగా తలుపు లోపలనుండి బోల్టు వేసుకునే అవకాశం లేదు ఫస్టు తారీఖున అద్దె పుచ్చుకోవడమేకాని ఇంటి యజమానికి ఆ తలుపు గెడ వెట్టించాలంటే సాగదు ఆ ఒక్క చిన్నపనికి ఏ పనివాడురాడు

ఆ వీదిలో ఆ దొంగ కుక్క ఫలహారంచేయని ఇల్లులేదు నీలిమ వంటిల్లు దానికి మరీ పుట్టిల్లు కారణం ముందుకాళ్ళు ముట్టితో తోయగానే ఆ తలుపు వచ్చేస్తుంది

నీలిమ ఎంత జాగ్రత్తగా ఉన్నా ఏరోజు దానికి ఏదో ఒకటి దానం చేయకతప్పదు

*　　　*　　　*

తులసికి ఎదురింటి స్టూడెంట్ ఖాతా పోయింది కాలేజీలో ఫీజులు కట్టకుండా పుస్తకాలు కొనక అతడు తండ్రి పంపే సొమ్మంతా తులసికి ధార పోస్తున్నాడు దాంతో అతడి తండ్రి వచ్చి కొడుకు వ్యవహారం అంతా గ్రహించి కొడుకును హాస్టల్‌లో పెట్టి చక్కాపోయాడు తులసి కొత్త గాలం తయారుచేసుకుంటోంది

తులసి పేరు తులసికాని గంజాయి మొక్కలాటిది పేరులో వున్న పవిత్రత బ్రతుకులో లేదు ఎవరికి పుట్టిందో ఎలా పెరిగిందో ఆమెకే తెలియదు శీలం కాపాడుకోవల్సిన వయసు వచ్చేసరికి దాని విలువ ఏమీలేకుండాపోయింది అదే బ్రతుకుతెరువు అయింది ఆమె వుంటున్న వీధి మురికివాడ పేరులోకి వస్తుంది కాబట్టి జనం ఆమెను అక్కడ నుండి తరిమికొట్టలేదు అయినా ఆ వీధిలోని ఆడంగులంతా తమ భర్తలు తులసిని చూస్తే అప్పడాల కర్రతో బుర్రలమీద రామకీర్తన పాడిస్తారు అవకాశం వున్నవాళ్ళు మాత్రమే తులసితో గడపొచ్చు ప్రస్తుతం వారే తులసి కొమ్ముకాస్తున్నారు

నాన్నా! అదెవత్తో తులసట మీ అల్లుడు దాన్నిపెట్టుకుని కులుకుతున్నాడు కన్నీరు కారుస్తూ తండ్రి రాజారావుతో చెప్పింది పరిమళ

రాజారావు పెద్ద సారా కాంట్రాక్టర్ ఒక్కగానొక్క కూతురు పరిమళను తన అంతస్తును ఐశ్వర్యాన్ని చూసి ఇల్లరికం వచ్చిన మోహన్‌రావు చేతిలో పెట్టి చివరకు ఆ అల్లుడిని గుండెలమీద కుంపటిలా పెట్టుకున్నాడు

మోహన్‌రావు మామగారి వ్యాపార సూత్రం ఐన సారాను దివ్యంగా సేవిస్తూ ఆయన జేబులో సారా అమ్మగా వచ్చే కాసులతో కాంతలను పోషిస్తూ కులాసాగా కాలక్షేపం చేయసాగాడు ఇప్పుడు తులసి వలలో చిక్కాడు

వింటున్న రాజారావు పళ్ళు నూరాడు ఈసారెలాగైనా అల్లుడికి బుద్ధిచెప్పి దారికి తేవాలనుకున్నాడు

*　　　*　　　*

మోహన్‌రావుకు మామగారిమీద పీకలదాకా కోపంవచ్చింది సారా+సొమ్ము అందనివ్వకుండా చేస్తున్నందుకు డబ్బులేనిదే తులసి గెటవుట్ అంది కుక్కలా పెళ్ళాం దగ్గర చేరక తప్పలేదు

అలారాదారికి అంటూ ఈసారి అన్ని హద్దులో వుంచారుతండ్రీ కూతురు

*　　　*　　　*

ఢమఢమ పాత్రల చప్పుడుకు మంచినిద్రలో వున్న నలిమ భాస్కర్ ఉలిక్కిపడి లేచారు

దొంగలంటే నీలిమ వణికిపోతోంది

భాస్కర్ చిరాగ్గా చూసాడు నీ మొహం మన వంటగదిలో ఏముందని దొంగలు వస్తారు? ఎహాశ నీ మిత్రుడే అయివుంటాడు ఉండు అంటూ లేచి మెల్లగా వంటగదిలోకి వచ్చాడు నీలిమ వర్త వెనగ్గా వచ్చింది ఉదయానికని నీలిమ రుబ్బి ఉంచిన ఇడ్లీపిండి నేలంతా పలికిపోయి పాత్రలనిండా అంటుకుపోయి ఈ దంపతులను చూసి పరిహసిస్తున్నట్టు తెల్లగా మెరుస్తోంది వీరి రాక గమనించిన శునకరాజం అప్పటికే అదృశ్యం అయింది

ఖర్మ! అంటూ నలిమ నుదుటుమీద కొట్టుకుంటూ తలుపువేపు చూసింది తలుపుకు అడ్డుగా లోపలపెట్టిన ముక్కాలిపీట తిరగబడి మూడు కాళ్ళు కనిపిస్తున్నాయి తలుపు ఓరగా తెరచివుంది

భాస్కర్‌కు పిచ్చి కోపం వచ్చింది ఈసారి ఆ కుక్కను చంపడమో లేకపోతే ఈ కొంప మార్చడమో ఏదో ఒకటి జరగాల్సిందే పగబట్టిన పాపన్నలా శపథం చేసాడు

నీలిమ మాత్రం దేవుడా! అంటూ బకెట్‌తో నీళ్ళు తెచ్చి అదంతా శుభ్రం చేయసాగింది

*　　　*　　　*

మీకిది న్యాయంకాదు నీరజ భర్తను అసహ్యంగా చూస్తూ అంది

సుందర్ సుందరంగా నవ్వుతూ తన సరసనే

నుంచున్న అందాల బొమలా తన కంటికి కనిఎస్తున్న తులసని గదిలోకి తీసుకువెళ్ళబోయాడు

ఆగు నీకు సిగ్గులేదూ? ఇలా ఎందరి కొంపలు కూలుస్తావు? నీరజ తులసని తీవ్రంగా చూస్తూ అంది

తులస నిర్లక్ష్యంగా నవ్వింది నేను కావాలనేం నీ ఇంటికి రాలేదు హొటల్‌కు సరిపోను డబ్బులేక ఆయనే నన్నిక్కడకు తెచ్చాడు నవ్వుతూ అంది

నీరజా! ఎమిటీ గొడవ? , నన్ను ఇంట్లో ఉండమంటావా? బైటకు పొమ్మంటావా? సీరియస్‌గా చూసా డు సుందర్

మిమ్మల్ని ఎన్నిచేసినా నేను బైటకు పొమ్మనను కారణం ఎమిటో తెలునా? మీమీద న కున్న ప్రేమ కాదు సంఘంలో నా బిడ లు విలువగా బ్రతకటానికి తండ్రి కావాలి కాబట్టి వస్తున్న దు ఖం ఆపుకుంటూ వంటగదిలోకి పరిగెత్తింది నీర

తులస విలాసంగా సుందర్‌ని మురిపిస్తూ అతని పడకగదిలోకి నడిచింది

★ ★ ★

బ్రదర్! మన పార్టీకి ఊరిబైట బంగ్లా విస్కీ బ్రాందీ అన్నీ రెడీ! ఒక పిల్ల దొరకాలి ఇక జగ్గు జీవన్‌తో అన్నాడు

జగ్గు జీవన్ మదన్ ప్రదీప్ దనవంతుల ముద్దుబిడ్డలు

ఆరోజు జీవన్ బర్త్‌డే అందుకే ఆ రాత్రి ఆ సందర్భంగా పార్టీ ఎర్పాటుచేసుకుంటున్నారు

ఒరేయ్! ఎలా నలుగురం వుండి ఒక్క పిల్లనైనా పట్టకపోతే ఎం పార్టీ! జీవన్ ఆలోచనలో పడ్డాడు

ఫ్రెండ్స్! తులస అని ఒకదాని గురించి విన్నాను దానికి సొమ్ముకూడా ఇవ్వకుండా టోకరా కొట్టొచ్చు మదన్ అన్నాడు అందరి కళ్ళలో శాడిజమే వింతగా మెరిసింది

ఓ కే అందరూ చేతులు కలుపుకున్నారు

★ ★ ★

ఎద్ద బేరం తగిలినందుకు తులసకి చాలా సంతోషంగా వుంది డబ్బున్న యువకులు కాబట్టి





రామనామమే మధురం

అన్నిటికంటె ఏది మధురమైనది అంటే రామనామం అంటారు రామభక్తులు అతి సరళంగా పలకగలిగిన నామం ఈయనది శ్రీ త్యాగరాజు రామదాసు పట్నం సుబ్రహ్మణ్య అయ్యరు కేవలం శ్రీరాముడిమీదే లెక్కలేనన్ని కీర్తనలు రచించారు మిగతా వాగ్గేయకారులు కూడా రాముని బహువిధాలుగా పొగిడారు

శ్రీ త్యాగయ్య సీతమ్మ మాయమ్మ రామా ఐకనన్ను శ్రీరామజయరామ మొదలైన కీర్తనలను ఉత్సవ సాంప్రదాయ కీర్తనలుగా రచించారు రామదాసు గారైతే శ్రీరామునిపై భక్తితో ఒళ్ళు తెలియక కారాగారవాసం అనుభవించారు సత్యవాక్య పరిపాలకుడిగా ప్రజాశ్రేయస్సు పరమార్థంగా భావించేవాడిగా శ్రీరాముడు వినుతికెక్కాడు వ్యక్తిగతంగా కూడా ఎత్యవాక్య పరిపాలకుడిగా ఏకపత్నీవ్రతుడుగా వాసిగాంచాడు

సీతారాముల విగ్రహాలే తనకు నిధి అనే నిధి చాల సుఖమా రాముని సన్నిధి చాల సుఖమా అని కల్యాణి రాగంలో త్యాగయ్య ఆలపించారు అతడంత ప్రాణప్రదంగా భావించే సీతారాముల విగ్రహాలు కూడా నీటిపాలయ్యాయి అవి దొరికితే ఆనందంతో కనుగొంటినీ అని బిలహరి రాగంలో పాడారు ఇంక అబేరి రాగంలో 'నగుమోము' కీర్తన ఈనాటికీ కచేరీలలో ప్రత్యేకంగా శ్రోతలచే కోర బడుతోంది హంసనాదంలోని బంటురీతి కొలు వీయవయ్య రామా అనే కీర్తన పాడినవారు ఏకాగ్రతతో పాడితే రామునికేగాక సంగీతానికి బంటులవుతారు వందనము రఘునందనా సేతుబంధనా అన్నమోహన రాగ కీర్తన పాడితే ఆ రాగంలోని కంపితగమకాలతోపాటు మన శరీరం కూడా రామునిపట్ల పవిత్ర భావనతో కంపిస్తుంది

ఇంక రామదాసుగారి ఒక్కొక్క కీర్తన ఒక్కొక్క మీగడ తరక అని చెప్పడంలో అతిశయోక్తిలేదు సరళమైన సులభమైన శైలితో కూడిన వ్యావహారిక భాష ఈయన కీర్తనలలో కానవస్తుంది పాడే పాటను ఎప్పుడూ సాహిత్యం అధిగమించకూడదు ఎందుకంటే స్వేచ్ఛగా పాడేవారి గళం ప్రధానం అందరూ సాహిత్యంలో పండినవారే వుండరు అందుకే విశేషమైన సంగీత పరిజ్ఞానం సాహిత్య పరిజ్ఞానం లేకపోయినా భక్తిభావం వుంటే చాలు రామదాసుగారి కీర్తనలు పాడటానికి ఇంక సంగీతం బాగా వచ్చినవారికి ఈయన కీర్తనలు పాడితే యిట్టే ప్రత్యక్షమయే రాగస్వరూపం చూసి ఆనందం అంచులుదాటుతుంది ఇక్ష్వాకుల తిలక పలుకే బంగారమాయె ఏతీరుగ నను అనే కీర్తనలు విన్నవారికే ఈ సంగతి అర్థమవుతుంది

ఇంక పాడటం వ్రాయడమేకాదు జనరంజకం అవడం ప్రధానమనేవారికి చక్కని ఉదాహరణ పట్నం సుబ్రహ్మణ్య అయ్యరు కీర్తనలు శ్రీ చిట్టి బాబుగారి శ్రీ వెంకటస్వామి నాయుడిగారి వీణ వయొలిన్‌ల ద్వారా బహు సంగీతశ్రోతలకు కదన కుతూహలంలోని 'రఘువంశ సుధాంబుధి చంద్ర తెలుసు ఇంకా సింధుమందారి కుంతలవరాళి ముఖ్యంగా బేగడ రాగంలో ఈయన కీర్తనలు చేశారు ఈయన కాలంనాటికే ఆంగ్లేయుల సంగీతం మనదేశంలో వ్యాపించింది అందుకే ఈయన కీర్తనలలో మెలోడీ కంటే హార్మొనీ సంగీత మెక్కువ అతి కఠిన గాత్రం ఈయనదంటారు విశేషమైన సాధనతో క్రియకు నూట ఎనిమిది అక్షరాలు తాళంలో ప్రదర్శించారట మీగడతో సమానమైన బేగడరాగం ఈయన సాధన చేసి న్యాయంచేశారుట అందుకే బేగడ సుబ్రహ్మణ్యఅయ్యరు అని వీరిని అనేవారుట

పండితపామరులుకూడా హృదయగతంగా సమానులే! సర్వుల హృదయాలలోనూ నివాస ముండే శ్రీరాముడు ఆర్తత్రాణపరాయణుడూ అనాథరక్షకుడేగాక సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారం అందుకే ఇన్ని యుగాలు మారినా ఏటేటా శ్రీరామనవమి సంబరంగా జరుగుతోంది

–కె నాగేశ్వరి

కుక్క బతుకు

చాలా ముట్టజెప్తారనీ దానితో ఒక స్వంత యిల్లు ఏర్పరచుకోవచ్చనీ వారి అండతో పైకి రావచ్చనీ బాగా ఆశపెట్టుకుంది

ఆ నలుగురు యువకులను ఎలా మెచ్చిక చేసుకోవాలో అవసరాలు ఎలా గడుపుకోవాలో రకరకాలుగా కలలుకంది ఆ రాత్రి ఊరిబైట బంగ్లాలో పెట్టుకున్న పార్టీకి ఆలోచించకుండా ఒప్పేసుకుంది

★ ★ ★

అటు యిటు చూసింది! దొంగకుక్క దొడ్లో నీలిమ కనబడలేదు ఆమె బాత్‌రూంలో స్నానం చేస్తోంది

ఆరోజు భర్త పుట్టినరోజు అని గారెలు చేసింది నీలిమ దొంగకుక్క సంగతి తెలిసి ఆ గిన్నెలన్నీ ముందు గదిలో పెట్టి ఆమె స్నానానికి వెళ్ళింది

కుక్కకి గారెల వాసన తగులుతోంది కానీ గిన్నెలు కనబడలేదు మెల్లగా వంటగది తలుపు తోసింది ముందు గదిలోనుండి కమ్మని వాసన దాని ముక్కుకు సోకింది ఎల్లిలా అడుగులో అడుగు వేస్తూ ముందుగదిలోకి వచ్చింది

భాస్కర్ మంచంమీద పడుకొని పుస్తకం చదువుతున్నాడు కుక్క అది గమనించింది మెల్లగా గారెలగిన్నె వద్ద జేరింది గిన్నెపై మూత కిందపడేసి ఆత్రంగా గారెల గిన్నెలో తల దూర్చింది

గిన్నెపై మూత కిందపడిన శబ్దానికి భాస్కర్ తల తిప్పాడు గారెల గిన్నెమీద ఎగబడి తింటున్న దొంగ కుక్కను చూడగానే ఆగ్రహం మిన్నుముట్టింది అతనిలో విచక్షణా జ్ఞానం నశించింది ఎక్స్‌ప్రెస్‌లా లేచి తలుపుమూసేసాడు

కుక్క కుయ్యిమంటూ పారిపోవాలని చూసింది దారి దొరకలేదు భాస్కర్ పడకకుర్చీ కర్ర లాగాడు పట్టరానికోపంతో దాని నెత్తిన ఒకేఒక దెబ్బ బలంగా కర్రతో కొట్టాడు

ఆ దెబ్బ కుక్క ఆయువుపట్టుమీద తగిలింది ఆ ప్రాణి భయంకరంగా ఆర్తనాదం చేస్తూ కిందపడి గిలాగిలా కొట్టుకుంటూ ప్రాణాలు వదిలింది


అప్పటికి చలనం వచ్చింది భాస్కర్‌లో నీలిమ వంటగదిలో నుండి దబదబా తలుపులు బాదుతోంది మెల్లగా వచ్చి తలుపు తీసాడు చెల్లాచెదరైన గారెలు ఆ గిన్నెల ముందు చచ్చిపడున్న కుక్క కర్ర పట్టుకుని ఉగ్రంగా ఊగుతున్న భర్త ఇదంతా చూస్తూ నిశ్చేష్టురాలై చలనరహితంగా నిలబడిపోయింది ఆ యింటి యిల్లాలు నీలిమ

★ ★ ★

అప్పటికే తులసి గడగడా వణికిపోతోంది ఆమెకు ఆ నలుగురిలోని శాడిజమే తెలిసిపోయింది వాళ్ళ ఆనందం భరించగలదు కానీ, ఆ ఆనందంలోని హింస భరించలేకపోతోంది తప్పించుకోవాలని పెనుగులాడినా అవకాశం దొరకటం లేదు

చివరిగా వారి రాక్షసత్వంలోని హింసకు తట్టుకోలేకపోయింది పెద్దగా ఆర్తనాదం చేసింది ఆమె ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి □

ప్రముఖుల సందేశాలు




శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి వేయిపడగలు తొలిసారిగా ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురిత మవుతున్నప్పుడు వారం వారం ఎంతో తహతహతో చదువుతున్న పాఠకులలో నేనూ ఒకడిని అప్పటికి అవగాహన అంతగా పెరగక పోయినా మంచి పత్రికలలో అచ్చయినవి చదవాలని అభినివేశం వుండేది. పుస్తక రూపంలో తరవాత వేయిపడగలు చదివి అర్థం చేసుకొన్నాను. తొలిసారి చదువుతున్నప్పు డొచ్చిన థ్రిల్లు రాలేదు. ఇప్పుడు తిరిగి పత్రికలో అదే నవలను ధారావాహికంగా ప్రచురిస్తున్నప్పుడు అప్పటి నా వయసులో వున్న ఇప్పటి పాఠకులు చదివితే వాళ్ళకి కలిగే ఆనందాన్ని వూహించుకొని సంబరపడుతున్నాను మా గురువుగారు విశ్వనాథ సత్యనారాయణగారిని అర్థం చేసుకొనడం అంచెలంచెలమీద గాని జరగదు శ్రీ శంభు ప్రసాద్ గారు విశ్వనాథ వారిపై నన్నొక వ్యాసం రాయమని అడిగారు దానిని భారతిలో అచ్చు వేశారు విశ్వనాథ వారు నాకు ఎలా రాయకూడదో నేర్పిన గురువుగారు అని స్పష్టం చేశాను "లోకమందలి మంచి చెడ్డలు లోకు లెరుగుదురు గానీ అన్న గురజాడ వారి ప్రశ్నకు జవాబు– అన్నీ చదివితేనే గాని తేలదు. వేయిపడగలలో మంచి చెడ్డలు తెలుసుకొనే అవకాశాన్ని యీ నాటి పాఠకులకు కలగ చేస్తున్న పత్రికాధిపతులకు నా అభివందనాలు. పసిరిక గిరిక వంటి పాత్రలు– విలక్షణమైనవి వెన్నెల వర్ణన అద్యాయం ఈనాటి పరితలను కూడా చకితులను చేస్తాయనడంలో సందేహం లేదు

– ఆరుద్ర

టి నగర్ మదరాసు

★ ★ ★



శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి వేయి పడగలు మళ్ళీ సీరియల్‌గా వేస్తున్నందుకు చాల సంతోషం!

అప్పుడు మాతరం వాళ్ళు ఆ నవలను ఎలా స్వీకరించారో నాకు తెలుసు!' ఆ తరువాత గూడా ఆ నవలను గురించి ఎన్నో వాదోపవాదాలు చెలరేగాయి!

యీతరం మళ్ళీ ఎలా స్వీకరిస్తారో చూడాలి!

ఏమైనా– మీ ప్రయత్నం ప్రశంసనీయం! శుభం!

– డి వి నరసరాజు

మదరాసు

కొంత ధనమిచ్చి అతనిచేత వర్తకము సాగింపించెను అతడు క్రమముగా బాగుపడి నేటికి లక్షాధికారియై రామేశ్వరశాస్త్రి గారి కప్పు పెట్టెను తన తండ్రికి శాస్త్రిగారి తండ్రి చేసిన ఉపకారము గాని తన్ను శాస్త్రిగారు రక్షించినది గాని యీ వేళ అక్కము రాలేదు తన సొమ్మంతయు శాస్త్రిగారు తిన్నారని ఊరంతయు యాగీ చేయును శాస్త్రిగారి మీద వారంటు పెట్టి యములు జరుపుటకు నిత్యమును క్రోధ దీక్షాపరుడై కాచి యుండెను

ఇంకొక అప్పు పెట్టినాయన పేరు శ్రీరాములు వారు కమ్మవారు నలుబది యేండ్ల క్రింద శ్రీరాములు తినతిండి లేక స్వదేశము వదలి సుబ్బన్నపేట వచ్చి వారి వారి దగ్గర పాలేరుతనము చేసి బ్రతుకుచుండగా రామేశ్వరశాస్త్రిగారు చూచి దయ తలచి నాయనా! సాటివారిలో నీవు నీచముగా బ్రతుకుట యెందుకు? నేను పది యెకరముల భూమి నీకిచ్చెదను పాలికి చేయుము దైవము రక్షించినచో అదే నీకు బువ్వ పెట్టగలదు అని దగ్గరకు తీసి అతనిని పోషించెను అతడును వచ్చిన వేళా విశేషము చేత నానాటికి రెండు పుట్లు మూడు పుట్లు నాలుగు పుట్లు నిట్లు మిగుల్చుకొని కొంచెము సంసారియై పెండ్లి చేసికొని అత్తవారిచ్చిన కొద్ది డబ్బు వడ్డికి వేసికొని వచ్చిన భార్య నెయ్యి పాలు పెరుగు చేసి అమ్మి కూడబెట్టినదియు అదియు కలిపి పదివేల సంసారి అయ్యెను అందులో కొంత శాస్త్రిగారి కప్పుపెట్టెను ఇప్పుడు శాస్త్రిగారి మీద గత్తి కట్టిన వారిలో నగ్రేసరుడాయన

అసలా సుబ్బన్నపేటలో శాస్త్రిగారి యుప్పుతిననివాడు లేడు ఇప్పుడాయనను సాధించవలదనెడువాడు లేడు


ఇంతకు అది ప్రాత దినములు పోవుచు క్రొత్త దినములు వచ్చుచున్న సంధివేళ ప్రాతమర్యాదలు పోవుచుండెను ఇంగ్లీషు చదువు సుబ్బన్నపేటలోనికి కూడ వచ్చెను దానితో స్వాతంత్ర్యము వ్యక్తి గౌరవము కనంబడు చుండెను మరియాదలలో బూర్వపు పద్ధతులు పట్టవు శాస్త్రిగా రచ్చముగా పూర్వయుగము వాడు శాస్త్రి గారా యూరిలో నందరను పురుషుల నేమిరా! యనియు స్త్రీల నేమె అనియు బిలిచెడివాడు అయన పోరాని యిల్లు లేదు అయన యందరను సమానముగనే ప్రేమించెను జమీందారు గారినే ప్రసంగములో నీవు అని అనుచుండును జమీందారు గారి పిల్లలను ఏమిరా! నాయనా! అనెడివాడు శాస్త్రిగారి ఆస్తి చెడిపోకుండ నున్నన్నినాళ్ళు ఈ పిలుపులు బాగుగనే యున్నవి అయన కొంచెము చేవెలితి పడిన తోడనే యందరకు నిది కంటగింపయ్యెను శాస్త్రిగారి పూర్వపు టౌదార్యము గూడ సుబ్బన్నపేట జనులకు దుర్గుణముగానే భాసించెను


జమీందారుగారి కుమారుడు రంగారావునకు శాస్త్రిగారి మీద గల కోపమున కిది యొక కారణము నన్ను ఏరా అనుట యేమని శాస్త్రిగారికిది తెలియదు రామేశ్వరశాస్త్రి గొప్ప స్వతంత్రుడు అయనలో నున్న స్వాతంత్ర్య గుణము నేటి కందరకు నహంకారముగా గన్పించెను కాల వైపరీత్యమనగా నిట్టిది ఏది సదుద్దేశముతో చేసెదవో దానికి కూడ విపరీత వ్యాఖ్యానములు చేయబడును

ఇది శాస్త్రిగారి ఊరిలోని సంపత్తి ఇంక బంధుత్వములోని సంగతి రామేశ్వరశాస్త్రి బంధుజ్యేష్ఠుడు వారి బంధుత్వములో అయన యంత పండితుడు గాని వ్యవహర్తగాని ప్రతిష్ఠితుడుగాని లేడు అయన సొమ్ము తృణమో పణమో తిననివాడు లేడు అయన కనువిప్పి చూచినచో గడగడలాడనివాడ్చు లేడు అయినవాడు కానివాడు దూరమువాడు దగ్గిరవాడని లేకుండ ఆ కాసి లోకాసి వారందరు నాయన మీద బడితినువారే! వారందరకు ఇప్పుడు రామేశ్వరశాస్త్రి అనిన అపండితుడు వ్యవహారజ్ఞానము లేనివాడు ముందువెనుక లరయనివాడు అయనకు మేనమామ కొడుకు లున్నారు వారందరు శాస్త్రిగారింటిలో తిరిగిన వారే! వారి దీపారాధనలు శాస్త్రిగారు వెలిగించినవే వారిప్పుడు శాస్త్రిగారి యింటికేరారు

రామేశ్వరశాస్త్రి బావమరది గంగాధర సోమయాజులు సోమయాజులు యజ్ఞము చేయుట వలన వచ్చిన బిరుదే గంగన్న సోమయాజి అనికూడ పిలుతురు గంగన్న పూర్వులందరు ఆహితాగ్నులు అయన తండ్రి సోమన్నగారు మాత్రమే వైశ్వదేవము మాత్రము చేసినవాడు తత్పూర్వు లందరు పండితులు ఇష్టి చేసినవారు సోమన్నగారి ముత్తాత బ్రహ్మీభూతుడుకూడను కాని సోమన్న గారి నాటికి వారు దరిద్రులై తిండికి లేక యిబ్బంది పడవలసి వచ్చెను సోమన్నగారిది సుబ్బన్నపేటకు మూడు నాలుగు మైళ్ళ దూరములోనున్న రంగాపురము

ఒకరోజున సోమన్నగారు దూరపుటూరునకు సంభావనకు బోయి ప్రొద్దెక్కి సుబ్బన్నపేట మీదుగా స్వగ్రామమునకు పోవుచుండెను బ్రాహ్మణునకు క్షుత్తు బాధించుచుండెను ఇంటికి పోయిన తరువాత కూరయు దొరకదేమో అనుకొనుచు పోవుచుండెను దారిలో పండిన జొన్న చేను దగ్గర మంచె మీద రామేశ్వరశాస్త్రి కూర్చుండి వ్రాసికొనుచుండెను సోమన్న అబ్బాయీ! మీ చేనిలో రెండు దోసకాయలు కోసికొందునా? యని





వేయి పడగలు

యడిగెను రామేశ్వరశాస్త్రి అయ్యా! తమరు పెద్దలు నేను కోసి పెట్టెదను లెండి! అని మంచె దిగి ఆయన మోయలేనన్ని కాయలు కోసి మూట కట్టి యిచ్చెను సోమన్నకు పట్టరానంత సంతోషమయ్యెను ఊరడిగి పేరడిగి నారాయణశాస్త్రిగారి కుమారుడని తెలిసి కొని అధ్యయనము శాస్త్రము చదివెనని తెలిసి దానికి తోడతని చక్కని దస్తూరి చూచి సంతసించి స్వగ్రామమునకు పోయెను పోయి దోసపండ్ల మూట దించి దించుచునే భార్యతో ఏమేవు! అమ్మాయికి సంబంధము కుదుర్చుకొని వచ్చితిని అనెను ఆమె తొందరతో నెవ రని అడిగెను ఎవ రేమిటి? సుబ్బన్నపేట నారాయణ శాస్త్రిగారి కుమారుడు పేరు రామేశ్వరశాస్త్రియట! ఎల్లవాడు ముత్యము వలె నున్నాడు చక్కగా అధ్యయనము చెప్పుకొన్నాడు కావ్య పరిచయము కూడ కలదట! ఏమి దస్తూరి! అక్షరాలు ముత్యాలకోవ వలె వ్రాయును 'నాయనా! రెండు దోసకాయలు కోసి పెట్టవోయి!' యన్నాను తట్టెడు కోసి నా నెత్తిన పెట్టినాడు ఇంతకు మన సావిత్రి అదృష్టము బంగారపు తండ్రి! అనెను సోమన్న గారి భార్య పెదవి విరిచి బాగున్నది వారెక్కడ? మన మెక్కడ? బీదవాండ్రమగుమన ఎల్లను వారు చేసికొందురా? చాలులెండి? అన్నది అదేమి మాట! ఎందుకు చేసికోరు? – కూటికి తక్కువైన కులమునకు తక్కువా? అన్నారు –పోయి మా ఎల్ల నిత్తుమనగా వద్దందురా యేమి! అని సోమన్న భోజనము చేసి ప్రొద్దువాటారనిచ్చి సుబ్బన్నపేట పోయి నారాయణశాస్త్రి గారింటికి వెళ్ళెను

అప్పుడు నారాయణశాస్త్రి గారింట వద్ద లేరు వారి తమ్ముడు శంకరయ్యగా రుండెను సోమన్న గారి రాక చూచి శంకరయ్య బ్రాహ్మణుడు సంచారార్థము వచ్చెనాడనుకొని ఒక రూపాయి తెచ్చి యీయబోగా సోమన్న తన కథ చెప్పెను శంకరయ్య అయ్యా! మా అన్నగా రూరిలో లేరు వచ్చిన వెంటనే చెప్పి తమకు గబురు పంపించెద నని ఆయనను పంపించి ఊరిలో నొక సిద్ధాంతి దగ్గరకు పోయి లగ్నము పెట్టించెను ఆ లగ్నము పది రోజులలోనే కుదిరెను పెండ్లి కెడములేదని ఆ మరునాడే పోయి తాళ్ళలో తాటియాకులు కొట్టించి తెప్పించి వాకిట నుంచెను ఇంటిలో ఆడవాండ్రందరతో పెండ్లి పనులు చేయవలసినదని చెప్పెను మూడవనాడు నారాయణశాస్త్రిగారు వచ్చి వాకిటనున్న తాటియాకుల మోపులు చూచి యింటిలోని వారి నివి యెందుకని అడిగెను వారును రంగాపురము నుంచి సోమన్న గారట! వచ్చివారు వారి కుమార్తెను పేరు సావిత్రియట మన రామేశాని కిత్తుమన్నారట శంకరం లగ్నము కుదిర్చెను ఇంకను పదిరోజులున్న దట! అని చెప్పిరి అయనయు సరేనని పెండ్లికి సిద్ధమాయెను

రామేశ్వరశాస్త్రిగారి వివాహ మిట్లు జరిగెను ఆనాటి వివాహములు వారి మంచితనము నట్టివి వారి కార్షేయ పౌరుషేయములే కావలయును గాని ధనము లక్కరలేదు కాబోలు!

ఈ సంబంధమైన తర్వాత సోమన్న సంసారము నకు చెడ్డ దినములు వెనుక బట్టినవి ఆయన కుమారుడు గంగాధరముగారికి కృష్ణమ నాయడు గారు కొంత ఈనా మొసంగిరి మనుష్యులు సహజముగా పొదుపు గలవారుగాన క్రమముగా పచ్చబడిరి ఆయన తర్వాత యజ్ఞము కూడ చేసెను దానితో వారి మీద నూరిలో కొంత అభిమాన మేర్పడెను కొద్దిలో పాడియు పంటయు గలిగి గంగాధర సోమయాజులుగారు సంసారి అయ్యెను

ఈ పచ్చదనమంతయు రామేశ్వరశాస్త్రి గారి సంబంధము వలన కలిగినదే అయ్యెను, గంగాధరముగా రిపుడు రామేశ్వరశాస్త్రి గారి వంకనైనను జూడడు తన బావమరిది పిల్లల కేమియు లేకుండ చేసెననియు వట్టి అప్రయోజకు డనియు నందరతో చెప్పును గంగాధరముగారి ఎననిగొట్టుదనమును రామేశ్వరశాస్త్రి గారి వితరణగుణమును నెరిగిన జనులు మనస్సులలో నతనిని గూర్చి నిందించుకొందురు

చివరకు రామేశ్వరశాస్త్రి గారి కిల్లు గడవని దినములు గూడ వచ్చెను భార్యను పిల్లవానిని గంగాధరము గారింటికి తానే తీసికొని పోయి యాయన యచటనే యుండవలసి వచ్చెను కాని గంగాధరము గారును నాయన భార్యయు వీరి ననరాని మాట లని చాల నీచముగా జూడ మొదలు పెట్టిరి రామేశ్వరశాస్త్రి గారికి తల కొట్టుకొన్నట్టు లయ్యెను ఏమి చేయవలయును! కొన్నాళ్ళచ్చట ఉండి యా బాధ పడలేక మరల సుబ్బన్నపేటకు వచ్చిరి

రామేశ్వరశాస్త్రి గారికి తమ్ములుండిరి వారు చనిపోయి వారి పుత్రులు వారి వారి సంసారములు వారు చేసుకొనుచుండుటచేత శాస్త్రి గారికి వారు సాయము చేయలేదు


శాస్త్రిగారు జీవితమంతయు అయన కెదురాడని ఆయన ధర్మపత్నికి కూడ అయన చివరకు లోకువయ్యెను ఎల్లలకు నేమియు లేకుండ చేసెనని ఆమెకు దుఃఖము కలిగెను ఆ దుఃఖమప్పుడప్పుడు భర్త మీద కోపముగా పరిణమించు చుండెను.

ఇంత చెడికూడ శాస్త్రి గారికి వితరణబుద్ధి పోలేదు అప్పుడు శాస్త్రిగారికి కట్టుకొనుటకు దోవతి యొక్కటే యుండెను పై నుత్తరీయము కూడలేదు అంగవస్త్రము గలదు అవి రెండే

కబీరు భావాలు

ఆరుద్ర బట్వాడా





వట్టి గొప్పలు

వెర్రి మనసా! రాయి రప్పల
వేల్పులనుకొని నిలుపు కొందువు
నీకుమల్లే ఆకలనుకొని
ఆరగింపులు వేల్పు కిడుదువు

శక్తి తిండికి వాచిపోతే
భక్తులెందుకు బలులు వేయుట?
మేత మేసే మూగ జీవుల
రాతి బొమ్మ వధించి తినదేం?

నొసట తిలకము తులసి మాలలు
నిశిత నిష్ఠలు తీర్థయాత్రలు
భక్తి వ్రతములు, దయాధర్మము
చిత్తశుద్ధి వినాదండుగ

ఒక్క మాసము ఒంటి పొద్దులు
లెక్క సరిగ నమాజు మొక్కులు
నోట సూరా చిలుక పలుకులు
తేట మనసు విశాదబ్బర

నీట మునిగి లేవగానే
నిర్మలత్వము నీకు దక్కిన
నీట సతతము ఓలలాడే
కప్పలన్నీ నిర్మలాంగులే!

గొంతు చించుకు గలక్క తిప్పకు
అంత అరచెదవేల ముల్లా!
ఖుదా కేమిటి గొడ్డు చెముడా?
గోల– కేకలు కట్టిపెట్టుము

బుద్ధిగా రంజాను నెలలో
పొద్దు గూకేదాక పస్తులు
పెద్ద మాంసము కొరకు తదుపరి
సిద్ధపడతారెందుకయ్యా

సాలుకే కాదశులు యిరువది
నాలుగున్నవి ఉపవసించగ
మరుదినమ్మున పారణమ్మట
అరగజాలని భోజనమ్ములు

భుజమునుండొక త్రాడు దాల్చుచు
ద్విజుడననుకొని పొంగిపోవకు
ఊరబావికి కూడ నిత్యము
వ్రేళ్లాడే త్రాడు లేదో కొ?

మనసు చచ్చును మాయ చచ్చును
తనువు పునరపి చచ్చుచుండును
ఆశ చావదు తృష్ణ చావదు
అనివచించు కబీరుదాసుడు

-ఆరుద్ర

వేయి పడగలు

యాయనకు గల సర్వ వస్త్రములు అవి దరించి మారవు బజారులో నొకాయనను నాల్గు రూపాయ ిచ్చునేమో అడిగి వచ్చుటకు వెళ్ళెను దారిలో నొక ముసలి బీదమాదిగ వాడు కనబడి దొరా! నీ రోజా ుయిపోయినవి నేను నీ యండను ఇంత కూడు గుడ్డగలిగి బ్రతికితిని ఇదిగో! యిప్పుడు నాకును చెడ్డరోజులు వచ్చినవి కట్టుకొనుటకు గుడ్డలేదు గోచితో తిరుగుచున్నాను చెట్టువంటి వాడవు నీ విట్లు యినావు కాకుల వంటి వాంద్రము మేమిట్లు చెల్లాచెదరయినాము అన్నాడు శాస్త్రి పై అంగవస్త్రము దరించి దోవతి వానికిచ్చి యింటికి వచ్చెను


ఇల్లు నిప్పచ్చరము నిరామయముగ నున్నది దారిద్ర్య దేవత సహస్ర హస్తములతో దశ సహస్రాంగుళులు విచ్చి మీద పడి పీకినట్లయ్యెను

శాస్త్రి అది యోర్వలేక తన కన్న దరిద్రుడైన నాగేశ్వరస్వామి దర్శనార్థము వెళ్ళెను స్వామి దర్శనము చేసి నందీశ్వరుని శృంగముల మధ్య నుండి స్వామిని చూచి ముఖ మంటపమునందు విశ్రమించెను ఆనాడు శుక్ల విదియ చంద్రున కుదయాస్తమయములు రెండు నొక్కసారియే అయినవి శాస్త్రి ముఖమంటపము వదలి వచ్చి అవరణము వెలుపలనున్న కళ్యాణమంటపము నందు కూర్చుండెను కనపడీ కనపడని నూలు పోగు వంటి చంద్రునకు నూలు పోగు వేయుదమని చూచెను పైన బట్టలేదు కట్టుకొనిన అంగ వస్త్రమున పోగు రాలేదు శాస్త్రి నిర్విణ్ణు డయ్యెను

ఆ నూలు పోగు వంటి చంద్రుడు మాయ మయ్యెను ఉండీ లేనట్లున్న చంద్రుని ఆ ప్రథమ దర్శనమునకే చీకటు లేమో తెల్లబోయినట్లు వెనుక వెనుకకు తగ్గినట్లు యుగ్ధములై లజ్జావ్యాకులితములైనట్లు తోచెను చీకట్లు దళములై వెలుగులకు దూరములై కృశించుచున్న ఎహిర్జ్యోతిస్సు కల శాస్త్రిగారి కన్నులను చొచ్చిలోతుల దాక వ్యాపించెను

భగవంతుని కళ్యాణమంటపములో శాస్త్రిగారు లయమందెనని యెవరికిని ప్రొద్దుపోయిన తరువాత గాని తెలియలేదు ఆయన మృతితో నాయన గొప్పతనము హఠాత్తుగా నందరకును మరల గోచరించెను ఆ అర్ధరాత్రమున జనులందరు మంటపమున పోగు పడి శాస్త్రి గారి కథలే తడవజొచ్చిరి ఆయన వలన ఉపకారము పొందిన వారందరు కన్నీరు గార్చిరి

శాస్త్రిగారి భార్యాపుత్రులు వచ్చి శవము నింటికి గొనిపోయిరి ఆయనకు బోలెడంత బలగమున్నది బ్రతికి యున్నప్పుడు చేవెలితి పడి ఉన్నప్పుడు వాకిలి తొంగి చూడని వారందరు నేడు బంధువులై కాకులట్లు గుమికూడిరి తెల్లవారు వరకు కొంప అంతయు జుట్టము లన్న వారితో కిటకిట లాడిపోయెను (ఇంకా ఉంది)



పవర్ కట్
రవీంద్ర
ఈ పవర్ కట్ నిజంగా మనపాలిటి ఓ వరం. మనం దొంగతనాలు చెయ్యటానికి అర్ధరాత్రి వరకూ నిరీక్షించక్కర్లేదు!!
డింగ్ డాంగ్ జనరేటర్స్ కంపెనీ
ఒక్క నెలరోజుల్లో మన సేల్స్ రెట్టింపు చేశావ్!! నీకో ఇంక్రిమెంట్ శాంక్షన్
అంతా పవర్ కట్ చలువ
విద్యుత్ సరఫరా లోపం వల్ల "బోరు సాగరం" అనే నాటిక పూర్తిగా చూపించలేకపోయినందుకు చింతిస్తున్నాం!!
మేం మాత్రం చాలా సంతోషిస్తున్నాం!! కదరా!!
వీడి పరీక్షల సంగతేమోగానీ కొవ్వొత్తుల బిల్లు గురించి నాకు బెంగగా వుందే కాంతం

వ్యక్తిగతం



మహిళల టెన్నిస్‌లో అత్యున్నత స్థానాన్ని అదిరోహించి ఉన్న ప్రపంచ ప్రముఖ క్రీడా కారిణి మార్టినా నవ్రతిలోవా ఒక 17సంవత్సరాల క్రీడాకారిణి చేతిలో ఓటమి చవి చూడవలసి వచ్చింది ప్రపంచ మహిళల టెన్నిస్ క్రీడారంగం మీద ఈ అద్భుత విజయంతో ఆవిర్భవించిన తార స్టెఫీ గ్రాఫ్ పశ్చిమ జర్మనీకి చెందిన ఈ బాలిక మూడు సంవత్సరాల క్రితం తన మొట్టమొదటి పత్రిక సమావేశంలో నేను ప్రపంచంలో కెల్లా అత్యున్నత స్థానంలో మొట్ట మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను అని ప్రకటించింది ఇప్పుడు సాధించిన విజయంతో ఆమె లక్ష్యానికి ఎంతో దూరంలో లేదని అనిపిస్తున్నది అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుల టోర్నమెంటులో ఆమె క్రిస్ ఎవర్ట్‌ను 59 నిమిషాలలో 6-1 6-2 స్కోరుతో ఓడించింది క్రిస్ ఎవర్ట్ ఇప్పటి వరకూ ద్వితీయ స్థానంలో ఉంది ఆ తర్వాత గ్రాఫ్ సెమిఫైనల్ పోటీలో మార్టినాను 6-3 6-2 స్కోరుతో ఓడించింది ఈ పోటీలు అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో ఉన్న కీ బిస్కేన్‌లో జరిగాయి □



శిశు సంక్షేమ జాతీయ అవార్డు (1986) గ్రహీత శ్రీమతి సుధారాయ్ కన్నీళ్లనే కర్తవ్య పరాయణతగా దుఃఖాన్నే కార్యదీక్షగా మలచుకున్న అసాధారణ మహిళ పశ్చిమ బెంగాల్‌లోని ఒక సంపన్న కుటుంబానికి చెందిన శ్రీమతి సుధారాయ్ వివాహం అయిన తర్వాత ఒక సంవత్సరానికే భర్తను పోగొట్టుకున్నది వారి ఏకైక పుత్రుడు కూడా పదకొండు సంవత్సరాల తర్వాత మరణించడంతో ఆమె తమ జీవితాన్ని పూర్తిగా అనాథ నిరాశ్రిత శిశువుల సేవకు సంక్షేమానికి అంకితం చేసారు 1942 నుంచి ఈ కృషిలో నిమగ్నమైన శ్రీమతి సుధారాయ్ ప్రస్తుతం 76 సంవత్సరాల వయసులో నివేదితా గ్రామీణ కర్మ మందిర్ అనే అనాథ శరణాలయ బాధ్యతలు నిర్వహిస్తూ అక్కడే నివసిస్తున్నారు ఈ శరణాలయ స్థాపకురాలు ఆమే ఈ శరణాలయం గిరిజన బాలికలకు ఆశ్రయం కల్పించడంతో పాటు విద్యని వృత్తి విద్యలని నేర్పుతుంది ప్రస్తుతం ఈ శరణాలయంలో 225 మంది బాలికలు 25 మంది సిబ్బంది ఉన్నారు రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ చేతుల మీదుగా శ్రీమతి సుధారాయ్ పొందిన ఈ జాతీయ అవార్డు ద్వారా ఆమెకి 30 వేల రూపాయల నగదు బహుమతి ఒక ప్రశంసా పత్రం లభిస్తుంది □

వారఫలం

17–4–1987 శుక్రవారం నుండి 23–4–1987 గురువారం వరకు

★ **మేషం** వారమంతా లాభదాయకమే వ్యాపార విషయంగా మెరుగైన వారం మాటకు మర్యాద లభ్యమవుతుంది కొందరకు చలన చిత్రరంగాన నూతనావకాశాలు లభ్యమయ్యే వారం అప్పులు వసూలవుతాయి స్త్రీలకు: కుటుంబానందం రచనా పాటవం ఉద్యోగ లాభం

★ **వృషభం** ఇది జరుగునా? అని సందేహించ వద్దు బాగా కృషి చేస్తే తగిన మేలే జరుగుతుంది వారమంతా అనుకూలం బాహాటంగా యత్నించండి ఎంతటి రాజకీయ వ్యవహారమైనా స్వల్ప యత్నంతోనే సానుకూల మవుతుంది గ్రహిస్తారుగా! స్త్రీలకు: ఆదాయం కార్యానుకూలం ధనాఢ్యుల సహకారం

★ **మిధునం** చుట్టుప్రక్కల గొడవలు రాగల అవకాశాలున్నాయి ఉద్యోగ సంబంధంగా గొడవలు రావచ్చు గ్రామ అశాంతిలో కొందరు భాగస్వాములు కావచ్చు ఎందుకిది? కాలం కాని నాడు ప్రశాంతంగా కాలక్షేపం చేయాలి స్త్రీలకు: రాజకీయంగా మేలు ధనలబ్ధి

★ **కర్కాటకం** సగము చేసి వదలిన ఒకానొక గృహ వ్యవహారం ఈ వారంలో నెరవేరుట గమనింప దగిన అంశం పోటీలో గెలుపొందినారుగా! చేయండి ప్రజా సేవ రాజకీయంగా ఈ సంవత్సరం మీరు పైకి రాగల లక్షణాలున్నాయి గ్రహించండి స్త్రీలకు నటనారంగాన కొందరకు రచనా విధానాన కొందరకు ప్రగతి

★ **సింహం** ఇంట శుభకార్య ప్రస్తావనలుంటాయి ఉద్యోగం చేసేలాగైతే జాగ్రత్త పడుట అవసరం వ్యాపారం చేసేలాగైతే ఈ వారమంతా వెనుక ముందు లాలోచించి సాగాలి చిత్రరంగానుభవం గలవారికి చక్కని అవకాశాలు లభ్యమవుతాయి ఆరోగ్యరీత్యా జాగ్రత్త పడాలి స్త్రీలకు నూత్న వస్తుసేకరణ స్వల్పంగా ఆదాయం

★ **కన్య** ఆదాయం గలవారం శ్రమిస్తే మీకు రావలసిన డబ్బు అంటే అప్పు వసూలవుతుంది కొందరు ఈ రాశివారు విదేశ ప్రయాణాలకు సంసిద్ధ మవుతారు సాగించండి సులభంగా సాగిపోతుంది బంధువులరాక అతిథి అభ్యాగతులరాక చెప్పదగిన సమయం స్త్రీలకు: మిత్ర సంపద ఆదాయం ఉద్యోగరీత్యా శుభ వర్తమానం

★ **తుల** ఈ వారం మీరు కోరుకొన్న విధంగా డబ్బు చిక్కుతుంది విద్యా విషయంగా ఎంపు చేకూరుతుంది ఇంట శుభకార్యం జరుగవచ్చు అనవసరంగా తలకు మించిన వ్యవహారమందు దిగి యిటీవల కొందరు గొడవ తెచ్చుకొంటారు స్త్రీలకు: ఆదాయ మున్నది నూతన వస్తుసేకరణకు అవకాశం

★ **వృశ్చికం** తలంచిన శుభ కార్యం దూరంగా పోతుంది సమయానికి డబ్బు అందక పోవటం కొంత నిరుత్సాహం కలిగిస్తుంది చుట్టుప్రక్కల వారితో గొడవలు రావచ్చు. అలా యిలా తిరుగుతూ వస్తువులు పోగొట్టు కొంటారేమో! స్త్రీలకు ప్రయాణాలకు ఆటంకాలు అనవసర మాట పట్టింపులు కొందరకు ఆరోగ్య లోపం

★ **ధనుస్సు** ఈ వారం మీకు అనుకూలమైన ఉత్తరములు రానున్నవి అవగా ఎంతో కాలంగా ఆశించిన వార్త అందుతుంది విద్యావేత్తల సహాయం లభ్యమవుతుంది స్త్రీల వలన అనుకూలత గలదు అప్పుకై చేసిన యత్నాలు సానుకూలమే స్త్రీలకు: దగ్గరి బంధువర్గంతో సమస్యలు కొందరకు ఆరోగ్య లోపం కొందరకు

★ **మకరం** ఈ వారం మీకు గల సమస్యలన్నీ చక్కబడుతాయి మీ అభీష్టం నెరవేరుతుంది ఉద్యోగరీత్యా ఎదురుచూచే ప్రమోషన్ లభ్యం కానున్నది ఎవరు మీవారో ఎవరు కారో తెలిసికొలేక తికమకపడుతారు కానివారున్నారు జాగ్రత్త! స్త్రీలకు ఆదాయమున్నది అనుకూల వార్తలు వింటారు

★ **కుంభం** ఒకానొక గృహ విషయం అలక్ష్యం చేసారు యింతవరకు ఈ వారమైనా దానిని సవరించుకోడానికి చూడండి ఒక దరికి చేర్చండి పెద్దలవలన మేలు పొందుట నిశ్చయం వసూలు కాని డబ్బు అందటం అంతకన్న నిశ్చయం వస్తుసేకరణకు అవకాశం స్త్రీలకు కళలందు ప్రావీణ్యం గలవారికి సదవకాశాలుంటాయి

★ **మీనం** సజ్జన సాంగత్యం అబ్బుతుంది ఈ వారం మీరు ఒకానొక విషయంలో మేలు పొందుతారు కావలసిన వారి మూలమున ఏదో మేలు జరుగనున్నది కొందరకు పత్రికా గౌరవం కొందరకు సభా గౌరవానికి లోటురాదు ఉత్తరాల మూలాన పలు విషయాలు తెలిసికొ గలుగుతారు స్త్రీలకు ఇటీవల పోటీ లందు గెలిచారుగా ఇక ప్రజా సేవకు దిగండి మేలు పొందండి

– విద్వాన్ కోట సత్యారంగయ్య శాస్త్రి


వేపుడుకో పాన్
నిండు నూనెలో వేయంచటానికో బాణలీ
మగ్గ పెట్టటానికో పాత్ర
ప్రెషర్ కుక్ చేయటానికి మరో నాల్గవ పాత్ర
ఉపయోగించే ప్రతి గృహిణికి

ముచ్చటైన మూడు ముక్కల సలహా....

ప్రెస్టీజ్

ప్రెషర్ పాన్

ఎంత చేయగల్లుతుందో
ఎంత త్వరితంగా
చేయగల్లుతుందో కనిపెట్టండి



Prestige
PRESSURE
PAN ©
ttk తయారి

సాధారణమైన మరియు ఎత్తైన మూతలలో లభ్యమవుతుంది.
మీవద్ద ప్రెస్టీజ్ ప్రెషర్‌కుక్కర్ ఉంటె మూత
అక్కరలేకుండా మీరు ప్రెషర్‌పాన్ మాత్రం కొనుక్కోవచ్చు

MAA(S) PP 2B TEL87



సుబ్బారావు అందగాడు విలాస పురుషుడు బ్యాంక్‌లో చక్కని ఉద్యోగం ఎప్పుడూ ఇస్త్రీ నలగని బట్టలేసుకుంటాడు చార్లీ స్ప్రే వాడతాడు వత్తుగా వున్న జుట్టు కొంతభాగం నుదుట మీదకు వాలేలా దువ్వుతాడు ఈ మధ్యే పెళ్ళి చేసుకున్నాడు అందానికీ ఆకర్షణకీ లోటేమీ లేదు- రాధని చక్కని చుక్కనవచ్చు

ఆ ఇంట్లో రెండే కాపురాలు క్రింది భాగంతో సుబ్బారావు వుంటున్నాడు పై భాగంలో మనోహర్ వుంటున్నాడు ఆ యింటి యజమానీ మనోహర్, అతని భార్య కమల ఎర్రగా, పొడుగ్గా ఇంకా పొడుగైన వత్తు జుత్తుతో చాలా అందంగా వుంటుంది మనోహర్ కూడా ఎదో అడ్వర్టయిజింగ్ ఏజన్సీలో మంచి ఉద్యోగం చేస్తున్నాడు మద్రాసొచ్చి ఉద్యోగంలో స్థిరపడగానే వూళ్ళో పొలం అమ్మి ఆ యిల్లు కొనుక్కున్నాడు మనోహర్

ఆ యింటి పెత్తనం కమలదే టులెట్ బోర్డు చూసి సుబ్బారావు ఆ యింటి కొచ్చినప్పుడు యింట్లో కమల ఒక్కతే వుంది ఆమె అందం చూసి మూర్ఛపోబోయి ఎలాగో తట్టుకున్నాడు సుబ్బారావు మాట్లాడేటప్పుడు చిన్నగా వణికాడు తడబడ్డాడు చివరికి నిబాయించుకున్నాడు

బ్రహ్మచారులకి యిల్లు యివ్వం' చురుగ్గా సుబ్బారావు కళ్ళలోకి చూస్తూ అంది కమల

ఆ చూపుల్లో చురుకుదనమే కాదు సెంట్ పర్సెంట్ చిలిపితనం కనిపించింది తాను బ్రహ్మచారైనా బావుండేది ఆమె నెలాగో బుట్టలో పెట్టి ఆ యిల్లు అద్దెకు తీసుకోగలడు తను- అనుకున్నాడు సుబ్బారావు

సారీ నాకు పెళ్ళయింది" అన్నాడు ఎలాగో

ఆమె ఆశ్చర్యపోయింది నిజమా? అన్నట్టు పరిశీలనగా చూసింది జవాబు చెప్పలేదు

చూడండీ మీ ఒళ్ళంతా కళ్ళు చేసుకుని నన్ను చూస్తున్నారు నన్ను అబద్ధాల రాయుణ్ణను కుంటున్నారేమో! మా ఆవిడ్ని యిప్పుడే తీసుకొచ్చి మీకు పరిచయం చేయనా? నవ్వుతూ అన్నాడు జుత్తు పైకి తోసుకుంటూ సుబ్బారావు

మీరెవరో నాకు తెలీదు తెలీని వాళ్ళకు యిల్లివ్వం మళ్ళీ నవ్వుతూ అంది కమల

నెత్తి మీద తారాజువ్వ పడ్డట్టు ఉలిక్కిపడ్డాడు సుబ్బారావు

మీరెవరో కూడా నాకు తెలీదు బయట టులెట్ బోర్డు పెట్టారు కాబట్టి లోపలి కొచ్చాను అద్దె కొచ్చే వాళ్ళందరూ తెలిసిన వాళ్ళే కావాలనుకుంటే మీరు బోర్డు తీసి లోపల పెట్టుకోండి మీలాంటి సందేహప్రాణి యింట్లో దిగేంత తెలివి తక్కువ వాణ్ణి కాను నేను ఈ డైలాగు మనసులోనే అనుకున్నాడు పైకి మాత్రం నాకిక్కడ ఎవరూ తెలీదండీ ఇండియన్ బ్యాంక్‌లో ఈ మధ్యే ఉద్యోగం వచ్చింది మీరు మా బ్యాంక్ కొస్తే అక్కడ నాకు తెలిసిన వాళ్ళున్నారు తడబడుతూ అన్నాడు

కమల ఈ సారి పైకే నవ్వేసింది ఫర్వాలేదు మీరు సరదాగానే మాట్లాడతారు మూడు ముఖాలకీ ఈ లోకంలో పనిలేని ఖలాసపర్సకి నాలాంటి అనుమాన ప్రాణులకీ ఈ యిల్లు యివ్వ కూడదనుకున్నాను మీరు రేపే దిగొచ్చు అంది

మీరు అసలు సంగతి మాట్లాడనే లేదు అదే అద్దె- యింటి యజమాని షరతులు- మీకు ఎల్లలెంత మందనీ మీరు రాత్రెన్ని గంటల కొస్తారనీ మీరు చైన్ స్మోకరాని అప్పుడప్పుడు స్నేహితులతో యింట్లో పార్టీ చేసుకుంటారాని

యింకా డైలాగ్ కొనసాగేదే గాని కమల మధ్యలో కలుగ జేసుకుంది

ఆగండాగండి మేము ఈ మధ్యే యిల్లు కొనుక్కున్నాం ఇంటి యజమానుల షరతుల గురించి మాకింకా తెలీదు అవన్నీ మీరే ఓ కాగితం మీద రాసి సంతకం పెట్టివ్వండి మీ బ్యాంకు వాళ్ళకి కాగితాలుంటే గానీ నమ్మకాలుండవు గదా? ఏమంటారు అని మరో సారి నవ్వింది కమల

ఎవరో చిన్ననాటి స్నేహితురాలితో మాట్లాడు తున్న అనుభూతి కలిగింది సుబ్బారావుకి

ఆ యింట్లోకొచ్చి వారం కూడా కాలేదు రాధకి యిల్లు బాగా నచ్చింది కమల యింకా బాగా నచ్చింది ఆమె కలుపుగోలుతనం చూసాక రాధ ఆమెని అక్కా అని ఎలవసాగింది

మనోహర్ ఆఫీసు ఎనిమిది గంటలకే మొదలవుతుంది రాత్రెప్పుడొస్తాడో తెలీదు ఒంటరితనం ఎంత దుర్మార్గమైందో కమలకి తెలుసు దాని మీద పగ తీర్చుకోవడానికే క్రింద పోర్షన్ అద్దె కిచ్చేందుకు మనోహర్‌కి చెప్పి ఒప్పించింది మనోహర్‌కి ఆమె ఎంతంటే అంత కమలకి మనోహర్ మాటే వేదం

ఆ యింట్లో కొచ్చిన దగ్గర్నుంచీ సుబ్బారావు మనసులో రోజు రోజుకీ కమల స్థానం పెరిగి పోతోంది కమల ఎప్పుడు కనిపిస్తుందాని ఎదురు చూడడం ఆమెతో ఎక్కువగా మాట్లాడాలని ఉబలాటపడడం ఈ ప్రయత్నంలో రాద ఏమనుకుంటుందో నన్న ఇంగితం కూడా మర్చిపోవడం జరుగుతోంది

ఒక రోజున రాధ తెలిసిన వాళ్ళింటి కెళ్ళి అలస్యంగా వచ్చింది సాయంత్రం తాను రావడానికి తొమ్మిదీ - పదీ కావచ్చని సుబ్బారావుకి రాద ఉదయమే చెప్పింది సాయంత్రం స్నేహితులు షికార్లూ మానుకుని ఆ రోజు చీకటి పడకుండానే యింటికొచ్చాడు ఇంటికి తాళం వేసుంది తాళం కమలకి యిస్తానని చెప్పింది మెట్లెక్కి మేడ మీద కెళ్ళాడు

కమల అప్పుడే స్నానం చేసి తెల్లచీర కట్టుకుని కురులు దువ్వుకుంటోంది సుబ్బారావుని చూసి తన బ్రాండ్ నవ్వు నవ్వింది ఆ నవ్వుకి సుబ్బారావు పెట్టుకున్న పేరు చిలిపినవ్వు

రాద నసగాడు సుబ్బారావు

అలా కూర్చోండి' అని హాల్లో సోఫా చూపించింది కమల ఆ గదిలోకి రావడం అదే మొదటిసారి హాలు ఎంతో అందంగా వుంది నేల మీద కార్పెట్ గోడలకి ఆయిల్ పెయింటింగ్స్ అందమైన ఫర్నిచర్ - అంతా చూస్తుంటే వాళ్ళ అభిరుచికి అద్దం పట్టినట్టుంది

సుబ్బారావు కూర్చున్నాడు

రాధ పేరంటాని కెళ్ళింది రావడానికింకా రెండు - మూడు గంటలు పట్టొచ్చు అంది కమల విలాసంగా జుత్తు ముందు కేసుకుని దువ్వు కుంటూ

తాళం యిస్తే మధ్యలో ఆపేసాడు సుబ్బారావు

ఏం వెళ్ళిపోతారా? ఎందుకా తొందర? ఇంట్లో రాద లేదని మర్చిపోయారా? ముసి ముసిగా నవ్వింది కమల

సుబ్బారావు నోరు పెగల్లేదు తలలో ఆలోచనలు కందిరీగల్లా రొద చేస్తున్నాయి ఆమెను చూస్తూ తనిక్కడ వుండలేడు ఆడవాళ్ళను తక్కువ అంచనా వేయగూడదు ట్రిగ్గర్ నొక్కిన గన్స్‌లోని బుల్లెట్లలా, విసిరిన బాకుల్లా ఎప్పుడెలా వచ్చి పడతారో తెలీదు కంట్రోల్ తప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటూ లేచి నిలబడ్డాడు

ఇంట్లో రాధ లేదన్నాను మర్చిపోయారా?

లేదు'

అయితే కూర్చోండి కాఫీ తాగెళుదురుగాని' నవ్వుతూ అంది కమల

సుబ్బారావు కూర్చున్నాడు కమల కిచెన్‌లోకి వెళ్ళింది


ఆ చీరలో కమల ఆకర్షణీయంగా వుంది ఆమె వెళుతూంటే వెనక నుంచి ధైర్యంగా చూసాడు మనసులో కోరిక విజృంభిస్తోంది కానీ దాన్నెలాగో అణిచి పెట్టుకుంటున్నాడు సుబ్బారావు

కాఫీ కప్పు చేతికిచ్చి సుబ్బారావు కెదురుగా కూర్చుంది తనూ కాఫీ తాగుతోంది కప్పు చేతో

కూడా యిలాగే వుంటే, రాధ ఎంత యిబ్బంది పడిపోతుందోనన్న ఆలోచనొచ్చి అడక్కుండా వుండలేకపోయాను '

ఇలా సాగింది సంభాషణ ఇంటికొచ్చి డబుల్ కాట్ మీద వాలి, కమల గురించే ఆలోచించసాగాడు సుబ్బారావు

ఆమె తనకు కావాలి ఆ క్షణంలో కమల మరో మగాడికి అర్థాంగి అన్న విషయం మర్చిపోయాడు సమాజం దృష్టిలో యిలాంటి కోరిక నేరమని గుర్తురాలేదు ప్రమాదం లేనంతవరకూ ప్రమోదాన్ని సొంతం చేసుకోవాలనే సగటు మనిషి ప్రవృత్తి సుబ్బారావులో తలెత్తింది ఆ రోజునుంచి



ప్రతిరోజూ కమల గురించి ఆలోచిస్తూ, కనీసం ఒక్కసారి ఆమె అందాల చెక్కిళ్ళు ముద్దాడే అదృష్టమైనా దొరికితే చాలని వువ్విళ్ళూరసాగాడు

కానీ, ఆ అదృష్టం దొరకలేదు నెలలు గడిచాయి రోజూ కమల కనిపిస్తోంది అప్పుడప్పుడు ఏకాంతంగా కనిపించినప్పుడు తీయగా నవ్వుతోంది. కవ్విస్తోంది సుబ్బారావు నిద్ర మాయం చేస్తోంది

అందని ద్రాక్షపుల్లన అని అన్నవాడెవరో అనుభవ శూన్యుడనుకుంటాను అందకుండా పోతున్న కొలదీ కమల చిటారు కొమ్మన మిఠాయి యిపోయింది. సుబ్బారావు మనసు నిండా 'కునేగ మరి కొళందు'లా గుబాళిస్తోంది

పట్టుకుని కమలని కళ్ళతో తాగేస్తున్నాడు సుబ్బారావు

ఏమిటా చూపులు? కాఫీ చల్లారిపోతోంది' అంది కమల

మీరు చాలా అందంగా వున్నారు' అనాలనుకున్నాడు సుబ్బారావు కానీ అతని పెదాలు బిగుసుకుపోయాయి మనసు స్తంభించిపోతోంది కాఫీ తాగుతూ మౌనం వహించాడు

మాట్లాడరేం? ఇంట్లో కూడా యిలాగే వుంటారా'

కళ్ళెత్తి కమలని చూసాడు ఆమె కళ్ళు నిర్మలంగా వున్నాయి ఎప్పటిలాంటి చిలిపిదనం అలాగే వుంది

"రాధనే అడగకూడదూ?" అన్నాడు సుబ్బారావు.

"అడగడానికి నాకేమీ అభ్యంతరం లేదు. కానీ, అలుగుతుందేమోనని భయం. ఒకరి ప్రైవేట్ లైఫ్‌లోకి తొంగి చూడడం సభ్యత కాదని నాకు తెలీదా?"

"అయితే నన్నెందుకు అడిగినట్లు?" చురుగ్గా చూసాడు సుబ్బారావు.

గలగలా నవ్వింది కమల. "మరేం లేదు. ఇంట్లో

ఎదురు చూసిన క్షణం

ఆ రోజు శుక్రవారం ఉదయం బ్యాంకు కెళుతుండగా కమల కనిపించింది రాధ కోపలెక్కడో పనిచేసుకుంటోంది కమల గేటు దగ్గిర నిలబడి, సుబ్బారావు కెదురైంది తలంటుకుని, కురులు విరబోసుకుని, మెరైన్ బ్లూ చీరకట్టి, మెళ్లో సన్నని చైన్‌తో చాలా అందంగా కనిపించింది "బ్యాంక్ కెళుతున్నారా?" అంది

లేకపోతే మార్నింగ్‌షో, కెళుతున్నాననుకున్నారా? నవ్వుతూ అడిగాడు సుబ్బారావు

సుబ్బారావుని అలాగే నిలబెట్టి కబుర్లు చెప్పే ధోరణిలో కనిపించలేదు కమల. మీకు లంచ్ ఎన్నిగంటలకి? అని అడిగింది

రెండు గంటలకి! ఎందుకలా అడిగారు? ఆశ్చర్యంగా అడిగాడు సుబ్బారావు

మీతో మాట్లాడాలి! బ్యాంకుకు రమ్మంటారా? నవ్వుతూ అంది కమల కానీ, ఆమె మనసులో ఏదో తుపాను చెలరేగుతున్నట్టు ఆమె ముఖం చెబుతోంది

సుబ్బారావు భయస్తుడు కమల బ్యాంకు కొస్తే యింకేమైనా వుందా? పైగా క్యాషియర్ రామగోపాలం ఆవలిస్తే ప్రేవులు లెక్కపెట్టే రకం తనింటికొచ్చే లోపలే ఈ వార్త రాధకి చేరేయగల ఘనుడు ఇదంతా లిప్తపాటులో ఆలోచించి,' మా బ్యాంకు పక్కనున్న పార్క్‌కి ఆరుగంటలకి రండి అక్కడ మాట్లాడుకోవచ్చు అన్నాడు సుబ్బారావు

సుబ్బారావు కళ్ళలోకి సాలోచనగా చూసింది కమల" అవసరంలేదు మరోసారి మాట్లాడొచ్చులెండి నాకోసం ఎదురు చూడకుండా మీ పనులు చూసుకోండి! అని జవాబు కెదురు చూడకుండా మేడమెట్లెక్కింది కమల

సుబ్బారావు మూసిన వీధి తలుపులు చూసి, రాధ తమని చూడలేదని గ్రహించి, తృప్తిగా బయటికి నడిచాడు

ఆ వేళ బ్యాంకులో సుబ్బారావు సరిగ్గా పని చేయలేకపోయాడు మూడు గంటలకే పర్మిషన్ తీసుకుని యింటి కొచ్చేసాడు రాధ యింట్లోలేదు తలుపుకు తాళమేసుంది బహుశా మార్కెట్‌కి వెళ్ళుంటుందనుకున్నాడు సుబ్బారావు

కమల కనిపించకపోతే రాధ బయటికెళుతూ తాళం వరండా కిటికీ దగ్గర ముగ్గుడబ్బాలో పడేస్తుంది ఈ సంగతి గుర్తొచ్చి, అక్కడ తాళం కోసం వెదికాడు వుంది తలుపులు తీసుకుని లోపల కెళ్లాడు బహుశా కమల కూడా యింట్లో లేదేమో, లేకపోతే రాధ తాళం అక్కడుంచదు అనుకున్నాడు సుబ్బారావు

బూట్లు విప్పుకుని బెడ్‌రూంలో పరుపుమీద వాలాడు బయట తలుపు తోసుకుంటూ హడావుడిగా కమల లోపల కొచ్చింది ఆశ్చర్యపోయాడు సుబ్బారావు లోపల కొచ్చిన కమల వీధి తలుపు గడియవేసింది తన రొట్టె విరిగి నేతిలో పడ్డట్టు, తన్నితే బూర్లె గంపలో పడ్డట్టు, మూడు గంటలకే బయటపడి కమల ఒళ్లోపడ్డట్టు – ఇలా రకరకాలుగా ఊహించుకుంటూ కమలవేపు చూసాడు

మీ బెడ్‌రూం కిటికీ మూసేయండి అవతలి వాటాలో వున్న చుప్పనాతి రాణి యిటుచూస్తే ప్రమాదం! అంది కమల

కిటికీలు మూసేస్తూ తన అదృష్టానికి లొట్ట లేసుకుంటూ కోరికతో కమలని చూసాడు సుబ్బారావు

ముందుగా ఆ గులాబీ బుగ్గల్ని ముద్దెట్టుకోవాలి ఊహు, ఆ ఎర్రని పెదాల్ని రుచిచూడాలి ఊహు, ముందుగా ఆ వెచ్చని కౌగిల్ని ఆస్వాదించాలి ఇలాంటి అదృష్టం ఎప్పుడో గానీ రాదు

ఇదేమిటీ? కమల యింకా తనకి దూరంగానే వుందే! ఈపాటికి తన కౌగిలిలో వుండాలి గద్దా! ఆశ్చర్యంగా సుబ్బారావు కమలని చూసాడు

'చూడండి సుబ్బారావుగారూ, మీరు చాలా మంచివారు మిమ్మల్ని చూసినప్పటినుంచీ మీమీద నాకు సదభిప్రాయం, అభిమానం కలిగాయి మిమ్మల్ని మా కుటుంబ సభ్యునిగా, నేనూ, మా ఆయనా భావిస్తున్నాం "

ఈ ఉపోద్ఘాతం దేనికో సుబ్బారావుకి అర్థం కాలేదు ఎదురు చూసిన క్షణం, ఆశించిన శుభగడియ, దేనికోసం యిన్నాళ్లూ అలమటించాడో ఆ మంచి తరుణం, వచ్చి కూడా రాకుండా పోయినట్టు – నోటివరకూ వచ్చిన నేతి మిఠాయి చేజారి మట్టిలో పడ్డట్టు అనిపించింది సుబ్బారావుకి

చూడండి, రాధ నాకు తోబుట్టువు కాదు అయినా నా సోదరిగా భావించాను రాధ చిన్నది అనుభవం లేనిది చిన్నతనంలో చేసిన చిన్నవాళ్ళ తప్పులు అన్నీ తెలిసిన అనుభవజ్ఞులూ, విజ్ఞులూ క్షమించాలి భార్యాభర్తల బంధం – చీకటీ వెలుగూ, రాత్రీ పగలూ మధ్య అనుబంధం లాంటిది వాటి మధ్య వున్న బంధం విడదీయరానిది ఒకదాని తరవాత మరొకటి క్రమం తప్పకుండా అవి మన ముందుకు వస్తున్నాయంటే, వాటి మధ్య వున్న గొలుసు ఎప్పుడూ 'లింకు' తప్పక పోవడమే కారణం ఆ 'లింకు'కున్నంత బలం భార్యాభర్తల అనుబంధాని కుండాలి అని కాసేపు సుబ్బారావు కళ్ళలోకి చూసింది కమల

మీరనేదేమిటో అర్థం గావడం లేదు అన్నాడు అయోమయంగా చూస్తూ సుబ్బారావు

మనిషి 'తప్పు' చేయడం – పగలు తరవాత రాత్రి రావడమంత సహజం తప్పు లేని జీవితం పున్నమి లాంటిది అలాంటి పున్నమి చంద్రుడికి కూడా మచ్చ వుందంటారు జీవితంలో చీకటి క్షణాలు రాక తప్పవు కానీ, జీవితమంతా అమావాస్య చేసుకోగూడదు ఇది విజ్ఞులు పాటించాల్సిన ప్రాథమిక సూత్రం కమల మళ్లీ ఒక క్షణం మౌనం వహించింది


సుబ్బారావుకి మతిపోయినంత పనైంది నూరి కాసేపు కమల యిలాగే మాట్లాడితే, సుబ్బారావు 'జుట్టు పీక్కునేవాడేమో! కానీ, కమల అసలు సంగతి ఆ తరవాత టూకీగా చెప్పేసింది

రాధకి సుధాకర్ డిగ్రీలో క్లాస్‌మేట్ బాగా డబ్బున్న వాడు మద్రాసులోనే ఏదో వ్యాపారం మొదలు పెట్టాడు ఒకరోజు పాండీ బజార్లో రాధని చూసాడు కలిసి కాఫీ తాగారు ఆ తరవాత రోజూ ఏదో సమయంలో రాధని కలుస్తున్నాడు సుధాకర్ అతని పట్ల రాధకి ఆకర్షణ పెరుగుతుందని, వాళ్ళ ధోరణి బట్టి పసిగట్టింది కమల తప్పు జరక్కుండా రాధని కాపాడుకోవల్సిన బాధ్యత గుర్తు చేసింది సుబ్బారావుకి ఈ సంగతి తెలియనట్లే వుంటూ, రాధ మరో మగాడి గురించి ఆలోచించనీయకుండా జాగ్రత్త తీసుకోమని చివరి మాటగా చెప్పింది కమల

ఎవరో చెంప చెళ్ళుమనిపించినట్లు గింజుకున్నాడు సుబ్బారావు

నేను చెప్పిన సంగతులు గుర్తు పెట్టుకోండి సుబ్బారావుగారూ! మనలో తప్పు లేకపోయినా, చూసిన వాళ్ళకు కూడా అలాగే అనిపించేలా మనం జాగ్రత్తలు తీసుకోవాలి అందుకే పక్కింటి రాణి కోసం కిటికీలు మూసేయమన్నాను బ్యాంకుకు రావద్దని మీరన్న సూచనతో నిజాన్ని గ్రహించి, పార్క్ కూడా తగని స్థలంగా గుర్తించాను వీలైతే కొన్నాళ్ళు సెలవు పెట్టి, మీరిద్దరూ ఎక్కడికైనా తిరిగి రండి 'తప్పు' ఎదుటి వాళ్ళ మీదే తోసేసే బలహీనతకు లోను కావొద్దు! వస్తా! అంటూ తుపానులా తలుపులు తీసుకుని వెళ్ళిపోయింది కమల

ఎదురు చూసిన క్షణం వచ్చి పోయింది □





డి. ఎమ్. ఆర్. ఫతేనగర్

★ న్యాయస్థాన ప్రసక్తి లేకుండా నేరస్తులకు శిక్షలువేసే అధికారం పోలీసుశాఖకు వదిలేస్తే ఎలా వుంటుందంటారు!

● నేరగాళ్ళు వుండరు! లేదా నేరగాళ్ళే వుంటారు! రాజు తలిస్తే దెబ్బలకి కొదవా?!

★ లంచగొండిలను అనదికారంగా శిక్షించడం ఎలా!

● లంచం యివ్వకుండా వూరుకోవడమే దానివల్ల నష్టపడేది మనమే అయినా– నీతికోసం బ్రతికాం అన్న తృప్తి వుంటుంది

ఆర్. వి. సికింద్రాబాదు

★ నమ్మిన వాళ్ళని మోసం చేయడం ద్రోహం కదూ!

● ఇది మరీ బాగుంది వివేకా! నమ్మని వారిని ఎవరు మోసగించ కలరు!!

జి. ఎన్. ఆర్. మొలగవల్లి

★ నేనొక అమ్మాయిని ప్రేమించాను నేనామెని ఎందుకు పెళ్ళి చేసుకోవాలను కొన్నానంటే – ఆమె ఆరోగ్యం సరిగా లేదు సంగతులన్నీ చెప్పింది నాకు జీవితంలో ఏదో ఒకటి సాధించాలని

● ఆశయాలకేం అనంతం! అవి అమలులోకి తేవడమే అతి కష్టంసార్ చేసుకున్నాక రోగంవస్తే – యింకో పెళ్ళికి సిద్ధమైపోతున్నారు ఏదో త్యాగం, సాదించడం అనుకుని చేసుకోకండి మనిషికి తెగింపు ఒక్కటే చాలదు ఆత్మస్థయిర్యం కావాలి అడుగడుగూ – ముందుకు సాగాలి చిరునవ్వుతో మంటలమీద నడవకల్గాలి ఇది మహానుబావులకి సాధ్యం సాదా సీదా మనుషులకి కాదు జాలివేరు నాకు తెలుసు కాస్త నల్లపిల్లని చేసుకునే – త్యాగం చేశామనుకొనే అబ్బాయిలని! అడుగడుగునా ఆ సంగతి – జ్ఞాపకం చేస్తూ చిత్రవధ చేసే పెద్దవారిని – అంతకంటే అది నిష్ఠూరం మేలు – చేసుకోకండి

సి. జి. ఆర్. ఎస్. కర్నూలు

★ ప్రేమ గొప్పదా! అభిమానం ఆప్యాయతా గొప్పవా! స్నేహం గొప్పదా!

● చూడండి, ఇంద్ర దనుస్సులో ఏ రంగు కారంగే గొప్ప మానవత్వ ప్రదర్శనలోని రంగులే యీ మాటలు

జి. వి. ఎన్. ఆర్. హైదరాబాదు

★ చేయూత లేకుండా – పైకి రాలేదని కసురుకొనే తండ్రులనేమనాలి కె రా గారు!

● బహుశా మీనాన్నగారూ మా నాన్నలాంటి వారు అయివుండాలి 'నీ చేయూత నీకుడిచేతి చివరే వుంటుంది' అనేవారు మానాన్న! ఎవరికివారే – చేయూత చేతనైతే – తమకంటే అవసరం ఎక్కువ వున్నవారికి – యివ్వడం నేర్చుకోవాలి బి థాంక్‌ఫుల్ టు యువర్ డాడ్

ఎన్. ఎస్. బి. శ్రీకాకుళం

★ ఫొటో వ్యాఖ్యలో బహుమతి వచ్చింది ఇలాంటి పోటీలపై మీ అభిప్రాయం ఏమిటి, అక్కయ్యా!

● ఇలాంటి వ్యాఖ్యలకి బదులు రాయడం- బహుమతి వస్తే పొంగిపోయి గుర్రమెక్కడం – యివన్నీ – పసితనానికి చిహ్నాలు!

సి. హెచ్. ఇ. ఆర్. విజయవాడ

★ రాజీపడని మేధావులు అని నన్ను ఎత్తి పొడిచారు తగునా మీకు? కడుపుతీపి, గురుదక్షిణ లాంటి నవలా రచయిత్రిగా మిమ్మల్ని గౌరవించే వారిలో నేను ఒకర్ని అందుకే గోరింటాకు వివాదంలో భాదపడ్డాను అర్థం చేసుకుంటారని ఆశిస్తా

● అర్థం చేసుకున్నానయ్యా నాలాంటివారు 'మేధావి' పదం వాడగానే ఎత్తిపొడుపు అనుకుంటే ఎలా! నేను మేధావిని కాను కాని మేధావి వర్గానికి – శత్రువునీ కాను – వివాదం ఎప్పుడూ అసూయతో ప్రారంభమై పట్టుదలలో పడి లిటిగేషన్ – పెరుగుతూ పోతుంది నేను లిటిగెంటుని కాదు అందుకే నాకు విసుగు కాని నిజానిజాలు తేలాలి కద! థాంక్యూ

బి. వి. ఆర్. ఎమ్. రాయగడ

★ పంజాబులో ప్రభుత్వం ఎత్తేసి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టి ప్రజల ప్రాణాలను కాపాడ డానికిది చక్కని అవకాశం కదా?

● పొరపాటు అల్లర్లు జరిగిన ప్రతిచోటా ప్రభుత్వాలు ఎత్తేసి రాష్ట్రపతి పాలన ఏర్పాటు చేయడం – ప్రజాస్వామ్య లక్షణం కానేకాదు అటువంటి తొందరపాటు చర్య యింకా నష్టం కల్గించవచ్చు

★ మన యువ ప్రధానిపై మీ అభిప్రాయం?

● చూడచక్కనివాడే కాని అనుభవం తక్కువ అని– క్షణం క్షణం నిరూపించుకుంటున్నాడు

కె. ఎస్. ఆర్. బళ్లారి

★ నాటి సినీతారలకి నేటి సినీతారలకీ తేడా?

● విలువలు

★ నేటి సమాజంలో కష్టపడితే ఫలితం దక్కుతుందంటారా?

● గ్యారంటీ లేదు

★ వరకట్నం గురించి మీ అభిప్రాయం?

● చాలాసార్లు చెప్పా డబ్బు లాలూచీలతో పెళ్ళి సంబంధాలు కుదుర్చుకోడం శుద్ధదండుగ

★ ఎవరేనా చనిపోతే దుఃఖం అంతగారాదు కాని సినిమాల్లో చూస్తే అంత కన్నీరు వస్తుం దెందుకు?

● వాస్తవికతకి– ఊహకున్న శక్తి లేదు అంచేత అవాస్తవిక బావుకతను– సందించిన బాణంలాగా మీమీదికి సినిమా సిట్యుయేషన్ వదిలి పెడుతుంది మిమ్మల్ని మీరు మరిచి – పాత్రలకి సానుభూతి ప్రకటిస్తారు

ఎన్. వి. కె. ఢిల్లీ


★ పరిశ్రమకి రంగుల తొడుగు లేకపోతే రాణించని రోజులివి మీరేమంటారు?

● శ్రమకి పరిశ్రమకి చిహ్నం తేనెటీగ అది– నదురైన రంగుచూసి మోసపోయిందన్నది మీ రెప్పుడేనా చూశారా?!

ఎం. బి. ఆర్. భిలాయి

★ మీరు సినిమాల్లో ఎందుకు నటించలేదు? పలుకుబడి వుంది కదా రికమెండేషన్ హాండ్ కూడా వుండనే వుంది ఫైనాన్సియల్‌గా కూడా వుందటగా

● అంచేత?! నటించేయడమేనా?! □



సీరియల్

ప్రత్యూష పవనాలు

జి. భవానీ కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

ఆ రోజు ఆదివారం, ప్రహ్లాద్ కూడా మనోజ్‌తో సరదాగా కబుర్లు చెప్పుకో వచ్చుని ఏ పనీపెట్టుకోకుండా ఇంట్లోనే ఉండి పోయాడు

ఏదైనా సీరియస్ కేసువస్తే ఫోను చెయ్యమని నర్సింగ్ హోముకి ఫోను చేసి ఇంట్లోనే ఉండిపోయింది వత్సల

అలా పిల్లలందరూ ఇంటి దగ్గర ఉంటే చెప్పలేనంత సంతోషం మాలతీదేవికి

ఆదివారం అన్న పేరేగానీ ఏదో పనిమీద బయట తిరుగుతూనే ఉంటాడు ప్రహ్లాద్

ఏ సాయంత్రానికో పని పూర్తి చేసుకుని ఇంటికివచ్చి వత్సలని, ఒక్కొక్క-సారి చెల్లెళ్ళిద్దర్నీ కూడా వెంట బెట్టుకుని ఏ సినిమాకో షికారుకో వెళ్ళి రాత్రి బాగా పొద్దు పోయాక ఇంటికి వస్తాడు

సాధారణంగా ప్రత్యూష అన్న, వదిన ఎంతో బలవంతం చేస్తే తప్ప వారితో వెళ్ళదు ప్రఫుల్లని కూడా వెళ్ళనివ్వదు

"వారం అంతా వదిన పేషెంట్లతో విసిగి పోయి ఉంటుంది వారానికి ఒక్క రోజైనా అన్నయ్యతో సరదాగా తిరిగిరానీ తగుదునమ్మా అంటూ మధ్యలో పానకంలో పుడకలా నువ్వు బయలు దేరకు" ముందే వార్నింగ్ ఇస్తుంది ప్రఫుల్లకి

మొదట్లో అక్కని వెక్కిరించి అన్నగారి వెంట బయలు దేరేది ప్రఫుల్ల కానీ, రాను రాను వయస్సు వచ్చిన కొద్దీ తనే గ్రహించుకుని ఏదో వంక పెట్టి తప్పించుకోవడం నేర్చుకుంది

చెప్పకుండానే తమంతట తాముగానే గ్రహించుకుంటున్న పిల్లల్ని చూసి సంతోషంతో కళ్ళు చెమరుస్తాయి మాలతీదేవికి

వీళ్ళకి వయసొస్తోంది ఇంక పెళ్ళి చేసెయ్యాలి అనుకుంటుంది– కుందనపు బొమ్మల్లా ఉన్న కూతుళ్ళని తనివి తీరా చూసుకుంటూ

ప్రత్యూష ఏ కాస్త తీరిక సమయం దొరికినా తల్లిదగ్గరే కూర్చుని ఏవేవో కబుర్లు చెప్తుంటుంది. ప్రఫుల్ల అలా కాదు సందడి మనిషి కాసేపు కబుర్లు చెప్తుంది బోరుగా ఉంది అంటూ ఏ ఫ్రెండు ఇంటికో బయలుదేరి కాసేపు బయట తిరిగి వస్తుంది

అంచేత సెలవు రోజుల్లో కూడా అందరూ ఇంటి దగ్గర ఉండడం చాలా అరుదు అందరూ ఇంట్లో ఉంటే మాలతీ దేవికి పండుగే

మనోజ్ కూడా వున్నాడని భోజనంలోకి స్వీటు, హాటు చేయించింది

ప్రహ్లాద్ స్వీటు అంతగా తినడు కారం కారంగా కావాలతనికి మనోజ్ కారం కంటే స్వీటే ఎక్కువగా ఇష్టపడతాడని తెలిసి రెండూ చేయించింది

సుష్టుగా తిని భుక్తాయాసంతో పడక లేశారు ఉదయం నుంచి పని హడావిడితో అటూఇటూ తిరిగి అలసి ఉన్న మాలతీదేవి కూడా కాసేపు నడుము వాల్చింది

వదినా మరదళ్ళు మాత్రం పగటి నిద్ర అలవాటు లేక పోవడంతో హాల్లో కూర్చుని కబుర్లు మొదలు పెట్టారు.

ప్రఫుల్ల తన కాలేజీ అమ్మాయిల్ని, లెక్చరర్స్‌నీ అనుకరిస్తూ అక్కని, వదిన గారినీ తెగనవ్వించింది

వత్సల పొట్ట పట్టుకుని 'చిన్నీ! ఇంక నవ్వించకు బాబూ! నాకడుపులో నొప్పెడుతోంది అంది నవ్వుతూనే

'నర్వే! రేపొద్దున్న మా మేనల్లుడు మా చిన్నత్త మంచిదికాదు అని నన్ను తిట్టుకుంటాడు కూడాను కాసేపు ఇలా పడుకో" దిండు తీసుకొచ్చి సోఫాలో వేసి వత్సలని పడుకో బెట్టింది ప్రఫుల్ల

"అయినా ఏమిటే అది? ఇందుకోసమేనా నువ్వు రోజూ కాలేజీకి వెళ్ళేది" మందలించింది ప్రత్యూష

'ఇదిగో అక్కా! నీలా ముసలి పెద్దమ్మలా సరదా చట్టు బండలు లేకుండా కూర్చోవడం నావల్లకాదు' గేటు చప్పుడు వినిపించి ముందుకి వంగి బయటికి తొంగిచూసింది

ధీరజ్, అతని వెనుక మధ్య వయసులో ఉన్న ఒకస్త్రీ, ఆస్త్రీ చేతిలో పాప చెయ్యి ఉంది

సిమెంటు బాట మీద నుంచి మెల్లగా నడుస్తూ పరిసరాల్ని పరికిస్తోందా-యువతి

గబగబా ఎదురెళ్ళి "హలో!" ధీరజ్‌ని పలకరించింది ప్రఫుల్ల

"నమస్తే! మా వదిన లక్ష్మి" అంటూ ఆయువతిని పరిచయం చేశాడు పరస్పర నమస్కారాలయ్యాయి

"హాయ్ దీపూ హౌ ఆర్‌యూ!" పాపని ఎత్తుకుని రండి లోపలికి" ఆహ్వానించింది

అతిథుల రాక గమనించి వత్సల లేచి కూర్చుని చీర సరిచేసుకుంది ఆమెను చూస్తూనే నమస్తే డాక్టర్ విష్ చేశాడు ధీరజ్

"హలో! కూర్చోండి" కుర్చీలు చూపించింది వత్సల. "మా అక్క ప్రత్యూష అక్కా! ఈయనే ధీరజ్ ఆవిడ వాళ్ళ వదిన లక్ష్మి" అంటూ పరిచయం చేసింది ప్రఫుల్ల

"గ్లాడ్ టు మీట్ యూ! అలా కూర్చోండి అమ్మని పిలుస్తాను ' మర్యాదగా లక్ష్మికి, ధీరజ్‌కీ నమస్కరించి తల్లిని పిలవడానికి లోపలికెళ్ళింది

'సార్ మొన్న ఆఫీసులో అన్నారు ఎప్పుడైనా తీసుకురా అని ఒకసారి

జరిగిన కథ –3 : మాలతీదేవి కొడుకు ప్రహ్లాద్ ఇంజనీరు మాలతీ ఆటో మొబైల్స్ నిర్వహణ చూసుకుంటుంటాడు కోడలు వత్సల డాక్టరు. పెద్ద కూతురు ప్రత్యూష చిన్నకూతురు ప్రఫుల్ల అనుకోని పరిస్థితుల్లో ప్రఫుల్లకు ధీరజ్‌తో పరిచయం అవుతుంది ధీరజ్ ప్రఫుల్లకు తప్పు అడ్రస్ ఇస్తాడు. ప్రహ్లాద్ స్నేహితుడు మనోజ్ నెల రోజులు ఉండేందుకు వాళ్ళ ఇంటికి వస్తాడు తీవ్రంగా ప్రయత్నించి ప్రఫుల్ల ధీరజ్‌ను కలుసుకుంటుంది. అపోహలు తొలగిపోతాయి ధీరజ్‌కు ప్రహ్లాద్ ఉద్యోగం ఇస్తాడు.

అమ్మగారి దర్శనం కూడా చేసుకున్నట్లు ఉంటుందని అంటూ ఆగాడు దీరజ్

మంచి పని చేశారు వస్తూ పోతూండేనే కదా పరిచయం అయ్యేది అంది వత్సల మెచ్చుకోలుగా



ప్రత్యూష పవనాలు

ఈలోగా ప్రత్యూష తల్లిని వెంట బెట్టుకుని హాల్లోకి వచ్చింది ప్రఫుల్ల ధీరజ్‌ని, లక్ష్మినీ పరిచయం చేసింది ఇద్దరూ వినయంగా మాలతీ దేవికి నమస్కరించారు.

కూర్చోండమ్మా' తనూ కూర్చుంది మాలతీదేవి

"సార్ లేరాండి?' అడిగారు ధీరజ్

ఉన్నారు "అని , 'చిన్నీ' చూడవే అన్నయ్య లేచాడేమో?' ప్రఫుల్లతో అంది ప్రత్యూష

వెళ్ళి ప్రహ్లాద్‌నీ, మనోజ్‌నీ వెంట బెట్టుకొచ్చింది ప్రఫుల్ల

పరస్పర పరిచయాలు, కరచాలనాలు పూర్తయ్యాయి

మా ధీరు రోజూ మీ అందరి గురించీ చెప్తుంటాడు అంది లక్ష్మి

ఏమయ్యా ధీరజ్! మా నామ పారాయణం తప్పనీకు వేరే పనేమీ లేదేమిటి నవ్వాడు ప్రహ్లాద్

నీ పేరు తలుచుకున్నా పుణ్యమే కదరా నాయనా సాక్షాత్తూ ఆ విష్ణు భక్తుడి పేరు పెట్టుకున్నావు' అన్నాడు మనోజ్

'అపరానాయనా నీ స్తోత్ర పాఠాలు . మనోజ్ వీపు మీద గట్టిగా చరిచాడు ప్రహ్లాద్

'ఏయ్! తప్పుకదూ, అంకుల్‌ని అలా కొట్టొచ్చా? దేముడికి కోపం వచ్చి మళ్ళీ నిన్ను కొడతాడు' ప్రహ్లాద్ ముందుకి వచ్చి కండ్లు పెద్దవి చేసి గుండ్రంగా తిప్పుతూ అంది దీపిక

లక్ష్మి లేచి కంగారుగా పాపని పక్కకి లాగి, కొట్టబోయింది పక్కనే ఉన్న వత్సల లక్ష్మి చేతిని గట్టిగా పట్టుకుంది

'లక్ష్మిగారూ! చిన్నపిల్ల నిజంగా కొట్టుకుంటున్నారనుకుని ఏదో అంది" అంటూ పాపని దగ్గరకి తీసుకుంది వత్సల

దీపిక బిక్క మొహం పెట్టి కళ్ళు నలుపుకుంటూ ధీరజ్ దగ్గరకు వెళ్ళింది . పాపని ఒడిలో కూర్చో బెట్టుకుని 'తప్పుకదమ్మా పెద్దవాళ్ళని అలా అనచ్చా' వెళ్ళి అంకుల్‌కి సారీ చెప్పిరా" బుజ్జగించాడు ధీరజ్

అడుగులో అడుగేసుకుంటూ వెక్కుతూ ప్రహ్లాద్ ఎదురుగా వచ్చి 'సారీ అంకుల్' అంది దీపిక

"అయ్యయ్యో! ధీరజ్, ఏమిటయ్యా నువ్వు కూడాను' అంటూ దీపికని దగ్గరకు తీసుకుని "ఊరుకోమ్మా నీపేరేమిటి?" లాలనగా అడిగాడు ప్రహ్లాద్

వెక్కుతూనే పేరు, ఏ స్కూల్లో, ఏం చదువుతున్నదీ అన్నీ చెప్పింది

'వెరీగుడ్! ఇంక ఏడవకూడదు 'కళ్ళు తుడిచి "చిన్నీ' పాపకి ఏమైనా పెట్టమ్మా" అన్నాడు ప్రఫుల్లతో

ప్రఫుల్ల దీపికని ఎత్తుకుని దీపూ! ఇలా ఏడుస్తారేమిటి? షేమ్ షేమ్" అంది

"నేనేం ఏడవట్లేదు" అంటూ ఫ్రాకుతో కళ్ళు తుడిచేసుకుంది దీపిక అంత చిన్నపిల్లలోని పౌరుషాన్ని చూసి అందరూ ఫక్కున నవ్వారు

"గుడ్‌గాళ్!' బూరెల్లా ఉన్న పాప బుగ్గమీద గట్టిగా ముద్దు పెట్టుకుని లోపలికి తీసికెళ్ళి ఫ్రిజ్‌లో నుంచి యాపిల్ తీసి కట్‌చేసి ఇచ్చింది

మాలతీదేవి పని మనిషి చేత అందరికీ టిఫెన్లు, కాఫీలు పట్టించుకొచ్చింది

"అయ్యయ్యో! మీకెందుకీ శ్రమ పిన్నిగారూ' నొచ్చుకుంది లక్ష్మి.


"పిచ్చిదానా' నాకు శ్రమేముందమ్మా వంటావిడ చేసింది ఈ మల్లి పట్టుకొచ్చింది అయినా నలుగురూ ఉన్నప్పుడే నమ్మా సరదా తీసుకోమ్మా" అందరికీ తలో ప్లేటూ ఇచ్చి తనూ తీసుకుని కూర్చుంది మాలతీదేవి

"ధీరజ్! మీ అన్నయ్య గారిని కూడా తీసుకొస్తే బాగుండేది బాబూ అంది

"తీసుకొద్దామనే అనుకున్నానండి కానీ, అన్నయ్యకి ఆఫీసులో పనుందట, ఉదయమే వెళ్ళిపోయాడు".

"ఆదివారం కూడా ఆఫీసు వర్కేమిటయ్యా?" అన్నాడు ప్రహ్లాద్

గడుసులోకం —బాబు



అన్నయ్య పని చేసేది ఒక ప్రయివేటు కంపెనీ సార్ ఆదివారం అనిలేదు, పండుగ అని లేదు ఒక సమయం సందర్భం అని లేదు ఇష్టం వచ్చినట్లు గొడ్డు చాకిరీ చేయించుకుంటారు జీతాలు మాత్రం ఎదుగు బొదుగు ఉండదు అదేమిటని అడగడానికి మా అన్నయ్యకి నోరు లేదు, ధైర్యం చేసి అడగమంటే ఉద్యోగంలో నుంచి తీసేస్తారేమో నని భయం

"అదేం ఆఫీసయ్యా! ఆ ప్రొప్రయిటరు మనిషా? పశువా?" అన్నాడు మనోజ్

"మనోజ్‌గారూ! పశువు అని సింపుల్‌గా తేల్చేయకూడదు ఎందుకంటే పశువుల్లో సాధు జంతువులు చాలా ఉన్నాయి కాబట్టి క్రూర మృగం అనాలి లేదా, రాక్షసుడు అంటే సరిగ్గా సరిపో తుందేమో?" అంది ప్రఫుల్ల

మీరన్నట్లు రాక్షసుడే నమ్మా అందులో మెత్తని వాళ్లని చూస్తే అందరికీ మొత్త బుద్ధేకదా!" అంది లక్ష్మి బాధగా

"మీకూ మంచి రోజులొస్తాయమ్మా బాధ పడకు మంచివాళ్ళకి దేముడెప్పుడూ అన్యాయం చెయ్యడు "ఓదార్పుగా అంది మాలతీదేవి

దేముణ్ని నమ్ముకుని కూర్చుంటే ఈ కాలంలో పన్లు జరుగవమ్మా ముందు మన ప్రయత్నం కూడా ఉండాలి మన బాధ్యతలతో పాటు హక్కుల్ని కూడా వినియో గించు కోవడం నేర్చుకోవాలి అప్పుడే ఎవరైనా ముందుకి రాగలుగుతారు"అంది ప్రత్యూష

'మీరన్నది అక్షరాలా నిజమే ప్రత్యూష గారూ! కానీ, ఒక్కొక్క సారి మెల్ల కంటికి మందేస్తే ఉన్న కన్ను కూడా పోయిందన్నట్లు అవుతుంది హక్కులు, ఆశయాలు అని మొండికి పోతే ఉన్న ఉద్యోగం కాస్తా ఊడిపోయే ప్రమాదం ఉందికదా!' అన్నాడు మనోజ్

'అమ్మాయ్! వదినేదమ్మా వత్సల అక్కడ లేక పోవడం గమనించి ప్రత్యూషని అడిగింది మాలతీదేవి

"లోపలికెళ్లిందమ్మా!

"ఒక్కతీ లోపలేం చేస్తోంది?" అంటూ లేచి వత్సల గదిలోకి వెళ్ళింది మాలతీదేవి కళ్ళు మూసుకుని మంచంమీ ద పడుకుని ఉంది వత్సల

'వత్సలా! ఏమిటమ్మా పడుకున్నావు?" ఆదుర్దాగా అడిగింది, పక్కలో కూర్చుని కళ్ళు తెరిచి అత్తగారిని చూసి గబుక్కున లేవబో యింది వత్సల

'ఫరవాలేదు పడుకోమ్మా ఒంట్లో ఏదైనా నలతగా ఉందమ్మా?' అభిమానంగా అడిగింది ఆప్యాయతకి వత్సల కళ్ళు చమర్చాయి

అబ్బే! ఏమీ లేదత్తయ్యా కొద్దిగా ఈ పక్కలో నొప్పిగా ఉన్నట్లుగా ఉంటేను కూర్చో లేక వచ్చి పడుకున్నాను టాబ్‌లెట్ వేసుకున్నాను కాసేపటికి అదే తగ్గుతుంది ఫరవాలేదు మీరు వెళ్ళండత్తయ్యా - వాళ్ళందరూ ఉన్నారుగా"

నువ్విలా నొప్పితో బాధ పడుతూంటే నేనక్కడ స్థిమితంగా ఎలా కూర్చో గలనే తల్లీ ఇలా ఒత్తిగిలి పడుకో కాసేపు రాస్తాను

అబ్బే! మీ కెందుకు శ్రమ? కాసేపుంటే అదే తగ్గిపోతుంది అంది మొహమాటంగా

పిచ్చిదానా! నాకు శ్రమేమిటమ్మా ఇదే చిన్ని మున్ని అయితే చూస్తూ ఊరుకుంటానా? నువ్వు కోడలివి అయినా, నా పెద్ద కూతురివి అని ఎప్పుడో చెప్పాను భర్త ఎంత ప్రేమగా చూసుకున్నా ఇటువంటి సమయంలో ఆడవాళ్ల అంద ఎంతో అవసరం అమ్మ లేక అత్తగారి ఆదరణకి నోచుకో లేక నేనెంతో ఆవేదన చెందాను ఇటు వంటి సమయాల్లో మీ అమ్మ ఎక్కడో దూరదేశంలో ఉంది మీ అమ్మ దగ్గరలేని లోటు తీర్చలేక పోయినా, నీకు

మాలతీదేవి మాట పూర్తి కాక ముందే వత్సల మాలతీదేవి చేతిని గట్టిగా పట్టుకుని, 'అత్తయ్యా! నా ఉద్దేశ్యం అది కాదు పెద్ద వారు మిమ్మల్ని శ్రమ పెట్టడం ఇష్టం లేక అలా అన్నాను నాకసలు అత్తవారింట్లో ఉన్నట్లే అనిపించదు మా అమ్మకి క్లబ్బులు, మీటింగులు, ఆడంబరాల మీద ఉన్న మోజు పిల్లల మీద లేదు గొప్పకోసం మా అందరినీ పెద్ద పెద్ద చదువులు చదివించింది అంతే నేను ఇక్కడికి వచ్చాకే ప్రేమా, అభిమానం, అనురాగం ఎలా ఉంటాయో చవిచూశాను అమ్మ ఎక్కడో అమెరికాలో ఉందన్న మాటే గానీ, అమ్మదగ్గర ఉన్నప్పటి కంటే హాయిగా, ఆనందంగా, సుఖంగా ఉన్నాను అమ్మను మించిన ఈ అత్తయ్య ఆదరణలో అంది వత్సల అలా అంటున్నప్పుడు వత్సల కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి

"పిచ్చితల్లీ! మరయితే ఈ మొహమాటం ఏమిటమ్మా ఇలాపడుకో కాస్త అమృతాంజనం రాస్తాను వత్సల కళ్ళు ఒత్తి, ముంగురులు సవరిస్తూ అంది మాలతీదేవి

పక్కలో కూర్చుని మృదువుగా రాస్తూంటే అత్తయ్యా! అయితే మీ అత్తగారికి మీరంటే ఇష్టం ఉండేది కాదా? మరి మావగారు ఏమీ అనేవారు కాదా?' అడిగింది వత్సల

మాలతీదేవి మెత్తగా నవ్వుతూ, నీ మనసు మళ్ళించడానికి నే నూరికే అలా అన్నానమ్మా మా అత్తగారు నన్ను ఎంతో అభిమానంగా చూసేది అమ్మ లేని లోటును తీర్చింది నేను అప్పటి నుంచే అంటే– అబ్బాయి పుట్టకముందు నుంచే అనుకుంటూ ఉండేదాన్ని నాకో అబ్బాయి పుట్టాలి వాడిని పెంచి పెద్ద చేసి పెళ్ళయ్యాక కోడల్ని ఆవిడలాగే అభిమానంగా, ప్రేమగా చూడాలని నువ్వేమో నాదగ్గర సిగ్గు, మొహమాట పడుతున్నావాయె మరి నా సరదా, అన్నాళ్ళ నుంచీ దాచుకున్న కోరికా ఎలా తీరాలి చెప్పు" అంది

భలేవారే అత్తయ్యా! అసలు వత్సల మాట పూర్తి కాకముందే ప్రత్యూష లోపలికి వచ్చి ఏమిటి అత్తా కోడళ్ళిద్దరూ ఇక్కడ కబుర్లు చెప్పుకుంటున్నారు? గెస్టులున్నారన్న సంగతి మరచి పోయారా? వాళ్ళు

ప్రత్యూష పవనాలు

వెడతామంటున్నారు అంది తల్లితో

నొప్పి తగ్గిపోయింది మీరు వెళ్ళండత్తయ్యా

ఇప్పుడే వస్తానుండమ్మా వాళ్ళని పంపించి మున్నీ! నువ్వు వదిన దగ్గరుండు కాసేపు అంటూ బయటికి వెళ్ళింది మాలతీదేవి

వెళ్ళొస్తాం పిన్నిగారూ! బయలు దేరడానికి సిద్ధంగా ఉన్నారు లక్ష్మి, ధీరజ్

మంచిదమ్మా, అప్పుడప్పుడు వస్తూండండి అన్నట్లు, వచ్చే బుధవారం మా వత్సలకి సీమంతం చేస్తున్నాము తప్పకుండా రండి మా పిల్లలు ఇంటికి వచ్చి పిలుస్తారనుకో

అలాగే వస్తాము

మున్నీ! బొట్టుపెట్టి ఫ్రిజ్‌లో నుంచి పళ్ళు తీసుకొచ్చి అమ్మాయికి ఇవ్వమ్మా అంది ప్రత్యూషతో

ప్రత్యూష వెళ్ళి అరటిపళ్ళు తీసుకొచ్చి బొట్టు పెట్టి లక్ష్మికిచ్చి, రెండు యాపిల్స్ దీపిక రెండు చేతుల్లో పెట్టింది

పేరు పేరునా అందరికీ చెప్పి మేడమ్ లోపలున్నట్లున్నారు చెప్పండి సార్ ప్రహ్లాద్‌కి నమస్కరించి దీపికని ఎత్తుకుని లక్ష్మిని అనుసరించాడు ధీరజ్

వాళ్ళు అలా వెళ్ళారో లేదో ఇదిగో అమ్మా! అన్నయ్యా! అక్కా! మీకిప్పుడే చెప్తున్నాను బయటి వాళ్ళెవరైనా ఉన్నప్పుడు నన్ను చిన్నీ గిన్నీ అనిపిలవొద్దు వార్నింగ్ ఇచ్చింది ప్రఫుల్ల కోపంగా

అయ్యయ్యో! పిలిస్తే ఇప్పుడేమైందమ్మా అలా పిలవడం అలవాటు అయిపోయాక మధ్య మధ్యలో మార్చుకోవాలంటే వీలవుతుందా? అన్నాడు ప్రహ్లాద్ తెల్లబోతూ

'ఎప్పుడూ లేనిది ఇపుడు ఆ పిలుపు చిన్నతనంగా ఎందుకనిపిస్తోందమ్మా అంది మాలతీదేవి కోపంతో ముటముటలాడుతున్న ప్రఫుల్ల ముఖాన్ని చూస్తూ

వెరీ సింపుల్ ఆంటీ! నేనింకా మీరనుకున్నంత చిన్న పిల్లని కాను సుమా అని ఇన్‌డైరెక్టుగా మిస్ ప్రఫుల్లగారు మనకి తెలియజేస్తున్నారన్న మాట అన్నాడు మనోజ్ నవ్వుతూ

'మిస్టర్ మనోజ్! అన్నయ్య స్నేహితులుగా మీరంటే ఇంకా గౌరవం వుందినాకు దయచేసి ఆ గౌరవాన్ని పోగొట్టుకునే విధంగా అతిగా ప్రవర్తించకండి ప్లీజ్ మైండ్ యువర్ ఓన్ బిజినెస్!

"చిన్నీ! ఏమిటే ఇది?" ప్రఫుల్ల భుజాలు గుచ్చి పట్టుకుంది ప్రత్యూష గాభరాగా

"అయామ్ సారీ మిస్ ప్రఫుల్లా! ఈ పదిపదిహేను రోజుల నుంచీ ఏర్పడిన చనువుతో సరదాగా జోక్ చేశాను మీ సీరియస్ నెస్‌ని పోగొట్టాలన్న ఉద్దేశ్యంతో మీ మనసు నొప్పిస్తే క్షమించండి అన్నాడు మనోజ్ లో గొంతుకతో

చఛ! అదేం మాటరామనూ! మా చిన్ని కూడా జోక్‌గానే అంది కదమ్మా మనోజ్ భుజం తడుతూ చెల్లెలివైపు చూశాడు ప్రహ్లాద్

సమాధానం చెప్పకుండా లోపలికి వెళ్ళి పోయింది ప్రఫుల్ల

"ఏమీ అనుకోకు బాబూ! ఇంకా చిన్నతనం, మంకుతనం పోలేదు దానికి ఇంట్లో అందరికీ గారమే అదంటే దానితో చివరికి ఇదిగో ఇలా తయారైంది అంది మాలతీదేవి మనోజ్‌తో

ఫరవాలేదాంటీ ఆవిడమాటలు నేను సీరియస్‌గా తీసుకోవేటం లేదు జస్ట్, ఆమెని కూల్ చెయ్యడం కోసమే అలా సారీ చెప్పాను టేకిట్ ఈజీ ఆంటీ అన్నాడు మనోజ్ మనస్ఫూర్తిగా

'చిన్నీ! ఏమిటే ఇది? నీకేమైనా పిచ్చి పట్టిందా? చెల్లెల్ని వెనుకే వెళ్ళిన ప్రత్యూష కోపంగా అడిగింది

'పిచ్చి పట్టేలాగే ఉంది లేకపోతే ఏమిటి అందరి ముందు చిన్ని, మున్నీ అంటూను ఫ్రెండ్సందరూ కాలేజీలో వెక్కిరిస్తూంటారు తెల్సా? రోషంగా అంది

ఇప్పుడు నీ ఫ్రెండ్సు ఎవరూ లేరుగా అప్పుడు నోరు మూసుకునే ఊరుకున్నావు ఇప్పుడు నీకిష్టం లేదనిపిస్తే తరువాత అమ్మకి, అన్నయ్యకీ చెప్పు ఇలా మాట్లాడితే ఆ మనోజ్ గారు ఏమనుకుంటారు? ఛఛ! రానురాను రాక్షసిలా తయారవుతున్నావు ఇంటా వంటా లేనిపాడు బుద్ధులన్నీ వస్తున్నాయి పాడైపోయిన పోలికలు, ఎవరి పోలికలు వచ్చాయో గానీ ఇంట్లో అందరినీ చికాకు పరుస్తున్నావు' విసుక్కుంది ప్రత్యూష

కూతుర్ని సముదాయించ డానికి లోపలికి రాబోతున్న మాలతీదేవి ప్రత్యూష మాటలు విని ఒక్కక్షణం బొమ్మలా నిలబడి పోయింది గుండె కలుక్కుమంది ఒక నిట్టూర్పు విడిచి కలవరాన్ని అదిమిపట్టి మెల్లగా లోపలికి నడిచింది

దిండులో ముఖందాచుకుని బోర్లా పడుకుని ఉన్న ప్రఫుల్ల పక్కలో కూర్చుని సరేనమ్మా ఇక నుంచీ నిన్ను చిన్నీ అని పిలవడం మానేస్తాము ఇంట్లో అందరిలోకీ చిన్న పిల్లవి కదాని ముద్దుకి అలా పిలుస్తున్నాము గానీ, నీకు ఇష్టం లేదని తెలిస్తే ఎప్పుడో మానేసే వాళ్ళం ఈ మాత్రానికి ఇంత కోపం ఎందుకుతల్లీ? నువ్విలా ముఖం మాడ్చుకుని కూర్చుంటే ఈ తల్లి మనసు తట్టుకో లేదమ్మా మృదువుగా ప్రఫుల్ల తల నిమురుతూ 'ఒరే కన్నా ' మున్నీ! వత్సలా! ఇకనుంచీ చిన్నీని అయ్యో! మళ్ళీ నేను అలాగే అంటున్నాను నాతల్లిని ఎవరూ అలా పిలవద్దు ప్రఫుల్ల అనే పిలవండి బాబూ మనూ! నువ్వు కూడా అలాగే పిలు నాయనా అంది మాలతీదేవి ఆజ్ఞాపిస్తున్నట్లుగా

హఠాత్తుగా అలవాటు మార్చుకోవడం కష్టమేనమ్మా కానీ, అది అలా బాధ పడటం మాకెవరికీ ఇష్టం లేదు కనుక, కష్టమైనా ఆ అలవాటు మార్చుకోడానికి ప్రయత్నిస్తాము అన్నాడు ప్రహ్లాద్


ఊ! ఇంకెందుకా ఫోజు? లే' అంది ప్రత్యూష ఆమెకి చెల్లెలిమీద కోపం తగ్గలేదు

'ప్రఫుల్లా! లేమ్మా వెళ్ళి ముఖం శుభ్రంగా కడుక్కునిరా' అంది వత్సల ప్రఫుల్ల భుజమ్మీద చిన్నగా తడుతూ

"బంగారుతల్లీ, లేమ్మా, ఎందుకమ్మా కారణం లేకుండా ఇలా అల్లరి చేసి నన్ను బాధ పెడుతున్నావు?' అంది మాలతీదేవి గద్గద స్వరంతో

"ఇదిగో! అమ్మని ఏడిపిస్తున్నావు నువ్విప్పుడు రెండే రెండు నిముషాలలో లేవక పోతే చిన్నీ అనికాదు కుక్క, పంది, ఎలుక, గుర్రం, దున్నపోతు అంటూ మీ కాలేజీ కొచ్చి మరీ పిలుస్తాను కమాన్ ఓన్లీవన్ మినిట్ మోర్" ప్రత్యూష బెదిరింపు విని "అమ్మా! అక్కచూడు ఎలా అంటోందో?" లేచి కూర్చుని తల్లి మెడచుట్టూ చేతులు వేసింది ప్రఫుల్ల

"అక్క ఊరికే అంటుందమ్మా నువ్విలా మూతి ముడిచి పెట్టుకుని కూర్చుంటే దానికి అక్షులు తో చదుమరి మెల్లగా చెప్తే నువ్వేమో వినవాయె రోజు రోజుకీ మరీ ఇలా చిన్న పిల్లలా ప్రవర్తిస్తూంటే నలుగురూ వింటే ఎంత అసహ్యంగా చెప్పుకుంటారు నీగురించి? అవన్నీ విని నా మనసు తట్టుకోగలదా తల్లీ' అంటూ ప్రఫుల్ల శిరసు చుంబించింది మాలతీదేవి



బాలరంజని

చిన్నపిల్లల మాసపత్రిక

ఏప్రిల్, 1987

ముఖచిత్రం : స్వామి వివేకానంద


కథలు

సీరియల్ కథలు

వ్యాసాలు


పెద్ద కథ

బొమ్మల కథ



విడిప్రతి వెల : రు. 2-00





ప్రత్యూష పవనాలు

అంటీ! ప్రస్తుతానికి నేనేగా పరాయి వాడిని ప్రఫుల్లని చూస్తుంటే మా చిన్న చెల్లి చేసే చిన్నతనపు అల్లరిలాగే అనిపిస్తోందే తప్ప, అసహ్యంగా చెప్పుకునేలా ఏమీ అనిపించడం లేదునాకు కాబట్టి టేకిట్ ఈజీ మాలతీదేవితో అని, ప్రఫుల్లగారూ! ఇంకెప్పుడూ అలా పిలవము అని అందరూ ఒప్పేసు కున్నారుగా లేచి వెళ్ళి ఐదు నిముషాల్లో తయారై వస్తే మనం కాసేపు టెన్నిస్ ఆడుకుందాము నేనిలా మధ్యలో కల్పించుకోవడం మీకు చిరాగ్గా అనిపిస్తున్నా, చెప్పానుగా మా చిన్న చెల్లి చేసే చిలిపి అల్లరిగా అనిపిస్తుండడం వల్ల నాకు తెలియకుండానే నేను మీ విషయాల్లో జోక్యం చేసేసుకుంటున్నాను మీ మనసు నొప్పిస్తే అయామ్ సారీ! అనేసి బయటికి వెళ్ళి పోయాడు మనోజ్

'చిన్నీ! వెళ్ళమ్మా అయామ్ సారీ! ఇంచుమించుగా పదహారు, పదిహేడేళ్ళ అలవాటు కదా! ఒక్క సారిగా పొమ్మంటే పోదు. మెల్లగా అలవాటు మార్చుకుంటాను ఈ అమ్మకి కొన్నాళ్ళు పర్మిషనిచ్చేయమ్మా" అంది మాలతీదేవి

తల్లి గుండెల్లో తలదాచుకుని 'ఫోమ్మా! నువ్వు అలా పిలిస్తేనే నాకిష్టం బయటి వాళ్ళెవరైనా ఉన్నప్పుడు అలాపిలవొద్దన్నానంతే" అంది

"రాక్షసీ! అమాత్రానికి ఇంత సీను క్రియేట్ చేశావా? ఇదిగో నీకిప్పుడే చెప్తున్నా ఇంకోసారి చిన్న చిన్న విషయాలకి ఇలా అలిగి అల్లరి చేశావంటే నేను అస్సలు నీతో మాట్లాడను అంది ప్రత్యూష కోపంగా

నువ్వా? రెండు నిముషాలు కూడా మా చిన్నమ్మతో మాట్లాడకుండా ఉండలేవు కావాలంటే పరదెం కాస్తాను" అన్నాడు ప్రహ్లాద్

"ఎందుకుండలేను? నిజంగా నా చెల్లెలే అయితే ఇలా సిల్లీగా బిహేవ్ చెయ్యదు చేస్తోందంటే అది నా చెల్లెలు కాదు నిజంగా నా చెల్లెలు అయితే మాట్లాడకుండా ఉండలేను గానీ, దీనితో నాకేం అవసరం మాట్లాడడానికి" ప్రఫుల్లవైపు నిర్లక్ష్యంగా చూసింది ప్రత్యూష.

ప్రఫుల్ల ఒక్క ఉదుటున లేచి ప్రత్యూష మెడ చుట్టూ చెయ్యి వేసి, తల ముందుకి వంచి "అక్కా! అక్కా! అక్కా! అక్కా!" అంటూ ప్రత్యూష చెవిలో గట్టిగా అరవడం మొదలుపెట్టింది

"అబ్బ! ఏమిటే? నా చెవులు చిల్లులు పడుతున్నాయి. వదులు" ప్రఫుల్లని వదిలించుకోవాలని ప్రయత్నించింది కానీ సాధ్యం కాలేదు.

"పోతేపోనీ, వదలను" అని మళ్ళీ అరవడం మొదలుపెట్టింది ప్రఫుల్ల.

"అయితే అరుచుకో, నీ నోరే నొప్పెడుతుంది. నాకేం?" అంటూ ప్రఫుల్లని వదిలేసి రెండు చేతులతో తన చెవులు గట్టిగా మూసుకుంది ప్రత్యూష.

"నోరు నొప్పెట్టినా సరే నోరు పడిపోయినా సరే నువ్వు నా చెల్లివే అనేవరకూ నేను మానను" అనేసి మళ్ళీ 'అక్కా! అక్కా! అక్కా!" అంటూ అరవడం మొదలు పెట్టింది అప్పటికే ఆమె కళ్ళు నీటితో నిండుకుని, ధారకట్టి చెక్కిళ్ళమీదుగా జారి ప్రత్యూష భుజమ్మీద పడుతున్నాయి

ఆ కన్నీటి వెచ్చదనానికి ప్రత్యూష కోపం, బింకం మంచులా కరిగి పోయాయి ఆమె చేతులు ప్రఫుల్లని చుట్టేశాయి చెక్కిళ్ళ మీద గట్టిగా ముద్దు పెట్టుకుంటూ, "చిన్నీ! ఈ జన్మకే కాదు, జన్మ జన్మలకీ కూడా నువ్వు నా చెల్లివేనే ' అంది ఆర్ద్ర స్వరంతో

ప్రహ్లాద్ నవ్వుతూ 'మున్నీ! చూశావా నేనే నెగ్గాను మన చిట్టితల్లితో మాట్లాడకుండా ఉండడం మనవల్ల అయ్యే పనేనా?" అన్నాడు

'చిన్నీ! ఇంతా చేస్తే వడ్లగింజలో బియ్యపు గింజ" అంది వత్సల

'వెళ్ళండమ్మా వెళ్ళి, కాస్త ముఖాలు కడుక్కుని నీట్‌గా తయారై రండి" అంది మాలతీదేవి రెండు చేతులతో ఇద్దరిభుజాలూ ఆప్యాయంగా తడుతూ

చేతులు కట్టుకుని గుమ్మం దగ్గర తలుపుకి ఆనుకుని నిలబడి ఉన్న మనోజ్ లోపలికి వస్తూ "అంటీ! చిన్న చిన్న విషయాలు కూడా సీరియస్‌గా తీసుకుని మీరు ఇలా వర్రీ అవుతున్నారుగానీ, మా అమ్మ అయితే మా చెల్లెళ్ళని, తమ్ముళ్ళనీ, 'వెధవ పీనుగల్లారా నోరు ముయ్యండి, అని, ఇంకా ముయ్యకపోతే లాగి ఒక్కటిచ్చు కుంటుంది ఆ దెబ్బ నషాళానికి అంటి ఆటోమేటిగ్గా వాళ్ళ నోళ్ళు మూత పడి పోతాయి." అన్నాడు నవ్వుతూ

"నా బంగారు కొండల మీద నేను ఏనాడూ చెయ్యి చేసుకోలేదు నాయనా అసలు ఆ అవసరం రాలేదు కూడా ఏదో చిన్నతనపు అలవాట్లు ఇంకా పూర్తిగా పోక మా చిన్ని అప్పుడప్పుడు ఇలా మారాం చేస్తుంటుంది గానీ, వీళ్ళిద్దరి కంటే అసలు మా చిన్నియే బంగారుతల్లి అనుకో అయినా అప్పుడప్పుడు కాస్త మార్పు కోసం ఇలా చేస్తుంటుంది తప్ప ఇదంతా నిజం అనుకునేవు సుమా!" అంది మురిపెంగా చిన్న కూతుర్ని చూసి నవ్వుతూ

"అవునాంటీ మార్పు లేని లైఫ్ ఉప్పులేని పప్పు లా చప్పగా ఉంటుంది" అన్నాడు మనోజ్

నవ్వుకుంటూ చెల్లెల్ని వెంట బెట్టుకుని బాత్ రూమ్‌లో దూరింది ప్రత్యూష.

దీర్ఘంగా నిట్టూర్చింది మాలతీదేవి

"సిల్లీగాళ్!" తనలో తనే నవ్వుకుంటూ భర్త వెంట తన గదిలోకి నడిచింది వత్సల.

కళ్ళు మూసుకుని గోడకి ఆనుకుని నిలబడి పోయిన మాలతీదేవి కల్లోలిత సాగరమైన మనసుని అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నించి విఫలురాలై భారంగా అడుగులేస్తూ తన గదిలోకి నడిచింది

(ఇంకా ఉంది)


రాములన్న తెలివి
లక్షుమయ్య పెద్దన్న రాములు కూతురు బుజ్జమ్మ పెళ్లి ఏర్పాట్ల హడావిడి జరుగుతుంటుంది అంతలోనే వెంకన్న బాబాయి అక్కడికి వస్తాడు
రా, వెంకన్న బాబాయ్, రా మంచి శుభ సమయానికే వచ్చావు
ఏమిట్రా సంగతి? ఏమిటీ హడావిడి ఎవరిదైనా పెళ్లా?
అవును బాబాయ్. రాములన్న కూతురు బుజ్జమ్మ పెళ్లి!
అలాగా! శుభం!
మీ బోటి పెద్దల దీవెనలే బాబాయ్
రాములన్న కూడా ఉండుంటే ఎంత బాగుండేదో!
అదంతా దేవుడిష్టం బాబూ అది సరే ఈ యిల్లూ, ఈ సేద్యమూ, పైగా ఇప్పుడు బుజ్జమ్మ పెళ్లీ ఇదంతా మీ వదినెమ్మ ఎలా నెట్టుకొస్తున్నట్టు?
న్యూ ఇండియా భీమా కంపెనీ వాళ్లు వదినెమ్మకు డబ్బిచ్చి బలే సహాయ పడ్డారనుకో! గ్రామీణ భీమా పాలిసీ తీసుకుని రాములన్న మంచి తెలివైన పనే చేశాడు!
గ్రామీణ బీమా పాలిసీయా?
అవును బాబాయ్! గ్రామీణ భీమాతో మన భవిష్యత్తు భద్రంగా ఉంటుందనుకో! ఖర్మ కొద్దీ ఏదైనా ప్రమాదంలో కాళ్లో చేతులో విరెమన్నానో పనికిరాకుండా పోవడమో, ప్రాణమే పోవడమో జరిగిందంటే, న్యూ ఇండియా వాళ్లు ఆ నష్టానికి పరిహారంగా 6000 రూపాయల దాకా ఇస్తారు
అంత డబ్బూ ఉట్టినే ఇచ్చేస్తారా?
ఊహుఁ, ఏడాది మొత్తానికి 5 రూపాయలు మాత్రం కడితే చాలు 3 ఏళ్ల పాలిసీకైతే 12 రూపాయలు, 5 ఏళ్లకైతే 19 రూపాయలు మాత్రమే
గ్రామీణ భీమా పాలిసీ నేను కూడా తీసుకోవచ్చా?
లక్షణంగా! 10 ఏళ్ల నుంచి 65 ఏళ్ల దాకా వయసుగలవారెవరైనా గ్రామీణ భీమా పాలిసీ తీసుకోవచ్చు
గొప్పగా ఉందే! న్యూ ఇండియా వాళ్లు మంచి ఏర్పాటే చేశారు దేవుడు వాళ్లని చల్లగా చూడనీ!
నిజం బాబాయ్. నష్టాలు వచ్చినప్పుడు భీమాయే మనకు ఆధారం!
R K SWAMY/NIA/2977/72


పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

పేదరికం పోవాలి

రామనాదం మాష్టారు కళ్ళజోడు సవరించుకొని పాఠం మొదలు 'పెట్టారు ఆలస్యం అయినందుకు' భయం భయంగా క్లాసులో అడుగు పెట్టాడు ఏడుకొండలు, క్రమశిక్షణకు మారుపేరయిన రామనాదం మాస్టారి చేతిలో బెత్తం బిగుసుకుంది అప్రయత్నంగా చేయిచాచాడు ఏడుకొండలు శిక్ష అనుబవించడానికి కొట్టడానికి ఎత్తిన రామనాధం మాస్టారి చేయి అక్కడే ఆగిపోయింది చూస్తే - అప్పటికే ఏడుకొండలు అరచేతిలో తట్టుగా తేలిన బొబ్బలు! ఏడ్చి ఏడ్చి ఎరుపెక్కిన అతని కళ్ళు బరువుగా మూతలు పడుతున్నాయి దాదాపు స్పృహను కోల్పోయే స్థితిలో అన్నాడు ఏడుకొండలు కొట్టకండి మాస్టారూ! మా అయ్య నన్ను బడికి వెళ్లొద్దని కొట్టాడు మాస్టారూ'అందుకే ఆలస్యం అయింది నేను పారిపోయి వచ్చాను మాస్టారూ!

దీనంగా వేడుకొంటున్న, అతన్ని అవాక్కై చూస్తూ ఉండిపోయారు



రామనాదం మాస్టారు ఎవరైనా బడికి వెళ్లమని కొడతారు పిల్లల్ని, కానీ ఇదేమిటి బడికి వెళ్లొద్దని కొట్టడం?

బడికి ఎందుకు వెళ్లొద్దన్నాడు మీ అయ్య? మాస్టారు అడిగారు

మరండి నన్ను పెద్దకాపుగారి దూళ్లదగ్గర పాలేరు తనానికి కుదిర్చాడంటండి రెండు పూటలా భోజనం పెట్టి ఏడాదికి రెండు బస్తాలు ఇస్తానన్నారంటండి కానీ నాకు చదువు కోవాలని ఉంది మాస్టారూ! మా అయ్య ఒప్పుకోడం లేదు '

ఏడుకొండలు మాటలు రామనాధం మాస్టారిలో ఆలోచనలు రేకెత్తించాయి పూవులా వికసించి సౌరభాలు వెదజల్లవలసిన ఈ బాలల జీవితాలు మొగ్గలోనే రాలిపోతున్నాయి వికసించి ఉన్నతంగా వెలుగొందవలసిన వారి మేధస్సులు పనికిరాని వృత్తులకు పరిమితమై కుంచించుకుపోతున్నాయి బాలల బంగారు భవిష్యత్తును నాశనం చేసే ఆశక్తి ఏమిటి? దీనికి కారణం? ఇది ఏడుకొండలు ఒక్కడి సమస్యా కాదు యావత్ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్య! భావి భాగ్యోదయ పౌరులు పశువులను కాస్తూ, హోటళ్లలో కప్పులు కడుగుతూ, మెకానిక్ షాపుల్లో నట్లతో కుస్తీలు పడుతూ, కార్లను శుభ్రం చేస్తూ. ఇలా నికృష్టంగా కాలం గడపడానికి కారణం ఒక్కటే! దుర్భర దారిద్ర్యం! ఈ పేదరికం నిర్మూలన కానంతవరకూ బాల కార్మిక నిషేధ చట్టాలు ఎన్నిఉన్నా, ఆదేశ సూత్రాలు ఆదేశిస్తున్నా, అంతర్జాతీయ సంస్థలు ఎంతగా కృషి చేస్తున్నా దీనికి పరిష్కారం కనిపించదు ఈ బాలజనుల దీనగాథలకు అంతం ఉండదు

రామనాథం మాస్టారి కళ్లు అప్రయత్నంగా చెమర్చాయి "సాయంత్రం వచ్చి మీ అయ్యతో నేను మాట్లాడతాను కూర్చో' అన్నారు ఏడుకొండలు వైపు తిరిగి


– గుబ్బల సత్యనారాయణమూర్తి

పెదపాడు

దేశ ఆర్థిక వ్యవస్థకు దర్పణం


మనదేశంలో చిన్నారి బాలల దీనపరిస్థితి గురించి తెల్సుకోవాలంటే మనదేశ ఆర్థిక పరిస్థితిని గమనిస్తే సరిపోతుంది ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా వుంది దేశంలో డెబ్బయ్ శాతంపైగా ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులకు గురిఅవుతున్నవారే వీరిలో ఎంతమంది తమ పిల్లల్ని సక్రమమైన రీతిలో పెంచగల్గుతున్నారు ? ఎంతమంది తమ పిల్లలకు కావల్సిన కనీస సౌకర్యాలు, సమకూర్చగల్గుతున్నారు అంటే జవాబు శూన్యం

ప్రస్తుత కాలంలో సంపాదన సరిపోక చాలా కుటుంబాలవారు, తమ పిల్లల్ని అత్యంత ప్రమాదకరమయిన వృత్తులలోకి సహితం పంపిస్తున్నారు కారణం రెక్కాడితేగాని డొక్కాడని బ్రతుకులు అయితే ఆలోచించదగ్గ విషయం, ఘోర అకృత్యాలకు పాల్పడే పిల్లలపై సర్వే జరిపినప్పుడు అందులో అత్యదిక శాతం పిల్లలు ప్రమాదకరమయిన పనులు, మోటుపనులు చేస్తున్నవారే అవ్వడం



నేటి బాలలు తమ కిష్టమయిన మార్గంలో తమ నైపుణ్యాన్ని మళ్లించుకొనే అవకాశం లేకపోవటం కూడాఒక అంశం


అయితే ముఖ్యంగా తమ పిల్లల్ని, సమాజంలో సరైన పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లి - తండ్రులపైనే వుంది దేశంలో ప్రతి కుటుంబం పరిమిత కుటుంబంవల్ల తమ పిల్లలను సమాజ సంస్కర్తలుగా తీర్చిదిద్దవచ్చు ఇరాన్, వియత్నాంలాంటి దేశాలలో పట్టుమని పది సం॥రాలు నిండని బాలల్ని కూడా



తప్పనిసరిగా యుద్ధానికి పంపవలసి వస్తుందట దీన్నిబట్టి మనదేశంలోనే కాదు ప్రపంచంలోని అన్ని దేశాలలోను ఆఫ్రికా మొదలు చాలావరకు బాలలు దోపిడీ వ్యవస్థకు గురిఅవుతున్నారు

ఒక విదంగా చెప్పాలంటే, అనేక ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలోనే బాలనేరస్థుల సంఖ్య తక్కువగా వుందని చెప్పొచ్చు కేవలం జీవనోపాదికైతేనేమి, పొట్టకూటికోసం అయితేనేమి ఎందరో బాలలు తమ బవిష్యత్తుని అందకారమయం చేసుకొంటున్నారు ఇందుకు బాధ్యత వహించవలసింది, పిల్లల తల్లి తండ్రులు, వారిని సక్రమంగా వుపయోగించుకొని ప్రభుత్వాలే అనాధ బాలలకు సాంఘిక సేవా సంస్థలు, ప్రభుత్వం ముందుకు వచ్చి దేశం అంతటా నిర్బంధ వృత్తి విద్యను అమలుపరచి, పిల్లలతో ప్రమాదకరమయిన పనులు, వెట్టిచాకిరి చేయకుండా వుండేలా చట్టాలను సవరించడమేకాదు, వాటిని అమలు పరచవలసిన బాధ్యత, విధి, ప్రభుత్వంపై వుంది అందుకు పిల్లల తల్లిదండ్రులు, ఇతర సాంఘిక సేవా సంస్థల సహకారం కూడా అవసరం

–ఎ. సాయినాధ్, సైదాబాద్ కాలనీ, హైదరాబాద్



తల్లిదండ్రుల సౌఖ్యంకోసం

"అమ్మా కొంచం బిక్షం పెట్టం దమ్మా మీకు పుణ్యం ఉంటుం దమ్మా తల్లిలేని పిల్లలమమ్మా మీ కాళ్ళు పట్టుకుంటాము తల్లీ అంటూ దీనంగా అడుగుతున్న ఆ ఇద్దరు చిన్నపిల్లలను చూసి నా గుండె తరుక్కుపోయింది

రెండురోజుల క్రితం మా యింటి ముందు మైదానంలోకి కొంతమంది వలసవచ్చారు ఈపిల్లలు వాళ్ళ పిల్లలేనని తెలిసింది వారి తల్లి ఏదో జబ్బుచేసి చనిపోయిందట తండ్రి వేరేపెళ్ళి చేసుకొని ఎక్కడో ఉంటున్నాడట వీరి ఆలనా పాలనా అమ్మమ్మ తాతలు ఏ పని చేయలేని నిస్సహాయులు ఈ పిల్లలే రోజూ బిక్షం అడిగి తెచ్చి వీళ్ళకు కూడాపెట్టే వారు

ఒకరోజు ఎవరో అన్నంపెట్టినారట అది కాస్త పాడయిపోయి, అది తినలేక, ఆకలి చంపుకోలేక దాంట్లో గంజి పోసుకుని తిన్నారట అయితే కొద్ది సేపటికి పిల్లలు వాంతి చేసుకున్నారట అది విన్న నేనెంతో బాధపడి కొద్దిపాటి సాయం చేశాను కాని నేను మాత్రం ఏం చేయగలను?

ఒకరోజు పిల్లవాడు ఎప్పటిలాగే భిక్షం అడుక్కుని వస్తుంటే స్కూటర్ యాక్సిడెంట్ అయింది ఆ యాక్సిడెంట్‌లో పిల్లవాడి కాలు విరిగింది అందుకు నష్టపరిహారంగా అతడు యాభై రూపాయలు ఇచ్చాడు. కాని యాభై రూపాయలకే నయమవుతుందా? ఇప్పుడా పిల్లవాడు కుంటివాడు అది ఒకందుకు వారికి సంతోషంగానే ఉంది అంటే ఎంతటి దౌర్భాగ్యమో చూడండి కుంటి వాడుగా ఇంకా ఎక్కువ భిక్షం వస్తుందని ఆశ కాబోలు

ఇప్పుడా తండ్రి ఎక్కడున్నాడో? ఇలా తన సుఖంకోసం పిల్లల భవిష్యత్ కూడా ఆలోచించక, పేదరికంలో పస్తులున్నా శరీర వాంఛ కోసం పెళ్ళి చేసుకొని వీరినే కాకుండా ఇంకా ముగ్గురు, నల్గురు పిల్లలకు తండ్రి అయి వారిని కూడా ఎందుకూ పనికిరాని వారిని చేసి దేశంపైకి వదిలే ఇలాంటి తండ్రు లెందరో?

– జె అరుణ, వరంగల్

* * *

ప్రజలు సహకరించాలి

"పసి పిల్లలు –దైవస్వరూపాలు అనేది ఆనాటి మాట కానీ నేటి మన సాంఘిక, ఆర్థిక వ్యవస్థ పసి పిల్లలను బానిసలుగా తయారు చేస్తున్నది కనీసం ఒక పూట తిండికైనా నోచుకోని కుటుంబాలు ఎన్నో! మనదేశంలో 80 శాతం ప్రజానీకాన్ని నిరక్షరాస్యత పేదరికం పట్టి పీడిస్తున్నాయి నేటి బాలలే రేపటి పౌరులు అయితే ఈ చిన్నారుల బవిష్యత్తు ఏమిటి? ఈ బాల బాలికల జీవిత పునాదుల మీద ఆదార పడ్డ బారతదేశ మనుగడ ఏమిటి? అని ఒక్కసారి ఆలోచించండి

పేదరికంలో మ్రగ్గిపోతూ, మురికివాడల్లో నివసిస్తున్న బాలబాలికలు పొట్టకూటికోసం బాలకార్మికులవుతున్నారు నిండా



పదేళ్ళులేని బాలురు మూటలు మోస్తున్నారు. రైళ్ళలో చెత్తను చిమ్ముతున్నారు. హోటళ్ళలో కప్పులు కడుగుతున్నారు, మెకానిక్ షాపుల్లో పనిచేస్తున్నారు. ఒకటనేమిటి? వాళ్ళ శక్తికి మించి పని చేసి వాళ్ళ శరీరాలు బండ బారి పోతున్నాయి. చక్కగా చదువుకొని, ఆరోగ్యంగా ఆడుకునే వయసులో ఆపిల్లలు బజార్లలో తిరుగు తున్నారు. ఏ పనీ దొరకని నాడు కాలే కడుపు కోసం దొంగతనానికి పాల్పడు తున్నారు. బజారులో రోడ్లపైన దొరికే బీడీ ముక్కలు ఏరుకుంటున్నారు. ఇక బాలికల విషయం మరీ ఘోరంగా ఉంటున్నది. ఆలనా, పాలనా లేని వాళ్ళ జీవితాలు అడుక్కు తింటూ గడపడం, లేక పోతే గొప్ప వాళ్ళ ఇళ్ళలో వెట్టి చాకిరీకి అంకితమవు తున్నాయి వాళ్ళకు సరి ఐన తిండి పెట్టలేక, చదువు చెప్పించే ఆర్థిక స్థోమత లేక తల్లి తండ్రులు వాళ్ళని కని బజారుకు వదిలేస్తున్నారు ఈ చిన్నారుల జీవితాలు ఇలా ఉంటే వాళ్ళు దారులు కొట్టే రౌడీలుగా, దొంగలుగా, స్మగ్లర్లుగా, వ్యభిచారులుగా మారక ఏమవుతారు?

ఈ పరిస్థితులను బాగు చేయాలంటే ప్రభుత్వం మాత్రమే చర్య తీసుకుంటే చాలదు, ప్రజలు కూడా సహకరించాలి. ఆర్థిక స్తోమత లేని బాల బాలికలకు ఉచిత విద్య, వసతి, భోజన సదుపాయాలు వాళ్ళకు అందుబాటులో ఏర్పాటు చేయాలి. వాళ్ళలో నిరక్షరాస్యతను పారద్రోలి జ్ఞాన దీపాలను వెలిగించాలి. చిన్న పిల్లల చేత వెట్టి చాకరీ చేయించుకునే వారిని కఠినంగా శిక్షించాలి. దీన్నంతటిని అమలు



చెయడానికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చిన రోజే ఈ చిన్నారుల సమస్యలు కొంత వరకైనా తీరతాయి.

ఈనాటి బాల బాలికల భవిష్యత్తే రేపటి భారత మాత కలల పంట అన్నది నిజంకావాలంటే ప్రజలందరూ చిన్నారి బాల బాలికల అభివృద్ధికి పాటు పడాలి.

–పాతూరి అన్నపూర్ణ,
బాలాజీనగర్, నెల్లూరు □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు ....

పూర్తి చిరునామా : ....

....

....

పిన్ కోడ్ :

అమ్మ

తోరక రామారావు

వెంకటస్వామి ఆగాడు

ఆతగాడి వెనుక గల సి ఆర్ పి వాళ్ళు ఆగారు

ఏడుపు వినపడ్డది మళ్ళీ

చెవులు రిక్కించి విన్నాడు వెంకటస్వామి

అర్ధరాత్రి దాటింది ఆకాశం మేఘావృతమైవుంది నగరం, మతకలహాల మహమ్మారి వల్ల అలసి సొలసి వుంది కర్ఫ్యూ కూడా వుంది

ఏడుపు వినపడ్డవేపు వెంకటస్వామి నడిచాడు వెనుక సి ఆర్ పి వాళ్ళు అనుసరించారు

గల్లీలోకి మళ్ళారు

బూట్లక్రింద రాళ్ళు నలిగిపోతున్నాయి

ఆ గల్లీ అంతా చీకటిగావుంది గలీజుగాకూడా వుంది చెత్తా చెదారంతో వళ్ళంతా పుళ్ళు, గజ్జి వచ్చిన తల మాసినవాడిలా వుంది ఆ గల్లీ

ఆ గల్లీలో ఓ దుకాణం ముందు గుడ్డల్లో చుట్టిన చోట నుండి ఏడుపు ఉండి ఉండీ వస్తున్నది

వెంకటస్వామి ఆ గుడ్డల దగ్గరకు వెళ్ళేందుకు అడుగు ముందుకు వేశాడు

ఠైరో సి ఆర్ పి సార్జెంట్ ఆపాడు

కుచ్‌బి నైహోతా! వెంకటస్వామి చెప్పాడు వెళ్ళి వంగిచూశాడు

క్షణం ఆలోచిస్తూనే వుండిపోయాడు ఆశ్చర్యంగా!

క్యాహై?

బచ్చీ! బహుత్ చోటా బచ్చీ! వెంకటస్వామి ఆ పసిపాపను చేతుల్లోకి తీసుకున్నాడు అప్పుడు సి ఆర్ పి వాళ్ళూ దగ్గరకు వచ్చారు

నెలల పసికందు

వెంకటస్వామి ఎత్తుకునేసరికి ఏడుపు ఆపింది ఆ పసికందు

ఆ గల్లీ అంతా దుకాణాలే! మరి ఈ పసికందు ఎక్కడనుంచి వచ్చింది? వెంకటస్వామికి సమాధానం దొరకలేదు

చలో సి ఆర్ ఎ సార్జెంట్ అన్నాడు

ఏ బచ్చీకూ క్యాకర్నా?

చోడ్‌కే ఆవ్!

వెంకటస్వామికి మనసొప్పలేదు పసికందు! వదిలేసి వెడితే, ఏ కుక్కో, ఎల్కో చంపెయ్యడం ఖాయం పైగా మతకలహాలు కర్ఫ్యూవల్ల జనం బయటకు రావడంలేదు తెల్లారితే కర్ఫ్యూ ఎప్పుడు సడలిస్తారో కూడా తెలియదు

చలో సార్జెంట్ తొందరచేశాడు

వెంకటస్వామి పసికందును తీసుకునే బయలు దేరాడు!

నడుస్తూనే ఆలోచించాడు వెంకటస్వామి

పోలీసుస్టేషన్‌కు వెళ్ళి, ఈ పసికందును అక్కడ అప్పచెప్పేస్తాడు వాళ్ళు ఆ ఎల్లను ఏ అనాధ శరణాలయానికో జేరుస్తారు అంతటితో తన బాధ్యత తీరిపోతుంది

ఈ ఎల్లది ఏ కులమో? ఏ మతమో ఎవరికి పుట్టిందో? ఎవరికన్నా అక్రమ సంతానమేమో!

మతం పేరిట జనం గొంతులు కోసుకుంటు న్నారు ప్రాణాలకు విలువ లేకుండాపోయింది రోజూ గృహదహనాలు హత్యలు, కత్తిపోట్లు దొమ్మీలు లూటీలు జరుగుతున్నాయి అలాంటి సమయంలో ఈ పసికందు మరణిస్తే యేం?

వెంకటస్వామి ఆలోచిస్తూనే తెల్లారిందాకా డ్యూటీ చేశాడు స ఆర్ పి దళానికి దారి చూపుతూ ముందు నడిచాడు

తెల్లవారుతుండగా ఓ యింటి తలుపు తెరిపించి కాసిని పాలు ఆ పాపగొంతులో పోశాడు

తెల్లవారింది

వెంకటస్వామి డ్యూటీ దిగే వేళయింది

పసికందును పోలీసుస్టేషనులోకి తీసుకవెళ్ళి, వళ్ళోపెట్టుకు కూర్చున్నాడు

సెంట్రీ అడిగాడు ఎవరని?

చెప్పాడు

యస్ ఐ అడిగాడు!

చెప్పాడు

సర్కిల్ వచ్చాడు కేకలేశాడు

బుద్దుందా నీకు డ్యూటీ చెయ్యవయ్యా అంటే వీదులెంట తిరిగి ఈ పిల్లముండను వెంటతెచ్చావ్! చూడు ప్రజాసేవ చెయ్యాలంటే ఈ పోలీసు ఉద్యోగం మానెయ్యి రాత్రింబవళ్ళు కాపలా కాయలేక చస్తుంటే ఈ పిల్లముండను తెచ్చిపెట్టావ్! చూడు తీసుకెళ్ళి ఆ మూసీలోనో చెత్తకుండీలోనో పారెయ్యి ఏ ముండ కన్నదో దీన్ని

ఎల్ల ఆకలై ఏడుస్తున్నది ఉగ్గబట్టి

స్టేషనంతా హడావుడిగావుంది ఎక్కడో పాలవ్యాను తగలెట్టేశారు మరోచోట ఓ గుడి తలుపులు బద్దలుకొట్టి విగ్రహాలు ధ్వంసం చేశారు పంది మాంసం తెచ్చి మశీదులో పడేశారు మత సామరస్యం కోరిన నాయకుడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చిచంపారు

నువ్వెందుకిక్కడ? కొంపకుపో! అన్నం తిని మళ్ళీ డ్యూటీకి రా

ఏడ్చిఏడ్చి ఆ పసికందు ముఖం ఎర్రబడ్డది అలసి సొక్కిపోయింది ఎక్కిళ్ళు పెట్టసాగింది

పుణ్యానికి పోతే పాపం ఎదురౌతుందేమో? ఈ పిల్ల ఆకలికి తాళలేక తనచేతుల్లోనే హరీ అంటుందేమో వెంకటస్వామికి బయమేసింది

ఆ ఎల్లను తీసుకుని ఇంటిదారి పట్టాడు

ఈ ఎల్లను ఏంచెయ్యాలి?

రాత్రంతా డ్యూటీ చెయ్యడంవల్ల వళ్ళంతా నొప్పులు పైగా ముసలితనం ఊపిరాడకుండా రాత్రింబవళ్ళు డ్యూటీ చెయ్యడం–వెంకటస్వామికి అసహనం ముంచుకొచ్చింది ఒక చెత్తా క్రింద చంకన ఎల్ల నడవటమే కష్టంగావుంది వీదుల్లో మనిషిలేడు ఆవులు కొన్ని నడిరోడ్డుమీద పడుకోనున్నాయి అంతే! ఊరంతా స్మశానశాంతి!

ఇంట్లో అడుగు పెట్టేసరికి భార్య పార్వతమ్మ చేస్తున్న పని ఆపి వెంకటస్వామిని చూసి ఇప్పటి దాకా యాడ చచ్చావ్! ఇంత ప్రొద్దెక్కిందాకా రాకపోతే ఎవడన్నా పొడిచాడేమో చచ్చి ఏ దవాఖానాలో వున్నావో అని అదిరిచస్తున్నా అని వెంకటస్వామి చేతిలో పసిఎల్లను చూసి ఏంది తెచ్చావ్? అని దీన్నెక్కడ తెచ్చావ్? అని గదమాయించింది

వెంకటస్వామి మాట్లడలేదు పసిఎల్లను నేలమీద పడుకోబెట్టి తనూ చదికిలబడ్డాడు

ఏంది రాయిలా మాట్లాడవు నువ్వు తెచ్చే లచ్చలు యాడమిగులుతయ్యో అని ఈ పిల్ల ముండను తెచ్చావా? నేనేడ సుఖపడతానో అని దిగులుగా వుందా? ఉన్న సంతు చాలదనా మళ్ళ దీన్నేసుకువచ్చావ్?

వెంకటస్వామి మాట్లాడదల్చుకోలేదు

చా త్రాగాడు బీడీ కాల్చాడు ఆలోచిస్తూనే వున్నాడు చాలాసేపు పార్వతమ్మ పనులు చేస్తూ సతాయిస్తూనేవుంది

యింద! యాడకన్నా ఎళ్ళి పాలట్టుకురా! ఆ ముండగొంతులో పోస్తా! చస్తే ఆపాపం నాకు చుట్టుకుంటుంది అంది పార్వతమ్మ

వెంకటస్వామి గిన్నెతీసుకు పాలకోసం వెళ్లాడు గల్లీలో ఒక రిద్దరు తిరుగుతున్నారు పాలు అమ్మే పెంటమ్మ తలుపు వేసివుంది తలుపు తట్టాడు

ఎవ్రూ! పాలులేవు

నేను పెంటమ్మా! కాసిని పాలు కావాలి

పెంటమ్మ తలుపుతీసి, వెంకటస్వామిని చూసి పాలు పోశాగా! మళ్ళొచ్చావేంటి? అని అడిగింది

ఎల్లదానికి పాలుగావాలి

పిల్లెవరూ? మనవరాలొచ్చిందా?

వెంకటస్వామి అవుననలేదు–కాదనలేదు

పెంటమ్మ పాలుపోసింది

లెక్కరాసుకో అని చెప్పి వెంకటస్వామి వచ్చాడు

ఇంటికొచ్చేసరికి, పార్వతమ్మ ఎల్లకు వళ్ళు తుడిచి ఆడిస్తున్నది

ముండ సక్కటిది! అని ముద్దెట్టుకుంది

బోజనాలప్పుడు ఆ పిల్ల ఎక్కడదొరికిందో ఆ వివరాలు చెప్పాడు

దారిపొయ్యే తద్దినాన్ని వెంటతెచ్చుకోవడమంటె

యిదే! ఇంకో ఆర్నెల్లకు డ్యూటీ దిగతావుగదా! ఆ తర్వాత మనమే ఏ కొడుకు దగ్గరకో వెళ్ళాలి తా దూర కంతలేదు, మెడకో డోలని, దీన్నేడపెట్టు కుంటామ్ పైగా ఇదాదముండ! మనకొద్దు తీసుకెళ్ళి ఎవరికన్నా ఇచ్చేయ్యి! లేదా యాడన్నా



వదిలేయ్యి నే చావలేను నాకూ ఓపికలేదు కళ్ళు కాపట్టంలేదు ఆయాసం ఈ వయస్సులో, పిల్లలను పెంచడం నాచేతగాదు ఆ తర్వాత నీ ఇష్టం

వెంకటస్వామి పెళ్ళాం చెప్పిందాంట్లో బేసబబు ఏం కనపడలేదు

సాయింత్రం దాకా పడి నిద్రపోయాడు పిల్లదాని ఏడుపుకు మెలకువ వచ్చినా, పెళ్ళాం సణుగుతున్నా మాట్లాడకుండా నిద్రనటించాడు

★ ★ ★

నగరంలో కర్ఫ్యూ తొలగించారు

వెంకటస్వామి శలవుపెట్టాడు

ఓ రోజున తెలిసిన పత్రికా విలేఖరి ఇంటికి వెళ్ళి పిల్ల సంగతి చెప్పాడు ఫోటో తీయించి యిచ్చాడు

మరో రోజు అనాద శరణాలయానికి వెళ్ళి విచారించాడు

రేడియోలో పిల్ల దొరికిన సంగతి చెప్పించాడు

పత్రికలో పిల్ల ఫోటో వేశారు వెంకటస్వామి ఔదార్యం గురించి రాశారు

అనాద శరణాలయంలో చెడిపోయిన ఆడాళ్ళనే జేర్చుకుంటామనీ, మరీ నెలల పిల్లను చేర్చుకో మన్నారు

రేడియో ప్రకటన విని, ఒకాయన వచ్చాడు పిల్లను చూచాడు

ఈ పిల్ల నిజంగానే దొరికిందా?

ఈ పిల్ల హిందువా? ముస్లిమా, క్రిస్తవురాలా?

నే తీసుకెళ్ళాక, మళ్ళీ తల్లిదండ్రులు వచ్చి తీసుకెళతామంటే?

అన్నిటికీ వెంకటస్వామి సమాధానాలు చెప్పాడు

మేం హిందువుల పిల్లనే పెంచుకుందా మనుకున్నాం! ఈ పిల్లేమొ, ముస్లిముల ఏరియాలో దొరికిందాయె! పైగా తల్లితండ్రీ తెలియదంటున్నారాయె అని అనుమానాలు, సందేహాలు వ్యక్తం చేశాడాయన

పార్వతమ్మకు చిరాకేసింది ఓ పెద్దమడిసీ! బాగా ఇనుకో! వంకాయలు హిందువు అమ్మినా, తురకాయిన అమ్మినా వంకాయలే! ఈ పిల్ల ఆడపిల్ల! అంతే! ఏ మతం అయితేనేం? ఏ కులమైతేనేం? ఇష్టమైతే తీసుకపో!

ఆ వచ్చినాయిన వెళ్ళిపొయ్యాడు

ఓ దయానిదిగారు ఐదు రూపాయల చందా ఇచ్చాడు పిల్ల పాలకోసం!

పిల్లకు జ్వరమొస్తే డాక్టరు దగ్గరకూ తీసుకెళ్ళాడు వెంకటస్వామి మందులు కొన్నాడు

పిల్ల సమస్య అయింది వెంకటస్వామికి! దిగులు పట్టుకుంది

ఇప్పుడేడిస్తే ఏం లాభం! ఎనకా ముందు చూడకుండా ఎంట తెస్తివి, అనుభవించు! అంది పార్వతమ్మ

ఓ రోజు తోటి కానిస్టేబుల్ యాకూబ్‌కు చెప్పుకున్నాడు తన బాద

యాకూబ్ అంతా సావదానంగా విని చూడు వెంకటస్వామీ! నా మాట ఇను ఆ పిల్లను తీసుకెళ్ళి ఏ తెల్లవారు ఝామునో, ఏ ఆస్పత్రి దగ్గరో బస్‌స్టాపులోనో వదిలెయ్యి తిరిగి చూడకుండా ఇంటికెళ్ళు! ఆ పిల్ల సంగతి మర్చిపో! అంతే! అని సలహా ఇచ్చాడు

ఓ రాత్రంతా ఆలోచించి, వెంకటస్వామి, నిర్ణయానికొచ్చాడు

కన్నోళ్లకు లేని జాలీ యావ తన కెందుకూ? ఎవరెట్లాపోతే, చస్తే తన కేం? అంతే! ఈ పిల్లముండను తీసుకెళ్ళి వదిలేస్తే సమస్య పరిష్కార మవుతుంది!


ఆ ఆలోచన వచ్చాక, మనస్సు తేలికైంది చా త్రాగి, గడ్డం గీసుకున్నాడు వెంకటేశ్వర స్వామికి మ్రొక్కుకున్నాడు తను పాపం చేస్తే దయతో క్షమించమని!

పిల్లదాన్ని ఇటుతె!

దేనికి?

నీ యమ్మ! ఉన్న ఇబ్బందులతోడు ఇదెందుకు పదిహేను రోజుల నుంచీ బుర్ర ఖరాబైంది, దీని గురించి ఆలోచించీ, ఆలోచించి! తీసుకెళ్ళి యాడన్నా వదిలేసొస్తా!

ఇ·వేమన·పద్యాలు



నిశ్చయించుకున్నావా?

ఆఁ!

పార్వతమ్మ, క్షణం వెంకటస్వామి వేపు విచిత్రంగా చూసింది

చాపమీద పడి నిద్రపోతున్న పిల్లను చూసింది

పిల్ల గుప్పిట్లు మూసుకుని, ఓ ప్రక్కకు తిరిగి నిద్రపోతున్నది ఎర్ర తేలుతా వుంది పిల్ల తొలకరి వానకు తలెత్తిన గరిక పీచుల్లా నెత్తిమీద జుత్తు! నిమ్మ తొనల్లా పెదవులు! నుదుటపై చాదు బొట్టు

ఏందాలోచన! ఇచ్చెయ్యి! తొందర చేశాడు వెంకటస్వామి తెల్లారితే జనం చూస్తారు యాడన్నా వదిలిపెట్టేందుకు కుదరదు!

పార్వతమ్మ పిల్లను గుండెలకు అద్దుకుంది

ముండ చక్కగా వుందే ఏది రోజులబట్టీ దీనికి నీళ్లు బొయ్య కాళ్ల మీదేసుకు పాలు బొయ్య

అమ్మ

ప్రొద్దు పోతావుంది ఈ పిల్లది చేతులో కాళ్లతో తన్నుతావుంటే, చిన్నతనం నా తొలి చూలు రోజులు జ్ఞాపకం వస్తున్నాయి ఏ అమ్మ కన్నదో! నా ప్రక్కలో వుంది ఇన్నాళ్లూ మొదట్లో ఈ దయ్యం దేనికనుకున్నా ఏమిటో దీన్ని తీసుకెడతానంటే ఎట్లాగో వుంది!

అందుకనేనె, తీసుకెళ్లి వదిలేశొస్తా! రోజులు గడిచే కొద్దీ ఇదవడం వదలడం కుదరదు

పార్వతమ్మ ఆ పిల్లను ముద్దెట్టుకుంది

మీరంత ఖచ్చితంగా తీసుకెడతానంటే నేనెందుకు వద్దనాలి తీసుకెళ్లండి ఉంచుకున్న కొద్దీ, మమకారం పెరగటమేగానీ, ఇంకేం లేదు''

మరిచ్చెయ్యి

ఉండండి! పిల్ల ముండకు కాసిని పాలు పడతాను మళ్లీ ఏ వేళకు, ఏ అమ్మ చేతుల్లో పడుతుందో!

వెంకటస్వామి బీడీ కాలుస్తూ కూర్చున్నాడు

క్షణాలు గడిచాయి నిముషాలు, సాగి పావుగంటకూడ అయింది- పార్వతమ్మ ఊడిపడ లేదు

ఏందే! తొందరగా తీసుకరా! కేకేశాడు అసహనంగా!

ఏందా గావు కేకలు! పిల్ల రుమీసుకో గలదు

పాలు పట్టడం కాలేదా?

అయింది!

మరింక ఆలశ్యం దేనికి?

సడేలే! కాస్త ఓ చంబెడు నీళ్లుపోసి గౌనేసి ఇస్తా! కూర్చో!

వెంకటస్వామి కక్కలేక మింగలేక కూర్చున్నాడు

తూర్పు తెల్లవార సాగింది

కాకులు కలకలం చేయసాగాయి!

సిటీ బస్సుల రొద ఎక్కువైంది

నగరం వళ్లు విరుచుకు కళ్లు తెరుస్తున్నది

పార్వతమ్మ ఊడిపడ లేదు!

వెంకటస్వామికి చిర్రెత్తు కొచ్చింది! దూకుడుగా గదిలో కెళ్లాడు

పాపకు గౌనేసి వుంది నుదుట చాదు బొట్టు పాప పార్వతమ్మ వళ్ళో ఆమె పసుపుతాడు పట్టుకుని, ఆమె మొహంలోకి చూస్తూ ఊ కొడుతున్నది

పార్వతమ్మ, ఆ పాప కళ్లల్లోకి చూస్తూ వుంది ఆమె కళ్లల్లో ఆర్ద్రత వుంది కరుణ వుంది, కన్నీరూ వుంది

పార్వతమ్మ అమ్మ ఆకృతి దాల్చి, వుంది

వెంకటస్వామికి నోట మాట రాలేదు

పార్వతీ అన్నాడు గొంతు గద్గదమవగా!

పార్వతి కళ్లెత్తి చూసింది! ఆమె కళ్లల్లో వేయి దీపాల వెలుగుంది!

ఒరె! వెంకటిగా! రిటైర్‌మెంటు యాభై అయిదు నుంచి యాభై ఎనిమిది ఛేశార్రా అంటూ యాకూబ్ వచ్చాడు

నిజమా అన్నాడు వెంకటస్వామి

ఇదిగో, పేపరు చూడు

పార్వతమ్మ పిల్ల నెత్తుకు వచ్చి, మా తల్లి వచ్చిన వేళావిశేషమే ఇది అంది, ఆ పిల్లను ముద్దెట్టుకుంటూ!

ఏంది వెంకటస్వామీ! ఆ పిల్లను వదిలేస్తా మంటివే!

వెంకటస్వామి మాట్లాడ లేదు! పేపర్లో మొహం దాచుకున్నాడు

పార్వతమ్మ అంది! అన్నయ్యా! గొడ్డొచ్చిన వేళ! బిడ్డొచ్చిన వేళ అన్నారు! లక్ష్మీదేవిలా శుక్రవారం వచ్చింది యింటికి పైగా, నా కంతా మగబిడ్డలేగా! ఆళ్లకూ మగ బిడ్డలే! అందుకే ఈ పిల్లను ఉంచుకుంటాం! పెంచుకుంటాం!

ఎంతయినా పార్వతమ్మ ఆడది! పైగా బిడ్డల తల్లి! ఆ తల్లికి తెలుసు తల్లి ప్రేమ అంటే ఏమిటో అనుకున్నాడు, బిడ్డనూ, ఆమె నెత్తుకున్న తల్లిని చూసి యాకుబ్ □





బలాన్ని ప్రయోగించి కర్రసాధనంతో మైనపు పోగులను తీయడం.

మైనం మాయం – బొమ్మలు ఖాయం

విరునామా:

నివాసం: రోడ్డు ప్రక్కన.

ఊరు: అడకట్ట.


జిల్లా: పురి (ఒరిస్సా).

ఆర్థిక పరిస్థితి : ఒంటినిండ దుస్తులు కప్పుకోలేని దరిద్రం.

వృత్తి : ప్రశంసలందుకునే పసందైన ఇత్తడి బొమ్మలు చేయడం.


★ ★ ★ ★ ★

ఇత్తడి బొమ్మలు చేసే పద్ధతుల్లో 'డోక్రా' ఓ రకం. ఈ బొమ్మలు తయారు చేసే విధానాన్ని చూస్తే ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. మొదట స్థూలంగా చేయాలనుకున్న ఆకారపు మట్టి బొమ్మను తయారు చేస్తారు. ఈ బొమ్మపై మెత్తని మైనపు పోగులతో సూక్ష్మవివరాలు వచ్చేట్లుగా చుట్టుతారు. మైనాన్ని రంధ్రాల బిళ్ళ అమర్చిన పావులో వేసి కర్రనిర్మాణంతో బలంగా నొక్కడం



మట్టి బొమ్మలపై మైనపు పోగులను చుట్టడం.

చివరి మట్టి తొడుగు వేయడం ఇత్తడి ముక్కలను ఉంచడానికి చేసిన గరాటు నిర్మాణాన్ని గమనించండి.



వల్ల సన్నని పోగులు చక్కగా బయటకు వస్తాయి. ఉదాహరణకు నూనెదీపాన్ని చేయాలనుకుంటే మొదట దీపపు ఆకారాన్ని మట్టితో చేసి ఆరబెడతారు. మైనపు పోగులను జాగ్రత్తగా క్రమపద్ధతిలో ఆకారమంతా చుట్టుతారు. వేడి మైనాన్ని ఉపయోగించి బుడిపెలు- వరసలు- అలంకరణలు కూడ అంటించవచ్చు. మట్టి ఆకారాన్ని మైనం పోగులతో కప్పడం పూర్తయ్యాక సన్నని మట్టితో కప్పేస్తారు. ఈ తొడుగు లోపలివైపు మైనపు నగిషి వివరాలు అచ్చుపడతాయి. దీనిపై మరొక మందమైన మట్టి తొడుగును వేస్తారు. ఈ తొడుగు కొరకు చీమలపుట్ట మట్టిని మాత్రమే వాడుతారు. రెండు తొడుగులను వేసేటపుడు అనుకూలమైన చోట ఒక చిన్న రంధ్రాన్ని తెరచి ఉంచుతారు. రంధ్రానికి సరిగ్గా పైన మట్టితో గరాటు ఆకారాన్ని నిర్మిస్తారు. గరాటులో అవసరమయినంత చిన్న చిన్న పాత ఇత్తడి



పూర్తయిన మట్టి నిర్మాణాలను కొలిమిలో వేడి చేయడం



ఇత్తడి నూనె దీపాలకు అంటిన మట్టిని చెక్కేస్తున్న కళాకారుడు

ముక్కలను వేసి పైనుండి మట్టితో మూస్తారు ఈ విధంగా తయారు చేసిన మట్టి నిర్మాణం పూర్తిగా ఆరాక తలక్రిందులుగా (అంటే గరాటు నిర్మాణం కిందికి వచ్చేట్టుగా) కొలిమిలో పెట్టి వేడిచేస్తారు కొంత సేపటికి ఇత్తడి కరగడం ప్రారంభమవుతుంది ఏళ్ళకొద్దీ గడించిన అనుభవంతో సరియయిన సమయానికి పట్టుకారుతో మట్టి నిర్మాణాన్ని కొలిమినుండి తీసి కాస్త మృదువుగా కదిపి చూస్తారు ఇత్తడి కరిగినట్టయితే సన్నని శబ్దం వినబడుతుంది ఇత్తడి కరిగిన విషయాన్ని ధృవపరచాక మట్టి నిర్మాణాన్ని తలక్రిందులు చేస్తారు ఇత్తడి కరిగేముందే మైనం కరిగి అదృశ్యమయి పోవడం వల్ల ఖాళీస్థలం ఏర్పడుతుంది తలక్రిందులు చేయగానే కరిగిన ఇత్తడి సన్నని రంధ్రంద్వారా మైనం స్థలాన్ని జలజలా ప్రాకి ఆక్రమించుకుంటుంది చల్లబడ్డకొద్దీ ఇత్తడి గట్టిపడి మైనంతో చేసిన వంపు సొంపులను పూర్తిగా సంతరించుకుంటుంది చల్లారిన తరువాత మట్టి తొడుగును జాగ్రత్తగా పగలగొట్టాక ఇత్తడి బొమ్మ బయట బడుతుంది చిన్న చిన్న పనిముట్లతో బాగా అంటుకు పోయిన మట్టిని తీసేసి శుభ్రపరచడంతో బొమ్మ తయారీ పూర్తవుతుంది మొదట చేసిన మట్టి ఆకారం ఇత్తడి తొడుగు లోపలే ఉండి పోవడం వల్ల బొమ్మ బరువు ఎక్కువ ఉంటుంది ఆకారాన్ని బట్టి వీలయిన చోట నుండి మట్టిని తీయడం కూడజరుగుతుంది కొన్ని వస్తువుల్లో (దీపం) నయితే పూర్తి మట్టిని తియవచ్చు

కళాకారులు పాతకాలం నుండి చేస్తూ వస్తున్న బొమ్మలను (ఏనుగు సింహం నూనెదీపాలు గుర్రం మొదలగునవి) మాత్రమే తయారు చేస్తారు కొత్త రకాల డిజైన్ల గురించి పట్టించుకునే వారు లేరు పట్టణవాసుల అభిరుచులకు తగ్గట్టుగా బొమ్మల్లో వైవిధ్యం కావాలి ఈ కళావస్తువులకు దేశంలోనే కాక విదేశాల్లో గిరాకీ ఉంది కళాకారులు ఉపయోగించే పనిముట్లు – పద్ధతుల్లో అభివృద్ధి కల్పించడానికి ఎంతో అవకాశం ఉంది ప్రస్తుతం అమల్లో ఉన్న పద్ధతులు ఎక్కువ సమయాన్ని తీసుకునేవే కాక ఎంతో శ్రమతో కూడుకున్నవి మన దేశంలో చిన్న చిన్న కళల కళాకారుల సమస్యలను గుర్తించడం అరుదుగా జరుగుతుంది వీరికి కావలసిన అతి తక్కువస్థాయి సాంకేతిక విజ్ఞానాన్ని కూడ అందజేయ లేక పోతున్న స్థితిలో ఉన్నందుకు విచారించాలి మరి!


—వ్యాసం— ఫోటోలు
టి సంపత్‌కుమార్

ఏనుగు బొమ్మలకు చివరి మెరుగులను దిద్దడం



నూనెదీపం – మొదటి నుండి చివరి దశలు

(మట్టి ఆకారం – మైనపు పోగుల్ని చుట్టిన ఆకారం – సున్నితమైన మట్టి తొడుగు – చివరి మట్టి తొడుగు – గరాటు ఆకారంలో నున్న ఇత్తడి ముక్కలు – గరాటును మూసేయడం– మట్టి తొడుగును చెక్కిన తరువాత బయట పడ్డ దీపం)





KIRON/APCO TM87-27



"పుణ్య దంపతులు"లో సుహాసిని

బాలకృష్ణతో రామానాయుడు నిర్మించే "రాము"

"రెగ్యులర్ షూటింగ్‌ను హైదరాబాద్‌లో మార్చి 21న మొదలెట్టాం. అంతకు ముందు ఊటీలో రెండు పాటలు పిక్చరైజ్ చేశాం. ఏప్రిల్ నెలాఖరుకు షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి. రామానాయుడు. ఈయన నిర్మిస్తున్న పై చిత్రంలో బాలకృష్ణ, శారద, రజని, జగ్గయ్య, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, సుధాకర్, బాలాజీ, హరిప్రసాద్, దీప, సుమిత్ర, బేబీ సుజిత వగైరా తారాగణం. గుహనాథన్ కథకు జంధ్యాల సంభాషణలకర్త. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సంగీతం. ఎస్. గోపాల్ రెడ్డి ఛాయ. సురేంద్రరాయ్ శిల్పం, షిండే సహకార దర్శకత్వం, పొన్నుస్వామి ప్రొడక్షన్, రఘు నృత్యాలు, కె. మార్తాండ్ కూర్పుతో వై. నాగేశ్వరరావు దర్శకుడు.

గీతాకృష్ణా కంబైన్స్ కొత్త చిత్రం

"సిరిసిరి మువ్వ, సిరి వెన్నెల" లాంటి ప్రతిష్ఠాత్మకమైన చిత్రాలను కె. విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మించిన చింతారామకృష్ణారెడ్డి, ఎస్. భాస్కరరెడ్డి



మలయాళంలో హిట్ అయిన "టి. పి. గోపాలన్, ఎం. ఎ" అనే చిత్రాన్ని తెలుగులో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా ఎం. రామకృష్ణను దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.

"కథ అడ్డం తిరిగింది" ఏప్రిల్ విడుదల

"రాజేంద్రప్రసాద్ ద్విపాత్రాభినయం, చంద్రమోహన్ త్రిపాత్రాభినయం విశేషాకర్షణలు. పరుచూరి బ్రదర్స్ రచించిన తొలి సంపూర్ణ హాస్య ప్రధాన చిత్రమిదే అని చెప్పాలి," అన్నారు రాజేంద్రప్రసాద్. ఈయన సమర్పించే కనక మహాలక్ష్మి ఆర్ట్స్ క్రియేషన్స్ వారి పై చిత్రంలో నరేష్, ప్రభ, జీవిత, చిత్ర, వీరభద్రరావు, కె. కె. శర్మ, లక్ష్మీప్రియ, కల్యాణి, అత్తిలి కృష్ణారావు, విశాఖపట్నంలోని కళాకారులు పాల్గొన్నారు. వేటూరి, గోపి, జొన్నవిత్తుల గీతాలకు శివాజీరాజా బాణీలు కూర్చారు. మస్నం సుధాకర్ ఛాయ, కె. పెదరామ లింగేశ్వరరావు శిల్పం, అక్కినేని అజయ్ కూర్పు, ఎ. శ్రీనివాసరావు - సతీష్ ప్రొడక్షన్, జయకుమార్ సహకార దర్శకత్వం, కె. వాసు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంతో అన్నమరెడ్డి కృష్ణకుమార్ నిర్మాణ సారధి.


బాలయ్య, తులసీరాంల కాంబినేషన్‌లో శ్రీ రవిశంకర్ ప్రొడక్షన్స్ చిత్రం

"తమిళంలో అమోఘమైన విజయం సాధించిన 'నమ్మ ఊరు – నల్లఊరు' ఆధారం –మార్చి 18 నుంచి కోనసీమలో నెల రోజుల పాటు జరిగే ఒకే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది. " అన్నారు ఎం. బాలయ్య. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పల్లాలిపల్లి శ్రీరామమూర్తి, పి. శంకర్ నిర్మించే శ్రీ రవిశంకర్ ప్రొడక్షన్స్ వారి చిత్రంలో తులసీరాం, అశ్వని, ప్రసాద్‌బాబు, బాలాజీ, నారాయణరావు, పంకాయల, మిక్కిలినేని, మల్లికార్జునరావు, డాక్టర్ శివప్రసాద్, ఆలీ, బ్రహ్మాజీ, సుమిత్ర వగైరా నటవర్గం. రాఘవన్ తంబి కథకు అప్పలాచార్య సంభాషణల కర్త. రాజ్–కోటి స్వరకల్పనలో సీతారామశాస్త్రి, జాలాది గీతాలు రాశారు. ఎం. జి. ఆర్. మణి ఛాయ,



"ప్రెసిడెంట్‌గారబ్బాయి"లో బాలకృష్ణ, సుహాసిని

కె. ఎల్. ధర్ శిల్పం, శివశంకర్ నృత్యాలు, ఆట్లూరి నాగేశ్వరరావు సహకార దర్శకత్వం, ఎస్. పి. ఎస్. వీరప్ప కూర్పుతో కె. రవికుమార్ ప్రొడక్షన్ కంట్రోలర్.



"దేవీ వ్రతం"లో ఒక దృశ్యం

నీలిమ ఫిలింస్ "దేవీ వ్రతం"

లక్ష్మీకాంత్ సమర్పణలో నీలిమ ఫిలింస్ వారి మరో భక్తిరస సాంఘిక కుటుంబ కథా చిత్రం "దేవీ వ్రతం" లోని అయిదు పాటలను గోపి వ్రాయగా ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జేసుదాస్, పి. సుశీల, వాణీజయరాం పాడగా ఇటీవల ఎ. వి. యం. ఆర్. ఆర్. కంప్యూటరైజ్‌డ్ థియేటర్‌లో రికార్డ్ చేశారు.

ఇంతకుముందు నిర్మించిన శతదినోత్సవ చిత్రాలు "దేవీపూజ, స్వామి అయ్యప్ప దర్శనము" లవలె ఇది కూడా భక్తి చిత్రమే నని తెలియ జేసూ విజ్ఞానంలో తానెంతో ముందుకు వెళ్తున్నానని గర్వించే మనిషికి– జీవితంలోని భక్తి ప్రాముఖ్యతను విశదీకరిస్తుందీ చిత్రం అన్నారు చిత్ర సమర్పకులు లక్ష్మీకాంత్. దక్షిణ భారతదేశం లోని ఎన్నో పవిత్ర దేవీ క్షేత్రాలలో చిత్రీకరిస్తున్నారు. ఇందులో పాము చేత నాగులచవితి మహిమను తెలియచేస్తూ చూపే దృశ్యాలూ, సింహాలు, పులులూ చేసే విన్యాసాలు యీ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలు అవుతాయి. దైవాంశ సంభూతమైన పాత్రలకు పేరెన్నికగన్న కె. ఆర్. విజయ 'దేవి'గా నటించటం యీ చిత్రం ప్రత్యేకత. 'మయూరి' సుధ, నళిని, శ్రీవిద్య, సుమిత్ర, మురళి, పెమ్మసాని రామకృష్ణ, రాఘవేంద్రరావు మొదలైన వారు నటీనటులు.

"దేవీపూజ" దర్శకులు పి. ఆర్. సోమసుందర్ దర్శకత్వం, గోపి రచన, నరసింహారావు ఎడిటింగ్, యస్. మారుతీరావు కెమెరా, రవీంద్ర సంగీతం అందిస్తున్న "దేవీ వ్రతం" చిత్రానికి వి. వెంకటరావు నిర్మాత.

"స్వయం కృషి"లో చిరంజీవి



తరళా దలాల్*
వివరిస్తున్నారు,




"వంట మొదలెట్టక
మునుపే వంటకాలకు
రుచి తేవడమెలా"

వంటకాలకు నిజంగా రుచి తెచ్చేది వంట మొదలెట్టక ముందే మీరు చేయవలసిన పని అంటే–వంటకాలకై సరైన దినుసుల్ని ఎంచుకోవడమన్నమాట ఒక్కొక్క దినుసూ సరైన రుచి వాసనా ఉండేలా చూసుకోవాలి మసాలా దినుసులన్నీ నిండుగానూ, సువాసనా భరితంగానూ ఉండాలి. బియ్యం పొడుగ్గా ఉండాలి. కూరగాయలు పచ్చగా, తాజాగా, రసం నిండి ఉండాలి. ఈ దినుసులన్నిటికీ సరిజోడుగా వంట నూనె సరైనదిగా ఉండాలి. సన్‌ఫ్లవర్ వనస్పతి లాగానన్నమాట. నాకిష్టమైన వంటకం ఒకటి చెప్తాను దీనితో చేసిచూడండి:

మలబారీ క్ర్రీ

మసాలా

½ కొబ్బరి కాయ తురుమినది, 1 పెద్ద–చెమ్చా ధనియాలు, 1½ చిన్న చెమ్చాలు జీలకర్ర, 3 చెక్కలు దాల్చిని, 3 లవంగాలు, 3 మిరియాలు, 5 గర్బలు వెల్లుల్లి, 10 కాశ్మీరీ మిరపకాయలు, 3 చిన్న చెమ్చాలు, గసగసాలు 1 పెద్ద ఉల్లిపాయ ముక్క 1 చిన్న చెమ్చా సన్‌ఫ్లవర్ వనస్పతి.



చేసే పద్ధతి


1. సన్‌ఫ్లవర్ వనస్పతిని వేడి చేసి దినుసులన్నిటినీ 2 నిముషాలపాటు వేయించండి.
2. కొద్ది నీళ్లు వేసి ముద్దగా నూరండి.

క్ర్రీ

2 పెద్ద టొమాటోలు 2 కప్పులు ఉడికించిన కూరగాయలు మిశ్రమం (కారట్లు కాలీఫ్లవర్ బఠాణీలు బీన్సు బంగాళాదుంపలు) 1 పెద్ద చెమ్చా తాజా మీగడ ½ చిన్న చెమ్చా పంచదార 3 పెద్ద చెమ్చాలు సన్‌ఫ్లవర్ వనస్పతి (రుచికి తగినంత ఉప్పు)

చేసే పద్ధతి

1 టొమాటోలను వేడి నీళ్లలో 10 నిముషాలు నానబెట్టండి. గుజ్జుగా నూరండి. 2. సన్‌ఫ్లవర్ వనస్పతిని వేడి చేసి, ముందు చెప్పిన మసాలా ముద్దను ఒక నిముషం పాటు వేయించండి. 3. అందులో టొమాటోలు, కూరగాయలు, ½ కప్పు నీళ్లు వేసి 4 నిముషాల పాటు ఉడకనివ్వండి. 4. అందులో పంచదార మీగడ, ఉప్పు వేయండి.



మంచి నెయ్యి వాడకుండా దానికి బదులుగా సన్‌ఫ్లవర్ వనస్పతి వాడానేమిటా అని ఆశ్చర్యపోతున్నారా! ఫలితాలు చూశారంటే మరింతగా ఆశ్చర్యపోతారు. మీకై మీరే చూసుకోండి.

*సుప్రసిద్ధ పాకశాస్త్ర నిపుణులు.



WIPRO LIMITED
Closer to the consumer


WPL 2545

సన్‌ఫ్లవర్ వనస్పతి–మంచినెయ్యి మాత్రమే దీన్ని మించగలది

సినిమా

ఆర్ నారాయణమూర్తి దర్శకత్వంలో ఆలోచించండి


జాతి మత కుల భాషా భేదాలతో కొందరు స్వార్థపరులు మన దేశంలో అలజడి సృష్టిస్తున్నారు ఇది తగదంటూ సర్వమానవ సమానత్వాన్ని సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రబోధించే చిత్ర ప్రముఖ నటుడు ఎ జె శర్మ కుమారుడు రవిశంకర్‌ను హీరోగా పరిచయం చేస్తున్నాం రాజమండ్రి తొర్రేడు విశాఖపట్నం పరిసరాలలో మార్చి 15 నుండి 40 రోజులపాటు షూటింగ్ అన్నారు అర్ధరాత్రి స్వతంత్రం చిత్రంతో ప్రజాభిమానాన్ని విశేషంగా చూరగొన్న ఆర్



ఇట్లా బలవంతంగా సిన్మాని వంద రోజులు ఆడించే బదులు కాస్త మంచి సిన్మా తీంచకూడదటయ్యా!

నారాయణమూర్తి ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం వహిస్తూ నిర్మించే స్నేహచిత్ర ఎక్చర్స్ వారి పై చిత్రంలో ఎ ఎల్ నారాయణ రాళ్ళపల్లి నర్రా రామ్‌రాజ్ వికాస్ సాగర్ జానకి లక్ష్మిప్రియ రజిత ప్రమీలారాణి దమయంతి రాజా మురళి అదహా ప్రభాకర్ ప్రదీప్ ఎం ఎ కోటేశ్వరరావు జయభాస్కర్ సాయికుమార్ జయప్రకాష్ రెడ్డి జీవిత సత్తిబాబు జవ్వాది రామారావు రమణారెడ్డి చైతన్య పోకూరి బాబూరావు ఆర్ నారాయణమూర్తి ప్రభృత నటవర్గం సత్యం స్వరకల్పనలో వంగపండు ప్రసాదరావు బిక్కిన కాశీ పాటలు రాశారు ఆర్ రామారావు ఛాయ రాజా నృత్యాలు శ్రీరాజ్ చంద్రమౌళి- రమేష్ సహకార దర్శకత్వం కోటేశ్వరరావు ప్రొడక్షన్ తాతాజు గణేష్ కూర్పు నిర్వహిస్తున్నారు

(74 వ పేజీ చూడండి)


"మా వూరి మగాడు"లో శ్రీదేవి, వేలు, కృష్ణ, రావికొండలరావు



"గుండమ్మగారి కృష్ణులు"లో రజని, రాజేంద్రప్రసాద్


భార్యా భర్తల భాగోతం లో రాజేంద్ర ప్రసాద్ చంద్రమోహన్ జీవిత అశ్విని

అభిమాన తారలపై అభిప్రాయం

నాకు చిరంజీవి అంటే ఎనలేని అభిమానము. "చిరంజీవి" అంటే విపులంగా- చి అంటే చిత్ర, రం అంటే రంగానికి, జీ అంటే జీవంపోసిన, వి అంటే వీరుడు – చిత్ర రంగానికి జీవంపోసిన వీరుడు

అనతికాలంలోనే అత్యధిక ప్రజాధరణ పొందిన చిరంజీవిగారంటే తెలియనివారు పాఠకలోకంలో




లేరంటే అతిశయోక్తి లేదు.

నాటి "ఊరి కిచ్చినమాట" మొదలు నేటి "దొంగ మొగుడు" వరకు తిరుగులేని హీరో చిరంజీవి. సగటు ప్రేక్షకులు కథ, ప్రేమ, సున్నితమైన శృంగారం, సున్నితమైన హాస్యం, కరుణరసం కలబోసి నిర్మించిన చిత్రాలను మాత్రమే విశేషంగా ఆదరించగలరు. చిరంజీవిగారు అలాంటి చిత్రాలను ఎన్నుకొని నటిస్తే ఆయన నటనకు మరింత గుర్తింపు లభించుటయే కాక, మరెంతోమంది అభిమానుల మనస్సులను దోచుకున్నవారు కాగలరని నిస్సందేహంగా చెప్పవచ్చు.

–సి. వెంకటేశులు, రొద్దం (అనంతపురం)

★ ★ ★

అటు హిందీ చిత్ర రంగములోను ఇటు తెలుగు చిత్ర రంగములోను తనకంటూ ఒక ప్రత్యేక స్థానమును సంపాదించుకున్న నా అభిమాన నటి, బ్యూటీ క్వీన్ జయప్రద.

జయప్రద అంటే నాకు చాలా యిష్టం. అమె నటించిన చిత్రాలు చాలావరకు చూశాను. నాటి "అంతులేని కథ"తో ప్రారంభమై "సిరిసిరి మువ్వ"గా నిలిచి, "చండీప్రియ"గా అందరి మన్ననలూ పొంది, "సాగర సంగమము"తో ప్రేక్షక హృదయాలను




దోచుకున్న గ్లామర్ క్వీన్ జయప్రద.


"వేట" లాంటి చిత్రాలతో నటించి నాలాంటి అబిమానులకు నిరాశ కలిగించవద్దని హాస్యం కథాబలముగల చిత్రాలలో నటించి కేవలము గ్లామర్‌తో కాకుండా నటనా కౌశలమును ప్రదర్శించి మరింతగా తారాపథంలో ధృవతారగా వెలగాలని ఆశిస్తున్నాను

జయప్రద అభిమానిగా ఒక సలహా: పూర్తిగా హిందీ చిత్ర రంగానికే అంకితమై పోకుండా, తెలుగు చిత్రాలలో కూడా నటిస్తూ నాలాంటి అభిమానులను సంతోషపరచవలయును.

-డి. లలితా మీనాక్షి, సుద్దపల్లి (గుంటూరు)

★ ★ ★


నా అందాల అభిమాన నటుడు నందమూరి బాలకృష్ణ. నా పేరు రంగా. నేనొక మూగవాడను. అయినా కళ్ళతో తనివి తీరా నా అభిమాన నటుడి నటన చూసి సంతోష పడుతుంటాను. వచ్చిన ప్రతి సినిమా చూస్తాను. ఎవరికయినా చెప్పాలన్నా నా భావాన్ని వ్యక్తం చేయలేను. ఎన్నోసార్లు నా అభిమాన హీరో ఫోటో కోసం వాళ్ళనీ, వీళ్ళని అడిగి లెటర్స్ రాసాను. ఒక్క ఫోటో కూడా పంపలేదు.




ఇంకా ఎంతో ఎత్తు 'అన్నని' మించి కూడా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను. నా ఆవేదనను అర్థం చేసుకోమని మా సోదరుడి కొడుకైన బాలకృష్ణగారిని ప్రార్థిస్తున్నాను. -కె. రంగా, బాపట్ల

★ ★ ★

నా అభిమాన నటి విజయశాంతి. అందాల గ్లామర్ తార ఆమె. సావిత్రి తరువాత అంతటి నటి ఎవరూ




లేక పోతున్నారనే బాధ, భావన నాకు కలిగేది. సావిత్రి తరువాత అంతటి అభిమానం ఏ నటి మీద చూపించలేక పోతున్న నాకు ప్రతిఘటన చూసిన తరువాత విజయశాంతి నా అభిమాన నటి అయినది.

అఖిలాంధ్రకోటిచే వేనోళ్ల పొగడబడుతున్న ఝాన్సీ పాత్రధారిణి విజయశాంతి నటనకు నా మనస్సు లొంగిపోయిందంటే నాకే ఆశ్చర్యం వేస్తుంది. ఎలాంటి పాత్రకైనా జీవంపోసి విజయాన్ని పొందడంలో ఆమెకు ఆమేసాటి అని నిరూపించు కుంటున్నది అలాంటి మహానటిని అబిమానిగా ఇంటర్వ్యూ చేయాలని నా కోరిక

ఎస్ హరిప్రసాద్ పోలవరం చాత్రాయి (కృష్ణా)

నా అభిమాన నటుడు, పేదల పట్ల అన్నదాత అయిన కృష్ణ అంటే నా కెంతో యిష్టం. నా అభిమాననటుడు నటించిన ప్రతీ సినిమా చూడక పోతే నేనుండలేను. సాహసాలు, దానాలు ఆయన ఊపిరి అయితే ఆయనే నా ప్రాణం, నా సర్వస్వం ఆయన సినీ జగత్తుకే కేవలం అంకితము




అవకుండా "ఆపదలో ఉన్నా అన్నయ్యా" అంటే ఆదుకునే ఆపద్బాంధవుడు నా అభిమాన నటుడు ఆరుకోట్ల ఆంధ్రుల మనసులను దోచుకున్న మహా నటుడు సూపర్‌స్టార్ కృష్ణ అని చెప్పవచ్చును నాకు మాత్రము కృష్ణ గారి సినిమాలు ఎన్ని రిలీజ్ అయితే అన్ని పండుగలు. ఆనాడు ద్వాపర యుగంలో కృష్ణుడు కేవలము పాండవులకే అంకితము అయ్యాడు కాని కలియుగపు ఈ కృష్ణుడు ఆరుకోట్ల ఆంధ్రుల అభిమానాన్ని సంపాదించాడు. ముఖ్యంగా "నా పిలుపే ప్రభంజనం" లాంటి సినిమా సంవత్సరానికి ఒకటి అయినా తీయాలని అభిమానిగా నా కోరిక.

–పయిడి శెట్టి రవికుమార్
కోటబొమ్మాళి (శ్రీకాకుళం)

★ ★ ★

నా అభిమాన నటి, అందాలరాణి, చిరునవ్వుల చిన్నారి, సుమధురహాసిని సుహాసిని. "కొత్త జీవితాలు" ద్వారా తెలుగు తెరకు పరిచయమై "స్వాతి" ద్వారా ప్రజాదరణే కాక రాష్ట్ర అవార్డు అందుకొన్నది. "సిరివెన్నెల"లో ఆమె నటించింది అనడం కన్న జీవించింది అనడం సమంజసం. ఆమె నవ్వు ఎంతటి కఠిన హృదయమునైన కదలించి




వేస్తుంది "సింధుభైరవి" ద్వారా జాతీయ అవార్డు పొందిన ఆమె తెలుగులో ఈ సంవత్సరం అవార్డు తెచ్చుకొంటుందని ఆశిస్తున్నాను లాయర్ సుహాసినిలో ఆమె నటన అద్భుతంగా ఉంటుందని ఆశిస్తూ చివరిగా నా కోరిక ఆమెని ఇన్‌స్పెక్టర్ పాత్రలో చూడాలని

–ఎం శశికళ బంగారు పాలెం (చిత్తూరు)

నా అభిమాన నటి శ్రీదేవి. అందాలరాణిగా, అపురూప లావణ్యరాశిగా ఆంధ్ర ప్రేక్షకుల హృదయాలలో చెదరని, చెరగని ముద్ర వేసుకోవటమే కాకుండా అపూర్వమయిన తన నటనా చాతుర్యముతో ఇటు దక్షిణ భారతదేశంలోను, అటు ఉత్తర భారత దేశంలోను ఎందరో అభిమానులను మరెంతో పేరు ప్రఖ్యాతులను సంపాదించుకొన్న సూపర్ హీరోయిన్ శ్రీదేవి నా అభిమాన తార అని చెప్పటానికి నేనెంతో గర్వపడుతున్నాను. ఆమె నటించిన "పదహారేళ్ళ వయస్సు" సినిమా చూచి ఆమె అభిమానినయ్యాను. ఆ పిక్చర్‌లో ఆమె నటన సూపర్బ్. మొన్నీ మధ్య వచ్చిన "జయం మనదే" లో ఆమె యాక్షన్. వండర్‌ఫుల్. ఆమెకు నేనిచ్చే సలహా పూర్తిగా హింది చిత్ర పరిశ్రమకే అంకితమవ్వ వద్దని,






తెలుగు చిత్రములలో కూడా తరచు నటించాలని.

-జి. ఇందిరారత్న, సీతారామపురం, జగ్గయ్యపేట

'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' నుంచి నేటి 'దొంగోడొచ్చాడు' వరకు వెండి తెరపై విభిన్న పాత్రలు పోషించిన గొల్లపూడి అంటే నా కెంతో





యిష్టం. కారణం చెప్పాలంటే రచయితగా మాత్రమే కాకుండ నటుడిగా, నటనకు మారుపేరుగా మారుతీరావు నిలవడమే. అఖిలాంధ్ర ప్రేక్షకులని నవ్వించి, ఏడిపించడం ద్వారా తనని అభినందించే టట్లు చేసుకోవడం ఆయన ప్రత్యేకత. ఓ మధ్య తరగతి కుటుంబ యాజమానిగా 'సంసారం ఓ చదరంగం'లో ఆయన ఆక్షన్ రియల్లీ సూపర్బ్.' జగమే మాయ పాటలో కూడ చాల చక్కగా నటించి ప్రేక్షకులపై చెరగని ముద్ర వేశారు అదే సినిమాలో. ప్రేక్షకులు ఎపుడూ ఆహ్వానించేది ఎక్కువ హాస్య చిత్రాలనే. అందుకని గొల్లపూడి ఎక్కువగా హాస్యరస పాత్రలు పోషించి మన తెలుగు ప్రజలను మరింత ఆనందింప జేయాలని కోరుతున్నాను.

—లక్కోజు శ్రీనివాసరావు, ప్రదీప్‌నగర్, విజయనగరం

కిలాడి కృష్ణుడు చిత్రం ద్వారా పరిచయమై ప్రవర్ధమాన తారగా, ధృవతారగా వెలుగొందుతూ అందరి అభిమానం చూరగొని సూపర్‌స్టార్ గా దేదీప్యమానంగా వెలిగిపోతూ వుంది. నేను ఆమె నటించిన దేవాంతకుడు చిత్రం చూసి అభిమానిగా మారాను. ఆమె ప్రతి పాత్రలోను జీవిస్తుంది. పేరులోనే విజయాన్ని, శాంతిని పుణికి పుచ్చుకున్న నటి విజయశాంతి.

ఆమె నటించిన 'ప్రతిఘటన' లో ఝాన్సీ పాత్ర, 'రేపటి పౌరులు'లో టీచర్ పాత్ర, 'అరుణ కిరణం'లో డాక్టర్ పాత్ర ఆమె నటనకే వన్నె తెచ్చి పెట్టాయి. ఆమె నటించిన చిత్రాలలో అధిక శాతం సూపర్ హిట్ అయినవే. ఉదా : ముద్దుల కృష్ణయ్య, వందేమాతరం, నేటి భారతం, దేశోద్ధారకుడు, ఛాలెంజ్, అపూర్వ సహోదరులు, పట్టాభిషేకం, బ్రహ్మాస్త్రం, భార్గవ రాముడు మొదలగు చిత్రాలలో





నటించి ప్రజల అభిమానం చూరగొన్న విజయశాంతి అంటే ఎవరికి అభిమాన ముండదు?

-జి. అరవింద, కొంగరెడ్డిపల్లి. చిత్తూరు □



అభినేత్రి భానుప్రియ సమాధానాలు

కె విజయకుమార్ ఖమ్మం

ప్ర సమాజంలో మార్పును తేవడానికి సినిమాలు ఎంత వరకు ఉపయోగపడతాయి?

జ కొంత వరకు

ఎ పవన్‌కుమార్ బళ్ళారి

ప్ర అక్కా! నటనా సామర్థ్యంలో మీకున్న ప్రత్యేకత ఎమిటి?

జ అది చెప్పవలసింది మీరు

కె వీరారెడ్డి గుంటూరు

ప్ర నిజమైన హీరొయిన్ మదర్ థెరేసా అంటాను ఒప్పుకుంటారా?

జ అమె హీరోయిన్ కాదు దైవాంశ సంభూతురాలు

దేవగురు గణేష్ సామర్లకోట

ప్ర మీరు సినిమా రంగంలో ప్రవేశించి ఎం సాధించినారు? దనమా? కీర్తి ప్రతిష్టలా? లేక నటిగా గుర్తింపా?

జ మీ అందరి అభిమానం

పి వెంకటేశులు కదిరి

ప్ర మీకు పెళ్ళి అయిన తర్వాత సినీ రంగంలో వుండాలనుకుంటున్నారా లేదా?

జ అసలు ఎళ్ళి గురించె ఆలోచించటం లేదో ఆ తర్వాత విషయం ఎలా చెప్పను?

కొవ్వూరి పల్లారెడ్డి కొమారిపాలెం

ప్ర ఈసారి సూపర్ అవార్డ్ పొందాలని నేను కోరుకుంటున్నాను

జ థాంక్స్ మీ ఆశిర్వాదబలం ఎలా ఉందో చూద్దాం

కటికాల కృష్ణమూర్తి వెంకటగిరి టౌన్

ప్ర భానుప్రియగారూ! పొంకులడిగే ప్రశ్నలకు ఇంత అందంగా సమాదానాలు ఇస్తున్నారు కదా? మీరు రచనా వ్యాసంగము మొదలెట్ట కూడదా?

జ నేను నటిగానే కొనసాగడం మీకిష్టం లేదా?

డి లలితకుమారి విశాఖపట్నం

ప్ర ఈ ప్రశ్నలకు జవాబులు మీరే స్వయంగా ఇస్తున్నారా లేక మరెవరైనా ఇస్తున్నారా?

జ ఈ ప్రశ్నను స్వయంగా మిరె రాశారా లేక మరెవరైనా రాశారా!

ఎం శ్రీదేవి కల్లూరు

ప్ర ప్రతి క్లాస్‌లోనూ బగవద్గీత ఒక అద్యాయం పాఠ్య బాగంగా నిర్ణయిస్తే ?

జ బాగుంటుంది ఈ విషయాన్ని విద్యాశాఖా మంత్రిగారికి రాయండి

ఉత్తమ ప్రశ్న

పోట్లపల్లి చంద్రశేఖర్ పర్చూరు

ప్ర కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుంటాను ఆ పెళ్ళికి శుభలేఖ పంపితే మీరు వచ్చి ఆశీర్వదిస్తారా?

జ నిజంగా మిరు కట్నం తీసుకోకుండా పెళ్ళి చెసుకుంటున్నట్టు మి మామగారు ఆహ్వానం పంపించి మి కాబోయే అర్ధాంగి ఉత్తరం రాస్తే నేను వచ్చినా – రాకపోయినా నా శుబాశీస్సులు మీకు తప్పకుండా అందుతాయి

కె అనిత రేపాల

ప్ర చివరి రక్తపు బొట్టు వరకు స్త్రీ జాతికి సహకరించిన స్వర్గీయ ప్రియతమ తల్లి ఇందిరా గాంధీ మీద మీ అబిప్రాయం?

జ అది చెప్పడానికి మాటలు చాలవు

పి వెంకటరావు, చీపురుపల్లి

ప్ర భానుప్రియగారూ! మీరన్నా మీ నటనన్నా నాకు చాలా ఇష్టం మరి నేను మిమ్మల్ని అబిమానించాలా లేక మీ నటనను అబిమానించాలా?

జ నా నటననే దాన్ని అబిమానిస్తే నన్ను అబిమానించినట్లు కాదా?

డి సరోజ, గుత్తి

ప్ర మీ దృష్టిలో ప్రేక్షకుల ప్రశంసలు ముఖ్యమా? ప్రభుత్వ అవార్డులు ముఖ్యమా?

జ ప్రేక్షకుల ప్రశంసలే

కె వి ప్రసాద్‌బాబు బళ్ళారి

ప్ర ఒకరి ప్రశ్నకు సమాదానాలివ్వ గలిగే అనుబవము వయస్సు సామర్థ్యము మీకు ఉన్నాయని మీరు బావిస్తున్నారా?

జ ఇలాంటి సులభంగా సమాధానా లివ్వగలిగే ప్రశ్నలకు అవన్నీ అవసరమంటారా?

ఎస్ సురేష్‌కుమార్, కర్నూలు

ప్ర ఎమండీ! మీరు –మీ చెల్లెలు రేఖ ఇద్దరూ కలిసి ఒకేచిత్రంలో నటిస్తా రా నటించరా?

జ అవకాశం వస్తే ఎందుకు నటించం?

ఎం డి అక్బర్ కొవ్వూరు

ప్ర అక్కా! నాకు సినిమాలో నటించటానికి అవకాశం వచ్చింది నటించమంటారా లేక వద్దంటారా?

జ ఇంత చక్కని అవకాశం వస్తే మికెందుకీ సందేహం?

కె చంద్రశేఖర్, పుత్తూరు

ప్ర బంగారు చిలక చిత్రంలో మీ ద్విపాత్రాబినయం అద్భుతం అమోఘం ఇంతటి నటనా చాతుర్యం నాట్య ప్రావీణ్యత మీకు కలగడం పూర్వజన్మ సుకృతమంటారా?

జ అంతేగా మరి? □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక భానుప్రియ సమాధానాలు

ప్రశ్న ______________________

____

____

పంపిన వారి పేరు ______________________

పూర్తి చిరునామా ______________________

____




పద్మాలయా స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్
సమర్పించు
కె.సి.ఎస్.ఫిలింస్
తేనెమనసులు
PADMALAYA PUBS.
స్క్రీన్‌ప్లే దర్శకత్వం ఎస్.వి.రాజేంద్రసింగ్ బప్పీలహరి వి.యస్.ఆర్.స్వామి సత్యానంద్ నిర్మాత: కె.సి.ఎస్.చంద్రశేఖర్

సీరియల్

రాగలత

ఘండికోట బ్రహ్మాజీరావు



(గత సంచిక తరువాయి)

ఆకాశం మీద చంద్రుడు మీద మీదకు పాకుతూ మధ్యకు చేరుకున్నాడు

కర్తవ్యతా మూఢుడనై అరుగు మీద ఒక మూలకు చేరి కూర్చున్నాను తువాలు తీసి చెవుల మీద నుండి కప్పుకున్నాను తూర్పునుంచి చలిగాలి ఘుంపంగా వీస్తున్నది ఆకాశంలో నక్షత్రాలు మిల మిల మంటున్నాయి మహాశాంతి లోకమంతటినీ ఆవరించినా నా హృదయంలో ఏదో ఆందోళన కొట్టాడుతోంది

కోళ్ళు కూశాయి దూరంగా వున్న రేవులో మనుష్యుల రాక పోకలు మొదలయాయి కార్తీక స్నానాలకు ఆడవాళ్ళు గోదావరికి రావడం మొదలు పెట్టారు

ఆటో ఒకటి వచ్చి యింటిముందు ఆగింది అందులోంచి రాగలత ఒక్కర్తే దిగింది ఒంటరిగా అంత రాత్రి పూట ఎందుకొచ్చిందో బోధపడలేదు లేచి నుంచున్నాను ఆటో కదలి వెళ్ళి ఆమె గుమ్మంలో నన్ను చూసి ఆగింది

నీకు బాగా ఇబ్బందయింది నువ్వు మెయిలులో వస్తావని తెలుసు ఇంటి దగ్గర కూచుంటావనీ తెలుసు ఎంతో ప్రయత్నం చేసి ఇప్పటికేనా రాగలిగాను రాయింట్లేక

ఎలాగుంది మావాడికి? నేను ప్రశ్నించాను లోపలికెళ్ళకుండ

ఈ ఉదయం ఆక్సిజన్ తీసివేశారు ముందు లోపలికి పద అన్ని సంగతులు వివరంగా చెపుతాను

అప్పటికి నాలుగు గంటలయింది తూర్పు తెల్లవారడానికి రెండు గంటలు వ్యవధి మిగిలింది

పళ్ళు తోముకుంటావా? లేక కాఫీ తాగి తోముకుంటావా? ఆమె అడిగింది

పళ్ళు తోముకొని వస్తాను

కాఫీ తయారు చేస్తూ ఆమె అన్ని సంగతులూ చెప్పింది

నాగభూషణం ఆరోగ్యం రెండు వారాలయి అంతబాగులేదు బాత్‌రూమ్‌కి తీసుకెళ్తుంటే పడిపోయాడు వెంటనే డాక్టరును పిలిపించి ఇంజక్షన్లిప్పిస్తే మనిషి బ్రతుకు ముఖం పట్టాడు రెండు మూడు రోజులలో నే మళ్ళా మామూలు పరిస్థితులకు వచ్చాడు అప్పుడే నాకు టెలిగ్రాము ఇస్తానని ఆమె అంటే అతనే వద్దన్నాడు క్రమంగా ఆరోగ్యం తగ్గుతుంటే మావాడు మంచం మీదే ఉండి పోయాడు మనుషులను పెట్టి బట్ట కట్టించడం నీళ్ళు పోయించడం వంటివి చేయించేది ఇన్ని బాధలు పడుతున్నా నాకెందుకు రాయలేదని అడిగాను

నాగభూషణం నీకు ఉత్తరంలో ఈ విషయాలు వ్రాయడానికి ఇష్టపడలేదు ఏమీ మార్పు లేనట్లు నాదోరణిలో నన్ను రాసుకో మన్నాడు చివరను నేను అతని ఆరోగ్యం గురించి చేసిన సూచన అతను అర్థం చేసుకోలేదు లేకపోతే ఆ రెండు మాటలు కొట్టి వేయమనేవాడు

మావాడి మనస్తత్వం నాకు అంతుబట్టలేదు

పరిస్థితులు నిన్న ఉదయానికి విషమించాయి ఇంటి డాక్టరు వచ్చి వెంటనే హాస్పటలులో చేర్చమన్నాడు ముందు నాకు టెలిగ్రామిచ్చి మనుషులను తెచ్చి టాక్సీలో రాజమండ్రి గవర్నమెంటు హాస్పటలుకు తీసుకుపోతే అక్కడ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో బెడ్ దొరకలేదు స్పెషలు రూము కూడా దొరకలేదు ఇన్నీస్ పేటలో అమెరికా నుండి వచ్చిన కార్డియాలజిస్టు ఒక నర్సింగ్ హోము పెడితే అక్కడికి తీసుకు పోయింది అక్కడ అన్ని సదుపాయాలు ఉన్నాయి కొంచెం డబ్బు హెచ్చవుతుంది దాని కామె విచారించలేదు

ఈ ప్రయత్నాలన్నీ చేసి నర్సింగ్ హోములో చేర్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలయింది ఆ క్షణం నుండి ఇప్పటి వరకు అంటే రాగలత నర్సింగ్ హోమ్ను విడిచి పెట్టే వరకు ముగ్గురు డాక్టర్లు నాగభూషణం తోనే ఉండిపోయారు చేయవలసిన ప్రయత్నాలన్నీ చేశారు ఆక్సిజన్ తీసిన తరువాత రోగి నిద్రపోతుంటే నర్సు నొకామెను ఉంచి రాగలత నాకోసం వచ్చింది

ఆమె బాగా అలిసిపోయింది కళ్ళు లోతులకు పోయాయి ఆమెకు సహాయం చేయలేక పోయాననని విచారించాను

ఇద్దరం స్నానాలు ముగించి కాఫీలు మరో సారి తాగి నర్సింగ్ హోముకు

జరిగిన కథ–4 నాగభూషణం రాజశేఖరం ఒక నాటకం సందర్భంగా మిత్రులవుతారు నాగభూషణానికి వాక్శుద్ధి నేర్పి మంచి నటుడిగా రాణింపజేస్తాడు రాజశేఖరం నాగరత్నం ప్రోత్సాహం మీద అనుకోకుండానే రాజశేఖరం కూడా నటుడవుతాడు వాళ్ళిద్దరి మధ్య మాతాపుత్ర వాత్సల్యం నెలకొంటుంది అనుకోకుండా నాగరత్నం చివరి ఘడియల్లో రాజశేఖరం అక్కడికి వెళ్తాడు ఆమె తన యావదాస్తినీ రాజశేఖరానికప్పగిస్తుంది నాగభూషణం దగ్గరికి వెళ్తున్న రాజశేఖరం రాగలత గురించీ ఆమె త్యాగ జీవితం గురించీ ఆలోచిస్తుంటాడు

ఆటోలో చేరే సరికి ఏడుగంటలయింది

నర్సింగ్ హోము చాల బాగుంది విశాలమైన గదిలో ఇనుపమంచం మీద ఫోము పరుపు పైన మావాడు నిద్రపోతున్నాడు అది నిద్ర అనుకున్నాము కోమాలో ఉన్నాడని ఆతరువాత తెలిసింది గదిలో ఎయిర్ కండిషనరు పని చేస్తున్నది అంతకుమించి మరే శబ్దం లేదు

పైన వరండాలో వెడల్పాటి బెంచీ ఉంది దాని మీద ఇద్దరం కూర్చొని కార్యక్రమం గురించి ఆలోచనలు చేశాము

పొద్దున్న వచ్చినప్పుడు రాగలత తన సూట్‌కేసు నేను నా హాండ్‌బాగు పళ్ళ బుట్ట నర్సింగ్ హోముకి తెచ్చాము పరిస్థితులు ఏవిధంగా మారుతుంటాయో చెప్పడం కష్టం ఎటు వంటి విపత్కరమైన పరిస్థితులలోను అలజడి చెందకూడదని నేను చెప్పాను నర్సింగ్ హోము చేరిన వెంటనే నాగభూషణాన్ని చూచినప్పుడు నాకే ధైర్యం లేదు ఎంత ఆపుకుందామన్నా దుఃఖం ఆగలేదు రమారమి పది సంవత్సరాలయి ఒకే తల్లికి పుట్టిన బిడ్డల కన్న చాల దగ్గిరగా ఇద్దరం బ్రతికాము ఎన్నో రాత్రులు నిద్ర మానుకొని నాటకాల గురించి చర్చించాము దెబ్బలాడుకున్నాం- కలుసుకున్నాము ఆ మనిషి బాగు పడాలని ఎన్నో ఆలోచనలు చేసి పథకాలు వేసి వాటి నన్నిటిని అమలు పరిచాను

మావాడు ఒక రోజు రాగలతను పెళ్ళాడుతున్నానని చెప్పినప్పుడు నేనేమీ ఆశ్చర్య పడలేదు వాడే చెప్పాడు ఆమె స్వయంగా తనను పెళ్ళాడడానికి ముంద[illegible]ందని

రాగలత అహోరాత్రాలు వాడికింద కష్టపడింది నేను వాడి భారమంతా ఆమె మీద విడిచి పెట్టి దూరమయాను రాగలత రావడంతో మా సంబంధాల మధ్య పెద్ద అగాధం ఏర్పడింది దానికి ఆమె ఎంత మాత్రం కారణం కాదు ఈ విషయం ఆమెకూ తెలుసు- నాకూ తెలుసు- ప్రాణసమానంగా ఒకరినొకరు చూసుకొన్న స్నేహితులు తన మూలాన్న విడి పోయినందుకు ఆమె చాల విచారించింది ఆమె ఉత్తరాలలో సూటిగా ఇటువంటి ప్రస్తావనలేదు ఏవో సన్ని వేశాలను గుర్తు తెస్తూ మానవ స్వబావాన్ని విశ్లేషిస్తూ ఈ సంగతి నాకు తెలియ జేయడానికి ఆమె చాల శ్రమ పడింది

నేనెవరిని నిందిస్తాను?

నన్ను నేనే నిందించుకోవాలి ఈ నాటకాల పిచ్చిలో పడి నాగభూషణం వెంట ఎందుకు పడ్డానో ఈనాటికి నాకు అంతు పట్టదు ఈ పిచ్చి లేకపోతే నేనూ అందరి కొడుకులకు మల్లే తల్లి మాటలు గౌరవించి ఆమె ఎంచిన పిల్లను పెళ్ళి చేసుకొని పిల్లా పాపలతో హాయిగా ఉండేవాడిని అటు తల్లికి ఇటు స్నేహితుడికి నా ప్రవర్తన నచ్చునట్లు నేను నడుచుకుంటున్నాను

నా జీవితం పైని నాగభూషణం ప్రబావం ఎంత వరకు?

త్వమే వాహం త్వమేవాహం త్వమేవాహం న సంశయః

వాడికి నాకు బేదంలేదు



రాగలత

ఏదో వాడి మీద మమకారం కొద్ది అనుకుంటున్నాను రాగలత రంగంలోకి రావడంతో వాడు పూర్తిగా మారి పోయాడు ఒకప్పుడు నేను ఎంతగా అవుసర మనుకున్నాడో ఇప్పుడు నేనంటే అంతకు నాలుగు రెట్లు విముఖతతో ఉన్నాడు అందుకోసమే రెండున్నర సంవత్సరాలయి వాడు అనారోగ్యంతో బాధ పడుతున్నా నేనొక్క సారి కూడా చూడడానికి పోలేదు వాడు లక్ష అనుమానాలు నా మీద పెంచుకున్నాడు నా పొడకూడా కిట్టకుండా పోయింది వాడికి దూరంగా ఉండి వాడి క్షేమం కోరడమే నా కర్తవ్యమని ఒక నిశ్చయానికి వచ్చాను

ఇంత వరకూ రాగలత ఖర్చు పెట్టింది నేను వచ్చిన తరువాత ఆమెనా యిబ్బంది నుండి తప్పించాను మధ్యాహ్నం డాక్టరు గారు ఏవో ఖరీదైన యింజక్షనులు తెమ్మంటే కొని తెచ్చాను


మధ్యాహ్నం ఇద్దరం కలిసి భోజనానికి హోటలు కెళ్ళి వచ్చాము దారిలో కాని హోటలులో కాని ఆమె అట్టే మాట్లాడ లేదు నర్సింగ్ హోములో ఒకరు లోపల ఒకరు పైన ఉండే వాళ్లం ఏం మాట్లాడుకుంటాము?

మేడ మీద రెండు గదులున్నాయి వాటికి అటాచ్‌డ్ బాత్ రూములున్నాయి రెండిటికీ కలిపి ఎయిర్ కండిషనింగ్ ఉంది రెండవ గదిలో మరెవరో చేరారు ఎవరిగదిలో వాళ్ళు ఎవరి బాధలలో వాళ్ళు

గదిలో నాగభూషణం ఎదురుగుండా వాడి ముఖంలోకి చూస్తూ కూచుంటే ఎన్నో సంగతులు తలపుకు వచ్చేవి సినీమాలో సన్నివేశం తరువాత సన్నివేశం కనిపించినట్లే మొదటి రోజు మావాడిని కలిసిన దగ్గిర నుండి రెండున్నర సంవత్సరాల క్రింద అకస్మాత్తుగా వాడికి మహానట బిరుదం ఇస్తున్న సమయంలో విజయవాడ విడిచి పెట్టే వరకు వాడితో గడిపిన కాలమంతా నెమరు వేసుకొని కూర్చునేవాడిని ఈ లోకంతో సంబంధం లేనట్లు వాడు ఏలోకాల్లోనో విహరిస్తున్నాడు

ఉదయం పది గంటల వరకు డాక్టర్లు రావడం రోగి పరిస్థితిని సమీక్ష చేయడం క్రమంగా అభివృద్ధి కనిపిస్తున్న దని మాకు ధైర్యం చెప్పడం జరుగుతుంది అక్కడ నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాగలత గదిలోపల నేను వరండాలోను కూర్చుంటాము తరువాత యిద్దరం భోజనానికి వెళ్ళి వస్తాము ఎప్పటి నేను లోపల కూర్చుంటాను– రాత్రి డాక్టర్లు వచ్చి వెళ్ళిన తరువాత రాగలత లోపల కూర్చుంటుంది అర్ధ రాత్రి అవుతుంటే ఆమె వరండాలోకి వచ్చి బల్ల మీద నడుం వాలుస్తుంది ఈ విధంగా మేము వంతుల మీద రోగిదగ్గిర కూర్చుంటున్నాము

రోగి దగ్గిర ఉన్నంత సేపు రోగి గురించి ఆలోచించవచ్చు వరండాలో ఉన్నప్పుడు ఎవరి గురించి ఆలోచించడం?



రాత్రి భోజనాలయిన తరువాత నేను వరండాలో బల్ల మీద కూర్చునే వాడిని కొద్ది సేపటిలో లైటు ఆరిపేసి పైకి చూచేవాడిని కృష్ణపక్షం ఏమో– రోజు రోజుకు చంద్రుడు రావడం వెనకబడేది ఎదురుగుండా కనిపిస్తున్న పట్టణం మీద క్రమంగా చీకటి తెర కమ్ముకునేది చూస్తుంటే అంతా శూన్యంగా తోచేది

నా బ్రతుకు కూడా ఆ చీకటికి మల్లే ఉంది

నా హృదయం నిండా శూన్యమే ఆవరించుకుంది

అన్నీ ఆలోచనలే– అన్నీ బాధలే– అన్నీ గుండెల్లో పేరుకు పోయి ఒక్కొక్కప్పుడు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి ఈ బాధ తగ్గడానికి ఒక్కటే మార్గముంది మరొకరితో దానిని పంచుకుంటే హృదయం తేలిక పడుతుంది

ఎవరితో ఈ బాధ పంచుకోవాలి?

చీకటిలోకి చూస్తుంటే అదోలా ఉంటుంది చలిగాలి రివటలు బలంపుంజుకుంటాయి వరండాలోని కర్టెన్లు కిందికి దింపడానికి పోయి అక్కడ నుండి విశాలమైన ఆకాశం లోకి చూస్తుంటే కోట్ల కొలది నక్షత్రాలు సానపెట్టిన వజ్రాలవలె కనిపిస్తాయి వాటి వేపు చూస్తూ కొంత సేపు ఒళ్ళు మరచి పోతాను శూన్యమైనది కాదీ ఆకాశం

రాగలత వరండాలో కూచొని ఏం చేస్తుంది?

నాకీ విషయం తెలిసే సరికి మరో రెండు రోజులు పట్టింది

ఆ రోజు రాత్రి వంతు ప్రకారం నేను అర్ధరాత్రి దాటిన తరువాత లోపలికి పోయి నాగభూషణం దగ్గిర కూర్చున్నాను [illegible] హాయిగా [illegible] మత్తులో నిద్రపోతున్న మనిషిలో చలనం కనిపించింది మనిషి మూలుగుతున్నాడు

ఏం చేయాలో నాకు తెలీదు తెలిసిందల్లా రాగలతతో చెప్పడమే ఒక గంట క్రిందే ఆమె వెళ్ళిందేమో మంచి నిద్రలో ఉంటుంది ఆమెను లేపడమా మానడమా అని ఆలోచించాను కాని పరిస్థితి బాగులేదు

గది తలుపు తీసి వరండాలోకి వచ్చాను పైన ట్యూబులైటు వెలుగుతోంది రాగలత బల్ల మీద కూర్చొని ఏదో రాసుకుంటున్నది

నన్ను చూడగానే ఆమె పుస్తకం అక్కడే పడేసి తొందరగా లోపలికి వచ్చింది రెండు నిమిషాలు రోగి పరిస్థితిని చూసి ఆవరణలోనే మరొక బంగళాలో ఉంటున్న స్పెషలిస్టు దగ్గిరికి పరుగెత్తింది అతను తొందరగా వచ్చాడు ఒక్క పది నిమిషాలు నాడి అవి చూసి ఇంజక్షనిచ్చాడు తెల్లారే వరకు రోగి నిద్ర పోతాడని చెప్పి వెళ్ళి పోయాడు

వంతు ప్రకారం రాగలత వరండాలోకి పోయి పడుకోవాలి కాని ఆమె లోపునే ఉండి నన్ను వరండాలోకి పంపించింది

ఆమె రాస్తూ రాస్తూ విడిచి పెట్టిన పుస్తకం అలానే ఉంది

బల్లకింద ఆమె పెట్టె తీసి ఉంది దానిపక్కనే నా హేండ్ బాగుంది (పళ్ళ బుట్ట మాత్రం లేదు రోగికి పళ్ళు తినే అదృష్టం పట్టలేదు మేమిద్దరం తినక తప్పలేదు)

ఆమె రోజూ నిద్ర పోవడం లేదన్నమాట

ఏమిటి రాస్తున్నది?

ఆ పుస్తకం చూస్తేనే ముద్దొస్తుంది మంచి కాగితాలు లెదర్ బైండింగు లోపల ముత్యాల కోవలు అక్షరాలు

వీటన్నిటినీ మరచిపోయి ఒకరు రాస్తున్న స్వంత విషయాలను చదవకూడదనే నియమాన్ని ఉల్లంఘించి ఆ పుస్తకం చేత పుచ్చుకున్నాను

అంతే

ఆమె వచ్చి నా ఎదుట ఎంత సేపయి నిలుచుందో!

నేనీ ప్రపంచంలో లేను

ఆమె వెళ్ళి కర్టెన్లు మీదికి లాగింది


గుప్పున వెలుగు ఒక్క సారి వచ్చింది

నువ్వు డాక్టర్ని పిలుచుకురా! నీకోసం నేనిక్కడే కూర్చుంటాను కాళ్ళు తడబడుతుంటే డాక్టరు దగ్గరికి పరుగు తీశాను

* * * * * * * * * *


మాస్టరుగారూ! మీరేనా నాగభూషణం గారు? నాకు కొద్దిదూరంలో బెంచీ మీద కూర్చొని మరొక కుర్రాడికి అరగంట నుంచి పద్యాలు వినిపిస్తున్న పెద్ద

ఉక్కుతో దీటైన శక్తినిచ్చే...



విష్ణు సిమెంట్

ప్రత్యేకమైన హైగ్రేడ్ లైమ్‌స్టోన్‌తో తయారై
మరేయితర సిమెంటుకన్నా
అత్యధిక ధృడమైనది



నాణ్యతకు గుర్తు
శ్రేష్ఠతకు మెట్టు

శ్రీ విష్ణు సిమెంట్ లిమిటెడ్


గుల్‌మొహర్ ఎవెన్యూ రాజ్‌భవన్ రోడ్ హైదరాబాద్ - 500 482

MARS SVCL 15/86

అభిమాన తారలపై అభిప్రాయం

నేను ముగుసు కావాలి చిత్రం నుంచి ఆయన అభిమానిగా మారాను.

దక్షిణభారత సినీ బృందావనంలో నటనలో తనదీ అంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకొన్న నటుడు చిరంజీవి. నటన అనేది సాగరం లాంటిది. అది




అంతులేనిది అనంతమైనది. నటనకు నిర్వచనం పలికి తన నటనా కౌశలంతో నటరాజునే నేలకు దింపగలడా! అన్నట్లుగా రసజ్ఞులందరి చేత మెచ్చుకోదగిన నటుడు. ధైర్యవంతుడు చిరంజీవి. కళకు కలికితురాయి. నటనకు నెమలి. తెలుగు తెరతరించే నటన కలిగిన అవార్డుల విజేత. ఎంతటి పాత్రనయినా అవలీలగా పోషించి ఆ పాత్రకు న్యాయం చేకూరుస్తారన్నది నగ్నసత్యం. మునుందు "శుభలేఖ" లాంటి మంచి చిత్రాలలో నటించి, మంచి పాత్రలు, వైవిధ్యం గల పాత్రలు ధరించి అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవాలని ఆయన అభిమానిగా నేను కోరుకుంటున్నాను–

–ఆగిశెట్టి సాయిసత్య ప్రసాదు, భీమవరం

★ ★ ★

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో యువతరం కథానాయకులకు మార్గదర్శిగా, నవతరం అభిమానించే "డేరింగ్ లైన్ వెంకటేష్"గారు నా అభిమాన నటుడు.

"కలియుగ పాండవులులో విజయ్‌గా ప్రేక్షకులను మైమరపించే నటనతో విజయం సాధించి, బ్రహ్మరుద్రులు చిత్రంలో సత్యంగా, ఒక విభిన్నమైన పాత్రలో నటించి ఈ రెండు చిత్రాలతోనే అగ్రనటుల స్థాయికి ఎదిగి, తనకంటూ ఒక ఇమేజ్‌ని సృష్టిం



చారు.

ఆయన అన్నిరకాల పాత్రలను నటిస్తూ, ఎలాంటి పాత్రనైనా చేయగల సమర్థుడుగా పేరొందాలని, అట్లానే విశ్వనాథ్, జంధ్యాలవంటి మహాదర్శకుల చిత్రాలలో నటించి జాతీయ అవార్డు పొందాలని నా కోరిక.

–వి. వి. హరిప్రసాద్, బాపట్ల

నా అభిమాన నటి "బ్యూటీ క్వీన్" రాధ. ఆమె అడవిదొంగ, అగ్నిపర్వతం మొదలగు చిత్రాలలో ఎంతో బాగా నటించారు. ముద్దుల క్రిష్ణయ్య, అడవిరాజా, కలియుగ కృష్ణుడు చిత్రాలలో గర్వంతో కూడిన గొప్ప యింటి ఆడబడుచులా ఎంతో బాగా నటించారు. రాక్షసుడు చిత్రంలో న్యాయం కోసం తండ్రిని కూడా లెక్క చేయకుండా ఎదిరించి చివరికి ప్రియుని కోసం ప్రాణాలు వదలిన ప్రేయసిగా ఎంతో బాగా నటించారు. పసుపుతాడు చిత్రంలో ఒక అమ్మాయకురాలిగా, పురుషునిగా ఎంతో బాగా నటించారు. పురుషుని వేషానికి ఆవిడ జీవం పోసారు. ఆత్మబంధువు చిత్రం ద్వారా అవార్డు పొందిన ఆమె మరెన్నో అవార్డులను, ప్రశంసలను




అందుకోవాలని, పాత్రలకు తగిన న్యాయం కూర్చాలని అభిమానిగా నా కోరిక.

- ఎస్. విశ్వనాథ్, పాత చీరాల, చీరాల

★ ★ ★

నా అభిమాన నటుడు సూపర్‌స్టార్ కృష్ణగారి వంశ వారసుడయిన జూనియర్ సూపర్‌స్టార్, రేపటి రైజింగ్‌స్టార్ రమేష్. చిత్రసీమలో అడుగు పెట్టక ముందే ఇండియా రికార్డ్ సృష్టించారు. ఉదా: టి.



రాజేంద్రన్ దర్శకత్వం వహించిన చిత్రం ఒక పాట కొరకు 12 సెట్స్, 85 డ్రెస్‌లు. ఇది కనీ వినీ ఎరుగని సంచలన వార్త. అప్పుడే తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు. అంతేగాక ఇప్పటికే దాదాపు 12 చిత్రాలకి పైగా బుక్ అయిపోయాడు. ఇంకా పది చిత్రాలు వున్నవి. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ క్యూలో వస్తున్నారు. మా రమేష్ అప్పుడే అగ్ర నటులతో సమానమైన క్రేజ్ సంపాదించ కలిగినాడు. ప్రస్తుతం పద్మాలయవారి "సామ్రాట్" 70 ఎం. ఎం. చిత్రం "సింహాసనం" రికార్డ్స్‌ను మించిపోగలదని అభిప్రాయ పడుతున్నాను.

–యం. దేవకుమార్, దేవినగర్, బళ్ళారి

★ ★ ★

నా అభిమాన హీరో యువకిషోర్, యువరత్న నందమూరి బాలకృష్ణ. ఆయన నటించిన చిత్రాలు అన్నీ మొదటి రోజే చూస్తాను. కథానాయకుడు సినిమా చూసిన దగ్గర నుంచి నేను ఆయన అభిమానిగా మారాను. మొన్నటి "ముద్దుల క్రిష్ణయ్య" నిన్నటి "భార్గవరాముడు" లాగానే రేపటి "అల్లరి క్రిష్ణయ్య" కూడా విజయం సాధించాలని




ఆయన అభిమానిగా నా కోరిక. ఇకముందు కూడా కథాబలం గల చిత్రాలలో నటించి తండ్రికి తగ్గ తనయుడు కావాలని ఆయన అభిమానిగా నేను ఇచ్చే చిన్న సలహా.

ఎం. వి. అప్పలాచార్యులు, పటేల్‌నగర్
బాపట్ల

★ ★ ★

సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి, ప్రజలలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడానికి, నైతిక విలువలను సంఘంలో కాపాడటానికి 'సినిమా'ను ఒక వేదికగా తీసుకొని, తన చిత్రాల ద్వారా చైతన్య వంతమైన సమాజాన్ని సృష్టిస్తున్న మహానటులు "శ్రీ విజయచందర్" నా అభిమాన నటులు. దయ ప్రేమ, సహనం, కారుణ్యం మూర్తీభవించిన "ఏసుక్రీస్తు"గా, దేశభక్తినీ, ధైర్యాన్ని యువతకు అందించిన "ఆంధ్ర కేసరి"గా, మూఢ నమ్మకాలతో మగ్గుతున్న సమాజంలో ఛాందసాలను తుడిచి పెట్టిన మహామనీషి "వేమన"గా, మత సామరస్యాన్ని, మానవ సేవను, ఆధ్యాత్మిక చింతనను బోధించిన మహోన్నతుడు "శ్రీ షిర్డీ సాయిబాబా"గా విజయచందర్ నటన అనితర సాధ్యం, తెలుగు సినిమా రంగానికి ప్రపంచ ప్రఖ్యాతిని ఆర్జించి పెడుతున్న ఆయన మనవాడని చెప్పుకోవడం



మనకెంతో గర్వకారణం.

"భక్త కబీరు", "దయామయుడు" సినిమాల ద్వారా ఆయన మరిన్ని ప్రశంసలను పొందాలనీ మరింత ఆదరణ పొందాలనీ ఆశిద్దాం!

–చామర్తి శ్రీరామచంద్రమూర్తి
కపిలేశ్వరపురం □


చౌకరకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య
బోలెడు తేడా ఉంది...అందుకే కొనాలి నాణ్యమైన సర్ఫ్.
"తూచి చూస్తే మీకే తెలుస్తుంది—సర్ఫ్ యొక్క పవర్ ప్యాక్డ్ ఫార్ములా మీ డబ్బుకి మించిన విలువ ఇస్తుందని".
డబ్బుకి మించిన విలువా? అసలే సర్ఫ్ ఖరీదైనది కూడా కదా?
"చూడండి దీనివల్ల ఎంత ఎక్కువ లాభమో గ్రహించారా మీరు. కేవలం సర్ఫ్ మాత్రమే నా బట్టల్ని అతి తెల్లగా ఉతుకుతుంది. పైగా వాటిని సంరక్షిస్తుంది కూడా. అందుచేత అవి కొత్తవాటిలా కనిపిస్తూనే వుంటాయి. అంటే ఇంక ఆదాయే అదా. అందుకే డబ్బుకి మించిన విలువ ఇస్తుందని అన్నాను నేను".
సరేగానీ, లలితగారూ, ఆ మాత్రమే చాలంటారా మీరు?
"అబ్బే. ఇంకా ఎంతో వుంది! ఒక కిలో చౌక రకం పౌడర్ ఎంత వుంటుందో అంత ½ కిలో సర్ఫ్ ప్యాక్‌లో ఉంటుంది. అంటే ఒక కిలో చౌక రకం పౌడర్ ఉతికేటన్ని బట్టల్ని అర కిలో సర్ఫ్ ఉతుకుతుందన్నమాట.
అంటే సర్ఫ్ నుంచి మీరు మరింత లాభం పొందుతున్నట్టేగా మరి?"
1 కిలో చౌక రకం పౌడర్
½ కిలో సర్ఫ్
అంటే, కొనేందుకు సర్ఫ్‌ని మించినది లేదన్నమాట!
"అందులో సందేహం ఏముంది? సర్ఫ్ మరెంతో తెల్లగా ఉతుకుతుంది. మరే మామూలు పౌడర్లకన్నా రెట్టింపు బట్టల్ని. చౌక రకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య బోలెడు తేడా ఉంది. అందుకే సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉంది".
POWER PACKED
Surf



"మా ఊరి మగాడు"లో కృష్ణ, శ్రీదేవి

"మా ఊరి మగాడు" కృష్ణ

"వెయి" కుటుంబాలను కాపాడటం కోసం టెన్ కమాండ్ మెంట్స్ చిత్రంలో మోసెస్ ఎంత శ్రమ పడ్డాడో – అలాగే ఈ చిత్రంలో ఎనిమిది కుటుంబాలను రక్షించడం కోసం హీరో హీరోయిన్‌లు అంతగా కష్టపడతారు పి జి - గార్డెన్స్ వద్ద పతాక సన్నివేశాల కోసం నాలుగున్నర లక్షల రూపాయలు వెచ్చించడం జరిగింది ఓ ఇటాలియన్ ఎక్చర్ చూస్తున్నంత అనుభూతి కలుగుతుంది ప్రేక్షకులకు దాదాపు కోటి రూపాయల వ్యయంతో రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ విడుదల అన్నారు కె బాపయ్య ఈయన దర్శకత్వంలో వినయ్ ఆర్ట్ ఎక్చర్స్ అధినేత టి శ్రీనివాసరెడ్డి నిర్మించిన పై చిత్రంలో కృష్ణ శ్రీదేవి సత్యనారాయణ జయంతి అరుణ శ్రీలక్ష్మి గొల్లపూడి మారుతీరావు కోట శ్రీనివాసరావు నూతన్ ప్రసాద్ రామకృష్ణ వేలు వీరభద్రరావు చలపతిరావు ఎచూరి మాస్టర్ అర్జున్ నటించారు పరుచూరి సోదరులు కథ మాటలు రాశారు చక్రవర్తి సంగీతం వెంకట్ ఛాయ శాయికుమార్ శిల్పం సలీమ్ నృత్యాలు సాహుల్ సాహసాలు జాస్తి హేమాంబర్ సంయుక్త దర్శకత్వం, ఎస్. వెంకటేశ్వరరావు– ఉదయ్ ప్రొడక్షన్ టి వెంకటరత్నం కూర్పుతో మిద్దే రామారావు నిర్మాణ నేతృత్వం వహించారు

సంయుక్త మూవీస్ విజేత విక్రమ్

తానెవరో తన తల్లిదండ్రులెవరో తెలుసుకోడానికి ఓ ఊరికి వచ్చిన విక్రమ్ ఆ ఊళ్ళో పెత్తనం చెలాయిస్తున్న దుష్టుడైన మోతుబరి రుద్రభూపతికి ఎదురు తిరిగి అతని స్థలంలోనే టెంట్ వేసుకుని కూర్చుంటాడు దీని కోసం మణిమంగళం గ్రామంలో లక్ష రూపాయల వ్యయంతో ఒక వుడ్‌హౌస్‌ను నిర్మించాం రుద్రభూపతి ఆట కట్టించి విజేత అవుతాడు విక్రమ్ కేరళలో రెండు పాటలను ఎక్సరైజ్ చేశాం అన్నారు డాక్టర్ తిరుపతిరెడ్డి

ఈయన సమర్పించే సంయుక్త మూవీస్ వారి పై చిత్రంలో వెంకటేష్ పారా పూర్ణిమ పై విజయ సుమిత్ర రావు గోపాలరావు రంగనాథ్ సుధాకర్ రాళ్ళపల్లి నూతన్ ప్రసాద్ వంకాయల వీరభద్రరావు జగ్గారావు పాత్రధారులు సత్యానంద్ మాటలు చక్రవర్తి సంగీతం మహీధర్ ఛాయ రామచంద్రసింగ్ శిల్పం కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో ఎస్ ఎస్ రవిచంద్ర స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించే ఈ చిత్రానికి కె సరసారెడ్డి నిర్మాత జూన్ విడుదల

రేలంగి దర్శకత్వంలో మిద్దే చిత్రం "గుండమ్మగారి కృష్ణులు"

"ఆద్యంతం కడుపుబ్బ నవ్విస్తుంది. మార్చి 16 నుంచి 31 వరకు ఆఖరి షెడ్యూల్ జరిగింది." అన్నారు శ్రీ రాజలక్ష్మి ఆర్ట్ ఎక్సర్స్ అధినేత మిద్దే రామారావు ఈయన నిర్మించిన పై చిత్రంలో రాజేంద్రప్రసాద్ రజని శుభలేఖ సుధాకర్ కోట శ్రీనివాసరావు వేలు వీరభద్రరావు భీమేశ్వరరావు జెనర్థి ఏచూరి పూర్ణిమ లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మి రాధాకుమారి డబ్బింగ్ జానకి పాల్గొన్నారు బమిడిపాటి రాధాకృష్ణ కథ సత్యానంద్ మాటలు చక్రవర్తి సంగీతం బి కోటేశ్వరరావు ఛాయ శాయికుమార్ శిల్పం సలీమ్ నృత్యాలు బి నాగేశ్వరరావు సంయుక్త దర్శకత్వం ఎన్ వెంకటేశ్వరరావు- ఉదయ్ ప్రొడక్షన్. డి. వెంకటరత్నం కూర్పుతో రేలంగి నరసింహారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు.

క్రాంతికుమార్ – నాగార్జున కాంబినేషన్‌లో ఏ ఎం సి ప్రొడక్షన్స్ చిత్రం

నాగార్జున తొలిసారిగా ద్విపాత్రాభినయం చేసే చిత్రం అన్నారు క్రాంతికుమార్ ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ప్రముఖ పంపిణీదారుడు ఎ దొరైస్వామి రాజా నిర్మించే ఏ ఎం సి ప్రొడక్షన్స్ చిత్రంలో శోభన అమల నాయికలు సత్యనారాయణ గొల్లపూడి వేలుతో పాటు ఒక విశిష్టమైన భూమికను శారద అభినయిస్తారు సత్యానంద్ మాటలు వేటూరి పాటలు చక్రవర్తి సంగీతం, హరి అనుమోలు ఛాయ, రాంచంద్రసింగ్ శిల్పం, తార నృత్యాలు, కృష్ణంరాజు కూర్పు నిర్వహిస్తారు.

"పుణ్య దంపతులు"లో శోభన్‌బాబు, సుహాసిని



అందరు వనితలు మంచి చాయతో వుండగలరా? ప్రకృతి సిద్ధమైన సాటిలేని శ్రద్ధతోనే సాధ్యము



emami

నేచురల్లీ ఫెయిర్

మంచి చాయనిచ్చే క్రీమ్

భారత దేశంలో ప్రప్రధమంగా ఇమామి మీ కోసం, సమర్ధవంతంగా పని చేసే మంచి చాయ నిచ్చే క్రీమ్ అందజేస్తున్నది. ఇది సూర్యరశ్మి వలన చర్మం నల్లబడకుండా కాపాడుటేగాక, చర్మము నల్లబడుటకై కారణాలైన యితర చర్మపరిస్థితులనూ చక్కపరుస్తుంది

నల్లబడేలా చేసే కారణాలన్నిటిని అరికట్టును.

ఇమామి నేచురల్లీ ఫెయిర్ ఒక్కటే అద్వితీయమైన మంచి చాయ నిచ్చే క్రీమ్ యిందులో వున్న సూర్యరశ్మిని నిరోధించే తెర మరియు స్వచ్ఛమైన, సహజమైన మూలపదార్థాలు కలిసి, లోపల నుండీ, బయట కూడా నల్లబడకుండా పనిచేసి, మీకు యిది నిజంగా, సురక్షితంగా తప్పకుండా మంచి చాయ నిస్తుంది చర్మ సంబంధమైన చాలా కారణాల వల్ల మీ చర్మం నల్లబడవచ్చు 1)నీరు ఆరిపోవుట మరియు ఆహారలోపము 2) చారలు మరియు ముడతలు 3) ప్రతిదినం పనులు మరియు అలసట మూలంగా మృదుత్వము మరియు శరీరకాంతి తగ్గుతాయి
4) మొటిమలు, దద్దుర్లు, పగుళ్లు చర్మము ముడతలు పడటం వంటి పలురకాల చర్మవ్యాధులు.

ఇది సూర్యరశ్మి నుండి ఎలా సంరక్షించును

నేచురల్లీ ఫెయిర్‌లో నున్న సూర్యరశ్మి నిరోధించే తెర, అల్ట్రా-వైలెట్ కిరణాల చెడు ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడును చర్మం మరింత నల్ల బడకుండా నిరోధిస్తుంది

ఇది ఎలా బాగా లోపల నుండి పనిచేయును

ఒక్క ఇమామి నేచురల్లీ ఫెయిర్‌లోనే సాటిలేని కలయికతోనున్న స్వచ్ఛమైన, సహజమైన మూలపదార్థాలు చర్మపు లోపలిపొరలకు పోషణ కలుగజేసి, లోపల నుండి సహజమైన,ఆరోగ్యవంతమైన ప్రకాశాన్ని అది తిరిగియిస్తుంది.

పాలు : ఆహారలోపము నిరోధిస్తుంది నున్నని, మీగడ వంటి శరీరపు చాయను యిస్తుంది

దోసకాయ : చర్మాన్ని బిగుతుగా వుంచుతుంది ఎండిపోయిన గీతలు ముడతలు పడనీయదు యవ్వనపు చాయలు పోకుండా, చర్మాన్ని నిత్యనూతనంగా వుంచును

కొబ్బరినీరు : ఎండ వలన ఏర్పడే రంగును కడిగి వేయును. చర్మపు మృదుత్వాన్ని, మెరుపు తిరిగి తెస్తుంది

ఆయుర్వేద మూలికలు : ప్రముఖ ఆయుర్వేద నిపుణులు సిఫార్సుచేసినవి యీ అద్భుతమైన మూలికలు శరీరపు చాయని సహజంగా మెరుగుపరుస్తాయి అవి నల్లని, అనారోగ్యకరమైన చాయనిచ్చే మొటిమలు, దద్దుర్లు, మొదలైన వాటిని పోగొట్టే వైద్య లక్షణాలు కలిగివున్నాయి

నేటి మిగుల సమర్థవంతమైన మరియు సురక్షితమైన మంచిచాయ నిచ్చే క్రీమ్

సహజమైన మూలపదార్థాలు చేరివుండటంవల్ల నేచురల్లీ ఫెయిర్ మీ చర్మానికి హాని కలిగించదు ఇది అతి సున్నితంగా పనిచేసి అతితక్కువ వ్యవధిలోనే, కొద్దివారాలలోనే, మీ చర్మానికి మంచి చాయ, ఆరోగ్యాన్ని, మృదుత్వంనిచ్చి యవ్వనాన్ని పొందినట్లుగా కనిపిస్తుంది



మీకు మంచి చాయ నిస్తుంది. సురక్షితంగా. తప్పకుండా. సహజంగా.

రచయిత సత్యానంద్ దర్శకత్వంలో ఝాన్సీరాణి

అందమైన కన్యలను వంచించి వివాహాలు చేసుకుని హఠాత్తుగా మటుమాయమయ్యే మిస్టర్ వి అనే దుర్మార్గుడ్ని వెంటాడి వేటాడి వాడి అంతు చూసే సాహసవంతురాలు ఝాన్సీరాణి ఇటీవల ఒక సర్కస్‌లో చేజింగ్స్‌ను మూడు కెమెరాలతో థ్రిల్లింగ్‌గా ఎక్సైజ్ చేశాం డైరెక్టర్‌గా ఇది సత్యానంద్ ఫస్ట్ ఎటెంప్ట్ అంటే ఎవ్వరూ నమ్మలేరు అంత సూపర్బ్‌గా డైరెక్ట్ చేశారు ఆఖరి షెడ్యూల్‌ను మార్చి 20 నుండి 31 వరకు పూర్తి చేశాం అన్నారు మిద్దే రామారావు ఈయన నిర్మించిన పై చిత్రంలో భానుప్రియ రాజేంద్రప్రసాద్ దగ్గుబాటి రాజా కోట



మీ తర్వాత మీ వారసులెవరో చెప్పండి- తర్వాత మా డబ్బులు వసూలు చేసుకోటానికి పనికొస్తుంది!

శ్రీనివాసరావు రాజ్యలక్ష్మి పూర్ణిమ అన్నపూర్ణ అరుణ శ్రీలక్ష్మి కాంతారావు వేలు వీరభద్రరావు ఏచూరి ప్రభృత నటవర్గం మల్లాది వెంకట కృష్ణమూర్తి సంచలనాత్మక నవల మిస్టర్ వి ఆధారంగా రూపొందిన ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతం డి డి ప్రసాద్ ఛాయ సాయికుమార్ శిల్పం సలీం నృత్యాలు సాహుల్ సాహసాలు వై కాశీవిశ్వనాథ్ సహకార దర్శకత్వం ఎస్ వెంకటేశ్వరరావు -ఉదయ్ ప్రొడక్షన్ డి వెంకటరత్నం కూర్పుతో సత్యానంద్ సంభాషణలు రచించి దర్శకత్వం నెరపారు

కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో అడవిలో అర్ధరాత్రి

ప్రణయంతో పాటు ఉత్కంఠ కలిగించే సస్పెన్స్




మువ్వ గోపాలుడు లో గొల్లపూడి విజయశాంతి బాలకృష్ణ

సినిమా

చిత్రం రెండవ షెడ్యూల్ ఫిబ్రవరి [illegible] నుండి 20 వరకు తలకోన పరిసరాలలో జరిపాం అన్నారు కె ఎస్ ఆర్ దాస్ ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో డాక్టర్ కె శ్యామలమ్మ సమర్పించే శ్రావణీ మూవీస్ వారి ఈ చిత్రంలో శశికుమార్ స్వాతి ముచ్చెర్ల అరుణ రామ్‌రాజ్ విక్రమ్ త్యాగరాజు పొట్టి ప్రసాద్ విజయకుమార్ బాలకృష్ణ డి ఎ రాజు నిర్మల సూరాడ వగైరా నటవర్గం సుదర్శన భట్టాచార్య మాటలు రాజ్-కోటి స్వరకల్పనలో రాజశ్రీ జాలాది గీతాలు రాశారు ఎస్ ఆర్ కె మూర్తి ఛాయ [illegible] శిల్పం ప్రమీలారాణి నృత్యాలు అప్పారావు సాహసాలు కృష్ణ కిశోర్‌రెడ్డి సంయుక్త దర్శకత్వం రమణారావు సహకార దర్శకత్వం కె రామమోహన రావు కూర్పుతో కమలాకరరావు ప్రొడక్షన్ కంట్రోలర్ ఎస్ శ్రావణాకుమారి నిర్మాత

కార్తీక పౌర్ణమి లో మమత రాధిక





"ఝాన్సీరాణి"లో రాజ్యలక్ష్మి, భానుప్రియ.

ఏప్రిల్‌లో "జయభేరి"

"పోలీస్ ఆఫీసర్సుగా రాజేష్, మనో చిత్రలు నటించారు. ఆద్యంతం ఉత్కంఠ కలిగించే

సినిమా

ఇతివృత్తం. క్రయిమ్, యాక్షన్, సెంటిమెంట్, కామెడీ సమపాళ్ళలో మేళవింప బడ్డాయి. ఏప్రిల్‌లో విడుదల చేస్తున్నాం", అన్నారు ఎన్. రవీంద్రరెడ్డి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో బాబూరావు నిర్మించిన కీర్తి క్రియేషన్స్ వారి పై విశిష్టమైన చిత్రంలో ప్రభ, విజయలలిత, ఆనంది, దుర్గ, నూతన్ ప్రసాద్, నరసింహరాజు, రాజేష్, ప్రసాద్‌బాబు, సాక్షి రంగారావు, జయప్రకాష్, భీమేశ్వరరావు, ఆంజిబాబు, జయమాలిని, అనూరాధ పాల్గొన్నారు. పూసల మాటలు, వేటూరి పాటలు, బాబు ఛాయ, చక్రవర్తి సంగీతం, బి. చలం శిల్పం, జూడో రత్నం సాహసాలు, గౌతంరాజు కూర్పు తెరవెనుక హంగులు.

దాసరి రచన, దర్శకత్వంలో జయసుధ చిత్రం "కాంచన సీత"

"ఉగాది నాడు పాటల రికార్డింగ్‌కు, ఏప్రిల్ 5న షూటింగ్‌కు ప్రారంభోత్సవాలు జరిగాయి. ఒకే షెడ్యూల్లో హైదరాబాద్‌లోనే షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వంలో నిథిన్ కపూర్ నిర్మిస్తున్న జె. ఎస్. కె. కంబైన్స్ వారిపై చిత్రంలో జయసుధ, శరత్‌బాబు, మోహన్‌బాబు, గుమ్మడి, వేలు, పుష్పలత, వరలక్ష్మి ఆదిగా గల వారు పాల్గొంటున్నారు. సత్యమూర్తి కథ, సత్యం సంగీతం, పి. ఎల్. రాయ్ ఛాయ, బి. చలం శిల్పం, రవికుమార్ సంయుక్త దర్శకత్వం, అరవింద్ ప్రొడక్షన్, కృష్ణంరాజు కూర్పు, వి. ఎస్. వి. నరసింహారావు నిర్వహణతో జయసుధ సమర్పణ. □



అభినేత్రి భానుప్రియ సమాధానాలు

ఎ పద్మావతి, ధోన్

ప్ర 'అనాదిగా అడది' సినిమా ప్రజల్ని అంతగా ఆకర్షించడానికి కారణం ఏమిటంటారు?

జ అది నాటి నేటి సమస్య కాబట్టి

ఎస్ వి శ్రీనివాసరావు, రాయఘుడ

ప్ర నేటి సమాజంలో భరతనాట్యము గొప్పదా లేక డిస్కో డాన్స్ గొప్పదా!

జ కాళ్లూ చేతులూ పట్లు తప్పాలంటే డిస్కో డాన్సే గొప్పది

బి వి జి కృష్ణారావు, మువ్వలవాని పాలెం

ప్ర బానుప్రియగారూ! మీరు స్వంతంగా పాడితే వినాలని ఉంది నా కోరిక తీరుతుందంటారా!

జ ఇప్పట్లో తీరదు

బి మాలతి, హన్మకొండ

ప్ర నటి అంబిక కంటే రాధ పైకి వచ్చినట్లు, మీ చెల్లెలు రేఖ పైకి వస్తే మీరెలా ఫీలవుతారు!

జః ఆనందంగా ఫీలవుతాను

ఎం కరుణ, మహారాణిపేట

ప్ర సినీ జీవితం ఊబిలాంటిది అంటారు కదా! దీనిపై మీ అభిప్రాయం ఏమిటి!

జ. ఎవరి అభిప్రాయం వారిది

వాకలపూడి బాబ్జి, అయినవల్లిలంక

ప్రః సితార చిత్రంలో రాకుమార్తె పాత్రలో నటించారా, లేక జీవించారా?

జ. నటిస్తూ జీవించాను

సి హెచ్ పద్మ, వేములవాడ

ప్ర మీరు భరతనాట్యం చాలా బాగా చేస్తారు మీ గురువుగారి పేరు తెలపండి

జ. నాకు నాట్యం నేర్పిన గురువు శ్రీ ఆనంద్

ఎం కిష్టప్ప, గోరవనహళ్ళి

ప్ర మహిళాభ్యున్నతికి తోటి స్త్రీగా మీ పాత్ర ఎంత వరకు ఉంది

జ అవకాశ మొచ్చినప్పుడు, అవసరం వచ్చినప్పుడు నాకు చేతనైన సాయం చేస్తాను

కె లక్ష్మి, మచిలీపట్నం

ప్ర అబిమానులు మీ ఇంటికి వస్తే, మీరు ఇంట్లో ఉండి కూడా లేరంటారట అభిమానులను తిరస్కరించుట న్యాయమేనా?

జ నేనెప్పుడూ అలా అనలేదు

ఉత్తమ ప్రశ్న

టి ఎస్ రాజు, విజయవాడ

ప్ర మీ పెద్ద కళ్ళను నా చిన్న కళ్ళు చాలా దగ్గరగా చూడాలని ఉందట మరి మీ జవాబు?

జ నా పెద్ద కళ్ళను మీ చిన్న కళ్ళతో తెర దగ్గరగా కూచొని థియేటర్లో చూడొచ్చుగా?

నాగండ్ల వెంకటేశ్వరరావు, డోర్నకల్

ప్ర మీరు ఏమి ఆశించి ఈ రంగానికి వచ్చారు? కీర్తికాంక్షా, దనకాంక్షా కళాసేవా?

జ సినిమా తారకు ఈ మూడూ అవసరం కాదా?

చెంగల కృష్ణమూర్తి, లింగన్నపాలెం

ప్ర పది లేఖలు వ్రాసినా ఒక్క పలుకు లేదు మీకు గర్వమా?

జ అంత మాత్రానికే గర్వమా? ఆ పది లేఖలూ ఇలాగే ఉన్నాయా?

పెద్దిరెడ్డి శశిధర్, మచిలీపట్నం

ప్ర ఇంత మంది ప్రశ్నలకు జవాబులు చెప్పే మీకూ ప్రశ్నలేమైనా ఉంటాయా?

జ ఎందుకుండవూ?

సి వాసుదేవనాయుడు, గుడిపాల

ప్ర అక్కా! నేను ఒక రాజకీయ నాయకుడ్నైతే ఈ వరకట్న దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించాలని నాకు కోరిక ఉంది నా కోరిక పలించునా?

జ మీరు రాజకియ నాయికుడయ్యే కోర్కె తీరవచ్చునేమో గాని వరకట్నాన్ని నిర్మూలించగల కోరిక పలిస్తుందా?

మిరియాల అదృష్టరావు, ఇబ్రహీంపట్నం

ప్ర అక్కయ్యా! మీరు సొంతంగా చిత్రాన్ని నిర్మించి దర్శకత్వం వహించి, ఆ చిత్రంలో నటిస్తే చూడాలని ఉంది మా కోరిక తీరుతుందా?

జ నాకా కోరిక లేదే మరి?

తోట జగన్నాధరావు, ఇచ్చాపురం

ప్ర ఈ సమ జంలో అనాదిగా ఆడది అర్ధరాత్రి తిరిగేదెప్పుడు?

జ అర్ధరాత్రి పట్టపగలైతే

పి జయమాలిరెడ్డి, నిజామాబాద్

ప్ర చిత్రసీమలో రాణించాలంటే అదృష్టము కావాలా లేక శ్రమ శిక్షణ మరియు కఠోర పరిశ్రమ కావాలా?

జ మూడూ అవసరమే

కె ఎల్ నరసింహారావు, ప్రొద్దుటూరు

ప్ర బానుప్రియగారూ! మీకు తెలుగు మాట్లాడడం, వ్రాయడం వచ్చా? సినిమాలో మీరే స్వయంగా మాట్లాడుతారా?

జ మాది రాజమండ్రి అచ్చమైన తెలుగండోయ్ సినిమాలలో నేనే మాట్లాడాను □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
భానుప్రియ సమాధానాలు

ప్రశ్న . ____________________

____

____

పంపిన వారి పేరు ____________________

పూర్తి చిరునామా ____________________

____

సీరియల్

ప్రతిస్పందన

అన్నపూర్ణ



(గత సంచిక తరువాయి)

చంద్రిక తరచూ అనిరుద్ధ్ వాళ్లయింటికి వెళ్లటం బొత్తిగా గిట్టకుండా వుంది సాకేతకు

ఎమిటి అమ్మా మీరు కన్నవాళ్లవుండీ చంద్రిని అలా గాలికి వదిలి వూరుకుంటున్నారు? అది వేళనక పాళనక బావ బావ అంటూ అనిరుద్ధ్ గదికి వెళ్తోంది పని మనిషిలాగా అంట్లుతోమి వంట అదీకూడా చేసిపెడుతోందిట చిన్నపిల్లైతే ఎదో తెలిసీ తెలియక చేస్తోంది అని సరిపెటు కోవచ్చు కాని చంద్రికూడా ఈడేరివుంది అది గుర్తుపెట్టుకోండి - తండ్రిముందు అనటానికి ధైర్యంచాలక సందుచిక్కినప్పుడల్లా తల్లిని వాచ్చరిస్తోంది

పెద్దకూతురి పోరుపడలేక ఆ విషయం భర్తముందు ప్రస్తావించింది రేణుకమ్మ ఒకసారి

అనిరుద్ధ్ బంగారంలాంటి మనిషే అయినా మనపిల్లలు ఎవరు మనమాట వింటున్నారని? సాకేత దాని జీవితాన్ని అది నిర్ణయించుకుందిగా అలాగే చిన్నదీను తన జీవితం ఎలా వుండాలో అదే నిర్ణయించుకుంటుంది తప్పేముంది? ఎవరి ఖర్మలకు ఎవరు బాధ్యులు? వాళ్లమ్మకు ఒక్కడే కొడుకు అనిరుద్ధ్ పల్లెపట్టున కాస్తంత కొంపవుంది గవర్నమెంట్ వుద్యోగం కథలూ అవీ రాస్తూంటాడు బంగారంలాంటి అవకాశం సద్వినియోగించుకోలేకపోయింది పెద్దది చిన్నదానికైనా సుఖపడే యోగముందేమో? నువ్వుమాత్రం ఎవరో ఎదో అన్నారని చిన్న దాన్ని అనిరుద్ధ్ వాళ్లయింటికి వెళ్లొదని ఆరడి పెట్టకు అంటూ భార్యకు చెప్పాడు నిరంజనరావు పెద్ద స్వరంతోనే సాకేత అంతా వింది

జరిగిన కథ-5 సౌందర్య అన్నయ్య రవికిరణ్ చెల్లెలి స్నేహితురాలు సాకేతతో సాన్నిహిత్యం పొందాలని ప్రయత్నిస్తాడు నిరాకరించబడి ప్రతీకార వాంఛతో రగులుతుంటాడు సాకేత మేనబావ అనిరుద్ధ్ శేషాద్రి కంపెనీలో ఉద్యోగంలో చేరుతాడు తాను అభిమానించే రచయిత సమాజ సత్యం అనిరుద్ధేనని సౌందర్యకు తెలిసిపోతుంది క్షుద్ర శక్తుల నవలల ప్రభావంలో సాకేత మీద వశీకరణ మంత్రాన్ని ప్రయోగించ దలచుకున్న రవికిరణ్ ప్రయత్నం విఫలమవుతుంది అనిరుద్ధ్‌ను పెళ్ళి చేసుకోనని ఉద్యోగం చేస్తానని సాకేత తండ్రితో చెప్పేస్తుంది

ఛి ఛి వీళ్ళు తల్లిదండ్రులు కారు వట్టి స్వార్థపరులు అనుకొంది అసహనంగా ఆడపిల్లలను కన్నవాళ్ళుగా వాళ్ల దీనావస్థను అర్థం చేసుకోలేక

* * * * *

రేపటికి అమావాస్య తరువాతి మూడోరోజు కూడా అయిపోతుంది తిరిగి ప్రక్రియ మొదలుపెట్టటానికి మరో నెలరోజులు నిరీక్షించాలి

కానీ అలా జరగటానికి వీలులేదు రేపటిలోగానే తను అనుకున్నది సాధించాలి ఎలా?

తెగించి దొంగతనానికి కూడా సిద్ధమయ్యాడు అయినా శూన్య ఫలితమే మిగిలింది

తన సంగతేమోగాని దొంగల భయంతో వీధివీధంతా హడిలి చస్తున్నారు రాత్రిళ్ళు

ఎమిటి కర్తవ్యం?–

గదిలో ఒంటరిగా కూర్చుని ఎంతోసేపు ఆలోచించాడు మతిచెదరిపోతోందేగాని తరుణోపాయం కనిపించటంలేదు రవి కిరణ్‌కు

లాభంలేదని తన అభిమాన రచయిత భవంత ప్రసాద్ విరచితమైన సరికొత్త నవల చూ చూ చాముండి తీసి చదవటం మొదలుపెట్టాడు

చూ చూ అన్నది చైనా దేశంలోని విచిత్రమైన తాంత్రిక విద్యట!

బబ్రక్ భద్రకాళి లో హీరో హీరోయిన్‌మీద ప్రతీకారం తీర్చుకుంటాడు బబ్రక్ వశీకరణ విద్యను ప్రయోగించి

ఈ చూ ఛూ చాముండి నవలలో మాత్రం తనను మోసంచేసిన హీరోమీద హీరోయిన్ పగ సాధిస్తుంది – ఇదీ దానిలోని ప్రత్యేకత!

చాముండి దేవతకు రక్తం అంటే ప్రీతిట అందుకని తాము ప్రతీకారం తీర్చుకోవలసిన వ్యక్తికి సంబంధించిన రక్తం కొంచెం సంపాదించి దానిలో చిన్న గుడ్డ పీలికను తడపాలి తర్వాత బబ్రక్ భద్రకాళి నవలలో ఇచ్చినట్లే ఏమేమో చేయమని చెప్పాడు రచయిత (అవన్నీ ఇక్కడ అప్రస్తుతం కాబట్టి పేర్కొనటంలేదు)

నవల సగం చదివిన తర్వాత మెరుపులాంటి ఆలోచన కలిగింది రవికిరణ్‌కు

ఛూ ఛూ చాముండి నవలలో హీరోయిన్ హీరోతో మంచిగా వుంటున్నట్లు నటించి – తమ యింటికి వచ్చిన అతడికి షర్బత్‌లో మత్తు మందు కలిపి యిస్తుంది స్పృహ కోల్పోయిన హీరో చేతివేలికి బ్లేడ్‌తో గాటుపెట్టి గుడ్డపీలికను అతడి నెత్తురుతో తడిపి – మానవతా దృక్పథంతో తడిగుడ్డతో మరి రక్తం స్రవించకుండా కట్టుకట్టేస్తుంది తను సేకరించిన

నెత్తురుగుడ్డను ఓ ప్లాస్టిక్ డబ్బాలోపెట్టి దాచేస్తుంది వేరొకచోట

మత్తు వదిలిన తర్వాత హీరో ఏమిటి నాచేతికట్టు ఏమైంది?' అంటే నాకు తెలియదు నీకేమిటో వున్నట్టుండి మత్తు వచ్చేసింది అప్పుడు చాకుతో యాపిల్ కొయ్యబోయి వేలుకోసుకున్నావ్ అంటూ తీయగా అబద్ధమాడుతుంది హీరోయిన్

అంతకుముందే టీపాయ్‌మీద యాపిల్‌కాయ చాకును - సిద్ధంగాపెట్టి వుంచుతుంది ఆమె అమోఘమైన తెలివితేటలు ప్రదర్శించి

తనూ ఛూ ఛూ చాముండి నవలలో హీరోయిన్ చేసినట్టు మాయోపాయం ఏదైనా చేయాలి

—ఇదీ ప్రస్తుతం రవికిరణ్ ఆలోచన

పథకాల మీద పథకాలువేస్తూ గదిలో నే కూర్చుండిపోయాడు

మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చిన శేషాద్రిగారు బేబీ! , రేపు పేపర్లో మీ రిజల్ట్స్ వస్తాయ్యట' తెలిసిందా? అడిగారు సౌందర్యను

లేదు డాడీ మనకు డైలీ వచ్చే పేపర్లో అలాంటి ప్రకటన ఏదీ ఇవ్వలేదుగా? అంది సౌందర్య

ఒక్క పేపర్లో వార్త ఇరకొద్దాన్లో వుండదులే మా ఆఫీసుకు వచ్చే పేపర్లో వేశారు స్వయంగానేనే చూశాను "

ఓ కె డాడీ

బాబీకి కూడా చెప్పు

అలాగే

కాకపోతే నేను మీ అమ్మ రేపు వుండటంలేదు

అదేమిటి?

మీ బాబాయి వుత్తరం వేశాడమ్మా అర్జంటుగా రమ్మని నాట్లువేసే సీజను వచ్చిందిగా? మళ్ళీ రేపు సాయంత్రానికి వచ్చేస్తాం

రేపు కాకపోతే మరో రోజు వెళ్దాం లెండి పిల్ల పరీక్షా ఫలితాలు ఎలా వుంటయ్యో అంది యమునాదేవి కల్పించుకొని

పరీక్షా ఫలితాల - జాతకాలు తెలియటానికి పేపర్లే చూడనక్కరలేదు నేను ముందే చెప్పేయగలను బేబీ ప్యాసైనట్లే ఇక బాబీ ఇంకోసారి డిమ్కికొట్టినా ఆశ్చర్యపడనక్కరలేదు అయినా మనం రేపు ఉదయం వెళ్ళి సాయంకాలానికి తిరిగివచ్చేస్తాంగా? అదునుకు పనులు జరిపించకపోతే అది వ్యవసాయమే కాదు అంటూ ప్రయాణం వాయిదాను ఒప్పుకోలేదు శేషాద్రిగారు

రేపు పరీక్షా ఫలితాలు వస్తాయి మమ్మీ డాడీ వుండరు తను ప్యాసు కావటం అనుమానాస్పదమే చెల్లాయి సాకేత - ఇద్దరూ మాత్రం తప్పక ప్యాసవుతారు తనకానమ్మకం వుంది

పరీక్ష ప్యాసైనందుకుగాను చెల్లాయికి సాకేతకు - ఏదైనా పార్టీ చేయాలి తను —కొత్తరకం ఆలోచనలు మొదలయ్యాయి రవికిరణ్‌లో

ఆ పార్టీలోనే చూ చూ చాముండి నవలలో హీరోయిన్ హీరోకు మత్తుమందు యిచ్చినట్టు తనూ సాకేతకు మత్తుకలిగే ఏదైనా పదార్థం కలిపిపెట్టాలి అప్పుడు తాను ఆమె శీలాలను సంపాదించి - అనుకున్నది సాధించెయ్యొచ్చు

భగవాన్! నువ్వు చాలా గొప్పవాడివయ్యా అసాధ్యం అనుకున్నదాన్ని



ప్రతిస్పందన

సుసాధ్యం చేస్తావు సుసాధ్యం అనుకున్నదాన్ని అసాధ్యం చేస్తావ్ నీ లీలలు చాలా గమ్మత్తుగా వుంటయ్ అనుకున్నది సాధించలేక పోతున్నానని తెగ ఆవేదన పడుతున్న నాకు భలే అవకాశం కల్పించావ్ నీకు కృతజ్ఞతలయ్యా అనుకున్నాడు రవికిరణ్ స్వగతంగా

ఆ మధ్యాహ్నం సిటీలో తనకు తెలిసిన మందుల షాపుల వాళ్ళను వాకబు చేశాడు ఒక నిమిషం లేక రెండు నిమిషాలు మాత్రమే మత్తువుండాలి తర్వాత వెంటనే ఆ మత్తు విడిపోవాలి అని చెబితే అలాంటివి మా దగ్గిర దొరకవు అన్నారు మెడికల్ షాపువాళ్ళు

లాభంలేదని బాగా తెలిసిన ఒకరిద్దరు డాక్టర్ల దగ్గిరికి వెళ్లాడు

ముక్కు సూటిగా పోయే డాక్టరు ఒకాయన 'అంత అవసరం నీకేమొచ్చింది? అని అడిగేశాడు సూటిగా

సరైన సమాధానం చెప్పలేకపోయాడు రవి కిరణ్. అయినా ఏమని చెబుతాడు?

ఇప్పుడు అడిగితే అడిగావ్ మరెప్పుడూ నన్ను అడక్కు గిట్టనివాళ్ళకు మత్తుమందులిచ్చి పిచ్చిపనులు చేయటానికి ప్రయత్నిస్తున్నావని పోలీస్ కంప్లయింట్ యిచ్చేయగలను అని బయపెట్టాడు ఆ డాక్టర్

రుడిసిపోయాడు రవికిరణ్ అలాగేనండీ - వినయం నటించి బయటపడ్డాడు అక్కణ్ణుంచి

అలా అని తన ప్రయత్నాన్ని వదులుకోలేదు మరో డాక్టర్ దగ్గిరికి వెళ్లాడు

ఆ డాక్టర్ కొంచెం డబ్బు కక్కుర్తి మనిషి


మత్తుమందు అంటే - నిమిషం రెండు నిమిషాలు పన్జేసేది నాదగ్గిరలేదు నేను యిచ్చే మందు వుపయోగిస్తే గంటవరకు స్పృహవుండదు అన్నాడాయన

మీరు అలా అంటే ఎలాసార్? మీ మీదే ఎన్నో ఆశలు పెట్టుకొచ్చాను

శరెక్లే నువ్వు నన్ను వెతుక్కొంటూ ఇంతదూరం వచ్చినప్పుడే అనుకున్నాను సరే నామీద ఆశలు పెట్టుకొని వచ్చిన నిన్ను నిరుత్సాహ పరచాలంటే నా మనసూ ఒప్పటంలేదు నువ్వు చెప్పిన ప్రకారం ఒక నిమిషం లేక రెండు నిమిషాలవరకే మత్తువుండేట్లు మందు తయారుచేసిస్తాను కాకపోతే దాన్ని తయారు చేయటానికి ఫీజు కొంచెం ఎక్కువ యివ్వుకోవాల్సి వస్తుంది ఓ పచ్చకాగితం చాలు

అలాగే యిస్తాను మీరు వెంటనే తయారుచేసి యివ్వండి అంటూ జేబులోంచి ఓ వంద కాగితంతీసి చూపాడు

కొడుకు మంచి దారిలోనే నడుస్తున్నాడన్న నమ్మకంతో ఇపుడు రవికిరణ్ అడిగినంత డబ్బు యిస్తూనే వుంది యమునాదేవి. శేషాద్రిగారు చూసీ చూడనట్లు వూరుకుంటున్నారు



కక్కుర్తి డాక్టర్ ఏవో మందులు మిశ్రమంచేసి - చూర్ణం పొట్లం కట్టియిచ్చాడు, వందరూపాయల కాగితం తీసుకొని

రవికిరణ్ సంతోషానికి అవధులేలేవు ఆ క్షణంలో

* * * * *

మర్నాడు అంతా అనుకున్న ప్రకారమే జరిగిపోయింది

ఉదయం అయిదుగంటలకే శేషాద్రిగారు సతీసమేతంగా బయలుదేరి అమ్మన్నపల్లి వెళ్లారు కారులో

ఆరుగంటలకు పేపరు వచ్చింది

పరీక్షా ఫలితాలు చూసిన సౌందర్య ఎంతో సంతృప్తి ఫీలైంది తను, తనతో పాటు సాకేత కూడా ఫస్ట్ క్లాస్ లో నే ప్యాసైంది

మరో వింత విషయం కూడా పేపర్లో కనిపించింది సౌందర్యకు

ఆవింత విషయం రవికిరణ్ కూడా ప్యాసుకావటమే! పార్ట్లు పూర్తి చేసిన వాళ్ళ ఫలితాలు కూడా ఆ పేపర్లోనే వచ్చాయి

సౌందర్యకు మనసు ఆగలేదు డాబామీద పడుకొని నిద్రపోతున్న రవికిరణ్ దగ్గిరికి పరుగున వెళ్ళింది

అన్నయ్యా! నువ్వు ప్యాసయ్యావ్ అన్నయ్యా! అంది

తను ప్యాసైన దానికంటే తన తోడబుట్టిన వాడు ప్యాసైనందుకే ఎంతో సంబరంగా వుంది సౌందర్యకు

ఏమిటి చెల్లాయ్ నువ్వు అంటున్నది! అంటూ దిగ్గున లేచాడు రవికిరణ్

తను పరీక్ష ప్యాసవుతాడన్న నమ్మకం అతడిలో ఏకోశానా లేదు అలాంటిది సౌందర్య 'నువ్వు ప్యాసయ్యావన్నయ్యా' అనిచెబుతోంది అయినా అతడికింకా నమ్మకం చిక్కలేదు

నిజమే అన్నయ్యా! నువ్వు ప్యాసయ్యావ్! అన్ని పార్ట్లూ పూర్తి చేశావ్ డిగ్రీపట్టా మాతో పాటు నువ్వూ పుచ్చుకుంటావ్! అంది

అలాగా! , ఈవేళ ఇంత మంచి శుభవార్త చెప్పావ్ చాలాథాంక్స్ చెల్లాయ్.

నేనూ, సాకేత కూడా ఫస్ట్‌క్లాసులో ప్యాసైనాం అన్నయ్యా!

ఓహ్! ఎంత మంచివార్త! కంగ్రాట్యులేషన్స్ చెల్లాయ్

సమయానికి మమ్మీ, డాడీ లేరు అన్నయ్యా వాళ్ళు వుంటే ముఖ్యంగా నువ్వు ప్యాసైనందుకు ఎంతో సంతోషించేవాళ్ళు సరేగాని అన్నయ్యా ఇంట్లో ఎవరూలేరు నువ్వు కొంచెం చూస్తుండు నేనలా సాకేత వాళ్ళ యింటికి వెళ్ళి వస్తాను

అలాగే అన్నట్లు చెల్లాయ్ నేను ప్యాసైన విషయం సాకేతకు చెప్పు అంతేకాదు ఈ శుభ సందర్భంలో మధ్యాహ్నం నేనో చిన్న పార్టీ యిస్తాను దానికి తప్పకుండా హాజరు కావాలని ఆమెకు మరీ మరీ చెప్పు

తప్పకుండా! అది ఏవో కుంటిసాకులు చెప్పి రానన్నా నేను దాని జడ పట్టుకొని ఈడ్చుకొచ్చేస్తాను

హుషారుగా చెప్పి వెళ్ళింది సౌందర్య

రొట్టెవిరిగి నేతిలో పడ్డట్టు అయింది రవికిరణ్ పని

'బగవాన్! నీ లీలలు అతి చిత్రాలయ్యా' - బగవంతుణ్ణి ప్రస్తుతిస్తూ పక్క బట్టలు సర్దుకొని డాబామెట్లు దిగాడు

* * * * * * * * * *

సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో సౌందర్య వాళ్ళ యింటికి వచ్చింది సాకేత

ఆ సమయంలో సౌందర్య, రవికిరణ్ ఇద్దరూ హాలులో కూర్చుని కులాసా కబుర్లు చెప్పుకుంటున్నారు

కంగ్రాట్యు లేషన్స్, రవికిరణ్ గారూ! మీరు ప్యాసైనందుకు సౌందర్యలానే నేనూ సంతోషిస్తున్నాను అంది లోపల అడుగు పెట్టగానే- సాకేత

ఫస్ట్ క్లాస్‌లో ప్యాసైనందుకు నేనూ మా చెల్లాయిన, మిమ్మల్ని అభినందిస్తున్నానండీ అన్నాడు రవికిరణ్, ప్రతిగా

థాంక్స్!' అంటూ వచ్చి సౌందర్య ప్రక్కనే కూర్చుంది సాకేత

మవొక్కదానివే వచ్చావ్? చంద్రికను కూడా తీసుకు రాక పోయావా? అంది సౌందర్య

దాని స్నేహాలు వేరు నాతో కలవదు అది ఇపుడు అదివరకటి స్నేహాలు కూడా మానేసి 'బావ బావ' అంటూ అనిరుద్ధ్ వాళ్ళ యింటికి వెళ్ళి కూర్చోంటోందిగా?"

నేనూ కనిపెట్టాను మీ చెల్లిలికి అనిరుద్ధ్‌గారంటే తగని అభిమానం

అదే కూడదనీ చెబితే వినిపించుకోవటం లేదు చంద్రి.

ఏం మీ బావ నమ్మదగ్గ వ్యక్తి కాదా?

అలా అని నేను అనటం లేదు తెలిసీ తెలియని వయసు చంద్రిది

'నీకంటే చంద్రికే చాలా తెలివి కలది. ఆమె విషయంలో నువ్వు కుశంకలు పెట్టుకోకు

'మా అమ్మ నాన్నే అనుకున్నాను. చివరికి నువ్వూ అలాగే తయారయ్యావ్'

–వాళ్ళిద్దరి మాటలు రవికిరణ్‌కు బోధపడలేదు

మీరిద్దరూ మాట్లాడు కొంటూండండి అని లోపలికెళ్ళి అంతకు మొదు తను బజారుకు వెళ్ళి తెచ్చిన స్వీట్స్ మూడు పేట్లలో పెట్టుకొని తీసుకు వచ్చాడు

ముగ్గురూ స్వీట్లు తిన్నారు

షర్బత్ కలిపి తెస్తాను అని లేచాడు రవికిరణ్

నీకెందు కన్నయ్యా శ్రమ? నేనున్నానుగా? అంటూ సౌందర్య లేవ బోయింది

ప్లాన్ అప్‌సెట్ అయి పోతుందేమోనని ఖంగారు పడ్డాడు రవికిరణ్

'నో నో చెల్లాయ్! పార్టీ యిస్తున్నది నేను. కాబట్టి నా స్వహస్తాలతో నే షర్బత్ కలిపి తెస్తాను' అంటూ సౌందర్యను కూర్చోబెట్టి తనే లోపలికి వెళ్ళాడు

షర్బత్ తయారు చేసి మూడు గ్లాసుల్లో పోశాడు. జేబులో వున్న మత్తుమందు పొట్లాన్ని తీసి రెండు గ్లాసుల్లో సమానంగా వేసి చెంచాతో బాగా కలిపాడు తారుమారు కాకుండా వుండేందుకు ముందు ఆ రెండు గ్లాసులు తీసుకు వెళ్ళి సౌందర్య సాకేతలకు యిచ్చాడు. తర్వాత లోపలికి వెళ్ళి తన గ్లాసూ తెచ్చుకున్నాడు

ముగ్గురూ కలిసి షర్బత్ త్రాగారు

అంతా అనుకున్న ప్రకారమే జరిగింది

షర్బత్ త్రాగిన కొద్ది సేపటికే ఏమిటో మగత వచ్చినట్లు కళ్ళు మూసుకున్నారు సౌందర్య, సాకేత

ఇదే అదుననుకొని సాకేత జడలోంచి మూడు తల వెంట్రుకలు లాగి గబగబా గదిలోకి వెళ్ళి వాట్ని తన బ్యాగ్‌లో భద్రపరిచి వచ్చాడు

సాకేత పని అయిపోయినట్టే 'బ్రబక్' విద్య ప్రయోగానికి ఇక అవరోధాలే లేవు

రవికిరణ్ సంతోషానికి అవధులేలేవు

రెండు నిమిషాల తర్వాత కళ్ళు తెరిచారు సౌందర్య, సాకేత

ఏమిటి అన్నయ్యా ఇలా మగత వచ్చింది?' అడిగింది సౌందర్య

ఏమో చెల్లాయ్, నాకూ అలాగే అనిపించింది ఇందాక స్వీట్సు తెచ్చాను చూడు, బహుశా వాటిల్లో ఏమైనా కల్తీ వుందేమో?" అన్నాడు రవికిరణ్ ఏమీ ఎరుగని అమాయకుడిలా

అంతేగామాలు అనుకున్నారు సౌందర్య, సాకేత

ఆ మాట ఈ మాట మాట్లాడుకుంటూ మరికొంత సేపు అలాగే కూర్చుండి పోయారు

ఈ లోగా సాకేత 'వికారంగా వాంతి వచ్చేట్టుంది బాత్ రూమ్‌లోకి వెళ్ళి వస్తాను అని లేచింది

నాకూ అలాగే వాంతి ఇక్కడే అయ్యేట్టుంది' అంటూ సాకేత కంటే ముందే బాత్‌రూమ్ వైపు పరుగు తీసింది సౌందర్య

ఇద్దరూ వాంతులు చేసుకున్న తర్వాత వికారం తగ్గినట్లు అనిపించి తిరిగి వచ్చారు

నువ్వేం ఫీలవకు అన్నయ్యా ఇందులో నీతప్పేం లేదు స్వీట్సు కొట్టు వాడు చేసిన తప్పు, కల్తీ చేసే వెధవల్ని ఉరితియ్యాలి అసలు" అంది సౌందర్య చిన్న బుచ్చుకున్నట్లు ముఖం పెట్టి కనిపించిన రవికిరణ్‌తో.

మనిద్దరికే వాంతులయ్యాయి ఆ స్వీట్లు మీ అన్నయ్యా తిన్నాడుగా? మరి, "ఏమిటో సందేహం వ్యక్తం చేసింది సాకేత

'నాకూ వికారంగానే వుందండీ బాబూ బాత్ రూమ్‌కు వెళ్ళి నా వంతు నేనూ తీర్చుకు వస్తాను' అంటూ వాంతి రాబోతున్నట్లు ముఖం పెట్టి తనూ బాత్‌రూమ్‌కు వెళ్ళాడు రవికిరణ్

వాళ్ళిద్దరి వాంతులకూ కారణం మత్తుమందు పొడరే అని అతడికి తెలుసు కానీ, సౌందర్య వాళ్ళు స్వీట్సే అందుకు కారణమన్న నమ్మకంలో పడిపోయారు స్వీట్సు తనూ తిన్నాడు కాబట్టి వాంతి కాకపోతే వాళ్ళు అనుమానపడే అవకాశం వుందని అలా యాక్షన్ చేశాడు

బాత్‌రూమ్‌కు వెళ్ళి అతడు చేసిన పని – సిగరెట్ వెలిగించటం

సిగరెట్ పూర్తైంతర్వాత ఇవతలికి వచ్చాడు


స్వీట్ షాపు వాడి మీద హెల్త్ డిపార్టుమెంట్ వాళ్ళకు రిపోర్టు యిస్తే పోతుందేమో? అంటూ వచ్చితనూ అక్కడే కూర్చున్నాడు రవికిరణ్

ఆపని మనం చెయ్యక పోయినా ఎవరో ఒకరు చేసే వుంటారులే అన్నయ్యా

మమ్మీ, డాడీ వస్తారు నువ్వు యింట్లోనేవుండు అంది సౌందర్య

* * * * * * * * * *

'బ్రబక్ భద్రకాళి' నవలలో పేర్కొన్నట్లు ప్రయోగానికి అవసరమైన



సరంజామా అంతా సిద్ధమైంది

అమావాశ్య తర్వాత మూడవరోజు, పకడ్బందీగా ప్రక్రియ జరిపించాలి

ప్రయోగించిన మూడు అరుగంటల వ్యవధిలో తనను ఘోరంగా అవమాన పరిచిన సాకేత ప్రతిఫలం అనుభవిస్తుంది మతి చెదరి 'రవికిరణ్ ఎక్కడున్నాడు?' అని వెతుక్కుంటూ తన దగ్గరికి వస్తుంది అప్పుడు దాన్ని ఒక ఆట ఆడించి కసి తీర్చుకోవాలి

ప్రతీకార వాంఛకోసం పరుగులు పెడుతోంది రవికిరణ్ అమాయక హృదయం

శేషాద్రిగారు, యమునాదేవి సాయంత్రం అరుగంటల కల్లా వూరునుంచీ వచ్చేశారు

పరీక్ష ప్యాసైనందుకు సౌందర్య కంటే రవికిరణ్‌నే ఎక్కువగా అభినందించారు వాళ్ళు

తను, సాకేత స్వీట్లు తిని వాంతి చేసుకున్న వైనం కూడా తల్లిదండ్రులకు చెప్పింది సౌందర్య.

'అలాగా, బేబీ!, మరి డాక్టర్ దగ్గరికి వెళ్ళక పోయారా?' అన్నాడు శేషాద్రిగారు యమునాదేవి కూడా కొంత ఆందోళన వ్యక్తం చేసింది

వాంతి తర్వాత వికారం తగ్గి పోయిందిలే డాడీ చెప్పింది సౌందర్య

"మరెప్పుడూ బయట షాపుల్లో స్వీట్లు కొనకండి బేబీ' అంది యమునాదేవి

ప్రతిస్పందన

అంతటితో ఆ ప్రస్తావన ముగిసి పోయింది

బోజనాలయ్యాక పరికరాలున్న ఎయిర్ బ్యాగ్‌ను జాగ్రత్తగా డాబా మీదికి చేర్చాడు రవికిరణ్   తర్వాత పక్కబట్టలతో పాటు కట్టుగుడ్డలు కూడా తెచ్చుకొని ఎవరికీ అనుమానం కలుగకుండా పడుకుండి పోయాడు

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో డ్రస్ వేసుకొని ఎయిర్ బ్యాగ్ భుజానికి తగిలించుకొని ఇంటి నుండి బయలుదేరాడు రవికిరణ్

చూసిన వాళ్ళకు అతడు ఎక్కడికో వూరు ప్రయాణమై వెళ్తున్నట్లు వుంది

మెయిన్ రోడ్డు మీదికి వచ్చి కొంత దూరం నడిచాక సెంటర్ వచ్చింది

ఓ హోటల్లో జొరబడి టీ త్రాగి బయటికి వచ్చి సిగరెట్ పెట్టే అగ్గిపెట్టే కొన్నాడు

తర్వాత తాపీగా సిగరెట్ అంటించి ఓ రిక్షా వాలాని పిలిచి వెంకు మాంబానగర్ రైల్వే గేటు దగ్గిర దింపాలి వస్తావా? అని అడిగాడు

వెంకుమాంబానగరా ఊరిబయటకా? నేను రాను బాబూ అన్నాడు వాడు

మరో రిక్షావాణ్ని వాకబు చేశాడు

అయిదు రూపాయలవుతుంది బాబూ అన్నాడు వాడు

సరే పోనీ రిక్షా ఎక్కి కూర్చున్నాడు రవికిరణ్

వెంకుమాంబా నగర్ ఇవతలివరకే నగరం విస్తరించింది ఆ తర్వాత ఒక్క యిల్లు కూడా లేదు

రైల్వే గేటు దగ్గిర రిక్షా ఆపి పేటంతా దాటి వచ్చాం ఇంతకూ మీరు ఎక్కడికి వెళ్ళాలి? అడిగాడు రిక్షా వాలా అతనికి అనుమానం వచ్చింది

మా ఫ్రెండు ఇల్లు దగ్గిరిలో నే వుంది నేను వాకబు చేసుకొని వెళ్తాను నువ్వెళ్ళిపో అంటూ కిరాయి డబ్బులిచ్చేశాడు

కుక్కలు అవీ వుంటయ్ జాగ్రత్త బాబూ నేను బేగి వెళ్ళాలి లేక పోతే సినిమా కిరాయిల పోతయ్ అంటూ రిక్షావాడు వెనక్కు వెళ్ళి పోయాడు వేగంగా

రై. శేటు దాటి వచ్చాడు

ఎరబో సుకున్న దయ్యాల్లా చెట్లు చేమలు కీచురాళ్ళ రణగొణధ్వని కటికచీకటి

బ్యాగ్‌లోంచీ టార్చి లైటు తీశాడు

రేడియమ్ డయల్ వాచీ టైమ్ పన్నెండు చూపుతోంది

కొంత దూరం నడిచాక రోడ్డు దిగాడు చిన్న చిన్న కొండలు గుట్టలు

కొ.. నేల చదునుగా వుండే ప్రదేశం దాకా వెళ్ళాడు

ఒక మంచి చోటు చూసుకొని అక్కడ ఆపరేషన్ ప్రారంభించాలని అనుకున్నాడు

చిన్న గునపంతో మూడు అడుగులు గొయ్యి తవ్వాలంటే కొంచెం టైమ్ తీసుకుంటుంది

అంతా టైమ్ ప్రకారం చెయ్యాలి కాబట్టి ముందు గొయ్యి త్రవ్వి వుంచుకుంటే మంచిదనిపించింది

భుజం మీది బ్యాగ్‌ను క్రింద పెట్టి టార్చిలైట్‌ను ఆన్‌లో పెట్టి దాని వెలుగులో గునపంతో త్రవ్వటం మొదలు పెట్టాడు

త్రవ్వుతుంటే చేతులు మంట లెత్తి పోతున్నయ్ త్రవ్విన మట్టిని తనే తీస్తూ తనే గొయ్యి త్రవ్వాలంటే చాలా కష్టంగా వుంది

అయినా అనుకున్నది సాధించాలన్న తపన – సాధించ బోతున్నానన్న ఆనందం అతడికి కొత్త వుత్సాహాన్ని కలిగిస్తోంది

మధ్య మధ్య విశ్రాంతి తీసుకొంటూ సిగరెట్లు త్రాగుతూ గంటన్నర వ్యవధిలో మూడు అడుగుల గొయ్యి త్రవ్వాడు

కరెక్ట్‌గా మూడు కొట్టే సరికి తను ప్రక్రియ ప్రారంభించి నిమిషాల మీద పూర్తి చేయాలి

బబ్రక్ భద్రకాళి నవలలో హీరో అచ్చం అలాగే చేశాడు మరి

మరొకసారి టైమ్ చూసుకున్నాడు దగ్గిర దగ్గిర రెండు కావస్తోంది

మరోగంట ఎక్కడ నిద్ర వస్తుందో నని సిగరెట్ మీద సిగరెట్ వెలిగిస్తూ కాలక్షేపం చేయసాగాడు

మూడు గంటలకు మరో అయిదు నిమిషాలు వుందనగా బ్యాగ్‌లోంచీ తాటాకు బొమ్మ పేరు వ్రాసిన కాగితం కేశదళం దారం అన్నీ బయటకి తీశాడు

తాటాకు బొమ్మకు పూలగుడ్డ కట్టాడు తర్వాత పేరున్న కాగితంలో కేశదళం పెట్టి – ఆ కాగితాన్ని మడిచి దారంతో ఆ బొమ్మకు చుట్టాడు

కరెక్టుగా మూడు అవటంతోటే ఆ బొమ్మను గోతిలో పెట్టి మట్టితో దాన్ని పూడ్చేశాడు

మరో ముప్పయ్ ఆరుగంటలు గడిస్తే – అంతా బబ్రక్ భద్రకాళి నవలలో హీరో చేసినట్లే చేశాడు కాబట్టి అందులో హీరోయిన్‌కుపట్టిన గతే ఇక సాకేతకు పడుతుంది

ఎచ్చెక్కినట్లు మారి పోతుంది రవికిరణ్ రవికిరణ్ అని తన వెంట పడుతుంది సిగ్గులేక నా వెంట పడతా ఎందుకు? అంటూ నలుగురిలో దాన్ని ఘోరంగా అవమానించవచ్చు అప్పుడు తన మనసు శాంతిస్తుంది

–రవికిరణ్ అలా ఆలోచిస్తుండగానే – ఎవరో ఆడది వెర్రిగా నవ్వుకొంటూ వస్తున్నట్లు అనిపించింది చచ్చినోడా ఇక్కడేంటిరా చేస్తున్నావ్? బంగారం తవ్వుకుంటున్నావా? అన్న మాటలు మళ్ళీ నవ్వులు

దాంతో భయభ్రాంతుడై పోయాడు రవికిరణ్ భద్రకాళి దేవత తెల్లవారు ఝామున నిర్జన ప్రదేశాల్లో సంచారం చేస్తుంటుందని బబ్రక్ భద్రకాళి నవలలో రచయిత పేర్కొన్నాడు ఒకవేళ ఈమె భద్రకాళేనేమో?

నా ఆస్తంతా దో చేస్తున్నావా చచ్చినోడా అన్న మాటలు ఆ వెంట ఓ రాయి– ఆ రాయి వచ్చి రవికిరణ్ డొక్కలో తగిలింది

అమ్మో! – దెబ్బతగిలిన బాధతో సామానులు అక్కడే వదిలి పరుగు మొదలు పెట్టాడు రవికిరణ్ చెప్పులు కూడా పోయాయి అన్నిటితో పాటు


ఆగరా వెధవా నిన్ను చంపేస్తాను – ఆ స్త్రీ ఆకారం కూడా అతడి వెనక పడి రాళ్ళు విసరటం మొదలు పెట్టింది

రైలు గేటు దగ్గిరికి వచ్చి టక్కున ఆగి పోయాడు తన వెంట పడిన స్త్రీ జాడ కనపడలేదు చూస్తే గేటవతల మాత్రం – ఇద్దరు పోలీసులు సైకిళ్ళకు ఆనుకొని నిలబడి కబుర్లు చెప్పుకుంటున్నారు పెట్రోలింగ్‌కు వచ్చినట్లున్నారు

అటు వెళ్తే తనని నిలవేస్తారు ఏ వూరు ఎక్కడి నుంచీ వస్తున్నావ్ ఈవేళప్పుడు? అంటూ అనేక రకాలుగా ప్రశ్నలు వేస్తారు దొరక్క దొరక్క దొరికిన కేసని స్టేషన్‌కు తీసుకు వెళ్తారు


తను పోలీస్ స్టేషన్‌లో చిక్కుకున్నాడని తెలిస్తే తల్లితండ్రి – అందరూ బాధపడతారు ఆవేళప్పుడు అటు వైపు ఎందుకు వెళ్ళావ్? అంటూ నిలదీస్తారు

తనిప్పుడు పోలీసుల కంట పడితే అనేకమైన చిక్కులు ఎదురవుతయ్



ధర్మపథం

సూర్యారాధన



సర్వవ్యాపి, సర్వాత్మకుడు ఆత్మరూపుడు అగు భగవంతుడు ఎవ్వరికీ కానరాడు అందువల్ల శివ, కేశవాది రూపాల మూర్తులలో భగవంతుని దర్శిస్తారు ఆ దేవతా మూర్తుల విగ్రహాలనే దేవాలయాలలో ప్రతిష్ఠించి ఆరాదిస్తారు కాని సూర్య దేవుడు మాత్రం ప్రత్యక్ష దైవమని అందరూ బావిస్తారు ఆ తేజస్వంతుణ్ణి మనం పూజించినా పూజించకున్నా ఆయన సర్వలోకాలనూ రక్షిస్తూనే ఉంటాడు అతడు గ్రహరాజు ఇతర గ్రహాలన్నీ ఆయనను అనుసరించే సంచరిస్తూ ఉంటాయి సర్వ దేవతా స్వరూపుడు విష్ణు దేవుడు సూర్య మండల మద్యలో నే ఉంటాడు కాబట్టి అతనిని చూస్తే దేవుణ్ణి చూచినట్లే!

ఆరోగ్యం బాస్కరాదిచ్చేత్ అని ఆర్యోక్తి ఆరోగ్యానికి అతని అనుగ్రహమే కావాలి రోగం వస్తే చలికాలంలో కంటే వేసవిలో నే వేగం నయమౌ తుంది జబ్బు రాత్రి విజృంబించినట్లు పగలు విజృంబించదు సూర్యకిరణ ప్రసారం వల్లనే చీకటి నశిస్తుంది వెలుగు వస్తుంది అగ్ని దేవుడు ఉపసంహరించుకుంటే - సూర్య కిరణాల మూలంగానే వంటలు జరిపినట్లు మన పురాణాలు చెప్తున్నవి ఆ పురాణాలు అసత్యాలు కావని నేటి శాస్త్ర వేత్తలు పరిశోదనల వల్ల నిరూపిస్తున్నారు

మంత్రాలలో గాయత్రి ని మించినది లేదని నగాయత్ర్యా పరోమంత్రః అనే సూక్తి తెలుపుతున్నది జపం చేసేవారిని రక్షించే మంత్రం కావడం వల్ల దాని కా పేరు వచ్చింది ఆ మంత్రం సూర్య దేవతాకమైనదని అందరికీ తెలుసు

సంస్కృత మహాకవి మయూరుడు సూర్య దేవుణ్ణి స్తుతిస్తూ శతకం చెప్పి తన కుష్ఠ రోగాన్ని పోగొట్టు కొన్నాడు శ్రీరాముడు సూర్య స్తుతి రూపమైన ఆదిత్య హృదయాన్ని ముమ్మారు జపించి రావణాసురుణ్ణి సులబంగా జయింప గలిగాడని తెలుస్తున్నది సూర్య నమస్కారాలు చేసిన వారు ఆరోగ్య వంతులగుటయే కాకుండా ఇతరుల కొరకు ఆ నమస్కారాలు చేసి వారి ఆరోగ్యాదులకు కారణ మవుతూ ఉన్నారు హృదయ పూర్వకంగా సూర్య స్తవం చేసి అందత్వాన్ని పోగొట్టు కొన్న వారూ ఉన్నారు

ఉదయమే లేచి స్నానం చేసి పరిశుద్ధులై సూర్య దేవుని దర్శించి నిర్మల హృదయంతో ఆ ప్రత్యక్ష దైవాన్ని ద్యానించడం మిక్కిలి శ్రేయోదాయకమైనది

—బులుసు వేంకట రమణయ్య

కాబట్టి తను తప్పించుకోవాలి

గప్‌చిప్‌గా గేటు ప్రక్కగా- రైలు పట్టాల వెంట నడవటం మొదలు పెట్టాడు అలావెళ్తే రైల్వే స్టేషన్ వస్తుంది

గేటు అవతలవున్న పోలీసులు రవికిరణ్‌ను చూడనే చూశారు విజిల్ కొట్టి అతణ్ణి పట్టుకోవటానికి పరుగు పరుగున వచ్చారువాళ్ళు వాళ్ళను చూసి రవికిరణ్ పరగు తీయటం మొదలుపెట్టాడు

అసలే కాళ్ళకు చెప్పులు లేవు కంకర రాళ్ళు గుచ్చుకుంటున్నాయి మరో ప్రక్క దారి కనిపించకుండా చీకటి

అలాపరుగెత్తుతూండగానే కాలిలో ఏదో ఇనుపముక్క దిగబడింది అమ్మా అంటూ బాదగా కూలబడి పోయాడు అరికాలులో దిగబడిన ఇనుప ముక్కను లాగి అవతలకు పారేసి వెనక్కు చూశాడు

పోలీసులు రావటం లేదు అయినా సైకిళ్ళను వదిలిపెట్టి ఇంతదూరం ఎలా వస్తారు? కాక పోతే రోడ్డు వెంట అటు తిరిగి వచ్చి తనని పట్టుకోవటానికి ప్రయత్నిస్తారేమో? కానీ తను వాళ్ళకు దొరక్కూడదు ఏ వుపాయం చేసైనాసరే తప్పించుకోవాలి

కాలినుంచి నెత్తురు కారుతున్నట్లు అనిపించి జేబులోంచి దస్తీ తీసి కట్టుకున్నాడు

నిదానంగా నడవటం మొదలు పెట్టాడు తిరిగి రైల్వే స్టేషన్‌కు ఇవతల మరో రైలుగేటు వుంది

అటుగా ఓ రిక్షా వస్తూ కనిపిస్తే ఆపి పోనీయ్ అని ఎక్కాడు

కాలుకు కట్టుగా నెత్తురుతో తడిసిన దస్తీని మద్యలోనే పారేశాడు తీసి వీదిలైట్ల వెలుతురులో చూసుకున్నాడు కాలినుంచీ ఇంకా నెత్తురు వస్తోందా? అని అలాంటిది ఏమీలేదు

కాకపోతే కాస్తంత బాదగ వుంది కాలు చేతులు కూడ వొప్పులెక్క లాగటే మంటపెడుతున్నాయి

తమ వది మొగదల రిక్షా ఆపు చేయించి వాడికి రూపాయి యిచ్చి - అక్కణ్ణుంచి నడుచుకుంటూ ఇంటికి వచ్చాడు

టైమ్ చూసుకుంటే నాలుగు గంటల నలభై నిమిషాలు అయింది

ఏమీ ఎరుగనట్లు వెళ్ళి డాబామీద పడుకున్నాడు

వూరు బయట తనని రాయితో కొట్టింది ఎవరు? చర్చిగాలి దేవతా? ఏమో అయినా కాపమ్మ ఆ అమాయకపు ఆలోచన నుంచి బయట పడలేదు అతడు

వెంకమాంబా నగర్‌లో ఓ పిచ్చిది వుందనీ దానికి కోపం వస్తే రాళ్ళు పెట్టి జనాన్ని కొడుతూంటుందని- పాపం రవికిరణ్‌కు తెలియదు కానీ ఆ పిచ్చిదాన్ని గురించి వెంకమాంబానగర్‌లోని పెద్దలతో పాటు పిల్లలకు కూడా తెలుసు

అసలే అలసట చెందివున్న రవికిరణ్‌కు పడుకోగానే నిద్ర పట్టేసింది

(ఇంకావుంది)

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

సరైన మార్గం చూపాలి

చిన్నారి పాపలు..... బంగారు పాపలు.... ముద్దులు మూట కట్టే పాపలు.... నేటి బాలలే రేపటి పౌరులు. ఇలాంటి బాలలు సక్రమమైన మార్గంలో నడిచేందుకు బంగారు బాట వేసే వారు పెద్దలు, పరిస్థితులు, స్వతహాగా వంశపారంపర్యంగా వచ్చే లక్షణాలు అని కూడా చెప్పవచ్చు. నేటి కాలంలో పిల్లలపై అత్యాచారాలు జరగటం, వెట్టిచాకిరి, ప్రమాదకరమైన పనులు చేయించటం సర్వసామాన్య విషయంగా అయిపోయింది. చక్కగా చదువు, విజ్ఞానం ఆర్జించవలసిన వయస్సులో ఇలాంటి పనులకు వినియోగింప బడుతున్నారు. ముఖ్యంగా ఇలాంటి పనులు చేసేవాళ్ళు బీదకుటుంబం నుంచి వచ్చే వాళ్ళే అధికం. చదువుకు పంపిస్తే నాలుగు డబ్బులు ఖర్చు .... అదే పనికి పంపిస్తే కనీసం వాళ్ళ పొట్టైనా పోషించుకుంటారు అనే ధోరణిలో ఉంటారు వాళ్ళు. పూలబాటలో నడవ వలసిన వారి జీవితాన్ని ముళ్ళదారిలో నడిపించే అధికారం వారికి ఎవరు ఇచ్చారు? అనే ప్రశ్న వేసుకుంటే ముఖ్యంగా చెప్పవలసిన విషయాలు – 1. బీదరికం 2. అధిక సంతానం. అజ్ఞానం, నిరక్షరాస్యత, ఆలోచనలేమి ఆపరేషన్ అంటే భయం. నారు పోసినవాడు నీరు పోయడా అన్న నమ్మకాలతో పిల్లలను కంటూపోవటమే చేస్తున్నారు. కాని వారి ఆలోచనకు ఎంత ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుందో ఆలోచించే జ్ఞానం లేదు వాళ్ళకు. కాబట్టి చదువుకంటే పోషించుకోవటమే ముఖ్యం అని భావించి పిల్లలను పనుల్లోకి పంపించేస్తున్నారు. వారిని ఎందుకూ కొరగాని వారుగా తయారు చేస్తున్నారు. దీనికి ముఖ్యమైన పరిష్కారం – కుటుంబ నియంత్రణ గూర్చి ప్రచారం చేయటం. అధిక సంతానం వల్ల కలిగే నష్టాలు, ఇద్దరు పిల్లలు మాత్రమే ఉంటే కలిగే ఆనందం వారికి అర్థమయ్యే భాషలో చెప్పాలి. అంతేకాకుండా పెద్దలకు పనులు కల్పించాలి. పిల్లలకు ఉచితంగా విద్యనేర్పే పథకం ప్రభుత్వం ఆలోచించాలి.

ఇకపోతే బీదరికం వల్ల, తల్లిదండ్రుల అనాదరణ వల్ల నేరాలకు పాల్పడే పిల్లలు ఎంతమందో ఈ లోకంలో. కేవలం ఆకలి తీరే మార్గంగా తోస్తుంది గాని నేరం చేసి డబ్బు కూడబెట్టాలన్న ఆలోచన కాదు వాళ్ళది. సామాన్యంగా ఈ నేరాలు చేసే పిల్లల్లో మానసిక పరిణతి ఉండదు. అనాలోచితంగా, తాము చేస్తున్న పని తప్పు అని తెలియక ఒకవేళ తెలిసినా పనులు దొరకక, పొట్టనిండే మార్గం కనిపించక ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారు. కాబట్టి ఇటువంటి వారి విషయంలో మానవతాదృక్పథంతో ఆలోచించి వారిని సంస్కరించి, మీరు చేస్తున్నది తప్పు, మీరు నడవ వలసిన మార్గం ఇది కాదు అని తెలియజేసి వారిని సరియైన మార్గంలోకి తీసుకొనివచ్చి, సమాజానికి ఉపద్రవాలుగా కాకుండా ప్రయోజనకరమైన పౌరులుగా రూపొందించటం ఎంతైనా అవసరం. ఈ మధ్య పార్లమెంటు జ్యువనైల్ జస్టిస్ (బాలలకు న్యాయం) చట్టాన్ని ఆమోదించింది. ఇది అభ్యుదయకరమైన చట్టం. ఆమోదంతోనే సరికాదు. ఈ చట్టాన్ని ఆచరణ యోగ్యంగా గట్టి చర్యలు తీసుకున్నప్పుడే ఫలిత ముంటుంది.

చరిత్ర యుగారంభం నుంచి ప్రతి మనిషి గౌరవప్రదంగా జీవించటానికి, స్వేచ్ఛ అనుభవించటానికి, సుఖాన్వేషణ మార్గాలు అనుసరించటానికి నిరంతరం కృషి, పోరాటం చేస్తూనే ఉన్నాడు. ఎవరుగాని నేరాలు చేసి జైలు పాలు కావాలని గాని, అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడాలనిగాని, విజ్ఞానానికి చదువు సంధ్యలకు దూరం కావాలని గాని అనుకోరు. పరిస్థితులు అతన్ని బలహీన పరుస్తాయి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఆలోచన, మానసిక పరిణతి ఉండవు. చిన్నపిల్లలు శిల్పి చేతిలోని రాయి వంటి వాళ్ళు శిల్పి ఎలా రాయిని తన ఇష్టానుసారంగా అందమైన బంగిమలో మలుచుకుంటాడో అలాగే పిల్లల్ని పెద్దలు క్రమశిక్షణతో విజ్ఞానంతో విలసిల్లేలా జాతి గౌరవం దేశగౌరవం నిలిపే పౌరులుగా మలుచుకోవాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వం బీదరిక నిర్మూలనకు అధిక సంతాన నిరోధకానికి తోడ్పడాలి. మిత సంతానం వల్ల, విజ్ఞానం వల్ల చిన్న పిల్లలు సువాసన వెదజల్లే మల్లెపూలలా వెలుగొంది, దేశ ప్రతిష్ఠను కాపాడే పౌరులుగా నిలుస్తారు.

–బక్కా చంద్రకళ, జడ్చెర్ల

★ ★ ★

అందరూ కారకులే!

నేటి బాలలే రేపటి నవభారత నిర్మాతలు. చిన్ని హృదయాలు అప్పుడప్పుడే విచ్చుకుంటున్న తెల్లని మల్లె మొగ్గల్లా, మృదువుగా లలితంగా ఉంటాయి. కానీ చాల మంది ప్రపంచమంటే తెలియని వయస్సులో నున్న పిల్లలచేత వెట్టి చాకిరీ చేయించుకోవటం, కర్మాగారాల్లో, హోటళ్ళలో రోజుకు 12 గం. మించి పని చేయించుకోవటం, మెకానిక్ షాపుల్లోను, ఇంకా అనేకానేక వృత్తులలో అధమమైన పనులు చేయించి వారి భవిష్యత్తునంతా చీకటితో నింపేస్తున్నారు. వెల్డింగ్ షాపులో పనిని చేస్తూ కళ్ళు పోతే షాపుయజమాని బాధ్యత వహించడు. సైకిల్‌మోటార్ ఇంజన్ ఎక్కిస్తూంటే అది జారిపడి కాలి ఎముక విరిగి వికలాంగుడైతే షాపు ఓనరు తప్పు తనది కాదని వాదిస్తాడు. కర్మాగారంలో పని చేస్తూ, దురదృష్టవశాత్తు చనిపోతే యజమాని తనకేమీ పట్టనట్టు ఊరుకుంటాడు. ఇలా ఎన్నో ఎన్నెన్నో.

దీని కంతటికీ బాధ్యులెవరు కారకులెవరు?

తల్లిదండ్రుల నిర్లక్ష్య పెంపకమా షాపు యజమానులా. సమాజమా ఎవరు?

అందరూ కారకులే. తమబిడ్డ కష్టపడి నాలుగు రాళ్ళు సంపాదించుకొస్తే మురిసిపోతారే తప్ప, దురదృష్టం ఆ బిడ్డ జీవితంపై ఒకరాయి విసిరితే దాని పరిణామం ఎలా వుంటుందో ఆలోచించరు. ఆ బిడ్డకు జన్మనిచ్చినందుకు, వారి జీవితాల్ని సక్రమమైన మార్గంలో నడిపించ జేసే కనీసపు బాధ్యతను మరచి పిల్లలను పనులకై పంపుతున్నారు. పిల్లల జీవితంపైన తమకేమైనా బాధ్యత ఉందాలేదా? అని ఏ ఒక్క తల్లిదండ్రులైనా ఒక్క సారైనా





ప్రశ్నించుకున్నారా? లయి ఎల్లలు తెచ్చే పైకాన్నే చూస్తారు తప్ప కలలో కూడ వారి భవిష్యత్తు గురించి ఆలోచించరు ఎల్లల పెంపకం కత్తిమీద సాములాంటిది అందుకే ప్రతి తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో జాగ్రత్త వహించాలి చేతులు కాలాక ఆకులు పట్టినట్టు ముందు నిర్లక్ష్యం చేసి తర్వాత బాధపడ్తారు ఎల్లల జీవితాలను చులకన చేసి ఆటలాడకండి

అసలు చిన్న పిల్లల చేత పని చేయించుకోవడమే నేరం దానికి పైగా పిల్లలు పనిచేస్తూ దెబ్బలు తగిలించుకున్నా వికలాంగులైనా యజమాని బాధ్యత వహించక పోవటం మరీ దారుణం వాళ్ళిచ్చే వేతనం డాక్టరు ఫీజు ముందు ఏపాటి ఎల్లల క్షణికమైన ఆనందాల కోసం డబ్బును ఎరగావేసి వారి చేత వెట్టి చాకిరి



చేయించుకోవటం వాళ్ళ అవసరం తీరిపోగానే వారి జీవిత నావను నడిసముద్రంలో వదిలేయటం ఇదేనా యజమాని పని అసలు యజమాని చిన్న పిల్లలను పనిలోకి తీసుకోకపోతే ఏ బాధలూ ఉండవు మానవతా దృష్టితో ప్రతి యజమాని ఇంత చిన్న వయసులో ఆ పిల్లలు తన దగ్గర పని చేయాల్సిన అవసరమేమొచ్చిందో తెలుసుకుంటే ఎంతో మంది తల్లుల గర్భశోకం తగ్గించిన వారౌతారు సమస్య కొంచెమైన పరిష్కారమౌతుంది

దీనమంతా వెట్టి చాకిరీ చేస్తున్న పిల్లల మీద సానుభూతి చూపటం జాలిపడటం ఇదేనా సమాజం బాధ్యత? ఆ చిన్న దీపాల జీవితాలకు ఎవ్వరు తమ అరచేతుల్ని అడ్డుపెట్టరు జిల్లా కలెక్టరుకుగాని వెట్టి చాకిరి నిర్మూలన సంఘానికిగాని ఫిర్యాదు చేసి ఆ పిల్లలని బానిసత్వం నుంచి విడుదల చేయించరు దీన్నిబట్టి సమాజం బాధ్యత ఉందో? లేదో? మీరే చెప్పాలి

ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకునే వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్టాన్ని ఇంకా పటిష్టంగా రూపొందిస్తేగాని ఈ సమస్య పరిష్కారంకాదు ప్రజల సహకారం కూడా ఉండాలి లేకుంటే ఏ ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం ఉండదు బాలలకు వారి వ్యక్తిత్వాన్ని రూపు దిద్దుకోనిచ్చి పైకి రానిచ్చే అవకాశం కలిగిస్తే వాళ్ళే భావి భారతానికి పునాదులౌతారు

బాలల్లో ఎంత మంది గాంధీలు దాగి ఉన్నారో! ఎంతమంది నెహ్రూలు తొంగి చూస్తున్నారో!

సర్వేజనా సుఖినో భవంతు


—అనంత్ కుమార్
నిజామాబాద్

* * *

కార్ఖానాల్లో మగ్గిపోనీయవద్దు

మన భరత ఖండంలో పసిపిల్లలను దైవస్వరూపులుగా ఇంటికి దీపకాంతుల కిరణాలుగా బాలలు మన జాతీయ అమూల్య సంపద అనుకొనే సమయంలో పరిశ్రమలలో భిక్షాటనలో అనాథ శరణాలయములల్లో చెత్తకుప్పలలో బూట్ పాలిష్ చేసి వాళ్ళుగా సర్వరులుగా కూలీలుగా పని చేస్తున్న ఎందరో చిరునవ్వు కోల్పోయిన చిన్నారులు దర్శనమిస్తున్నారు పెద్ద పెద్ద దేశాలలో ఎల్లలను దొంగిలించి ఏదో ఒక అవయవము తొలగించి అంగవికలురుగా మార్చి తమ కాముకతకు ఉపయోగించి పాశవికంగా తయారు చేస్తున్నారు హోమ్ ఈజ్ ది సెకండ్ స్కూల్ ఆఫ్ ఎ చైల్డ్ అనే నానుడిని మర్చిపోకుండ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి ప్రతి సంవత్సరం అనారోగ్యం వల్ల 50 లక్షల బాల కార్మికులు మరణించుచున్నారు 25 శాతం కుష్ఠు రోగులు ప్రతి సం 3 లక్షల మంది క్షయరోగానికి గురౌతున్నారు 40 శాతం మంది బాల కార్మికులు బూట్ పాలిషింగ్ భిక్షాటనలో రోజుకు 12 గం పని చేయుచు రు 5 సంపాదిస్తున్నారు వెల్లూరులోని బీడీ పరిశ్రమలో 29 శాతం మద్రాసులో 18 శాతం షోలాపూర్‌లో 21 44 శాతం బొంబాయిలో 7 55 శాతం మధ్య ప్రదేశ్‌లో 7 శాతం శివకాశి అగ్గిపెట్టెల పరిశ్రమలో 45 వేల మంది ఫిరోజాబాద్ లోని గాజు పరిశ్రమలో 35 వేల మంది 14 సం లోపల వయస్సు గల బాల కార్మికులు పనిచేస్తున్నారు కుటుంబ కలహాల కారణంగ కుటుంబ బాధ్యత నెత్తిన పడుట వలన తల్లిదండ్రుల అనురాగము లోపించి అనాద శరణాలయములలో పరి శ్రములలో పని చేస్తున్నారు భారత రాజ్యాంగం లోని 47వ ఆర్టికల్ ప్రకారం వెనుకబడిన 14 ప్రాంతాలలో బాధపడుచున్న బాలల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి బాలల కొరకు అవసరమైన చట్టాలు రూపొందించాలి వర్ధమాన దేశాలు ఆయుధ పోటీపై జరిపే ఖర్చును తగ్గించి బాలల సంక్షేమానికి విద్య వైద్య సౌకర్యాలు పెంపొందించాలి గిరిజన వెనుకబడిన ప్రాంతాలలో సమగ్ర బాలల అభివృద్ధి పథకాన్ని అమలు చేయాలి బాల కార్మికులు పని చేసే కాలాన్ని 3 గం కు తగ్గించడానికి కార్మిక మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకోవాలి బాల కార్మికులకు వసతి గృహాలను ఏర్పాటు చేసి మానసిక ఆనందము కలుగ జేయుటకు రిక్రియేషన్ సౌకర్యాల్ని కలిగించాలి బాల కార్మికుల సంఖ్యను తగించి తప్పని సతిలో బాల కార్మికులుగా మారిన వారి కొఅకు ఉద్యోగ భద్రత కల్పించి తగిన చట్టాలు కల్పించాలి సమగ్ర శిశు సంక్షేమ కార్యక్రమం అమలు చేయాలి బాలలందరికి నిర్బంధ ఉచిత విద్యను అమలు చేయాలి ఐక్యరాజ్యసమితి యునెస్కో వారి ఆదేశాలను ప్రభుత్వం అమలు చేయాలి దీర్ఘరోగాలైన క్షయ కుష్ఠు వ్యాధి నుండి రక్షించుటకు డాక్టరులను నియమించాలి మానవవనరుల అభివృద్ధి శాఖలో బాలల సంక్షేమానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి అడ్వర్‌టైజ్ మెంట్లలో బాలలను ఉపయోగించడంపై ప్రభుత్వం ఖచ్చితమైన నియమావళిని అమలు చేయాలి బాలల అభివృద్ధికి అత్యంత కృషి చేసిన వారిని అవార్డులు ఇచ్చి ప్రోత్సహించాలి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి బాల కార్మికుల సమస్యలను రూపుమాపటానికి చర్యలు తీసుకోవాలి నేరాల రాజుగా పేరు గాంచిన చార్లెస్ శోభరాజు చిన్న వయస్సులోనే తల్లిదండ్రుల ఆప్యాయతను కోల్పోయి ఆవిధంగా మారాడు ప్రతి బాలిక బాలుడు చార్లెస్ శోభరాజుగా మారకుండా చూడ వలసిన బాధ్యత తల్లితండ్రుల పై ఉన్నది మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెత అనుసరించి బాలలకు చిన్నప్పుడే మంచి అలవాట్లను నేర్పి చెడు సావాసాల నుంచి కాపాడాలి

—ఎస్ సునీత అనంతపురం! □



హైదరాబాద్ నోట్‌బుక్

శ్రీమద్రామాయణ హితోపదేశం

రామాయణం వాస్తవం కాదని అది కేవలం ఆహారోత్పత్తి ఆహార సేకరణ వర్గాల పరస్పర ఘర్షణ అని దాని ప్రభావం నుంచి మన జాతి విముక్తమయితే గాని ప్రగతి ఉండదని కొందరు ఎంత ప్రచారం చేసినా రామాయణం మనను విడువదు దాదాపు ప్రతి ఏటా రామాయణంపై ఏవో గ్రంథాలు వెలువడుతూనే వుండడం దీనికి తార్కాణ మార్చి 6వ తేదీన సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త రచయిత నటుడు ప్రయోక్త శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ రచించిన శ్రీమద్రామాయణ హితోపదేశం అనే గ్రంథాన్ని ఫిలిమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఐ వి సుబ్బారావు ఆవిష్కరించారు సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్య శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ బహుముఖ ప్రతిభను ప్రస్తుతించారు ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత శాఖాచార్యులు డాక్టర్ పుల్లెల శ్రీరామచంద్రుడు డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ శ్రీ కాశీనాథుని సాంబశివరావు శ్రీ ఆకెళ్ల సూర్య నారాయణమూర్తి శ్రీమద్రామాయణ హితోపదేశంను సమీక్షిస్తూ సామాన్య మానవులకు రామాయణ హితోపదేశం ఎంత ప్రయోజనకరమో నేటి యువకుల తరంలో పుట్టే ప్రశ్నలకు ఈ గ్రంథం ఎంతటి చక్కని సమాధానమిస్తుందో వివరించారు

గత రెండు దశాబ్దాలుగా వుంటూన్న శ్రీ గుమ్మలూరు శాస్త్రి (శ్రీ సత్యనారాయణ జ్యేష్ఠ పుత్రులు) అమెరికాలో తెలుగు సాహిత్య సంస్కృతులకు జరుగుతున్న సేవను వివరించి తమ తండ్రి శ్రీమద్రామాయణ హితోపదేశం రచనకు అమెరికాలో నాంది జరిగిందన్నారు ఎండోమెంట్ మాజీ కమిషనర్ శ్రీ జి నారాయణశెట్టి రచయితను ఈ ఆవిష్కరణ సభను ఏర్పాటుచేసిన శ్రీ శృంగేరి శంకర సేవా సమితి విజ్ఞాన దీపికల పక్షాన నూతన వస్త్ర ఫల పుష్ప తాంబూలాలతో సన్మానించారు రచయిత శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ కృతజ్ఞత తెలుపుతూ సభాధ్యక్షులు డాక్టర్ నండూరి రామ కృష్ణమాచార్యులకు చిత్రకారుడు శ్రీ చంద్రకు జ్ఞాపికలు అందజేసి తమ గ్రంథం అందరికీ అందుబాటులో వుండడం రామతత్వం అరం కావడం తమ ధ్యేయమని అన్నారు కొన్ని నెలలకు పూర్వం శ్రీ శంకర మఠంలో శ్రీ గుమ్మలూరు వారి రామాయణ ప్రసంగాలు విన్న కారణంగా ఈ గ్రంథం ప్రతులు అక్కడికక్కడే చాల అమ్ముడు పోవడం విశేషం ప్రారంభంలో శ్రీ శృంగేరి శంకర సమితి పక్షాన శ్రీ తల్లాప్రగడ భద్రిరాజు స్వాగతం చెప్పగా చివరన విజ్ఞాన దీపిక పక్షాన శ్రీ అయ్యదేవర పురుషోత్తమ రావు వందన సమర్పణ చేశారు

కవి దర్శనం ఆవిష్కరణ

ఆచార్య తిరుమల రచించిన వ్యాస సంపుటి కవి దర్శనం సాధనసాహితీ సమితి ఆధ్వర్యంలో నగర కేంద్ర గ్రంథాలయంలో మార్చి 10వ తేదీన ఆవిష్కరింపబడింది ఈ సంపుటిలోని 14 వ్యాసాలను వక్తలు ప్రశంసించారు మొదటి వ్యాసం నిత్యసత్య వచనుడు నన్నయ్య అనే వ్యాసం పరిశోధనాత్మకంగా సాగి బహుధా ప్రశంసలను అందుకొంది దీనిలో దుష్యంతుడు నిర్దోషి అని ఆచార్య తిరుమల తీరు సహేతుకమని వక్తలు అన్నారు పుస్తకాన్ని ఆవిష్కరించిన సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ స నారాయణరెడ్డి తమ ప్రసంగంలో దర్శనం వర్ణనం కవికి ప్రధాన లక్షణాలని ఈ రెండు లక్షణాలతో బాటు పరిశోధనాత్మక విమర్శనా దృష్టి కూడ ఆచార్య తిరుమలకు ఉన్నాయన్నారు కవి దర్శనం వంటి ఉత్తమ విమర్శనాత్మక విశ్లేషణాత్మక గ్రంథం ఆచార్య తిరుమల మనకందించారని సభాధ్యక్షులు శ్రీ ఉండేల మాలకొండారెడ్డి అన్నారు ఈ సంపుటిలోని వ్యాసాలు విషయ వైవిధ్యంతో ఉన్నాయని గ్రంథ పరిచయం చేసిన శ్రీ దిగవల్లి వెంకటరత్నం చెప్పారు ఆచార్య తిరుమల తన గ్రంథాన్ని నూతన వస్త్రాలతో డాక్టర్ జె బాపురెడ్డికి అంకితం చేసి గ్రంథ ప్రచురణకర్త పిష్ణా పబ్లికేషన్స్ అధినేత శ్రీ ఎం విజయసేనారెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు

మార్చి 10న ఎటీ సెంట్రల్ లైబ్రరీ భవనంలో జరిగిన కవిదర్శనం ఆవిష్కరణోత్సవంలో ఆచార్య తిరుమలను సన్మానిస్తున్న డాక్టర్ స నారాయణరెడ్డి ప్రక్కన ఉన్నవారు గ్రంథ స్వీకర్త డా జె బాపురెడ్డి పిష్ణా ప్రింటర్స్ అధినేత శ్రీ ఎం విజయసేనారెడ్డి



ఎన్నికల హెచ్చరిక

మండలాలు మునిసిపాలిటీల ఎన్నికలబట్టి శాసనసభ ఎన్నికలను కూడా అంచనా వేయవచ్చు గ్రామీణ ప్రజలు పాలకపక్షాన్ని ఆదరించగా పట్టణ ప్రజలు ప్రధాన ప్రతిపక్షాన్ని ఆదరించారు పట్టణాలలో పాలక పక్షానికి గల వ్యతిరేకత గ్రామాలలో అట్టడుగు స్థాయి వరకు పోకుండా పాలక పక్షం జాగ్రత్తపడాలి మండలాల చట్టంలో చాల లోపాలు ఉన్నాయి పాలకపక్షం వివేకంతో ఆత్మావలోకన చేసుకొని మండలాల చట్టాన్ని సవరించి సరైన పాలన ఏర్పాటు చేయాలి అలా సవరించకపోతే విజయం వ్యర్థం పాలక పక్షానికి ఆత్మావలోకనానికి తప్పులు సరిదిద్దుకోడానికి తెలుగు గ్రామీణ ప్రజలు కూడ మంచి అవకాశం ఇచ్చారు దీనిని పాలకపక్షం వినియోగించుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటుందని ఆశించవచ్చు రాజకీయ నాయకులకు ఈ సందర్భంలో ఒక చిన్న మనవి బ్రిటిష్ పరిపాలనలో దుమ్మెత్తి పోసిన విధంగానే ఇప్పటి రాజకీయ నాయకులూ ప్రవర్తిస్తున్నారు తిట్ల పర్వానికి దిగకపోతే మరికొన్ని సీట్లు సంపాదించుకోగలిగే వారేమో ననిపిస్తుంది తమ పార్టీ విధానాలను నెత్తిన నోరు పెట్టుకొని చెబుతూ వుండాలి ప్రజలు విన్నా వినకపోయినా అప్పుడే రాజకీయ పక్షాల బలం తిట్లవల్ల ఆవేశాలు పెరగడం తప్ప మరొకటి జరగదు స్వాతంత్ర్యానికి ముందు కాంగ్రెసు నాయకులు ముఖంమీద ఉమ్మి వేసినా తుడుచుకొని తమ పార్టీ సిద్ధాంతాలు ప్రచారం చేసేవారు ఆ ఓర్పు ఏమయింది? మంత్రాలకు చింతకాయలు రాలనట్లే తిట్లకూ చింతకాయలు రాలవు

ఉపశ్రుతి -

ఏమి సార్ ఎలా ఉన్నాయి ఎన్నికల ఫలితాలు? అనడిగాను ఒక రాజకీయ నాయకుణ్ణి సవినయంగా ఏముందండీ! ఎత్తులో వచ్చింది గిత్తలో పోయింది అన్నారు (ఎత్తు ఎద్దుకు పూర్వ రూపం)

తిరుమల రామచంద్ర

వెంకటగిరి జరీఅంచు చీర
మీ సౌందర్యాలను
ఆరాధించు తనివితీర

రెప్పవేయని కోమలా గి కళ్ళు
కలవరించే జరీచీర కుచ్చెళ్ళు
కట్టు కున్నప్పుడల్లా మనసుని మరీ మరీ
కవ్వించే జరీ అంచు నూలు చీర వెంకటగిరి
మీ సౌ దర్యాలకు మూలధనం
కట్టు కో డి అనుక్షణం
వె కటగిరి జరీ మీకు ఫుట్టి ని టి ఎరి





దూరదర్శనం

లత

రామాయణం

రామానందసాగర్. శ్రీరాముడు శివదనుస్సు విరిచాడు. అప్పుడే పరశురాముడు రావటం- ఫరవాలేదు వాల్మీకంలో లేకపోయినా - కాని పరశురాముడు శ్రీరాముడికి దండం పెట్ట లేదు శ్రీరాముడే పరశు రాముడికి దండం పెట్టి విష్ణు ధనుస్సు ప్రయోగంతో కొన్ని దుష్టశక్తుల్ని అణిచాడు. అప్పుడు పరశురాముడు ఆశ్చర్యపోయి దివ్య దృష్టితో శ్రీరాముడే జ్యోతిర్మయ విష్ణు పదానికి అధినాధుడని తెలుసుకొని తన వయసుకి తగ్గట్టు ఆశీర్వదించి తపోవనానికి వెడతాడు ఈ సంఘటన సీతా కల్యాణానంతరం అయోద్యకొచ్చే మార్గంలో జరుగుతుంది. రామానందజీ వాల్మీకిన్నీ అనుస రించటంలేదు. స్వయంగా పరిశోదించి సమర్పించటమూ లేదు. పరవాలేదు శ్రీరామ పాత్రధారి బహు సుందరుడు. ఎలాగయినా శ్రీరామ కథ జగదభిరామ కథ.

శుభహ్

శివశంకరి వ్రాసిన నవల ఆదారంగా గ్రాండ్ సక్సెస్‌గా నడుస్తున్న నాటిక ఒక స్టూడెంట్‌ని చాకుతో పొడుస్తారు. అతనికి రక్తం కావల్సి వస్తుంది. డాక్టర్ డ్రగ్ ఎడిక్ట్సని గుర్తు పట్టి గెటౌట్ అంటాడు ప్రేమ్ అంటే సతీష్ అనే కుర్రాడు వేస్తున్న పాత్ర డాక్టరునే బెదిరిస్తాడు ఈ విషయం బైట పెట్టొద్దని ఇట్సాల్‌రైట్ తోటి స్టూడెంటు చావుబతుకుల్లో ఉంటే కూడా ఈ డ్రగ్ ఎడిక్ట్స డ్రగ్స్ కోసం అల్లాడిపోతారు అనంతరం చాకు పోటు తిన్న విద్యార్థికి మరో ఇద్దరు రక్తం ఇస్తారు అతను బ్రతుకుతాడు పోలీసు ఆపీసరు నిన్ను పొడిచిందెవరు? అన్నా - నాకు తెలియదన్న సమాదానం వస్తుంది - పోలీసు డిపార్టుమెంటుకి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకీ కూడా ఈ కేసు ఒక ప్రశ్న

అంతమటుకయింది ఈ వారం వస్తున్న సీరియల్సులో ఇది మోస్టు పాప్యులర్ ఎడిక్ట్స ఇలా ఇండియాలో ఉంటే యుద్ధ ప్రాతిపదిక మీద ప్రదాని చర్య తీసుకోవాలి - చూస్తున్నాం గదా అమెరికాని? అసలు ఈ డ్రగ్స్ అమ్మే వారిని ఉరితీయాలి ఇంకే స్మగ్లరునయినా క్షమించవచ్చును కాని ఇందులో పార్లమెంటు మెంబర్సు మంత్రులు అందరూ ఉంటారు ఈ రాకెట్ విచ్ఛిన్నం చేయాలి నేను ఇప్పుడు వ్రాస్తున్నాను నా కంటి ముందే వ్రాసిన శివశంకరికి అబివందనాలు

శుభహ్‌ లో ఒక దృశ్యం



పకపకలు - బ్రహ్మానందం ఎందుకో చెప్పిన ఆ రెండు జోకులూ బాగున్నాయి

చిత్రలహరి కార్యక్రమం మాత్రం చాలా బాగుంటున్నది

రామప్ప దేవాలయం


కాకతీయుల నాటి శిల్ప కళని ప్రతిబింబిస్తుంది రామప్ప గుడి ఈ డాక్యుమెంటరీ ప్రముఖ ఫోటో గ్రాఫర్ క్రిష్ణారావు కేశవ్ నిర్మించారు - జాయప సేనాని వ్రాసిన నృత్త రత్నావళి ననుసరించి శిల్పీకరించిన మహాశిల్పి రామప్ప ఆ దేవాలయం లోని రాళ్ళు నీళ్ళల్లో తేలుతాయి - అవట్లా ఉంచి ఆ నర్తకి ఎవరో అద్భుతంగా బంగిమలతో నృత్యం చేసింది - సంగీతం అమోఘం శివతాండవం నభూతో నభవిష్యతి ఉమా శివుల నాట్యంతో ఎవో రసరమ్య లోకాలకి వెళ్ళిపోయాం క్రిష్ణారావు కేశవ్ గారికి అబివందనాలు - వందనాలు చాలా కాలానికి హైద్రాబాద్ మంచి కార్యక్రమం చూపింది కష్ మెకష్‌లో దో ఔరత్ - తనూజ నటన కాబోలు ఈ తనూజ గొప్పనటి రచయిత్రి పేరు కన్నా నటి పేరుకే ప్రాదాన్యత ఇచ్చారు ఈ అచలా సచ్‌దేవ్ సమర్పణలో రచయిత పేరుని చదవకుండా తీసేయటం అవసరం ఆవిడకి పేరు రావాలంటే - ఇద్దరు స్త్రీలు తల్లీకూతురు తల్లి • లంకరణా ప్రవర్తనా కూతురుకి నచ్చవు ఆ పైన తల్లి తండ్రికి డైవోర్సు ఇచ్చింది ఆ కారణంగా అనుక్షణం తల్లిని వేదించి అవమానిస్తుంది ఒక రోజున తల్లి - తల్లి వేషంలో నే తన బర్త తనని వదిలి వేసిన కారణం ఒక రస్తాలో నడవకపోవటమే - అని చెపుతుంది కూతురు తన తప్పు తెలుసుకుని తల్లిని కౌగ లించుకుని దు ఖపడుతుంది గొప్ప సైకలాజికల్ కథ తీయటం బాగుంది రచయితా? చెప్పలేను ఇకముందు కూడా చెప్పలేను బహుశా న్యూస్‌లో కాంగ్రెస్ తెలుగుదేశాల గెలుపు ఓటములు చెపుతున్నారు.

ట్రాన్స్‌ఫర్లు ఒస్తున్నాయి జాగ్రత్త

నాటిక. ఉద్యోగుల మీద సింపతీ కలగని నాటిక. ఒక గుమాస్తా బట్టల కొట్టు పెట్టి సంపాదిస్తే మరో గుమాస్తా భార్య ఉద్యోగం చేస్తుంది. అందువల్ల వాళ్ళకి ట్రాన్స్‌ఫర్ కాకూడదు - పోస్టులో వచ్చిన కవరు చూసి వీళ్ళు దడుసుకుంటారు - తీరా చూస్తే ఇది ముఖ్యమంత్రి సహాయనిధికి ఒకరోజు జీతం ఇవ్వాలని మెమో. ఓస్ ఇంతేనా అనుకుంటారు. బట్టల కొట్లూ అవీ పెట్టి భాగ్యవంతులైన గుమాస్తాలు. గుమాస్తాలేమిటి? బట్టల కొట్లు పెట్టడం ఏమిటి? ఏ వ్యాపారోత్తముడి కుమారుడో వ్యాపారానికి పనికి రాక గవర్నమెంటు ఉద్యోగం కొనుక్కుంటే తప్ప నాటకం ఏం బాగా లేదు □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada 520 003 Acting Editor M Madhava Rao Chief Editor S Radhakrishne Phones Business 61247 61248 75569 Editorial 75667

"మారథాన్" పూర్వాపరాలు



ప్రాచీన ఏథెన్స్ మారథాన్ స్పార్ట

క్రీడా రంగములో మరువరాని మధుర ఘట్టాలు కొన్ని కాగా వాటి పరిచయ పరిస్థితి ఆశ్చర్యము కలిగించును ఇక ఎథలిటిక్ పోటీలలో అందరిని ఆకర్షించే పోటీ మారథాన్ పరుగు పోటీ క్రీడాకారుని సమర్థత ప్రతిభతో పాటు అతని శక్తి తెలుపు నటువంటి పోటీ మారథాన్ మొదటలో పురుషుని సమర్థతగాయున్న యీ పరుగు పోటీ యిప్పుడు మహిళలు కూడా ఎంతో ఆసక్తితో పాల్గొనుటయే గాక నూతన రికార్డు లు సృష్టించు చున్నారు

మారథాన్ పుట్టు పూర్వోత్తరాలు ఆసక్తి కరముగా ఉంటాయి ప్రాచీన కాలములో మేటి పురుషుల క్రీడా ప్రతిబ గురించి అప్పటి సంఘటన యీ పరుగు పోటీ పుట్టుక తెలుపుతుంది క్రీ పూ 490 ఆగస్టు ఆఖరులో గ్రీసు రాజ్య వైభవం చూసి ఓర్వలేని పర్షియన్ రాజు దండ యాత్రకు వచ్చి మారథాన్ అనే నగరము వద్ద బస చేసాడు గ్రీసు సైన్యము పర్షియన్ సైన్యము ఏథెన్స్ ముట్టడించక ముందే మారథాన్ నగరము వైపు ముందుకు వెళ్లాయి పర్షియన్ సైన్యము అత్యధికముగా యుండుట వలన ఏథెన్స్ సైన్యాధిపతి మిల్టియడెస్ గ్రీసుకు చెందిన మరొక మిత్ర రాజ్యమైన స్పార్టకు సైనిక సహాయము కొరకు ఫిడిఫిడెస్ అనే దూత ద్వారా వార్త పంపించాడు ఏథెన్స్ నుండి స్పార్టాకు దూరము 1240 స్టేడ్స్ యుండును అప్పటి కొలత ప్రకారము స్టేడ్ యొక్క దూరము క్రీడాంగణము లోని ట్రాక్ (పరుగెత్తు స్థలము) అంటే ఆ రోజులలో ట్రాక్ పొడవు సుమారు 200 గజాలు ఇప్పటి కొలత ప్రకారం 400 మీటర్లు ట్రాక్ యుండాలి ఏథెన్స్ నుండి స్పార్ట దూరము 141 మైళ్ళ వరకు (226 కి మీ) యుండును ఏథెన్స్ దూత ఫిడిఫిడెస్ యీ దూరమును కాలి నడకన 24 గంటల ప్రయాణము చేసి స్పార్ట చేరాడు స్పార్ట దేశస్థులు ఏథెన్స్‌కు సహాయమునకు వచ్చుటకు అంగీకరించ లేదు పాపం ఫిడిఫెడెస్ తిరుగు ప్రయాణం విశ్రాంతి కూడా లేకుండా చేసి ఏథెన్స్ చేరి వార్త అందించి మారథాన్‌లో యుద్ధములో పాల్గొనుటకు వెళ్లాడు ఫిడిపిడెస్ నాలుగు రోజులు పగలు రాత్రి విరామము లేకుండా 450కి మీ ప్రయాణం చేసాడు స్పార్టియన్ సహాయ నిరాకరణ దూత ద్వారా తెలుసుకొన్న ఏథెన్స్ సైన్యాధిపతులు పర్షియన్‌లను తాము ఎదుర్కొనుటకు నిశ్చయించుకొని మరుచటి రోజు తెల్లవారు ఝామున సైన్యముతో పర్షియన్‌లను ముట్టడించిరి ఏథెన్స్ సైన్యము అతి కొద్ది మంది యుండియు తమ కంటే అత్యధిక సంఖ్యలో సైన్యము బలము కలిగిన పర్షియన్‌లను ఎదుర్కొనుటకు 35 మైళ్ళు ప్రయాణం చేసి మారథాన్ వెళ్ళుట ఆత్మహత్య అనియే అన వచ్చును ఏథెన్స్ సైన్యము పరాక్రమము చూపి ఘోర యుద్ధము చేసి పర్షియన్‌లను ఓడించి చరిత్రలో మరువరాని ఘట్టము సృష్టించినది విజయవార్త ఏథెన్స్ చేర్చవలసిన బాధ్యత తిరిగి ఫిడిఫిడెస్‌కు అప్పగించబడినది అప్పటికే ఫిడిపిడెస్ నిద్ర విశ్రాంతి లేకుండా అయిదు రోజల నుండి ప్రయాణం చేసియున్నాడు కాని ఫిడిఫిడెస్ తనకు లభించిన అవకాశము అప్పగించిన బాధ్యత అమలు జరుపుటకు నిశ్చయించుకొని మారథాన్ నుండి ఏథెన్స్‌నకు తిరుగు ప్రయాణం అయాడు మనిషి యొక్క దృఢ సంకల్పము ఆత్మ విశ్వాసమునకు నిదర్శనము ఫిడిఫిడెస్ మారథాన్ నుండి ఏథెన్స్‌కు వెళ్ళు మార్గము కొండ గుట్టలు కలిగి సరిగా లేదు ఫిడిఫిడెస్ విజయ వార్త తన దేశస్థులకు తెలుపవలెనను ఆసక్తితో పరుగెత్తి ఏథెన్స్ నగరము ప్రహరీ గోడ వద్ద ఆతృతతో వేచియున్న దేశస్థులకు శుభ వార్త తెలిపి ప్రాణాలు వదిలాడు ఫిడిఫెడెస్ ఫిడిఫెడెస్ దేశభక్తికి ఆ దేశస్థులు జోహార్లు అర్పించారు.

1896లో ప్రదమ ఆధునిక ఒలింపిక్స్‌లో మారథాన్ విజేత స్పైయీరస్ లూయీస్ (గ్రీకు)



ఆధునిక ఒలింపిక్స్ క్రీడలు జరప నిశ్చయించి నప్పుడు సర్‌బారన్ విశ్వ విద్యాలయములో ఫ్రెంచి విద్యావేత్త మైకేల్ బ్రియల్ మారథాన్ పరుగు ప్రవేశపెట్టవలసినదిగా వత్తిడి చేసాడు 1894 జూన్ 16 నుండి 24 వరకు పారిస్‌లో ప్యాలెస్ ఆఫ్ సర్‌బారన్ జరిగిన ఒలింపిక్ కాంగ్రెస్ సమావేశములో మొట్టమొదటి ఒలిపిక్ క్రీడలు 1896లో ప్రాచీన ఒలింపిక్స్ స్థావరమైన ఏథెన్స్‌లో జరుపుటకు నిశ్చయించినప్పుడు మారథాన్ నుండి ఏథెన్స్‌కు పరుగు పోటీ జరుపుటకు అంగీకరించబడినది ప్రొఫెసర్ మైకల్ బ్రిల్ విజేతలకు బంగారు కప్పు ఇవ్వటానికి అంగీకరించారు

1896 మార్చి 29న మారథాన్‌లో దూరపు పరుగు 25 మంది క్రీడాకారుల సమావేశమయారు 2380 సంవత్సరముల క్రితం ఫిడిఫెడెస్ పరుగెత్తిన మార్గము గుండా పోటీ జరిప నిర్ణయించబడినది సరిగ్గా మధ్యాహ్న రెండు గంటలకుపోటీ ప్రారంభము అయినది క్రీ పూ 490 తర్వాత క్రీ శ 1896లో తిరిగి అదే మార్గములో పరుగు పందెము జరిగినది పోటీలో ఎక్కువ మంది గ్రీకు దేశస్థులు ఆస్ట్రేలియా నుండి ఎడ్విన్ ఫ్లాక్ ఫ్రాన్స్ నుండి ఆల్బిన్ లెర్‌మెసాక్స్‌యున్నారు మొదటలో గ్రీకు దేశస్థులు వెనకయున్నారు మారథాన్ నుండి ఏథెన్స్ మార్గ మధ్యములోగల మరోసీ గ్రామవాసి అయిన స్పైయీరస్ లూయీస్ 350 మీటర్ల దూరము పరుగెత్తి విజయం పొందారు

అప్పటి నుండి ప్రతి ఒలింపిక్ పోటీ యందు మారథాన్ పరుగు జరుగుచున్నది ఒలింపిక్ పోటీలలో మారథాన్ పరుగు దూరము 26 మైళ్ళు 385 గజములు (42 195కి-మీ) 1908 లండన్ ఒలింపిక్స్‌నుండి స్థిరపడినది

కొద్ది కాలములోనే మారథాన్ పరుగునకు మంచి ఆదరణ లభించినది 1896 సెప్టెంబరు 20న న్యూయార్కులో మారథాన్ పరుగు పోటీ జరిగినది మొట్టమొదటి బోస్టన్ మారథాన్ 1897 ఏప్రల్ 19 న జరిగినది అప్పటి నుండి ప్రతి ఏటా యీ పోటీ జరుగుచున్నది

మారథాన్ ఒక గ్రామము నుండి నేటి అంతర్జాతీయ పరుగుగా మారి 90 ఏళ్ళు అయినది ప్రతి ఏటా కొన్ని వేల మంది యీ పరుగులో ఆసక్తితో పాల్గొంటున్నారు

–ముకరమ్


Prem
THE REFRESHING SOAP
సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
గులాబి మఱియు ఆకుపచ్చ రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imaqead 2106 Tel